మేనమామ
జగన్ చెంత..
పేద పిల్లల
చదువులకు
ఉండదు చింత
ఫ్యాన్ గుర్తుకే
మన ఓటు

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నెల్లూరు : fb.com/vaartha
Published from Nellore, Tirupathi, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nalgonda, Tadepalligudem, Srikakulam
12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102 పేజీలు: 8+8 వెల: 8.00

మేనమామ
జగన్ చెంత..
పేద పిల్లల
చదువులకు
ఉండదు చింత
ఫ్యాన్ గుర్తుకే
మన ఓటు


## వాలంటీర్లు

దేశంలోనే తొలిసారిగా 2.66 లక్షల వాలంటీర్లను నియమించి పాలన సంస్కరణలను కొత్త పుంతలు తొక్కించిన చరిత్ర జగనన్నది.

## గ్రామ, వార్డు సచివాలయాలు

15,004 గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేసి ప్రతి ఊరిలో సగటున రెండు వేల జనాభాకు 10 ప్రభుత్వ ఉద్యోగాలు సృష్టించి, పాలనను వికేంద్రీకరించిన ఘన చరిత్ర జగనన్న సొంతం.

## విద్య

నాడు–నేడుతో ప్రభుత్వ విద్యావ్యవస్థలో నవశకం లిఖించి, 38వేలకుపైగా పాఠశాలలను ఆధునికీకరించి, పేద పిల్లలకు ఇంగ్లీషు చదువులు అందించి, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఐబీ సిలబస్‌ను వారికి చేరువ చేసి, డిజిటల్ విద్యకు బాటలు పరచి, కార్పొరేట్లకు దీటుగా పేద విద్యార్థులకు యూనిఫాం మొదలు పుస్తకాల వరకు విద్యాకానుక ద్వారా అందించిన దార్శనికుడు జగనన్న.

## వైద్యం

ప్రభుత్వ ఆసుప్రతులను, మెడికల్ కాలేజీలను తీర్చిదిద్ది 'ఫ్యామిలీ డాక్టర్' కార్యక్రమంతో ఇంటింటికీ వైద్యాన్ని చేరువ చేసిన సంస్కరణ శీలి జగనన్న.

## నేరుగా నగదు బదిలీ (డీబీటీ)

దేశానికే దిక్సూచిగా అయిదేళ్ల కాలంలో అవినీతికి ఆస్కారం లేకుండా రూ.2.74 లక్షల కోట్ల సంక్షేమ ఫలాలను పేదల ఖాతాల్లో జమ చేసిన చరిత్ర జగనన్నది.

## పింఛన్లు

దేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా 66.34 లక్షలకుపైగా అవ్వాతాతలకు ప్రతి నెలా ఒకటో తేదీనే తలుపుతట్టి, వాలంటీర్ల ద్వారా పింఛను అందించిన ఆదర్శ చరిత్ర జగనన్నది.

## సామాజిక న్యాయం

కేబినెట్‌లోనూ, పార్టీ పదవుల్లోనూ, అసెంబ్లీ పార్లమెంటు సీట్లలోనూ సగానికిపైగా... ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేటాయించి, సామాజిక న్యాయ చరిత్రలో సరికొత్త అధ్యాయం లిఖించిన సామ్యవాది జగన్.

## మహిళా సాధికారత

కోటి మందికిపైగా మహిళలకు ఆసరాగా, చేయూతగా-t కాపు నేస్తం, ఈబీసీ నేస్తంగా మారి, అమ్మ ఒడి పట్టి వారి వికాస అధ్యాయానికి శ్రీకారం చుట్టిన పురోగమనవాది జగనన్న.

## ఇళ్ల స్థలాలు

ఎప్పుడూ కనీవినీ ఎరుగని విధంగా 31 లక్షల ఇళ్ల పట్టాలు అక్క చెల్లెమ్మల పేరుతో ఇచ్చి, వాటిలో 22 లక్షల ఇళ్లు కట్టుకోవడానికి తోడ్పాటు అందించి వారి సొంతింటి కల నెరవేర్చిన మానవీయ మూర్తి మన జగనన్న.

## పోర్టులు/ఫిషింగ్ హార్బర్లు

స్వాతంత్ర్యానంతరం మరెవరూ చేయలేని స్థాయిలో ఏకంగా 4 ఓడరేవులు, 10 ఫిషింగ్ హార్బర్లు నిర్మిస్తూ ఆధునిక ఆంధ్రప్రదేశ్ నిర్మాతగా నిలిచిన చరిత్ర జగనన్నది.

## 17 మెడికల్ కాలేజీలు

స్వాతంత్ర్యం వచ్చాక ఏడున్నర దశాబ్దాల కాలంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు నిర్మిస్తూ... ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి కట్టుబాటు చాటిన ఆధునిక చరకుడు మన జగనన్న.

# జగన్... సంస్కరణల సునామీ!



ADVT ISSUED BY YSR CONGRESS PARTY

సంస్కరణల సారథి... సామాన్యుల పెన్నిధి

# మన జగనన్నను గెలిపించుకుందాం...

# ఫ్యాన్ గుర్తుకే మన ఓటు

No.1712/Elec. A/A2/2024-76



శనివారం కైకలూరు లో జరిగిన ఎన్నికల ప్రచారభేరీలో ప్రజలకు అభివాదం చేస్తున్న సిఎం జగన్

## పథకాలన్నీ కొనసాగాలంటే
# ఫ్యాన్ గుర్తుకే ఓటేయండి
## కొల్లేరు సమస్య పరిష్కరిస్తా
### కైకలూరు ఎన్నికల ప్రచారంలో సిఎం జగన్

**కైకలూరు, మే11, ప్రభాతవార్త:** కొల్లేరు సమస్య తీరాలన్నా, పరిష్కారం కావాలన్నా మీ బిడ్డ ముఖ్యమంత్రి కావాలని, చెప్పిన మాట ప్రకారం జయమంగళ వెంకట రమణను ఎమ్మెల్సీగా చేశానని, కొల్లేరు రీసర్వే జరుగుతుందని రిపోర్టు పూర్తికాగానే అదనపు భూమిని పంచుతామని, అది మీ బిడ్డ జగన్ చేతుల మీదగా పంపిణీ జరుగుతుందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం తాలూకా సెంటర్‌లో జరిగిన ఎన్నికల ప్రచారభేరిలో సిఎం జగన్ ప్రసంగిస్తూ కైకలూరు సిద్ధమా ఇంతటి ఎండను ఏమాత్రం కాకుండా లెక్క చేయకుండా ఎండ తీక్షణంగా ఉందని, అయినా కూడా చక్కటి చిరునవ్వు కనిపిస్తుందన్నారు. మీ అందరి ప్రేమాభిమానాలు అప్యాయతలు నడుమ ఇక్కడికి వచ్చిన నా ప్రతి అక్క, చెల్లి. అవ్వా, తాత, సోదరుడు, స్నేహితుడులకు జగన్ రెండు చేతులు జోడించి కృతజ్ఞతలు తెలియజేశారు. చంద్రబాబు ప్రలోభాలకు గురికావద్దని మళ్లీ మోసపోవద్దని కైకలూరు ఓటర్లకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కైకలూరు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంక్షేమ ంపథకాలు కొనసాగాలన్నా ఇంటింటా అభివృద్ధి జరగాలన్నా మీ బిడ్డ జగన్‌ను మళ్లీ ఆశీర్వదించాలని జగన్ కోరారు. మరో 36 గంటలలో జరగనున్న కురుక్షేత్ర మహాసంగ్రామం జరగబోయే ఎన్నికలు కేవలం ఎమే ల్యేల్యే, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావని పేర్కొన్నారు. ఈ ఎన్నికలు రాబోయే 5 ఏళ్ల మీ ఇంటింటి భవిష్యత్తును పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలు. ఈ ఎన్నికలలో జగన్‌కు ఓటేస్తె పథకాలు అన్ని కొనసాగింపు అవుతాయన్నారు.

అదే చంద్రబాబుకు పొరపాటున ఓటు వేస్తే పథకాలన్ని ముగింపేనని తెలియపరిచారు. మళ్లీ మోసపోవడం ఇది చంద్రబాబు గత చరిత్ర చెప్పిన సత్యం. సాధ్యం కాని అయన మ్యానిపోస్టులకు అర్థం. పొరపాటున చంద్రబాబును నమ్మడం అంటే కొండ చిలువ నోట్లో తలపెట్టడమే అని పేర్కొన్నారు. దేవుడు దయతో మీ అందరి చల్లని దీవెనెలతో మీ బిడ్డ ఈ 59 నెలల పాలనలో గతంలో ఎప్పుడు చూడని మార్పులు తీసుకు వచ్చానని, వైఎస్సార్సీ తరుపున ఇక్కడ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దూలం నాగేశ్వరరావు, ఏలూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కారుమూరి సునీల్ కుమార్ యాదవ్‌లను గెలిపించాలని ముఖ్యమంత్రి జగన్ ప్రజలను కోరుతూ ప్రసంగం ముగించారు. ప్రధమంగా హెలిఫ్యాడ్ ప్రాంఘణం నందు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఏలూరు పార్లమెంట్ అభ్యర్ధి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, కోటగిరి శ్రీధర్, పోసిన చెంచు రామారావులు ఘనస్వాగతం పలికారు.

# మీ తీర్పుకు 'సిద్ధం'

>> జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి జగన్ రాక ముందు గీత ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. 2009లో పిఠాపురం ప్రజలు తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేని చేశారన్నారు. కొందరు ప్రతిపక్ష నాయకులు కావాలని వంగా గీత పిఠాపురంలో పుట్టలేదని పిఠాపురం వాస్తవ వివరాలు కాదని ప్రచారాలు చేస్తున్నార న్నారు. అదృష్టవశాత్తు 2009లో నియోజకవర్గాల విభజనలో భాగంగా జగ్గంపేట నియోజకవర్గంలో ఉన్న దొంతమూరు గ్రామం పిఠాపురం నియోజకవర్గానికి వచ్చిందని అప్పటివరకు వర్మ కూడా స్థానికేతరులే అన్నారు. పిఠాపురం నియోజకవర్గం ఐటిఐ, హోటల్ మేనేజ్మెంట్, పాలిటెక్నికల్, ప్రభుత్వ కళాశాలలు తెచ్చింది ఒక వంగా గీత మాత్రమే అన్నారు. పిఠాపురం అంటే వంగా గీతా , వంగా గీత అంటే పిఠాపురమని పిఠాపురం ప్రజలకు తనకి ఉన్న బంధాన్ని ఏ ఒక్కరూ తెంచలేరన్నారు. ఒక్కసారి పిఠాపురం నుండి ఎమ్మెల్యేగా గెలిపించాలని, గెలిచి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని చెంగిచాచి అడుగు తున్న అని గీత ప్రజలను అభ్యర్థించారు. అనంతరం సభా వేదికపైనున్న ముఖ్యమంత్రి జగన్ మాట్లాడుతూ వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి, పిఠాపురం నుండి గీతమ్మను గెలిపించడానికి పిఠాపురం ప్రజలు సిద్ధమా అన్నారు. జగన్‌కు ఓటుస్తే పథకాలన్నీ కొనసాగిస్తారని ఇంటింటికి అభివృద్ధి సంక్షేమం అందించడం జరుగుతుందన్నారు. పొరపాటున చంద్రబాబు నాయుడికి, కూటమికి ఓటేస్తే ప్రభుత్వం అందిసు న్న పథకాలు అన్నీ ముగించేందుకేనన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ చూడని విధంగా ఏ విధమైన సంక్షేమ పథకాలను అభివృద్ధి పాలనను అందించామని ఒక్కసారి ఆలోచించాలన్నారు. రాష్ట్ర చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా వివిధ పథకాల కోసం సంక్షేమ నిధులు విడుదల చేసేందుకు 130 సార్లు బటన్ నొక్కి లబ్ధిదారులకు చేయూతనిచ్చామన్నారు. అంతేకాకుండా అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీలో భాగంగా నేరుగా వారికి అందాల్సిన సంక్షేమాన్ని వారి ఖాతాలకు జమ చేశామన్నారు. అలాగే వైసిపి పాలన రాకముందు రాష్ట్రంలో కేవలం 4లక్షల ఉద్యోగాలు ఉంటే ప్రభుత్వం వచ్చాక 2లక్షల 31,000 ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందన్నారు. వైఎస్సార్సీ పాలనలో నాడునేడుతో ప్రభుత్వ పాఠశాల రూపకల్పన, ఆంగ్ల మాధ్యమంలో విద్యా విధానం, డిజిటల్ ఎడ్యుకేషన్, 8వ తరగతి పిల్లలకు ట్యాబ్‌లను ఇచ్చి కొత్త విద్యా విధానానికి నాంది పలికిందన్నారు. అవ్వ తాతలున్న ప్రతీ ఇంటికి తలుపు తట్టి పెన్షన్ పంపిణీ చేసి వారి సంక్షేమాన్ని కోరుకున్నామన్నారు. అలాగే రైతులకు అండగా రైతు భరోసా, పంట రుణం, ఇన్పుట్ సబ్సిడీ, ఉచిత విద్యుత్ వంటి కార్యక్రమాలు ఆర్బికే వ్యవస్థల ఏర్పాటు చేసి విశ్వసనీయత పాలనందించిందన్నారు. ఇక పిఠాపురం నియోజకవర్గం కోసం మాట్లాడాల్సి వస్తే దత్తపుత్రుడు పవన్‌కు పిఠాపరం ప్రజలు ఎందుకు ఓటు వేయకూడదంటే ఒక వ్యక్తి హత్య కేసులో నిందితుడైనప్పుడు ఆ నేరానికి సంబంధించి ఆయుధాన్ని అందించిన వాడు కూడా నేరస్తుడు అవుతాడని, 2014లో ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నెరవేర్చకుండా చంద్రబాబు నాయుడుతో చేయి కలపడంతో ప్రజలను మోసం చేసిన చంద్రబాబుతో పాటు ఆ నేరంలో భాగం పవన్ కల్యాణ్‌కు ఉంటుందన్నారు. ఈసారి మళ్లీ మోసగించడానికి కూటమిగా ఏర్పడి చంద్రబాబుతో చేయి కలిపిన పవన్ కల్యాణ్‌కు ఖచ్చితంగా ఓటు వేయకూడదన్నారు. ఒకసారి మోసం చేశారని తెలిసి కూడా దత్తపుత్రుని ఎమ్మెల్యేగా చేస్తే ఎవరికి మేలు జరుగుతుందే అనేది ఆలోచించుకోవాలన్నారు. పిఠాపురంలో ఉండగా జలుబు చేస్తే వైద్యం కోసం హైదరాబాద్ వెళ్లే దత్తపుత్రుడు పిఠాపురం ప్రజలకు అవసరమా అన్నారు. గాజువాక, భీమవరంలు అయిపోయాయని ఇప్పుడు పిఠాపురంలో పోటీ చేసి ఎమ్మెల్యే అవ్వాలని ప్రయత్నిసు న్నారని అటువంటి వ్యక్తులకు ఓటు వేస్తే న్యాయం జరుగుతుందా అని జగన్ ప్రజలను అడిగారు. పిఠాపురం నియోజకవర్గానికి అండగా నిలబడతానని, మరింత అభివృద్ధి సంక్షేమాన్ని అందిస్తానని తల్లి గీతమ్మను గెలిపించి ఆశీర్వదించాలన్నారు. గీతమ్మను గెలిపిస్తే అందరి మంచి కోసం, రాష్ట్ర సంక్షేమం కోసం ఉపముఖ్యమంత్రి పదవినిచ్చి పిఠాపురం నియోజకవర్గానికి మరింత మంచి చేస్తానని జగన్ హామీ ఇచ్చారు. చంద్రబాబు నాయుడు ప్రలోభాలకు లోనై మోసపోకూడదని ఇంటింటికి వాలంటీర్లు రావాలన్న, అవ్వ తాతలకు పెన్షన్లు అందాలన్నా, పేదవాడు సంక్షేమం పొందాలన్నా 175కి 175 ఎమ్మెల్యేలను 25 ఎంపిలకు 25 గెలిపించాలని బహిరంగ సభలో జగన్ ప్రజలను కోరారు. సభలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



శనివారం హమీర్‌పూర్ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్

# పోలింగ్‌కు గట్టి భద్రత

>> **ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ**

ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో 25 పార్లమెంటరీ నియోజకర్గాలకు 4,44,216 మరియు 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు 4,44,218 పోస్టల్ బ్యాలెట్ పోలైనట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో అసెంబ్లీ నియోజక వర్గాల వారీగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో ఈ నెల 5న ప్రారంభమై 9న ముగిసిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో పెద్ద ఎత్తున ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ముగింపు రోజైన 9వ తేదీన పార్లమెంటు నియోజకవర్గాలకు 11,374 ఓట్లు, అసెంబ్లీ నియోజక వర్గాలకు 11,370 ఓట్లు పోలయ్యాయని తెలిపారు. పార్లమెంటరీ నియోజక వర్గాల వారీగా అత్యధిక మొత్తంలో 22,650 పోస్టల్ బ్యాలెట్ నెల్లూరు నియోజక వర్గంలో పోల్ అవ్వగా, అత్యల్పంగా 14,526 ఓట్లు అమలాపురం (ఎస్సీ) నియోజక వర్గంలో పోల్ అయ్యాయన్నారు.

# పోలవరానికి నిధులు

>> హోదా ఇస్తామని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు, కడప ఉక్కు పరిశ్రమ కూడా నిర్మిస్తామని హామి ఇచ్చారు. దీంతో పాటు విభజన సమయంలో ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేస్తామని పునరుద్ఘాటించారు. దేశంలో ఉండే పేదవారికి గుర్తించి పేద మహిళ అకౌంట్‌లో లక్ష రూపాయలు జమచేస్తామని హామి ఇచ్చారు. అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తల వేతనాలు రెట్టింపు చేసి ఉపాధి హామి ద్వారా కూలీలకు రూ 4 వందలు ఇస్తామన్నారు. కడప ఎంపిగా షర్మిలను గెలిపించాల్సిన ఆవశ్యకత ఉందని ఈమె ఎంపిగా పార్లమెంట్‌లో అడుగుపెడితే ఇక్కడి సమస్యలను రాజశేఖరరెడ్డి ఎత్తి చూపినట్లుగానే షర్మిల కూడా ఎకరువు పెడతారని తెలిపారు. ఈ సభలో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, కర్ణాటక డిప్యూటి సిఎం డికె శివకుమార్, ఎఐసిసి నాయకులు వేణుగోపాల్, కెవిపి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారానికి తెర

>> మారుతున్నారని, ప్రజల ఆదరణ కరువై మానసికంగా పట్టు కోల్పోతున్నారని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. ఒక పక్క తమకు అపార ప్రజాబలం ఉందని చెప్పుకుంటూనే సిఎం జగన్ సభలకు వస్తున్న జనాదరణ చూసి తట్టుకోలేక పోయారన్నారు. ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసి భంగపడ్డారన్నారు. పేద ప్రజల అహారహం శ్రమించిన సిఎం జగన్‌కు తిరిగి అధికారం రావడం ఖాయమన్నారు.

# కాంగ్రెస్‌కు ఏటిఎంలా తెలంగాణ

>> ఆరోపించారు. మజ్లిస్ ఓటు బ్యాంకుకు రేవంత్ రెడ్డి భయపడుతున్నారని ఆరోపించారు. బిజెపి మాత్రం ఓటు బ్యాంకు కోసం ఎన్నడూ భయపడలేదని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయలేదని విమర్శించారు. మరో వైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే అని దుయ్యబట్టారు. కాంగ్రెస్, మజ్లిస్ ను రాష్ట్రం న ంచి తరిమే శక్తి బిఆర్ఎస్‌కు లేదని, కేవలం బిజెపికే ఉందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి అడ్డాగా మారిందని మండిపడ్డారు. సర్జికల్ స్ట్రైక్స్ గురించి రేవంత్ రెడ్డి తమాషాగా మాట్లాడుతున్నారని, సర్జికల్ స్ట్రైక్స్ చేసే ధైర్యం కాంగ్రెస్‌కు లేదన్నారు. సర్జికల్ స్ట్రైక్ ద్వారా పాకిస్తాన్ లోని ఉగ్రవాదుల ను ఏరిపారేశామని స్పష్టంచేశారు. పాక్ ఆక్రమిత ప్రాంతం భారత్ ఆధీనంలోనే ఉంటుందని, బీజేపీ ఉన్నంత వరకు పీఓకే న ం పాకిస్తాన్ వశం కాకుండా చూస్తుందని తెలిపారు. కాశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో అంతర్భాగంగానే ఉంటుందన్నారు. తెలంగాణ ప్రజలకు కశ్మీర్‌తో పని ఏమిటని రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, తెలంగాణ ప్రజలు కశ్మీర్ కోసం ప్రాణ త్యాగానికి సిద్ధ పడుతారని చెప్పారు. దేశంలో ఉగ్రవాద నిర్మూలనకు ప్రధాని మోడీ కృషి చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ మాత్రం ఉగ్రవాదులన ం కాపాడుతూ వచ్చిందని ఆరోపించారు. ప్రధాని మోడీపై ఒక్క అవినీతి మరక లేదని, మోడీ కావాలో.. రాహుల్ గాంధీ కావాలో ప్రజలు తేల్చుకోవాలి అని పిలుపునిచ్చారు. మాల సామజిక వర్గానికి అన్యాయం కాకుండా మాదిగ రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రిగా కొండా వెంకటరంగా రెడ్డి వారసుడు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమిలో ప్రధాని అభ్యర్థి లేదని, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే ఒక్కో నాయకుడు ఒక్కో సంవత్సరం ప్రధానిగా పని చేస్తారని ఏద్దేవా చేశారు.

# యమునోత్రికి పోటెత్తిన భక్తులు

**డెహ్రాడూన్, మే 11:** చార్‌ధామ్ యాత్రకు భక్తులు పోటెత్తారు. శనివారం ఉదయంనుంచే కొండ ప్రాంతంమొత్తం భక్తులతోక్రిక్కిరిసి పోయింది. కిలో మీటర్లమేర క్యూలు కనిపించాయి. గంటలకొద్దీ జనాలు కొండప్రాంతంలో వేచిఉన్నారు. చార్‌ధామ్ యాత్రలోభాగంగా పరమశివుడి పవిత్ర ఆలయాలయిన యమునోత్రి, గంగోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ ఆలయాల తలుపులు శుక్రవారమే తెరుచుకున్నాయి. శీతాకాలంలో మూసివేసిన ఈ ఆలయాలను అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని తెరిచారు. దీనితోభక్తులు ఈజ్యోతిర్లింగాలను దర్శించుకునేందుకు ఉత్తరాఖండ్ రాష్ట్రానికి పోటెత్తుతున్నారు. శుక్రవారం ఉదయమే యమునోత్రి, కేదార్‌నాథ్ దేవాలయాలు తెరుచుకున్నాయి. మధ్యాహ్నం 12.25 గంటలకు యమునోత్రి దేవాలయ తలుపులు తెరుచుకోవడంతో వేలాదిగాభక్తులు ఆలయానికిచేరుకున్నారు. హిందూ మతంలో చార్‌ధామ్ యాత్రకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. ఏటా వేసవిలోమొదలయి శీతాకాలం ప్రారంభం అయ్యేవరకూ నిర్వహించే ఈయాత్రలోప్రతి సంవత్సరం లక్షలమంది భక్తులు పాల్గొని ఆలయాలను సందర్శిస్తారు. అయితే యాత్రీకులకు నిర్వహణ అధికారులు ఏర్పాట్లు సక్రమంగా లేవని, ఇరుకైన లైన్లలోగంటల తరబడి నిలుచుంటున్నామని భక్తులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఒక ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించామని, అయితే సజీవంగా తిరిగి వెళ్తామోలేదో తెలియడంలేదని భక్తులువాపోతున్నారు. భద్రత ఏర్పాట్లు కూడా సక్రమంగా లేవని భక్తులు ఆరోపించారు.

## యువరాణి కేట్ ఆరోగ్యంపై
# ప్రిన్స్ విలియమ్ కీలక ప్రకటన

**లండన్, మే 11:** బ్రిటన్ యువరాణి కేట్ మిడిల్టన్ కొన్ని నెలల పాటు బయట ప్రపంచానికి కనిపించక పోవడంతో అనేక వదంతులు వినిపించాయి. చివరకు మార్చిలో తాను కేన్సర్ బారినపడ్డానని, ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్నానని స్వయంగా కేట్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో యువరాజు విలియమ్ తొలిసారిగా తన భార్య ఆరోగ్యంపై స్పందించారు. కేట్ ప్రస్తుతం పూర్తి ఆరోగ్యంతో ఉందని, ఆమె చాలా బాగున్నారని విలియమ్స్ వ్యాఖ్యానించారు. ఇక ఈ యేడాది జనవరిలో కేట్‌కు సర్జరీ జరిగిన తర్వాత కోమాలోకి వెళ్లారనే పుకార్లు వినిపించాయి. సర్జరీ సమయంలో ఆమె బాగానే ఉన్నారని, తర్వాత నుంచి తమకు ఆమె ఆరోగ్యం గురించి ఎలాంటి సమాచారం రాలేదని విలియమ్ దంపతుల కార్యాలయం తెలిపింది. పూర్తిగా కోలుకున్నట్లు వైద్యులు చెప్పేవరకు కేట్ తన విధులకు తిరిగి రాదని చెప్పారు. అయితే, ఆసుపత్రికి వెళ్లినప్పుడు కేట్ పరిస్థితి ఎలా ఉంది? అని మీడియా ప్రశ్నించగా ఆమె బాగానే ఉంది. ధన్యవాదాలు అని విలియమ్స్ బదులిచ్చారు. ఐస్ ఆఫ్ స్కిల్లీలో రెండు రోజుల పర్యటన కోసం ఒంటరిగా వచ్చిన యువరాజు అక్కడి నిరాశ్రయుల సమస్య పరిష్కారం కోసం కొత్త ప్రాజెక్ట్‌ను చేపట్టారు.

మరోవైపు, కేన్సర్ నుంచి కోలుకున్న ఆయన తండ్రి కింగ్ ఛార్లెస్ 3 కూడా విధులకు హాజరవుతున్నారు. సైనిక శిక్షణ కాలేజీని సందర్శిం చిన ఛార్లెస్ అక్కడ అధికారులతో కాసేపు గడిపారు. గత డిసెంబర్ నుంచి కేట్ కనిపించకపోవడంతో పొత్తి కడుపులో శస్త్రచికిత్స తర్వాత కోమాలోకి వెళ్లినట్లు సోషల్ మీడియాలో వదంతులు వ్యాపించాయి.

## వధువును హత్యచేసి
## తల్లితండ్రులపై వరుడి దాడి

**కొడగు(కర్ణాటక), మే 11:** కర్ణాటకలోని కొడగు జిల్లాలో 16 ఏళ్ల మైనర్‌బాలికను నిశ్చితార్థం అయినా పెళ్ళిచేయలేదని వరుడు హత్యచేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. నిందితుడు వరుడు 32 ఏళ్లప్రకాష్ మైనర్‌బాలిక తలను నరికివేసి తనతో తీసుకువెళ్లిపోయాడు. తనతో నిశ్చితార్థంచేసిన పెళ్లిని వాయిదావేయడంతో కుట్రలుచేసారన్న అక్కసుతోనే హంతకుడు ఈ ఉదంతానికిఒడిగట్టినట్లు తేలింది. బాలిక ఈ ఏడాదే ఎస్ఎస్ఎల్‌సీ పరీక్షలు రాసిందని, ఆమె పెళ్లి 32 ఏళ్లప్రకాష్‌తో నిశ్చితార్థంచేసారని తేలింది. అయితే కొందరు హక్కులసంఘం ప్రతినిధులు ఈ బాల్యవివాహం జరుగుతోందని, వధువుకు 16 ఏళ్లు నిండలేదని బాలికా సంక్షేమశాఖ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదుచేయడంతో అధికారులు బాలిక మీనా ఇంటికివచ్చి ఇరుపక్షాలకుకౌన్సిలింగ్‌చేసారు. పెళ్లి అంటూచేస్తే పోక్సోచట్టం కింద కేసు నమోదవుతుందని, బాలికా వివాహనిరోధక చట్టంకింద కేసులు నమోదవుతాయని హెచ్చరించడంతో ఇరుకుటుంబాలు మీనాకు 18 ఏళ్లు వచ్చేంతవరకూ వివాహం వాయిదావేసారు. అయితే అప్పుడు కూడా ప్రకాష్‌కే ఇచ్చిచేయాలనినిర్ణయించారు. అయితే తర్వాతరోజు ఉదయం 5.30 గంటలకు ప్రకాష్ మీనా ఇంట్లోకి ప్రవేశించి ఆమె తల్లితండ్రులపై దాడిచేసి గాయపరిచాడు. పదునైన కత్తిని తీసుకుని బాలిక మీనాను బయటికి లాగి వందమీటర్లవరకూ ఈడ్చుకెళ్లాడు. ఆ తర్వాత ఆమె తలను నరికివేసి తనవెంటతీసుకెళ్లి పోయాడని కొడగు ఎస్పీ రామరాజన్ తెలిపారు. హతురాలి తల్లితండ్రులను ఆసుపత్రిలోచేర్చామని, తల్లికితీవ్రగాయాలు అయ్యాయని, తండ్రికి కనిపించే గాయాలేమీ లేవని అన్నారు. నిందితుడిని పట్టివేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హత్యాయత్నం, హత్యనేరాలకింద కేసు నమోదుచేసామని ఎస్పీ తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 12-05-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
పంచమి రా.2.04, ఆరుద్ర ఉ.10.26
వర్జ్యం రా.10.54-12.34
దు.సా.4.51-5.43
శుభసమయం ఉ.4.09-4.53,
మ.2.13-3.04
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ప్రయాణాలలో ఎదురైన ఆటంకాలు తొలగుతాయి. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**వృషభం :** కీలక నిర్ణయాలలో నిదానం అవసరం. నూతన విద్యలపై ఆసక్తి కలిగి వుంటారు.

**మిథునం:** సోదరుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**కర్కాటకం :** నూతన ప్రయత్నాలు కలిసి వస్తాయి. స్థిరాస్థి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**సింహం :** అనుకోని అతిథుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి.

**కన్య :** కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడుపుతారు. అనుకోని ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ధనలాభం పొందుతారు.

**వృశ్చికం:** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి వ్యాపారాలు లభిస్తాయి

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**మకరం :**ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. నూతన వస్తులాభం పొందుతారు.

**కుంభం :** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మీనం :** శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జెలెన్‌స్కీ హత్యకు కుట్ర
## బాడీగార్డ్ చీఫ్‌పై వేటు వేసిన అధ్యక్షుడు!

**కీవ్, మే 11:**జెలెన్ స్కీ హత్యకు పన్నిన కుట్రను భగ్నం చేసినట్లు ఉక్రెయిన్ వెల్లడించింది. ఈక్రమంలో అత్యంత ప్రముఖులకు భద్రత కల్పించే స్టేట్ గార్డ్ విభాగాధిపతిని పదవి నుంచి తప్పించింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోది మిర్ జెలెన్ స్కీ సహా మరికొందరు సైనిక అధికారులు రాజకీయ నేతలను హతమార్చేందుకు రష్యా పన్నిన కుట్రను తాము భగ్నం చేశామని ఉక్రెయిన్ అధికారులు కొద్దిరోజుల క్రితం ప్రకటించారు. ఈ ఘటనతో తన వ్యక్తిగత రక్షణను పర్యవేక్షించే విభాగాధిపతి (బాడీగార్డ్ చీఫ్)పై వేటు వేశారు. ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో స్టేట్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్ అధిపతి సెర్గియ్ లియోనిడోవిచ్ రుడ్‌ను తొలగించినట్లు వెల్లడించారు. అయితే ఆయన్ను తప్పించడానికి గల కారణాలను మాత్రం బయటపెట్టలేదు.

# ప్రభాకర్ రావు, శ్రవణ్ రావు

>> చేసేందుకు వీలుగా అరెస్టు వారెంట్ జారీ చేయాలని మరో మెమో దాఖలు చేశారు. దీంతో ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌లు హైదరాబాద్ లోని తమ న్యాయవాదుల ద్వారా అరెస్టు వారెంట్‌ను ఆపాలని నాంపల్లి కోర్టులో ఆగమేఘాల మీద పిటిషన్లు దాఖలు చేశారు. ఫోన్ ట్యాపింగ్‌లో తాము అమాయకులమని చెప్పడంతో పాటు ఈ కేసులో విచారణాధికారులకు సహకరిస్తామని తమ అరెస్టుపై వారెంట్లను ఆపాలని వారు కోర్టును అభ్యర్థించారు. అయితే ఇప్పటి వరకు వీరిని భారత్‌కు రప్పించేందుకు చేసిన ప్రయత్నాలను పోలీసులు కోర్టుకు వివరించడంతో ఇద్దరి అరెస్టుకు వారెంట్ పొందడంలో సఫలమయ్యారు. దీంతో అమెరికాలో వున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులకు షాక్ తగిలిందని చెప్పాలి. వీరి అరె స్టుకు కోర్టు వారెంట్ జారీ చేయడంతో తదుపరి ప్రక్రియలో భాగంగా రాష్ట్ర పోలీసులు సిఐడికి ఈ కేసుకు సంబంధించి సమాచారం అందించి అక్కడి నుంచి సిబిఐకి వివరాలు తెలియచేసేందుకు కసరత్తులు చేబట్టారు. అనంతరం దీనిపై సిబిఐ అధికారులు ఫ్రాన్స్‌లో వున్న ఇంటర్‌పోల్ కార్యాలయానికి తెలంగాణలో వెలుగుచూసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావుల పాత్ర గురించి, ఫోన్ ట్యాపింగ్ గురించి వివరాలు వెల్లడించి రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యేలా చూస్తారు. ఇద ంతా జరిగేందుకు కొన్ని రోజుల గడువు పట్టే అవకాశం వున్నా ఒకసారి కోర్టు నుంచి అరెస్టు వారెంట్ జారీ అయ్యాక ఆగే సమస్యే వుండదని చెప్పాలి. ఇదే సమయం లో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులపై రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యాక ఇంటర్‌పోల్ వేగంగా స్పందించి అమెరికాలో వున్న భారత రాయబార కార్యాలయానికి దీని పై సమాచారం అందజేస్తుంది. దీని తరువాత అమెరికా అధికా రులు తమ దేశంలో వుంటున్న ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను భారత్‌కు వీలైనంత త్వరగా పంపించి వేస్తారు. దీనిని పోలీసు పరిభాషలో డిపోర్టైజేషన్ అంటారు. ఒక రకంగా చెప్పాలంటే రెడ్ కార్నర్ నోటీసు జారీ అయితే ఇంటర్‌పోల్ పరిధిలోని 196 దేశాల విమానాశ్రయాలలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు ఎక్కడ దిగినా వెంటనే అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకుని నేరుగా భారత్‌కు తరలిస్తారు. ఇదే లుకవుట్ నోటీసు విషయంలో భారత్‌లోని విమానాశ్రయాలలో మాత్రమే అరెస్టు చేస్తారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు విచారణాధికారుల ఎదుట లొంగిపోయేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. అవమానకరరీతిలో రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయిన తరువాత, విమానాశ్రయాలలో పోలీసుల చేత అరెస్టవడం కంటే తామే ముందుగా పోలీసుల ఎదుట లొంగిపోవడం ఉత్తమంగా వారు భావిస్తున్నట్లు సమాచారం. తమ లొంగుబాటుపై ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు పోలీసులకు సమాచారం అందించారని తెలిసింది. అయితే వీరిద్దరు ఎన్ని రోజుల్లో లొంగిపోతున్నారనేది తెలియరావడం లేదు. దీనిపై పోలీసు అధికారులు కూడా మౌనం వహిస్తుండడం గమనార్హం.

# 2731 ఆర్టీసీ బస్సులు

>> ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 8వ తేదీ నుండి 12వ తేదీ వరకు రోజువారీ నడిచే 1683 సర్వీసులతో పాటు 1048 ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 2731 బస్సులను వివిద ప్రాంతాలకు ఏపిఎస్ఆర్‌టిసి ఏర్పాటు చేసిందన్నారు. హైదరాబాద్‌లోని బిహెచ్ఇఎల్, జీడిమెట్ల, ఈసిఐఎల్, మహాత్మాగాంధీ బస్ స్టేషన్, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, ఎంబిఎక్స్ఆర్ పాయింట్ నుండి ప్రత్యేక బస్సులు నడుపబడుతున్నాయన్నారు. 11వ తేదీన బిహెచ్ఈఎల్ నుండి 158 స్పెషల్స్, జీడిమెట్ల నుండి 9 స్పెషల్స్, ఈసిఐఎల్ నుండి 13, ఎంబిఎక్స్ఆర్ నుండి 61, మహాత్మాగాంధీ బస్ స్టేషన్ నుండి 59, రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుండి 2 స్పెషల్ బస్సులతో కలిపి మొత్తం 302 బస్సులు ఏర్పాటు చేశారన్నారు. అలాగే 12వ తేదీన బిహెచ్ఈఎల్ నుండి 112 స్పెషల్స్, జీడిమెట్ల నుండి 8 స్పెషల్స్, ఈసిఐఎల్ నుండి 11, ఎంబిఎక్స్ఆర్ నుండి 40, మహాత్మాగాంధీ బస్ స్టేషన్ నుండి 27, రాజీవ్ గాధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నుండి 2 స్పెషల్ బస్సులతో కలిపి మొత్తం 205 ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయశామన్నారు.

ఇప్పటికే హైదరాబాదు, బెంగుళూరు, చెన్నై తదితర ప్రాంతాల నుండి వచ్చే వారు ముందస్తు రిజర్వేషన్ చేయించుకోవడం వలన అన్ని బస్సులలో సీట్లు పూర్తిగా నిండి పోయినారన్నారు. బెంగుళూరు నుండి రాష్ట్రంలోని వివిధ నగరాలకు 11వ తేదీన మొత్తం 323 బస్సులు, 12వ తేదీన రెగ్యులర్‌గా నడిచే బస్సులతో పాటు అదనంగా 269 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. బెంగుళూరు నుండి కడపకు 11వ తేదీన మొత్తం 56 బస్సులు, 12వ తేదీన 43, తిరుపతికి 11వ తేదిన 40, 12 వ తేదీన 36, కర్నూలుకు 11వ తేదీన 31, 12వ తేదీన 25, అనంతపురంకు 11వ తేదీన 55, 12వ తేదీన 47 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. అదే విధంగా విశాఖపట్నం, బాపట్ల, ఏలూరు, గుంటూరు, కాకినాడ, విజయవాడ తదితర ప్రాంతాలకు కూడా అదనపు



# 4వ విడత ప్రచారం సమాప్తం

## బరిలో పలువురు ప్రముఖులు


### యుపి కన్నౌజ్‌లో మాజీ సిఎం అఖిలేష్‌యాదవ్

### బెంగాల్‌లో శతృఘ్నసిన్హా, ఆధిర్‌రంజన్, మహువామొయిత్రా

**న్యూఢిల్లీ, మే 11:** నాలుగో విడత సార్వత్రిక ఎన్నికలకు ప్రచారం గడువు ముగిసింది. పార్టీల మైకులు మూగబోయాయి. నేతలప్రసంగాలు,సవాళ్లు అన్నీ కూడా సద్దుమణిగాయి. మొత్తం 96 స్థానాలకు సోమవారం పోలింగ్ జరగబోతోంది. గత ఎ న్నికల్లో బిజెపి వాటిలో 42 స్థానాలు గెలుచుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ 22స్థానాలు, బిఆర్‌ఎస్ తొమ్మిది కాంగ్రెస్ ఆరు, టిఎంసి నాలుగు, టిడిపి మూడు, బిజెడి, మజ్లిస్ శివసేన పార్టీలు రెండేసి చొప్పున గెలిచాయి. అలాగేఎన్సీపీ, ఎల్జేపీ, జెడియు, ఎన్‌సి పార్టీలు చెరొకస్థానం గత ఎన్నికల్లో గెలిచాయి. నాలుగోదశలోకి ప్రవేశించిన తర్వాత ఇపుడు ఇండీకూటమికి ఎన్నికల సంఘానికి వివాదాలుచెలరేగాయి. పోలింగ్‌ముగిసిన తర్వాత గణాంకాలు విడుదలచేయడంలో విపరీతజాప్యంపై ఇండీకూటమి నేతలు విమర్శలతో విరుచుకుపడ్డారు. ఆరోపణలుప్రత్యారోపణలు పక్కనపెడితే 18వ లోక్‌సభకు మొత్తం 96స్థానాల్లో ఎన్నికలు జరుగుతాయి. తొమ్మిది రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాలపరిధిలో ఈఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 25 స్థానాలతోపాటు 175 అసెంబ్లీస్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలో 17, ఉత్తరప్రదేశ్‌లో 13, మహారాష్ట్రలో 11, పశ్చిమబెంగాల్‌లో ఎనిమిది, మధ్యప్రదేశ్‌లో ఎనిమిది, బీహార్‌లో ఐదు, జార్ఖండ్, ఒడిశాల్లో నాలుగుచొప్పున జమ్ముకాశ్మీర్‌లో ఒకస్థానానికి ఎన్నికలు జరుగుతాయి. నాలుగో విడత పోటీలో యుపిలోని కన్నౌజ్‌నుంచి అఖిలేష్‌యాదవ్, బెంగాల్‌లోని కృష్ణనగర్‌నుంచి సిట్టింగ్ ఎంపి మహువా మోయిత్రా, కాంగ్రెస్‌నేత ఆధిర్‌రంజన్‌చౌదరి, క్రికెటర్ యూసుఫ్‌పఠాన్‌లు బెర్హాంపూర్‌లో పోటీపడుతున్నారు. బీహార్‌లోని బెగూ సరాయినుంచి గిరిరాజ్‌సింగ్ పోటీలో ఉన్నారు. ఎపి సీఎం వైస్‌జగన్మోహన్‌రెడ్డి, పిసిసి చీఫ్ వైఎస్‌షర్మిలలు 13వ తేదీ ఎన్నికల బరిలో ఉన్నారు. కేంద్ర మంత్రి జార్ఖండ్ మాజీ సీఎం అర్జున్‌ముండా కుంతినుంచి పోటీలో ఉంటే నటుడు శతృఘ్నసిన్హా బెంగాల్‌లోని అసంసోల్‌నుంచి పోటీలోఉన్నారు. అలాగే తెలంగాణలోని హైదరాబాద్‌నుంచి తొలిసారిగా మాధవీలత పోటీచేస్తున్నారు. కరీంనగర్‌నుంచి బండిసంజయ్‌కుమార్ వంటిప్రముఖులు బరిలో నిలిచారు. మూడో విడతలో 64.4శాతం పోలింగ్ నమోదయింది.

# ఫోన్‌ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

## లొంగుబాటలో ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు?



**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎస్‌ఐబి ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా వుండి అమెరికాలో తలదాచుకున్న ఎస్‌ఐబి మాజీ బాస్ ప్రభాకర్‌రావు, మీడియా అధినేత శ్రవణ్‌రావు పోలీసులకు లొంగిపోయేందుకు నిర్ణయించు కున్నట్లు తెలిసింది. దీనిపై వారిద్దరు ఈ కేసును విచారిస్తున్న పశ్చిమ మం డల పోలీసులకు సమాచారం అందించారని సమాచారం. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్ రావు ప్రధాన నిందితుడు (ఎ1)గా వుండగా శ్రవణ్ రావు ఎ6 నిందితుడుగా వుండడం తెలిసిందే. ఈ కేసులో వీరిద్దరిని ఆలస్యంగా గత ఏప్రిల్ 29న నిందితుల జాబితాలో చేర్చిన పోలీసులు మొదట లుకవుట్ నోటీసు జారీచేసి వారిని భారత్‌కు రప్పించేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో రెడ్‌కార్నర్ నోటీసు జారీ చేసేందుకు వీలుగా నాంపల్లి కోర్టు నుంచి శుక్రవారం అరెస్టు వారెంట్ పొందడం తెలిసిందే. నిబంధనల మేరకు విదేశాల్లో వుండే నేరగాళ్లను భారత్‌కు రప్పించేందుకు పోలీసులు మొదట ఎల్‌ఓసి జారీ చేసి దీనిపై వారి కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేసి, వారిచేత నేరగాళ్లపై ఒత్తిడి తెస్తుంటారు. గతంలో భారత్‌లో నేరాలు చేసి విదేశాల్లో తలదాచుకున్న అనేక మంది నేరగా ళ్ల విషయంలో పోలీసులు ఇదే అస్త్రాన్ని ప్రయోగించి విజయం సాధించడంతో ప్రభాకర్‌రావు, శ్రవణ్ రావుల విషయంలో ఇదే ఎత్తుగడను ఎంచుకున్నా రెండు నెలలు కావస్తున్నా పెద్దగా ప్రయోజనం కలగలేదు. పోలీసులు తప్పనిసరిగా చివరి అస్త్రం కింద ప్రభాకర్‌రావు, శ్రవణ్ రావులపై రెడ్ కా ర్నర్ నోటీసు జారీ చేసేందుకు వీలుగా నాంపల్లి కోర్టులో మొదట మెమో దాఖలు చేశారు. ఇందులో ఫోన్ ట్యాపింగ్ కేసులో వీరిద్దరిని నిందితులుగా చేర్చిన విషయాన్ని, అమెరికాలో వున్న వీరిని విచారించాల్సిన అవసరాన్ని తెలిపారు. దీని తరువాత రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసేందుకు వీలుగా అరెస్టు వారెంట్ జారీ చేయా లని మరో మెమో దాఖలు చేశారు. దీంతో ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌లు హైద రాబాద్‌లోని తమ న్యాయవాదుల ద్వారా అరెస్టు వారెంట్‌ను ఆపాలని నాంపల్లి కోర్టులో ఆగమేఘాల మీద పిటిషన్లు దాఖలు చేశారు. ఇప్పటి వరకు వీరిని భారత్‌కు రప్పిందచేందుకు చేసిన ప్రయత్నాలను పోలీసులు కోర్టుకు వి వరించడంతో ఇద్దరి అరెస్టుకు వారెంట్ పొందడంలో సఫలమయ్యారు. రెడ్ కార్నర్ నోటీసు జారీ అయితే ఇంటర్‌పోల్ పరిధిలోని 196 దేశాల విమా నాశ్రయాలలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు ఎక్కడ దిగినా వెంటనే అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకుని నేరుగా భారత్‌కు తరలిస్తారు. ఇదే లుకవుట్ నోటీసు విషయంలో భారత్‌లోని విమానాశ్రయాలలో మాత్రమే అరెస్టు చేస్తారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులు విచారణాధికారుల ఎదుట లొంగిపోయేందుకు సిద్ధమయ్యారని తెలిసింది. అవమానకరరీతిలో రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయిన తరువాత, విమానాశ్రయాలలో పోలీసుల చేత అరెస్టవడం కంటే తా మే ముందుగా పోలీసుల ఎదుట లొంగిపోవడం ఉత్తమంగా వారు భావిస్తున్నట్లు సమాచారం.

# న్యాయవాదుల సంక్షేమానికి రూ.100 కోట్లు

## బార్ అసోసియేషన్ ప్రతినిధులకు సిఎం రేవంత్‌రెడ్డి హామీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 11:** రాష్ట్రంలోని న్యాయవాదుల ఆరోగ్య భీమాకు త్వరలోనే రూ.100 కోట్లు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. శనివారం తనను కలిసిన బార్ అసోసియేషన్ ప్రతినిధులకు సిఎం మాట ఇచ్చారు. తమకు ఆరోగ్య భీమా పథకానికి అవసరమైన నిధులు కేటాయించాలని బార్ అసోసియేషన్ ప్రతినిధులు సిఎంకు విజ్ఞప్తి చేశారు. న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం తగిన సహకారం అందించాలని కోరారు. గతంతో పోలిస్తే న్యాయవాదుల సంఖ్య పెరిగిందని,అందుకు తగినట్లుగా న్యాయవాదుల సంక్షేమ సంఘానికి తగినంత ఆర్థిక సాయం అందించాలని విన్నవించారు. న్యాయవాదుల వృత్తి పట్ల తనకు ఎంతో గౌరవం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని న్యాయవాదుల ఆరోగ్య భీమాకు తగినన్ని నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. త్వరలోనే సంక్షేమ సంఘానికి రూ.100 కోట్లు విడుదల చేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఈ సహకారం సోదర న్యాయవాదులందరికీ మేలు చేస్తుందని ముఖ్యమంత్రి అన్నారు.

# లోక్‌సభ ఎన్నికల ప్రచారంలోనూ అంతా రేవంత్తై..

## 42 రోజుల్లో ప్రతి నియోజకవర్గాన్ని నాలుగుసార్లు పర్యటించిన పిసిసి అధ్యక్షుడు

### మిషన్ 14 దిశగా కాంగ్రెస్ అడుగులు.. జనజాతరతో సిఎం ప్రచార హోరు



**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** తుక్కుగూడలో జనజాతరతో ప్రచారఘంటారావం మ్రోగించిన తెలంగాణ టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి, తాండూరు బహిరంసభ వరకు అంతా రేవంత్తై ఎన్నికల ప్రచారం నిర్వహించాడు. ఏప్రిల్ 6న తుక్కుగూడలో జాతీయ కాంగ్రెస్ మేనిఫెస్టోను తెలుగులో ఆవిష్కరించిన నాటి నుంచి కాలికి బలపం కట్టుకొని ఎర్రటి ఎండలో రేవంత్‌రెడ్డి 42 రోజులు చమటోడ్చినాడు. ప్రతి లోక్‌సభ నియోజకవర్గంను ఈ నెలన్నరరోజుల్లో సగటున 4 నాలుగుసార్లు సందర్శించి అభ్యర్థుల,కార్యకర్తల మానసిక స్థైర్యంను పెంచడంతోపాటు బూత్‌లెవర్ కార్యకర్తకూడా గెలుధీమాతో ఉండే విధంగా ప్రోత్సా హాన్ని అందించాడు. 57చోట్ల బహిరంగసభ,రోడ్‌షోనో, నామిషన్‌దాఖలు వంటి కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ శ్రేణులను ఎన్నిక సమరానికి సమాయత్తపరిచాడు. రేవంత్ మాటాల్లో చెప్పాలంటే ఐపిఎస్ ఐపిఎస్సే కానిస్టేబుల్ కానిస్టేబులే డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ అధికారి ఎంతైనా కన్‌ఫర్డ్ అధికారుల కంటే చురుకుగా వేగంగాఉంటారని రేవంత్ మరోమారు లోక్‌సభ ఎన్నికలల్లో రుజువుచేశారు. కాంగ్రెస్‌లో అనేకమంది మహామహులు అసెంబ్లీ ఎన్నికల్లో వారి నియోజకవర్గాలు దాటి బయటికి రాలేదు. లోక్‌సభ ఎన్నికల్లో కూడా వారు వారి నియోజకవర్గాలను దాటి బయటపాదం మోపలేదు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలోనే కాదు పొరుగు రాష్ట్రాంలో కూడా జన ఆకర్షణ నేతగా సంతరించారు. కాంగ్రెస్ పార్టీని లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక సీట్లలో గెలిపించి తెలంగాణలో పటిష్టమైన పునాది ఏర్పాటు చేసుకొని తిరుగులేని నాయకుడిగా జాతీయస్థాయిలో ఎదిగేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నారు. ఏప్రిల్ 6న తుక్కుగూడలో పదిలక్షలమందితో జనజాతరసభ పేరుతో లోక్‌సభల ఎన్నికల శంఖారావం మ్రోగించారు. కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్‌గాంధీ తెలుగులో మేనిఫెస్టోను విడుదలచేసి సభవేదికపై నుంచి కేంద్రంలో అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉపాధికల్పన లక్ష్యంగా పనిచేస్తామని ప్రకటించారు. రాహుల్‌గాంధీ ఫోన్‌ట్యాపింగ్, ఎలక్టోరల్ బాండ్స్ విషయంలో ప్రజలను ఆకట్టుకొనేలా ప్రసంగించారు. జనజాతర నుంచి లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా టిపిసిసి అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ దానిని అనుబంధ సంస్థలను ఎన్నికల సమరం కోసం కార్యోన్ముఖుల్ని చేస్తూ వస్తున్నారు. మరోవైపు బిఆర్‌ఎస్ పార్టీనిని మరింత బలహీన పరుస్తూ ఆపార్టీ నుంచి వలస వచ్చిన ఎమ్మెల్యేలకు ఎంపిలకు, ఎమ్మెల్యేల సంతానంకు ఎంపి టికెట్లు కేటాయించి మానసిక యుద్ధంకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెరలేపి ఎన్నికల క్షేత్రంలో తనదే పై చేయిగా ఇప్పటివరకు రాజకీయ క్రీడను కొనసాగిస్తూ ఉన్నారు. కాంగ్రెస్ మిషన్ 14తో లోక్‌సభ ఎన్నికల్లో పనిచేస్తున్నది. టి పిసిసి అధ్యక్షుడి హోదాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంపి అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియలో పాల్గొని కాంగ్రెస్ కార్యకర్తల్లో సమరోత్సాహం నింపినారు. తెలంగాణలో ఇక బిజెపి ప్రభంజనం వీస్తుందని భావిస్తున్న తరుణంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండిసంజయ్ మార్పుతో ఒక్కసారిగా కాంగ్రెస్ దశ తిరిగింది.

**గెలుపు గుర్రాలకు లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక**

లోక్‌సభ ఎన్నికల్లో గెలుపు ప్రాతిపదికన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జరిగింది. తెలంగాణ నుంచి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ పోటీ చేయాలని ఒత్తిడి పెంచారు. సోనియాగాంధీ మెదక్ నుంచిపోటీ చేయాలని టిపిసిసి కార్యవర్గం తీర్మాణం చేసి ఏఐసిసికి పంపినారు. చివరి వరకు ఖమ్మం,కరీంనగర్ సీట్లు అగ్రనేతల కోసం అభ్యర్థుల పేర్లు ప్రకటించకుండా నిలిపెట్టారు. ఖమ్మంలో డిప్యూటీ సింఎ సతీమణి నందిని, మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు యుగేందర్ పోటీపడ్డారు. చివరకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వియ్యంకుడు రఘురాం రెడ్డికి టికెట్ లభించింది. బిఆర్‌ఎస్,బిజెపి పార్టీలలో ఉన్న అసంతృప్తులను కాంగ్రెస్ గొడుగు కిందికి తీసుకొచ్చి సంస్థాగతంగా ఎన్నికల ముందు మరింత పటిష్టమైన పునాది ఏర్పాటు చేశారు. బిఆర్‌ఎస్ నాయకులను పెద్దఎత్తున ఆకర్షించి వారికి లోక్‌సభ అభ్యర్థులుగా టికెట్లు ఇచ్చి బరిలో నిలిపి రేవంత్‌రెడ్డి తన రాజకీయ చతురతను ప్రదర్శించారు.

చేవెళ్ల ఎంపి రంజిత్‌రెడ్డి,పట్నం మహేందర్‌రెడ్డి సతీమణి సునీత మహేందర్‌రెడ్డికి, సికిందరాబాద్ దానం నాగేందర్‌కు, వరంగల్ కడియం కావ్యవకు టికెట్లు ఇచ్చి మిషన్ 14లక్ష్యం సాధించే దిశగా టిపిసిసి అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రయోగాలు చేశారు.

## 90 వేల మంది పోలీసులతో పహారా

### డిజిపి కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ నుంచి నిరంతర పర్యవేక్షణ : డిజిపి రవిగుప్తా

# పార్లమెంట్ ఎన్నికలకు భారీ భద్రత

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సోమవారం జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన భద్రత చేబట్టినట్లు డిజిపి రవి గుప్తా వెల్లడిం చారు. రాష్ట్ర పోలీసులతో పాటు కేంద్ర బలగాలు, పొరుగు రాష్ట్రాల పోలీసు సిబ్బంది కలిపి మొత్తం 90 వేల మందితో ఎన్నికలు సాఫీగా సాగేలా ఏర్పాట్లు చేసినట్లు శనివారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో డిజిపి తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా సాగేందుకు పోలీసు శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చే యడం జరిగిందని, కీలక ప్రాంతాలలో సాయుధ బలగాలతో పాటు కేంద్ర బలగాలను మొహరించామని ఆయన తెలిపారు. ఈ ఎన్నికల కోసం రాష్ట్ర సివిల్ పోలీసు బలగాలు 73,414 మంది, టిఎస్‌ఎస్‌పి బెటాలియన్ల సిబ్బంది, 164 కంపెనీల పారా మిలటరీ బలగాలు, తమిళనాడుకు చెందిన మూడు ప్రత్యేక సాయుధ బలగం కంపెనీల సిబ్బంది, ఇతర రాష్ట్రాలకు చెందిన ఏడు వేల మంది హోంగార్డులు, రాష్ట్రంలోని సాటి విభాగాలకు చెందిన 2088 మంది సిబ్బంది ఎన్నికల బందోబస్తు కోసం రంగంలో దించినట్లు డిజిపి తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్ మాడ్యుల్ ప్రకారం రాష్ట్రంలో చెక్‌పోస్టులు, తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేయగా వీటి వద్ద 482 ఫిక్స్‌డ్ స్టాటిక్ బృందాలు, 462 స్టాటిక్ సర్వైలెన్స్ బృందాలు పనిచేస్తున్నాయని రవి గుప్తా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు 89 పనిచే స్తుండగా 173 అంతర్ జిల్లా చెక్‌పోస్టులు పనిచేస్తున్నాయని ఆయన వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా నగదు, మద్యం పంపిణీని అడ్డుకునేందుకు అన్ని జిల్లాలలో గ స్తీ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గత మార్చి నెల 16వ తేదీన ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరువాత రాష్ట్ర వ్యాప్తంగా 186.14 కోట్ల రూపా యల విలువైన నగదుతో పాటు మద్యం, మాదకద్రవ్యాలను, ఇతర వస్తువులను జప్తు చేశామని డిజిపి తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరువాత అబ్కారీ చట్టం, మాదకద్రవ్యాల చట్టం, ఐపిసి, ప్రజాప్రతినిధ్య చట్టం కింద 8863 ఎఫ్‌ఐఆర్‌లు నమోదయ్యాయని డిజిపి తెలిపారు. ఇదే సమయంలో ఎన్నికల సందర్భంగా నే రాలు చేసే వీలున్న 34,526 మంది రౌడీలను గుర్తించి వారిని ముందుగానే బైండోవర్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు ఎలాంటి అవాం తరాలు కలిగించినా ఎవరినీ సహించేది లేదని డిజిపి పేర్కొన్నారు. ఎన్నికల సందర్భంగా అల్లర్లు, గొడవలు రేకెత్తించేందుకు యత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుం టామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించేందుకు డిజిపి కార్యాలయంలో సమీకృత కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇది ఆదివారం ఉదయం ఏడు గంటల నుంచి పనిచేయడం మొదలుపెట్టి చివరి ఈవిఎం కౌంటింగ్ కేంద్రానికి వెళ్లే వరకు పనిచేస్తుందని ఆయన వెల్లడిం చారు. పోలింగ్ కేంద్రాలలో వుండే పోలీసులతో నిరంతరం సమీక్షించేందుకు వీలుగా కమ్యూనికేషన్ వ్యవస్థను నెలకొల్పామని ఆయన తెలిపారు. ఎన్నికల కోసం భారీ గా బందోబస్తు ఏర్పాటు చేసినందున ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డిజిపి కోరారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తరు వాత ఇప్పటి వరకు 93 కోట్ల 94 లక్షల 43 వేల 358 రూపాయల నగదు, పది కోట్ల ఏడు లక్షల 49 వేల 567 రూపాయల విలువచేసే మద్యం, ఏడు కోట్ల 86 లక్షల 32 వేల 20 రూపాయల విలువచేసే మాదకద్రవ్యాలు, రూ. 62 కోట్ల 77 లక్షల 77 వేల 480 విలువ చేసే బంగారు, వెండి వస్తువులు, 11 కోట్ల 48 లక్షల 88 వేల 459 రూపాయల ఇతర విలువైన వస్తువులను జప్తు చేయడం జరిగిందని డిజిపి తెలిపారు. ఎన్నికల సందర్భంగా ఇప్పటివరకు 8863 ఎఫ్‌ఐఆర్‌లు నమోదు కాగా ఇందులో అబ్కారీ చట్టం కింద 8044 ఎఫ్ ఐఆర్‌లు, 293 డ్రగ్స్ కేసుల ఎఫ్‌ఐఆర్‌లు, ఐపిసి చట్టం కింద 473 ఎఫ్‌ఐఆర్‌లు, ఆర్‌పి చట్టం కింద 53 ఎఫ్‌ఐఆర్‌లు వున్నాయని రవి గుప్తా తెలిపారు.

# కాంగ్రెస్ అంటేనే కరప్షన్ పార్టీ, మారుపేరుతో అవినీతి

### కెసిఆర్, రేవంత్‌రెడ్డి ఇద్దరు అబద్ధాలు ఆడటంలో వారికివారే సాటి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అంటనే కరప్షన్ పార్టీ, కాంగ్రెస్‌కు మారుపేరే అవినీతి అని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. లోకసభ ఎన్నికల ప్రచారంలో మాజీ సిఎం కెసిఆర్, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇద్దరికి ఇద్దరు వారికి ఏది తోచిన అలా అబద్దాలు మాట్లాడుతున్నారన్నారు. వారికి ప్రకటనలు చూసి తెలంగాణ ప్రజలు నివ్వుకుంటున్నారన్నారు. తెలంగాణ ప్రజలు చాలాచైతన్యం కలిగిన వారు అన్నారు. రజాకార్లు,నిజాం పాలనకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటం చేసిన చరిత్ర తెలంగాణ ప్రజలది అన్నారు.

పచ్చకామెర్ల సోకిన రోగి మాదిరిగానే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహారంశైలి ఉందన్నారు. కాంగ్రెస్ అంటేనే కరప్షనన పార్టీ, కాంగ్రెస్‌కు మారుపేరు అవినీతి అన్నారు. ఆరు గ్యారెంటీలను 100రోజుల్లో అమలు చేశారంటూ ఫెక్సీల రూపంలో అబద్దాలు ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఎన్నికలు దగ్గరపడుతున్న కొద్ది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో అభద్రతభావం, అసహనం, అబద్దాలు వక్రీకరణలు తప్పుడు వార్తలు పెరిగిపోతున్నాయి. ప్రజలకు నిజాలు చెబితే ఎలాగు కాంగ్రెస్ గెలవలేదని, వీలైనన్న అబద్దాలు చెప్పి, బిజెపిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ప్రజలు తాము చెప్పించే దేదంగా నమ్ముతారనే భ్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి నిజస్వారూపాన్ని తెలంగాణ ప్రజలు పూర్తిగా అర్థం చేసుకున్నారన్నారు. కెసిఆరే ప్రమాదకారి అనుకుటే కెసిఆర్ లాగానే రేవంత్‌రెడ్డి కూడా అత్యంత ప్రమాదకారిగా తెలంగాణన రపజలు భావిస్తున్నారన్నారు. అధికారం కోసం కెసిఆర్, రేవంత్‌రెడ్డి ఎంతకైనా తెగిస్తారని, ఏదైనా మాట్లాడుతున్నారు, ఎంత అబద్దమైన అవలీలగా చెప్పే ప్రయత్నం చేస్తారన్నారు. కెసిఆర్, రేవంత్‌రెడ్డి ఇద్దరు అబద్దాలు ఆడటంతో వారికి వారే సాటి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్దాలను ఇంటిపేరుగా మార్చుకుని 75 సంవత్స రాలుగా దేశంలో రాజకీయాలు చేసిందన్నారు. విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్, ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్యశ్రీ బకాయిలు పేరుకుపోయా యన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత బస్సు సౌకర్యం తప్ప ఏ గ్యారెంటీ అమలు చేయకుండా, అబద్దాలతో ప్రచారం చేస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు తప్పకుండా బిజెపికి అండగా నిలబడతారన్నారు. నీతి, నిజాయితీ, ధర్మబద్ధంగా, దేశ కోసం బిజెపి చేసే పోరాటాలనున రపజలు అండగా ఉండాలని కోరుతున్నానని



శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

# నేత కార్మికులకు భరోసా

### వ్యవసాయ, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త :** నేత కార్మికులకు భరోసా కల్పించేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వ్యవసాయ, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు చెప్పారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం శనివారం ఒక ప్రకటనలో నేత కార్మికుల స్వయం సమృద్ధి కోసం నేతన్న భరోసా అనే విధానాన్ని రూపొందిస్తున్నామన్నారు. క్లస్టర్ల ఏర్పాటు, హాండ్‌లూమ్ పార్క్ పునరుద్ధరణ, రాష్ట్ర సాంకేతిక జౌళి పాలసీని రూపొందించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వివిధ శాఖకు సరఫరా చేసిన వస్త్రాల నిమిత్తం టెస్కోకు 488.38 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉందని వెల్లడించారు. తమ ప్రభుత్వం సమగ్ర శిక్ష పథకం కింద యూనిఫాం సరఫరా నిమిత్తం నూలు కొనుగోలు, సైజింగ్ కోసం అడ్వాన్స్ కింద 50 కోట్ల రూపాయలను విడుదల చేశామన్నారు. ఈ పథకం కింద బకాయిలు ఉన్న 108 కోట్ల రూపాయలను తాము విడుదల చేశామని పేర్కొన్నారు.


రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్/సికింద్రాబాద్
1వ అంతస్తు, 'C' బ్లాక్, రైల్ నిలయం,
సికిందరాబాద్ - 500025

PUB/0440

**టెండర్ ప్రకటన నం. RRC-SCR-GDCE-ECA-2024**
**తేది: 10.05.2024**

భారత రాష్ట్రపతి తరపున ఛైర్మన్, రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్, దక్షిణ మధ్య రైల్వే, సికిందరాబాద్ వారు క్రింద పనికి టు ప్యాకెట్ పద్ధతిలో బహిరంగ ఇ-టెండర్లు కోరుతున్నారు.

| | | |
|---|---|---|
| 1 | పని పేరు<br>జనరల్<br>ఇతర | GDCE ప్రకటన నెం.01/2023 యొక్క కేటగిరీల డిపార్ట్‌మెంటల్ పోటీ పరీక్షలు (GDCE) కొరకు అన్ని సంబంధిత కార్యక్రమాలు మరియు కంప్యూటర్ ఆధారిత పరీక్షల కొరకు పరీక్ష నిర్వర్తించే ఏజెన్సీ నియామకం. |
| 2 | పని యొక్క సుమారు ధర | 1,27,21,100.00 (GST యొక్క మినహాయింపు) |
| 3 | టెండర్ ఫారం యొక్క తిరిగి చెల్లింపులేని ధర | నిల్ |
| 4 | ఇ-టెండర్ ప్రచురించే కార్యాలయం చిరునామా | రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్ (RRC), 1వ అంతస్తు, 'C' బ్లాక్, రైల్ నిలయం, సికిందరాబాద్-500025 |
| 5 | టెండర్ జారీ చేయు తేది | 10.05.2024 |
| 6 | బయానా (EMD) | రూ. 2,13,600.00 |
| 7 | స్పష్టత కొరకు రాతపూర్వక విచారణలను దాఖలు చేయుటకు చివరి తేది | 14.05.2024 (to mail ID chairmanrrcscr@gmail.com) |
| 8 | ప్రి బిడ్ సమావేశం యొక్క తేది, సమయం, మరియు ప్రదేశం | 17.05.2024 15.30గం॥ వద్ద RRC/సికిందరాబాద్ |
| 9 | ప్రి-బిడ్ విచారణలపై స్పష్టతలు మరియు స్పందనల విడుదల | 20.05.2024 |
| 10 | టెండర్ ప్రకటనకు స్పందనగా ప్రతిపాదనలు/బిడ్స్ యొక్క ఆన్‌లైన్ దాఖలు స్వీకరణకు చివరి తేది,సమయం | 24.05.2024 14.00గం॥ వద్ద |
| 11 | టెండర్ ప్రకటనకు స్పందనగా స్వీకరించిన టెక్నికల్ బిడ్స్ యొక్క తెరచు తేదీ మరియు సమయం | 24.05.2024 15.00గం॥ వద్ద |
| 12 | టెండర్ ప్రకటనకు స్పందనగా స్వీకరించిన ఆర్థిక ప్రతిపాదనల యొక్క తెరచు తేదీ మరియు సమయం | టెక్నికల్ స్కోర్ (TS) యొక్క 70% మరియు పైన పొందిన బిడ్డర్‌లకు తెలియచేయబడును. |
| 13 | టెండర్ ప్రకటనకు స్పందనగా ప్రతిపాదన దాఖలు చేయవలసిన చిరునామాదారు మరియు చిరునామా వద్ద | ఆన్‌లైన్ www.ireps.gov.in |

గమనిక: 1. ఇ-టెండర్ కాని ఏ టెండర్‌లు అనుమతించబడవు.
2. బిడ్‌లో పాల్గొనడానికి కాబోయే బిడ్డర్‌లు IREPS పోర్టల్‌పై నమోదు చేసుకోవలసివున్నది.
3. టెండర్ డాక్యుమెంట్‌లో పేర్కొన్న విధంగా, ఖాతా వివరాలకు బయానా డిపాజిటెడ్ చేయవలెను.
4. GDCE 01/2023కు అప్లికేషన్ మేనేజిమెంట్ ఏజెన్సీ (AMA) ఈ టెండర్‌లో పాల్గొనలేదు.

A0562 ఛైర్మన్/రైల్వే రిక్రూట్‌మెంట్ సెల్/SCR/ సికిందరాబాద్


## విత్తన లైసెన్సింగ్‌లో మార్పులు

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** తెలంగాణలో విత్తన సంస్థల లైసెన్సింగ్ విధానంలో మార్పులు తెచ్చే దిశగా వ్యవసాయ శాఖ కసరత్తు చేస్తోంది. నకిలీ, నాసిరకాల విత్తనాలకు అడ్డు కట్ట వేసే దిశగా చర్యలు చేపడుతోంది.న మరోపక్క రాష్ట్రంలో నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతాం గం ఏటా భారీగా నష్టపోవడం సాధారణమైంది. ప్రస్తుతం ఉన్న లైసెన్సింగ్ విధానంలో లొసుగుల ఆధారంగా పలు ప్రైవేటు విత్తనాల కంపెనీలు నకిలీ, నాసిరకానికి తెరతీస్తున్నాయి. లైసెన్సింగ్ విధానం సరిగా లేకపోవడంమే కాకుండా, పాదర్శకత లోపించిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే పిడీ యాక్ట్ తదితర చట్టాలు కఠినంగా లేకపోవడం వల్ల కూడా లైసెన్సులు లేని వ్యాపారులు, ప్రైవేటు కంపెనీలు గల్లీకి ఒకటి పుట్టుకొచ్చి అడ్డు అదుపూ లేకుండా తమ దందా కొనసాగిసున్నాయనే ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని విత్తన లైసెన్సింగ్ విధానంలో గణనీయమైన మార్పులు తీసుకొచ్చి పగ్భడందీగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలనే దిశగా ఆలోచన చేస్తున్నట్లు వ్యవ సాయ శాఖ అధికారవర్గాలు చెబుతున్నాయి.

# బేస్ క్యాంపులపై దాడికి పన్నాగం

### అందుకే తిప్పికొట్టాం.. పిడియా ఎన్‌కౌంటర్ మృతదేహాల గుర్తింపు

### వివరాలు వెల్లడించిన ఛత్తీస్‌గఢ్ పోలీసు ఉన్నతాధికారులు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఛత్తీస్‌గఢ్ పోలీసు ఉన్నతాధికారులు

**చర్ల, ప్రభాతవార్త :** దండకారణ్యంలోని పల్వనాడ్ ముట్వండీ బేస్ క్యాంపులపై మావోయిస్టులు పెద్ద ఎత్తున దాడికి కుట్ర పన్నారని పిడియా అటవీ ప్రాంతంలో వంద నుంచి 150 వరకు మావోయిస్టులు సమావేశం అయ్యి పథకం వేస్తున్నారనే ముందస్తు సమాచారం మేరకు ఆ ప్రాంతాన్ని బీజాపూర్ సుకుమా దంతెవాడ చెందిన సీఆర్‌పీఎఫ్ పీఎస్టీఎఫ్ కోంబ్రా 201,202కరిపు 23085 ఉమ్మడి మావోయిస్టు వ్యతిరేక బృందం సెర్చ్ ఆపరేషన్ చేపట్టిందని శనివారం బీజాపూర్ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీసు ఉన్నతాధికారులు ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. వెస్ట్ బస్తర్ డివిజన్ ఎస్‌జడ్‌సీ మెంబర్ లెంగు పాపారావు, దర్భా ఎస్‌జడ్సీ మెంబర్ చైతు పీఎల్‌జీఏ రెండవ బెటాలియన్ కమిటీ 12,13వ బెటాలియన్ కమిటీ గంగులూరు ఏరియా కమిటీ కార్యదర్శి సారధ్యంలో ఈ సమావేశం జరిగినట్లు వెల్లడించారు. మావోయిస్టుల డెన్‌పై శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరంతరం ఎదురుకాల్పులు జరిగాయి అన్నారు. ఈ ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతిచెందగా పలువురు గాయపడ్డారని మరికొంతమంది మావోయిస్టులు చనిపోయారని అన్నారు. గాయపడిన మావోయిస్టులను మృతిచెందిన వారిని ఎత్తైన గుట్టపై తీసుకుని వెళ్ళి పరారైనట్లు తెలిపారు. సెర్చ్ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టులు ఒక సామాన్య వ్యక్తికి గాయాలయ్యాయని వీరిని అదుపులోకి తీసుకుని వైద్య సదుపాయాలు అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం వారి పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు. మావోయిస్టులు ఏర్పాటు చేసిన డెన్ కూల్చి వేసినట్లు తెలిపారు. ట్వల్ బోర్‌గన్ బిజిఎల్ లాంఛర్ కంట్రీమేడ్ రైఫిల్ మందుగుండి సామాగ్రి వాకిటాకీ డిటోనేటర్లు, వైర్లు, విప్లవ పుస్తకాలు, ఇతర వస్తువులు స్వాధీనం చేసుకున్నామన్నారు. మృతిచెందిన మావోయిస్టుల వివరాలు వెల్లడించారు.

ఖరీఫ్ సీజను ముంచుకొస్తుండగా, మరో వైపు దేశంలో వాతావరణం నప్రధానంగా వేసవి, రుతుపవనాల పరిస్థితులు క్లిష్టంగా ఉన్నాయి. ప్రధానంగా ఖరీఫ్ వ్యవసాయ నైరుతి రుతుపవనాలపైనే ఆధారపడిఉంది. సకాలంలో రుతుపవనాలు వచ్చి, సమృద్ధిగా వర్షాలు కురిస్తేనే ఖరీఫ్ సాగు ముందుకు సాగే అవకాశం ఉంటుంది.ఏప్రిల్ నుండిజూన్ మధ్య కాలంలో గుజరాత్, మధ్య మహారాష్ట్ర, ఉత్తర కర్ణాటక, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తర ఛత్తీస్ గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లు వేడి గాలులకు గురయ్యే ప్రాంతాలుగా అంచనా వేసింది.అధిక సంఖ్యలో రోజుల తరబడి వేడితరంగాలు వీయడంతో ముఖ్యంగా దీనిప్రభావం వ్యవసాయంపై పడే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనికి తగినట్లుగా ఈవేసవిలో రిజర్వాయర్లలో నీటిమట్టాల స్థాయి గణనీయంగా తగ్గడం ఆందోళన కలిగించే అంశం. గత ఏడాది ఇదే సమయంలో 43 శాతంగా ఉన్న రిజర్వాయర్లలోని నీటి మట్టాలు ప్రస్తుతం 36శాతం వద్ద ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో రుతుపవనాలు సమయానికి రావడం చాలా ముఖ్యం. సకాలంలో రుతుపవనాలు వచ్చి వర్షాలు కురియాల్సిన అవసరం ఉంది. లేకుంటే దాని ప్రభావం ఖరీఫ్‌పంటల సాగుపై చూపే ప్రమాదం ఉంది. దేశవ్యాప్తంగా 150 రిజర్వాయర్లను కేంద్ర జలసంఘం ప్రతీ వారం పర్యవేక్షిస్తుంది.పూర్తి రిజర్వాయర్ స్థాయి (ఎఫ్ ఆర్ఎల్)వద్ద మొత్తం ప్రత్యక్షసామర్థ్యంసుమారు 179 బిలియన్ క్యూబిక్ మీటర్లుగాఉంది. దేశంలోని రిజర్వాయర్లలో నీటి మాట్టాలు పెంచే విషయంలో వర్షాలు చాలాముఖ్యం. రుతుపవనాలు సాధారణంగా జూన్ నుండి సెప్టెంబరు కాలంలో అందుతాయి. అక్టోబరు, డిసెంబరు మధ్య తక్కువ కాలవ్యవధి ఉన్నఈశాన్య రుతుపవనాలకు పరిమితమైన రాష్ట్రాలు లోబడి ఉంటాయి.ప్రస్తుతం భూమధ్యరేఖ పసిఫిక్ మధ్యస్థ పరి స్థితులున్నాయి. తాజా మాన్‌సూన్ మిషన్ క్లైమేట్ ఫోర్‌కాస్ట్ సిస్టమ్ (ఎంఎంసిఎఫ్ఎస్) అంచనా ప్రకారం ఎల్‌నినో పరిస్థితి యొక్క బలం రాబోయే ఖరీఫ్ సీజనులో బలహీనపడి తర్వాత తటస్థంగా మారే అవకాశం ఉంది.

# ఖరీఫ్‌కు కలిసొచ్చే కాలమేనా?

సిహెచ్ వి వి రఘుబాబు

మరికొన్ని రోజుల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు, దేశ వ్యాప్తంగా ఖరీఫ్ పంటకాలం ప్రారంభంకానుంది. ఈ సమయంలో వచ్చే వర్షాకాలంలో సకాలం రుతుపవనాలు ప్రవేశించి సాధారణ వర్షపాతం నమోదయ్యే ఛాన్స్ ఉన్నాయనేది ప్రభుత్వ, ప్రైవేటు వాతావరణ సంస్థల తొలి విడత అంచనాలు వెల్లడిస్తున్నాయి. దక్షిణాది పాటు, వాయువ్య, పడమర రాష్ట్రాలు, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో సాధారణ వర్షపాతం ఉంటుందని తేల్చాయి. జూన్ నెల ప్రారంభం కాగానే ఎల్‌నినో ప్రభావంవల్ల కేరళ, కర్ణాటక, గోవా, కొన్ని దక్షిణాది ప్రాంతాల్లో సాధారణం కంటే అధిక వర్షాలు కురుస్తాయని అంచనా. ఇక భారత వాతావరణ శాఖ రుతుపవనాలు, వర్షపాతం అంచనాలను ఈ నెల15వ తేదీన విడుదల చేయనుంది. సకాలం రుతుపవనాల రాక, సాధారణ వర్షపాతంతో వర్షాధార రైతులకు ఎంతో మేలు జరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. దేశంలో అత్యధిక మంది రైతులు వర్షాల మీద ఆధారపడి పంటలు ఖరీఫ్ పంటలను పండిస్తున్నారు. వర్షపాతం సాధారణం కంటే ఎక్కువ లేదా తక్కువ ఉన్నా ఇటువంటి ప్రాంతాల్లోని రైతులు భారీగా నష్టపోయే వీలుంది. అయితే గతఏడాది ఖరీఫ్ సీజన్‌లో కూడా ఇలాగే వాతావరణసంస్థలు అంచనా వేసినా రుతుపవనాల రాకతోపాటు, వర్షపాతంలో లోటు ఏర్పడింది. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రదేవ్‌తో పాటు, పలు రాష్ట్రాల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడి చివరకు రిజర్వాయర్లలో నీరు లేక ఖరీఫ్ పంటలు ఎండిపోయాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఖరీఫ్ సీజనుపై తెలుగు రాష్ట్రాల్లో ఒక పక్క ఆందోళన ఉన్నా, మరోపక్క ఆశాజనకంగా ఉంటుందనే ఆశ కూడా రైతుల్లో ఉంది. వచ్చే ఖరీఫ్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎరువులపై భారీగా రాయితీని ఇచ్చేందుకు కేంద్రం రూ.24,420 కోట్లను కేటాయించింది. దీంతో ఖరీఫ్ పంటకు ఫాస్పేటిక్, పొటాష్ తదితర ఎరువులపై సబ్సిడీగా ఖర్చు చేయనుంది. నత్రజని కిలోకు రూ.47.02, ఫాస్పేట్ రూ.28.72 ,పొటాష్ రూ.2.38, సల్ఫర్‌పై సబ్సిడీగా కిలోకు రూ.1.89గా నిర్ణయించింది. డిఏపికి 50 కిలోలబస్తాకు రూ.1,350,ఎంఒపి ఒక్కో బ్యాగ్‌కు రూ.1,670, ఎన్‌పికెకు రూ.1,470 చొప్పున అందుబాటులో ఉంచుతోంది.కాగా తెలంగాణలో వచ్చే నెలలోనప్రారంభమయ్యే ఖరీఫ్ (వానాకాలం) సీజనులో అన్ని పంటలూ కలిపి మొత్తంగా 1.50 కోట్ల ఎకరాల్లో సాగవుతాయని వ్యవసాయశాఖ అంచనా. ఇందులో ప్రధానంగా 65 లక్షల ఎకరాల్లో వరి, మరో 60.53 లక్షల ఎకరాల్లో పత్తి ఉంటుంది. అలాగే 10లక్షల ఎకరాల్లో మొక్కజొన్న, సోయాబీన్, కందులు 5 లక్షల ఎకరాలు, మినుములు, చిరుధాన్యాల తదితర పంటలు కలిపి మరో 2 లక్షల ఎకరాల్లో, వేరుశెనగ, పెసలు, జొన్న లక్షఎకరాల చొప్పున సాగు చేస్తారని



అంచనా. ఇందుకుగాను 16.50 లక్షల క్వింటాళ్ల వరి విత్తనాలు, 121.16 లక్షల ప్యాకెట్ల పత్తి, 48 వేల క్వింటాళ్ల మొక్కజొన్న విత్తనాలను సిద్ధం చేస్తోంది. ఇక 4.50లక్షల టన్నుల యూరియాను బఫ్ స్టాక్‌గా ఉంచాలని నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా 24 లక్షల టన్నుల మేరఎరువులు అవసరం అవుతాయని ప్రతిపాదించింది. ఇందులో ఒక్క యూరియానే 10.40లక్షల టన్నులు వినియోగం అవుతుందని లెక్కకట్టింది. డిఎపి 2.40 లక్షల టన్నులు, ఎన్‌పికె 10 లక్షల టన్నులు, ఎంఒపి 60 వేల టన్నులు, ఎస్ఎస్‌పి 1 లక్ష టన్నుల మేర రైతులకు అందుబాటులో ఉంచాలని నిర్ణయించింది.అలాగే అత్యధికంగా మే, జూన్ నెలల్లో ఒక్కో నెలకు 4.60 లక్షల టన్నుల చొప్పున ఎరువులను సిద్ధం చేయనుంది. ఈ విధంగా ఈరెండు నెలలకు 9.20లక్షల టన్నుల ఎరువులను కేటాయించనుంది.ఇక ఖరీఫ్ పంటల రుణ పరిమితిని 10 శాతం చొప్పున పెంచుతూ రాష్ట్ర స్థాయి సాంకేతిక కమిటీ సిరఫారసు చేసింది. ఎకరానికి వరికి రూ.45 వేలు, విత్తన వరి రూ.50 వేలు, జొన్న రూ.20 వేలు, సజ్జ రూ.17 వేలు, మొక్కజొన్న రూ.34వేలు,కంది రూ.24 వేలు, మినుము రూ.21 వేలు, పెసర రూ.22 వేలు, వేరుశెనగ రూ.30 వేలు, నువ్వులు రూ.21 వేలు, పత్తి రూ.46 వేలు, చెరకు రూ.84 వేలు పెంచుతూ సిఫారసు చేసింది. అయితే ఏటా పెరుగుతున్న పెట్టుబడులకు అనుగుణంగా మాత్రం ఈ పెంపుదల ఉండటం లేదు. దీంతో వచ్చే పంటలు పండించేందుకు అవసరమైన పెట్టుబడి కోసం ప్రైవేటుకు అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి రైతులకు ఏర్పడుతోంది. మరోపక్క ఖరీఫ్ నుండి కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ బీమా యోజన (పిఎంఎఫ్‌బివై) పంటల బీమా పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది.ఇందుకుగాను రైతులు చెల్లించాల్సిన బీమా ప్రీమియంలో 50 శాతం మేర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. ఇందులో రాష్ట్ర వాటాగా ఖరీఫ్, రబీ సీజన్లకు రూ.3 వేల కోట్ల మేర భరించాల్సి ఉంటుందని అంచనా. పంట నష్టాన్ని ఇప్పటి వరకూ మండలం యూనిట్‌గా తీసుకుని అంచనా వేసేవారు. దీనిపై పలు విమర్శలు, అభ్యంతరాలు రావడంతో ఇప్పుడు గ్రామాన్ని యూనిట్‌గా తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలో 2019-20 సంవత్సరం నుండి పంటల బీమాను గత ప్రభుత్వం నిలిపివేసింది. అప్పటి నుండి రాష్ట్రంలో పంటల బీమా పథకం ఏదీ అమల్లో లేకుండా పోయింది. ఫలితంగా అకాల వర్షాలు, వడ గండ్ల వానలు, కరువు పరిస్థితులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు బీమా పరిహారం లేకుండా పోయింది. తాజాగా ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ప్రధానమంత్రి ఫసల్ బీమాలో చేరుతుండటంతో ప్రకృతి వైపరీత్యాల నుండి పంటలు, రైతులను కాపాడే వీలు కలుగనుంది. కాగా ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్‌లోఅన్ని పంటలు కలిపి దాదాపు 90 లక్షల ఎకరాల్లో సాగు చేసేవీలుంది. ఇందులో వరివిస్తీర్ణం సుమారు 41 లక్షల ఎకరాలు కాగా, వేరుశెనగ 19 లక్షల ఎకారాలు, 15 లక్షల ఎకరాల్లో పత్తి, 7 లక్షల ఎకరాల్లో కందులు, 4లక్షల ఎకరాల్లో చెరకు, 3లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేసే వీలుంది.ఇందుకు గాను మొత్తం సుమారు 200 కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో 7 లక్షల క్వింటాళ్ళ వరకూ విత్తనాలను సబ్సిడీపై అందించాలని ఆంధ్రప్రదేశ్ సర్కార్ నిర్ణయించింది. వరి విత్తనాలను జూన్ మొదటి వారంలో, వేరుశెనగ విత్తనాలను ఈ నెల మూడవ వారం నుండి పంపిణీ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లుచేస్తోంది. గిరిజన ప్రాంతాల్లో వరి, వేరుశెనగ విత్తనాలను త్వరలో పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తోంది. వచ్చే ఖరీఫ్ సీజనుకు సంబంధించి పత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయల విత్తనాలను రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకే) ద్వారా అందించే ఏర్పాట్లు చేసింది. ఇదే సమయంలో విత్తనాలతో పాటు దాదాపు 19లక్షల టన్నుల ఎరువులను కూడా ఖరీఫ్ సీజన్‌ల పంపిణీ చేయనుంది. ప్రధానంగా రైతులకు ఎరువుల కొరత రాకుండా ఆర్బీకేల్లో సుమారు 2 లక్షల టన్నుల వరకూ ఎరువులు నిల్వలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.ఇక ఈ ఆర్బీకేల ద్వారా వచ్చే ఖరీఫ్ సీజనులో 30 శాతం ఎరువులు, 10శాతం పురుగు మందుల పంపిణీ చేపట్టాని లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ●

---

ఒడిశా

అందరిదీ ఒకదారి..ఒడిశాది మరోదారి అంటుంటారు. దానికి కారణం సిఎం నవీన్‌పట్నాయక్ విలక్షణ విధానాలే. ఆయన ఎవరికీ శత్రువుకాదు. కానీ రాసుకు పూసుకు తిరిగే మిత్రుడూ కాదు. అటు లోక్‌సభ ఎన్నికలతోపాటు ఒడిశా అసెంబ్లీకి కూడా ఇప్పుడే ఎన్నికలు జరుగుతూండడంతో నవీన్‌ను ఎలాగైనా తమవైపు తిప్పుకొనడానికి బిజెపి, కాంగ్రెస్‌లు ప్రయత్నించి విఫలమైన తరుణంలో ఒడిశాలోఎటువంటి ఫలితాలు లభిస్తాయనేది ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది. తండ్రి బిజూపట్నాయక్ కంటె ఒడిశాలో బలమైనముద్ర వేసిన నేతగా, సిఎంగా నవీన్‌కు దేశమంతా మంచి పేరు ప్రతిష్టలే ఉన్నాయి. ఏవోకొన్ని ఆరోపణలున్నా అవినీతి కుంభకోణాలలో వినిపించని పేరు ఆయనది. 'నేను, నారాష్ట్రం' అనుకోవడమే తప్ప జాతీయ రాజకీయాలలోకి ఎగబాకాలనీ, ప్రధానమంత్రి కావాలనీ తపించని నేత కూడా ఆయనే. ఆయన సమకాలికులలో ఇతర సిఎంలందరూ ఏదోవిధంగా జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పి పిఎం అవ్వాలనుకున్నవారే.మమత, మాయావతి, జయలలిత, చంద్రబాబు, ములాయంసింగ్..ఇలా చాలామంది ముఖ్యమంత్రులు జాతీయ రాజకీయాలలో చక్రం తిప్పారుగాని, నవీన్ మాత్రం ఒడిశా దాటి వెళ్లడానికి అంతగా ఎప్పుడూ ప్రయత్నించలేదనే చెప్పాలి. అందుకేనేమో! సిఎంగా దేశంలో సరికొత్త రికార్డు సృష్టించిన జ్యోతిబసు కంటె ముందుకు వెళ్లారు. సిక్కిం మాజీ సిఎం పవన్‌కుమార్ చామ్లింగ్ ఒక్కరికే 24సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన రికార్డు ఉంది. ఆయన తర్వాత ఇంతకుముందు బెంగాల్ మాజీ సిఎం జ్యోతిబసు రెండోస్థానంలో ఉన్నారు. కానీ ఇప్పుడాస్థానాన్ని నవీన్ పట్నాయక్ ఆక్రమించారు. ప్రస్తుతం ఐదోసారి సిఎంగా కొనసాగుతున్న నవీన్ వచ్చేవారం ఒడిశా అసెంబ్లీకి జరిగే ఎన్నికల్లో మళ్లీ విజయం సాధిస్తే దేశంలో అత్యధికకాలం పదవిలో ఉన్న సిఎం స్థానాన్ని అధిరోహిస్తారు. 1997 నుంచి బిజూ జనతాదళ్ (బిజెడి) అధ్యక్షుడిగా ఉన్న నవీన్ ఈసారి అధికారంలోకి రాకుండా అడ్డుకోనడానికి బిజెపి చాలా గట్టి ప్రయత్నాలే చేస్తోంది. నిజానికి ప్రధాని మోడీకి నవీన్ మిత్రుడే. అందుకే పొత్తు పెట్టుకోవాలని బిజెపి చాలా ప్రయత్నాలు చేసింది.

# మళ్లీ అదే గాలి!

ఎ.వి.వి ప్రసాద్

కానీ వాటన్నిటిని సున్నితంగానే తిరస్కరించి బిజెడి ఒంటరిగానే బరిలోకి దిగింది. గతంలో 2000 సంవత్సరంలో బిజెపితో కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నవీన్ తర్వాత పొత్తు బెడిసికొట్టడంతో ఒంటరిగానే దూసుకుపోతున్నారు. బిజూపట్నాయక్ అంటే ప్రధాన మోడీకి చాలా ఇష్టం. ఆ కారణంతోనే ఈ ఎన్నికలలో బిజెడితో పొత్తుకుదుర్చుకుని ఎంపి సీట్లు మరిన్ని సాధించాలని మోడీ ప్రయత్నించారు.



నవీన్ పట్నాయక్

అయితే అది సాగకపోవడంతో కీలకరాష్ట్రమైన ఒడిశాపై బిజెపి ఆశలు వదులుకో వలసిన పరిస్థితి ఏర్పడింది. బిజెపి పూర్తిగా మోడీ ఆకర్షణపైఆధారపడి ఉన్నట్లుగా, బిజెడి నవీన్ పట్నాయక్‌పై ఆధారపడి ఉంది. అయితే వారిద్దరి మధ్య పొత్తు కుదరకపోవడంతో, ఆ అవకాశాన్ని తాను ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ యత్నించింది. ఓట్ల శాతాన్ని పెంచుకొని పూర్వవైభవం సాధించాలన్నది కాంగ్రెస్ ధ్యేయం.బిజెపి, బిజెడి ఒక్కటే అనే వాదనతో కాంగ్రెస్ ప్రచారం చేస్తున్నా, నవీన్ అభివృద్ధి కార్యక్రమాలు తమను మళ్లీ అధికారంలోకి తెస్తాయని బిజెడి భావిస్తోంది. సీట్ల పంపిణి కుదరకపోవడంతో ఆ రెండుపార్టీలు దూరంగానే ఉన్నా లోపాయికారీగా మద్దతు ఇచ్చుకుంటున్నాయనే అభిప్రాయం వినిపిస్తోంది.గతంలో బిజెడి, కాంగ్రెస్ మధ్య పోటీ ఎక్కువ ఉండేది. 2019లో కాంగ్రెస్‌ను వెనక్కి నెట్టి బిజెపి ముందుకు వచ్చింది. ఆ సంవత్సరం బిజెడి 12 లోక్‌సభ, 112 అసెంబ్లీ సీట్లు దక్కించుకోగా, బిజెపి 8 లోక్‌సభ, 23 అసెంబ్లీ స్థానాలలో విజయం సాధించింది. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క లోక్‌సభ, 9అసెంబ్లీ సీట్లు మాత్రమే లభించాయి. ఆ తర్వాత నుంచి కాంగ్రెస్ ఒక ప్రతిపక్షంగా కూడా కనిపించలేకపోయింది. గతంలో సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న కాంగ్రెస్ తరువాత క్రమంగా పట్టు కోల్పోవడంతో బిజెడి తెరపైకి వచ్చింది. అధికారంలో బిజెడి కొనసాగినా, బిజెపి కూడా ఆతానులో ముక్కలాగే చెలామణి అయింది. ఆ క్రమంలో కాంగ్రెస్ పూర్తిగా నష్టపోయింది. 2019లో బాగా బలహీనపడి మూడోస్థానానికి వచ్చిన కాంగ్రెస్ ఈసారి బిజెడి, బిజెపి వ్యతిరేక ఓట్లు సాధించేందుకు గాలం వేస్తోంది. కాంగ్రెస్ ఓట్ల శాతం పెరిగితే దాని వల్ల బిజెడికి లాభంచేకూరుతుంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు కాంగ్రెస్, బిజెడి మధ్య చీలడంవల్ల ప్రయోజనం బిజెడికే ఎక్కువ కలుగుతుంది. అదే జరిగితే పాతికేళ్ల నవీన్ పాలనకు తెరపడుతుంది. కానీ అది జరగదనీ, ఈపర్యాయం కూడా నవీన్ పట్నాయక్‌నే ముఖ్యమంత్రి పదవి వరిస్తుందనీ బిజెడి నేతలుపేర్కొంటున్నారు. అసెంబ్లీ దక్కకపోయినా, లోక్‌సభ సీట్లు తమకు ఎక్కువగా లభిస్తే చాలునన్న తీరుతో బిజెపి కనిపిస్తోంది. ప్రధాని మోడీ ఒడిశాలో పలుమార్లు ప్రచారంలో పాల్గొనడమేగాక,ఈసారి పునర్వైభవంతో ఓట్లు సాధించాలని భావించారు. అయితే బిజెడి నిశ్శబ్దంగా ముందుకు దూసుకుపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. ప్రస్తుతం లోక్‌సభతోపాటు ఎపి, ఒడిశా, అరుణాచల్, సిక్కిం అసెంబ్లీకు కూడా ఎన్నికలు జరుగుతున్నాయి. రేపు అంటే 13న రాష్ట్రంలో మొదటి విడతపోలింగ్ జరుగనుంది. తర్వాత 20,25, జూన్ 1న జరిగే మరో మూడు విడతల్లో కూడా రాష్ట్రంలో పోలింగ్ జరుగనుంది. ఈ ఎన్నికల్లో మళ్లీ బిజెడి విజయం సాధిస్తే పట్నాయక్ దేశంలోని ముఖ్యమంత్రులలో అగ్రస్థానం అధిరోహిస్తారనే చెప్పాలి. 21లోక్‌సభ సీట్లలో బిజెపి గత ఎన్నికల్లో 8చోట్ల విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో 400 సీట్లు దాటుతాయి. అందుకే అసెంబ్లీ సీట్లలో బిజెపి మద్దతు, లోక్‌సభ సీట్లలో బిజెడి మద్దతు పొందడానికి ఆరెండు పార్టీలు వ్యూహం పన్నినట్లు తెలుస్తోంది. ఓటర్లు ఏం చెబుతారో చూడాలి. ●

---

లిథువేనియా

ఐరోపా ఖండంలోని అత్యంత కీలక దేశంగా ఉన్న లిథువేనియాలో జరిగిన అధ్యక్ష ఎన్నికలపై యూరోదేశాలు అత్యంత ఆసక్తి చూపిస్తున్నాయి.ప్రస్తుత అధ్యక్షుడు గిటనస్ నౌసేడా రెండోసారి అధ్యక్షపదవి చేపట్టేందుకు శక్తివంచనలేకుండా వ్యూహాలు అమలుచేసారు.ఓవక్క ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న దండయాత్రలో తనపట్టును పెంచుకుంటున్నదన్న భావన పెరుగుతున్న తరుణంలో జరిగిన అధ్యక్ష ఎన్నికలు అత్యంతకీలకంగా మారుతున్నాయి. ఇప్పటివరకూ లేని విధంగా లిథువేనియా ద్వంద్వ పౌరసత్వ చట్టం అమలుకు పౌరులు మొగ్గుచూపుతున్నారు. వీటికితోడు ఆర్థికస్థితి పరంగా లిథువేనియా పరిపుష్టిగానే ఉన్నా రాజకీయ చైతన్యం ఎక్కువ.ఈనెల 12వ తేదీజరిగిన ఎన్నికల్లో ఎవరు గెలవాలన్నా 50శాతానికిపైగా ఓట్లు సాధించాల్సి ఉంటుంది. సుమారుగా 30 లక్షలకు మించని జనాభా ఉన్న దేశమైన లిథువేనియా స్వతంత్ర దేశంగా ఏర్పడిన తర్వాత పలు సంస్కరణలు కూడా చేసింది.తూర్పున బెలారస్, ఉత్తరానలాత్వియా, పోలండ్, రష్యాలో భాగంగా ఉన్న కాలినన్‌గ్రాడ్ ఆగ్నేయంగాను ఉన్న లిథువేనియాకు స్వీడన్‌తోకూడా జలవనరుల సరిహద్దులున్నాయి. ఈనెల 26వ తేదీ తర్వాత వెలువడనున్న ఫలితాల్లో నౌసేడాభవిష్యత్తు తెలిపోతుంది. ప్రస్తుత అధ్యక్ష ఎన్నికల్లో దేశభద్రత, విదేశాంగ విధానాలు కీలకంగా పనిచేసాయి. అధ్యక్షుడే ఇక్కడ సాయుధదళాలకు సుప్రీం కమాండర్‌గా ఉంటారు. యూరోపియన్ యూనియన్‌లో చేరిక తర్వాత నాటో సభ్యత్వంతో ఉన్న లిథువేనియా అధ్యక్ష ఎన్నికలపై యూరోదేశాలుకూడా ఎక్కువ ఆసక్తితో ఉన్నాయి. ఉక్రెయిన్‌పై పట్టు సాధిస్తున్న రష్యాఅంతరంగ వ్యూహాలపై ఈదేశంతోపాటు పక్కనేఉన్న ఎస్తోనియా, లాత్వియాలకు కూడా ఆందోళన ఉంది. ఈమూడు దేశాలు కూడా సోవియట్ యూనియన్ విచ్ఛిన్నంతర్వాత స్వతంత్ర దేశాలుగా ప్రకటించుకున్నాయి.యూరో యూనియన్‌లో చేరడంతోపాటు నాటోసభ్యత్వంతో కూడాఉన్నాయి. ఇప్పుడు అదే రష్యాకు కడుపుమంట అవుతున్నది. ఉక్రెయిన్ తర్వాత రష్యా మూడింటిపైనా ఫోకస్ పెంచుతుందన్నఆందోళన ఉన్న తరుణంలో లిథువేనియాలో జరిగినఅధ్యక్ష ఎన్నికలు మళ్లీ నౌసేడాకు అధికారం రావాలనే

# నౌసేడాకే పగ్గాలు!

గన్ని మోహన్

పౌరులు కోరుకుంటున్నారు. నౌసేడా వాస్తవానికి ఉక్రెయిన్‌కు బలమైన మద్దతుదారుగా నిలిచారు. అంతేకాకుండా అనేకమందికి ఆశ్రయం కూడా కల్పించారు. రష్యా అణిచివేతకు గురైన వేలాది మందితోపాటు బెలారస్‌నుంచి వచ్చిన పౌరులకు ఆశ్రయం కల్పించింది. 2019 ఎన్నికల్లో భారీ మెజార్టీతో ఎన్నికైన నౌసేడా మరోసారి అధ్యక్ష పదవికి ఎన్నికయ్యేందుకు శక్తివంచనలేకుండా



గిటనస్ నౌసేడా

వ్యూహాలు అమలు చేస్తున్నారు.ప్రత్యర్థులుప్రముఖ న్యాయవాది ఇగ్నాస్‌వేగేలేతోపాటు ప్రధాన మంత్రి ఇన్‌గ్రిడా సైమోనైట్‌కూడా పోటీలో ఉన్నారు. ఓటర్లలో ఎక్కువమంది నౌసేడాకే మద్దతిస్తున్నారని కూడా కచ్చితంగా చెప్పలేని స్థితి నెలకొంది. నౌసేడా కంటే ప్రధాని ఇన్‌గ్రిడా సైమోనైట్‌కు పాలనానుభవం ఎక్కువ ఉన్నందున అటువైపు కూడా మొగ్గుచూపిస్తున్నారు. ఆర్థికమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సైమోనైట్ 2020లో ప్రధానిగా ఎన్నికయ్యారు. ప్రస్తుత ఎన్నికలపరంగా సర్వేలను చూస్తుంటే రెండోస్థానంలో ప్రధాని ఇన్‌గ్రిడాలు నిలిచారు.వీరిద్దరూ కూడా ఉక్రెయిన్‌కు మద్దతిచ్చినవారే. మిలిటరీసాయం అందించినవారే.అదే ఇపుడు చిక్కులు తెస్తోందని పౌరులు కలవరపడుతున్నారు. నాటో సభ్యత్వంతోపాటు ఉక్రెయిన్‌కు మిలిటరీ సాయంపై రష్యా గుర్రుగా ఉన్న సంగతి తెలిసిందే. అందులోనూ పుతిన్ దృష్టిపెట్టాడంటే కక్ష సాధించుకునేంతవరకూ ఎవ్వరినీ వదలరన్నది నగ్నసత్యం. అందువల్లనే ఈమూడుదేశాలు తమభవిష్యత్తుపై ఆందోళనతో ఉన్నాయి.దీనికితోడు వీరిద్దరూ కూడా రక్షణరంగ వ్యయాన్ని జిడిపిలో నాలుగుశాతానికి పెంచారు. ఈ పెంపువెనుక ఉక్రెయిన్‌కు మిలిటరీ సాయం ఉందనే రష్యా అనుమానిస్తోంది. అందువల్ల ఉక్రెయిన్ స్వాధీనం తర్వాత రష్యా తప్పకుండా స్వాతంత్ర్యం ప్రకటించుకున్న ఈమూడు దేశాలపైనా దృష్టిసారించే అవకాశం లేకపోలేదు. ఈ అంశాన్ని ఇక పక్కనపెడితే ఇప్పుడు దేశపౌరులు ద్వంద్వ పౌరసత్వానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందుకోసం రాజ్యాంగ సవరణ తప్పని సరి. నౌసేడా అధికారంలోకి వస్తే ఈ ద్వంద్వ పౌరసత్వంకోసం ప్రాధాన్యతనివ్వాల్సి ఉంది. ఇప్పటివరకూ ఉన్న నిబంధనలు చూస్తేమరోదేశ పౌరసత్వం కోరుకుంటే లిథువేనియా పౌరసత్వాన్ని వదులుకోవాలి.ద్వంద్వ పౌరసత్వం కావాలని మెజార్టీ పౌరులు కోరుతున్నారు. ఇందుకోసం స్నేహపూర్వక దేశాల పౌరసత్వం తీసుకోవచ్చన్న భావనను వ్యక్తం చేస్తున్నారు.2019లో ఒకసారి ప్రయత్నించినా రిఫరెండమ్‌లో 50కంటే తక్కువ శాతం రావడంతో ప్రయత్నం విఫలం అయింది. ఈద్వంద్వ పౌరనసత్వం వల్ల జనాభా 35లక్షల నుంచి 28 మిలియన్లకు తగ్గిపోయిందన్నభావన పాలకుల్లో ఉంది.రాజ్యాంగసవరణకు విముఖంగా ఉన్నా మెజార్టీ ప్రజల మనోభావాలను గుర్తించకపోతే ఎన్నికల్లో నెగ్గుకు రావడం కష్టం అన్న భావన పెరిగింది. ఇందుకోసం 1992 నాటి రాజ్యాంగానికి విధిగా మళ్లీ సవరణలు చేయాల్సిందే. జన్మతహా లిథువేనియా పౌరసత్వం ఉండి తమ మిత్రదేశాల్లో ఏదోఒక దేశం పౌరసత్వం పొందేందుకు వీలుగా సవరణలు తీసుకురావాలి.వాస్తవానికి ఐరోపా కూటమిలో ఏదేశంలో పౌరసత్వం ఉన్నా ఆకూటమి దేశాల్లో స్వేచ్ఛగా పర్యటించేందుకు కొంత వెసులుబాటుఉంది. లిథువేనియాపరంగా చూస్తే దేశ పౌరులుయూరోయేతర దేశాల్లో పౌరసత్వం ఆశిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఆర్థిక సుస్థిరత,స్వేచ్ఛా జీవనశైలికి పెట్టింది పేరుగా ఉన్న లిథువేనియా అధ్యక్ష ఎన్నికల రాజకీయాలు ఇప్పుడు ఈ ద్వంద్వ పౌరసత్వం చుట్టూ తిరుగుతున్నాయి. అందువల్లనే ఇప్పుడు నౌసేడా ద్వంద్వపౌరసత్వం పట్ల సానుకూలంగానే ఉండటంతో ఎన్నికల్లో ఆయనదే మళ్లీ హవా అని తెలిపోయింది. ●

---

# అంబేద్కర్ లౌకిక వాదాన్ని వక్రీకరిస్తున్న పార్టీలు!



డాక్టర్ కత్తి పద్మారావు

భారతదేశంలో సూర్యతాపంతో పాటు ఎన్నికల వేడి పెరుగుతుంది.2024వ లోక్‌సభ ఎన్నికల్లో కృత్రిమ హామీల తుఫాను ఇబ్బడి ముబ్బడిగా కురిపిస్తున్నారు అన్ని పార్టీలవారు. అటు ఎన్డీయే, ఇటు ఇండియా కూటమి పోటీలు పడి వాగ్దానాలు చేస్తున్నాయి. ఎన్డీయే కూటమి ప్రధానంగా మతం కేంద్రంగా హిందూ వాదాన్ని బలపరుస్తుంది. రాజ్యాంగానికి, పోయిన ఐదేళ్లలోనే ఎన్డీయే కూటమి తూట్లు పొడుస్తూ వచ్చింది. ముఖ్యంగా భారతదేశంలో అంతర్గతంగా దాగి ఉన్న కులాధిపత్యం, అస్పృశ్యతా భావన, మనస్మృతి, వర్గ తత్వాలను బౌద్ధికంగా, భౌతికంగా విస్తృతం చేయడానికి ప్రయత్నం చేసింది ఎన్డీయే ప్రభుత్వం. అందుకే ప్రత్యామ్నాయంగా ఇండియా కూటమిలో ప్రధాన పార్టీ అయిన కాంగ్రెస్ న్యాయపత్ర పేరిట కాంగ్రెస్ ఏప్రిల్ ఆరున మేనిఫెస్టో విడుదల చేసింది. ఇందులో రాజ్యాంగ రక్షణకు, ముస్లిం రిజర్వేషన్ రక్షణకు వారు ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో మోడీ ఇటీవల నేనేఅసలైన రాజ్యాంగ పరిరక్షకుడిని అని ప్రకటనలు ఇస్తున్నాడు. పైగా అంబేద్కర్ పేరు చెప్పి రాజ్యాంగ పీఠికలో లౌకికవాదాన్ని చేర్చటం కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పని భారతీయ జనతాపార్టీ ప్రధాన కార్యదర్శి దుష్యంత్ కుమార్ ఢిల్లీలోని తన ప్రధాన పార్టీ కార్యాలయంలోనే మాట్లాడడం ఆశ్చర్యాన్ని గొలుపుతుంది. నిజానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అంతా సెక్యులర్ భావజాలంతో నిండి ఉంది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక, ఆర్థిక శాస్త్రంపై వివరణ ఇస్తూ భారతదేశంలో దళితులు అస్పృశ్యత నుంచి బయటపడటానికి కారణం మనుస్మృతి భావజాల ప్రచారమేనని నొక్కి వక్కాణించారు. ఈ సందర్భంగా ఆయన భారతదేశంలో అస్పృశ్యత నివారణ కాకుండా భారతదేశం తాత్కాలికంగా రాజకీయంగా స్వాతంత్ర్యం పొందవచ్చు. కానీ అది ఎప్పుడూ ఇతర దేశాలకు తాకట్టులో ఉంటుంది. ఈసందర్భంగా ఆయన దళితులకు పిలుపునిస్తూ ఈ దుర్భరమైన, దుస్సాహసమైన దారుణమైన జీవితాలతో భూమికి భారంగా మీరు జీవించడానికి కారణం వర్ణవాదం, కులవాదం, అస్పృశ్యత ఆచరణ. వీటిని మీరు ఎదిరించి పోరాడాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ప్రజలను చైతన్యవంతులు చేయడంలో కొత్త పుంతలు తొక్కారు. ఆయన నిర్మాణ కర్త. భారతదేశాన్ని పునర్మించి ఎన్నో ప్రాజెక్టులు, కార్యక్రమాలు, కార్యాచరణ పథకాలు అందించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్థిక శాస్త్రవేత్త, దళితులకు శ్రమ నుండి సంపదను సృష్టించి ఆత్మస్థైర్యాన్ని ఇచ్చారు. దళితులకు ఆత్మగౌరవంగా బతకడం నేర్పారు. శ్రమతో బతకండి సంపదలు సృష్టించి మిగుల్చుకోండి. కొంత సంపద మీ సమాజానికి వినియోగించండి. చెడ్డ అలవాట్లు మానుకోండి. నీతిగా బతకండి. నిజాయితీగా జీవించండి. ఆత్మీయంగా ఉండండి. ఆహారం పంచుకోండి అని దళితులకు బోధించారు. అందుకే అంబేద్కర్ మహా బోధకుడు అయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను రాజకీయ పార్టీలు తమకు అనుకూలంగా ప్రచారం చేసుకునే క్రమంలో ఆయన భావాలను వక్రీకరించడం ఈ మధ్యకాలంలో విపరీతంగా పెరిగింది. బిజెపి వాళ్లు, ఆర్ఎస్ఎస్ వారు ఎంతగా దాన్ని అన్వయించాలని ప్రయత్నించినా ఆయన భావాలు పూర్తిగా వారికి ప్రత్యామ్నాయమైనవి అని స్పష్టమవుతుంది. ముఖ్యంగా అంబేద్కర్ ప్రపంచ మేధావిగా వెలుగొందడానికి కారణం మనుస్మృతికి ప్రత్యామ్నాయంగా భారత రాజ్యాంగాన్ని నిర్మించడమే. భారత రాజ్యాంగం 15వ ఆర్టికల్ కులతత్వాన్ని పూర్తిగా నిరాకరిస్తుంది. 17వ ఆర్టికల్ అస్పృశ్యత నివారణను స్పష్టం చేస్తుంది. ముఖ్యంగా అంబేద్కర్ కులం భారతదేశ సామాజిక ఆర్థిక రాజకీయ సాంస్కృతిక ఉన్నతికి గొడ్డలిపెట్టు అని చెప్పారు. కులం ఒక మురికి కూపం అని, అందులో జొరబడ్డ వారు జ్ఞానసముపార్జన చేయలేరని, సమాజాన్ని సమతుల్యంగా చూడలేరని, సామాజిక భవితవ్యానికి బాటలు



వేయలేరని, అంబేద్కర్ స్పష్టం చేశారు. అందుకే ఆయన 'రెనడే, గాంధీ, జిన్నా' అనే గ్రంథంలో వ్యక్తి ఎంత గొప్పవాడైనా భారతదేశంలో వర్ణతత్వం, కులతత్వం మూఢాచారం, స్త్రీ ద్వేషం ఉన్నవాడు ఒక సందేశకుడిగా ఎదగలేడని స్పష్టం చేశారు. ఇందులో ఆయనే వ్యక్తిత్వ నిర్మాణ సూత్రాలను రెనడేని అన్వయిస్తూ రెనడే బ్రాహ్మణుడిగా పుట్టినా ఒక సంస్కర్తగా, ఒక పరిణామ వాదిగా, ఒక విద్యున్నత భావ ప్రభంజనుడిగా ప్రజ్వలించడానికి కారణం ఆయనలోని కులరహిత భావ చైతన్యమే అని స్పష్టం చేశారు. అదే మహాత్మాగాంధీ వర్ణతత్వాన్ని సమర్థిస్తున్నారు. జిన్నా మతతత్వాన్ని సమర్థిస్తున్నారు. అందువల్ల భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం మత,వర్ణ, వాద ఘర్షణలలో కకావికలం అవుతుందని చెప్పారు. డాక్టర బి.ఆర్ అంబేద్కర్ రాజకీయ జ్ఞాన తత్వజ్ఞుడు ప్రతి రాజకీయవాదికి రాజ్యాంగం అనేది దిక్సూచిగా ఉండాలి. రాజ్యాంగేతరమైన భావాలు కలవాళ్లు తమ సొంత భావాలతో సంస్థలు నిర్మించుకొని వాటికోసం పోరాడాలి తప్ప రాజ్యంలోకి ప్రవేశించి వారి భావజలాలను ప్రజల మీద రుద్దకూడదు అని అంబేద్కర్ చెప్పారు. నేడు భారతదేశ ఆర్థిక సామాజిక సాంస్కృతికమైన సంక్షోభంలో ఉండటానికి పార్లమెంటు సభ్యులే కారణం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పార్లమెంటు సభ్యులకు ఒక రాజకీయ వ్యక్తిత్వం ఉండాలని చెప్పారు. తాము గెలిచిన నియోజకవర్గంలో కనీసం నివాసగృహం లేనివారు, మొత్తం ఐదు సంవత్సరాలలో కనీసం ఐదుసార్లు అయినా పార్లమెంటు నియోజకవర్గాన్ని పర్యవేక్షించనివారు,రాష్ట్రాన్ని గురించి కానీ, నియోజకవర్గ సమస్యలను గురించి కానీ ఒక్కసారైనా మాట్లాడని వారి సంఖ్య ఎక్కువగా ఉంది. దీనివల్ల పార్లమెంట్లో జరుగుతున్న చర్చల్లో ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? నిరుద్యోగం ఎందుకు వికృతి అవుతుంది? స్త్రీలపై అత్యాచారాలు ఎందుకు పెరుగుతున్నాయి? కోటీశ్వరులు మరింత ధనాధిపతులు ఎందుకు అవుతున్నారు? దళితుల మీద దాడులు ఎందుకు జరుగుతున్నాయి? వలస కూలీల జీవితాలు అంత దుర్భరంగా ఎందుకు ఉంటున్నాయి? పట్టణాలు ఎడారులుగా ఎందుకు మారుతున్నాయి? ఈ అంశాల మీద దేశవ్యాప్తంగా చర్చించే వాళ్లు తక్కువ అయ్యారు. చివరకు పార్లమెంటు భవనం కూడా మతీకరించే విధానాలు మోడీ గారి ప్రభుత్వంలో పెరిగాయి. సామాజిక జీవితం లేని, కుటుంబ జీవితంలోని యోగులు, స్వాములు, ఎంపిలుగా మారి పార్లమెంటులో మత నినాదాలు ఇచ్చేస్థాయికి పార్లమెంటు దిగజారింది. ప్రతి పార్లమెంటు సభ్యుని చేతిలో భారత రాజ్యాంగ ప్రతి ఉండాలని నిబంధన నియమించాల్సిన సందర్భం ఇది. పెద్దపెద్ద పట్టణాల్లో చదువుకున్న వాళ్లు, విజ్ఞత ఉన్నవాళ్లు ఓటు వేయడానికి బయటకు రావడం లేదు. పార్టీల వారీగా 45 శాతం కంటే నగరాల్లో ఓటు వినియోగం తగ్గుతుంది. కారణం ఏమిటి అంటే రాజ్యాంగ విలువలను రాజకీయ పార్టీలు విధ్వంసం చేస్తున్నాయనే భావన ఆలోచనపరుల్లో పెరుగుతుంది. ముఖ్యంగా భారతదేశం యువత మత్తుమందుల మత్తులో ఈదులాడుతుంది. ఈ రోజున భారతదేశంలోని యువతలో 50 శాతం మంది మత్తుమందులు తీసుకుంటున్నారు. నల్లమందు, కొకైన్, హెరాయిన్, మార్ఫింగ్, డెమోరాల్, డార్వోన్, మేథోడాన్, వికోడిన్, ఆ క్లోకోడిన్, చెర్రస్ వంటి వాటితోపాటు డ్రగ్స్‌ను అనేక రూపాల్లో తీసుకొని ఆలోచనా శూన్యులుగా జీవిస్తున్నారు.ప్రపంచ జనాభాలో సుమారు 10శాతం మంది మాదకద్రవ్యాలకు బానిసలు అయితే మనదేశంలో యువత 30శాతం మంది మాదక ద్రవ్యాలకు బానిసలుగా ఉన్నారు. 1986 మార్చి 17న నార్కోటిక్ కంట్రోల్ బ్యూరోని ఢిల్లీలో ఏర్పాటు చేశారు. వారు ఇచ్చిన వివరాల ప్రకారం రెండువేల సంవత్సరంలో డ్రగ్స్‌కారణంగా 1.5లక్షల మంది మరణించారు. దీనంతటికీ కారణం మతంమత్తును ప్రచారంచేయడం, జ్ఞానశూన్యులుగా యువతను తయారు చేయడం.ఎన్నికల సందర్భంగా ఉద్వేగపూరితమైన ఉపన్యాసాలు,అసత్యభాషణలు రాజకీయ నాయకులు మానివేసి రాజ్యాంగం ఇచ్చిన మాట్లాడే హక్కుకు సత్య పరిమళాలు ప్రసరింప చేసినట్లయితే దేశంలో ప్రజాస్వామ్యం,సామ్యవాదం, లౌకికవాదం, కుల నిర్మూలన భావం, స్త్రీ విముక్తి భావన, స్త్రీ విముక్తి ఆచరణ, మానవ హక్కుల పర్యవేక్షణ జరుగుతాయి.అంబేద్కరయే లౌకికవాద దృక్పథానికి దిక్సూచి. ఆ మార్గంలో నడవాలి. ●

# కాంగ్రెస్‌కు విపక్ష హోదా కూడా దక్కదు

## ప్రధాని మోడీ జోస్యం

**భువనేశ్వర్, మే 11:** భారతీయ జనతా పార్టీ తొలిసారి ఒడిశా అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు సాధించి డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ అన్నారు. ఈ నెల 13న ఒడిశాలో కీలకమైన లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కాంధమాల్‌లో శనివారం జరిగిన ఎన్నికల ర్యాలీలో మోడీ మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికల్లో 400కు పైగా సీట్లలో ఎన్డీయే గెలువనుందని, విపక్షంలో కూర్చునేందుకు అవసరమైన సీట్లు కూడా కాంగ్రెస్‌కు రావని చెప్పారు. **కాంగ్రెస్‌కు 50 సీట్ల కంటే తక్కువే:** జూన్ 4న ఎన్డీయేకు 400కు పైగా సీట్లను కట్టబెట్టేందుకు దేశ ప్రజలు స్థిరనిశ్చయంతో ఉన్నారు. కాంగ్రెస్ కు విపక్షంలో కూర్చునేందుకు అవసరమైన సీట్లు కూడారావు. 50 కంటే తక్కువ సీట్లే వారికి వస్తాయి' అని మోడీ అన్నారు.



ఒడిశా ప్రజలు తన పట్ల అపారమైన ప్రేమ, మద్దతు కనబరుస్తున్నారని, ప్రజలు తనమీద ఉన్న నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా నిస్వార్థ సేవ చేస్తానని ప్రధాని హామీ ఇచ్చారు. 26 యేళ్ల క్రితం ఈరోజే అటల్‌బిహార్‌వాజపేయి ఇక్కడ పోఖ్రాన్ పరీక్ష నిర్వహించారని, అది ప్రపంచంలోని భారతీయులందరికీ గర్వకారణమైందని గుర్తు చేశారు. ప్రపంచానికి భారతదేశ సత్తాను తొలిసారి చాటిన సందర్భమిదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం పాకిస్థాన్ దగ్గర కూడా అణుశక్తి ఉందంటూ భారతీయుల మనసుల్లో భయాలు నాటుతోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ హయాంలో ఉగ్రదాడులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ఓటు బ్యాంకు భయాలే అందుకు కారణమని మోడీ విమర్శించారు. కాంగ్రెస్ బలహీనమైన మైండ్‌సెట్ కారణంగానే జమ్మూకశ్మీర్ ప్రజలు దశాబ్దాలుగా బాధితులయ్యారని అన్నారు. 26/11 దాడుల తర్వాతకూడా కాంగ్రెస్‌పార్టీ ఓటు బ్యాంకు భయాలతో ఎలాంటి దర్యాప్తు జరిపించ లేదన్నారు. వికసిత్ భారత్‌లో వికసిత్ ఒడిశా కోసం ప్రజల ఓటుచాలా ముఖ్యమంత్రి, మీ ఒక్క ఓటుతో ఇక్కడ డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏర్పడుతుందని, కమలం బటన్ నొక్కి బిజెపి అభ్యర్థి విజయానికి సహకరించాలని మోడీ పిలుపునిచ్చారు.

**ఒడిశాలో ఎన్ని జిల్లాలు ఉన్నాయో పేపర్ చూడకుండా చెప్పండి?: సిఎం నవీన్‌కు మోడీ సవాల్**

ఎన్నికల ప్రచారంలో ప్రధాన పార్టీలు విమర్శలు గుప్పించుకోవడం పరిపాటి. ఒడిశాలో మాత్రం అధికార బిజెడి, విపక్ష బిజెపి మధ్య మాత్రం పెద్దగా విమర్శలు చోటుచేసుకోవు. ఆసక్తికరంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం కాంధమాల్‌లో జరిగిన ఎన్నికల ప్రచారసభలో ముఖ్యమంత్రి, బిజెడి నేత నవీన్‌పట్నాయక్‌కు సవాల్ విసిరారు. ఒడిశాను సుదీర్ఘకాలంగా పాలించిన పట్నాయక్ పేపరు చూడకుండా అన్ని జిల్లాల పేర్లు చెప్పాలని ఛాలెంజ్ చేశారు. జిల్లాల పేర్లే ఆయన చెప్పలేకపోతే మీ బాధ ఆయనకు ఎలా తెలుస్తుంది?' అని ప్రధాని నిలదీశారు. రాష్ట్ర ప్రజల సామర్థ్యంపై ప్రభుత్వానికి నమ్మిక లేదని తాను అనుకుంటున్నానని, ఒడిశా గణనీయంగా అభివృద్ధి చెందడానికి అపనమ్మకమే అవరోధంగా నిలుస్తోందని అన్నారు. పర్యాటక రంగానికి విస్తృతమైన అవకాశాలు ఇక్కడ ఉన్నాయని మోడీ అన్నారు.

## అఫ్ఘాన్‌ను ముంచెత్తిన వరదలు: 300మంది మృతి



**కాబూల్, మే 11:** తాలిబన్ పాలిత దేశమైన ఆఫ్ఘనిస్తాన్‌ను ఆకస్మిక వరదలు ముంచెత్తాయి. ఉత్తర అఫ్గానిస్థాన్‌లో తాజాగా కురిసిన వర్షాలకు వరద పోటెత్తింది. దీంతో చాలా ప్రాంతాలు నీటమునిగాయి. వరదల కారణంగా భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఉత్తర అఫ్ఘానిస్తాన్‌లో వరదల కారణంగా ఒక్కరోజులోనే కనీసం 200 వందలమంది ప్రాణాలు కోల్పోయినట్లు తాలిబన్ అధికారులు ప్రకటించారు. అనేక ఇళ్లు వరదలకు కొట్టుకుపోయాయి. సుమారు 100 మందికి పైగా గాయ పడినట్లు చెప్పారు. బాగ్లాన్ ప్రావిన్స్‌లోని ఐదు జిల్లాలో భారీ వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతైనట్టు తెలిపారు. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు 100 మంది మరణించిన విషయం తెలిసిందే. ఈ విషాదం నుంచి కోలుకోకముందే మరోసారి వరదలూ ఆఫ్ఘాన్‌ను ముంచెత్తడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా ప్రాంతాలను వరదలు చుట్టుముట్టింది. దీంతో ప్రజలు ఎటు వెళ్లలేక ఇళ్లలోనే చిక్కుకు పోయిన పరిస్థితి రంగంలోకి దిగి అధికారులు వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టారు. ప్రజలు ఎటువెళ్లలేక ఇళ్లలోన చిక్కుకుపోయిన పరిస్థితి. వారిని రక్షించేందుకు చర్యలు చేపట్టారు. కాబూల్‌కు ఉత్తర అఫ్ఘానిస్థాన్‌ను కలిపే రహదారి మూసివేసినట్లు అధికారులు తెలిపారు. ఈ వర్షాలకు దాదాపు రెండు వేల ఇళ్లు, మసీదుల, పాఠశాలలు దెబ్బతిన్నట్టు తెలిపారు.

## రష్యాప్రధాన మంత్రి మిఖైల్ మిఘస్తిన్ పునర్నియామకం

**మాస్కో, మే 11:** రష్యా ప్రధాన మంత్రిగా మిఖైల్ మిఘస్తిన్‌ను దేశాధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పునర్నించారు. 58 ఏళ్ల మిషస్తిన్ నాలుగేళ్లుగా ప్రధానిగా ఉన్నారు. ఇటీవల పుతిన్ రష్యా అధ్యక్షుడి అయిదోసారి ఎన్నికవడంతో



మంత్రి మండలిలాంఛన ప్రాయంగా రాజీనామా చేసింది. ఈ నేపథ్యంలో మిషస్తిన్‌కు పుతిన్ తిరిగి ప్రధాని పీఠాన్ని అప్పగించారు. ఆయన కేబినెట్ ఇటీవలి వరకు కొనసాగిన వారిలో చాలా మంది తిరిగి పాత విధుల్లో యథాతథంగా చేరే అవకాశాలు ఉన్నాయి. రక్షణ మంత్రి సెర్చీ షోయిగు భవిష్యంపై మాత్రం నీలినీడలు కమ్ముకున్నాయి. ఉక్రెయిన్‌లోని ఖర్కివ్ ప్రాంతంలో దాడుల ఉధృతిని రష్యా మరింతగా పెంచింది. ఆ ప్రాంతంలోని వొవ్‌చాన్స్క్‌పై భారీగా ఫిరంగి గుళ్ల వర్షం కురిపించింది. ఈ దాడుల్లో ఓ పౌరుడు మృత్యువాత పడగా, మరో అయిదుగురు గాయపడ్డారు. రష్యాతో సరిహద్దు కేవలం 5కిలోమీటర్ల దూరంలో వొవ్‌ఛాన్స్క్ ఉంది. అక్కడి నుంచి ప్రజలను తరలించేందుకు ఉక్రెయిన్ శ్రమిస్తోంది. అదే సమయంలో రష్యా బలగాలు ఎదుర్కొనేందుకు మరింత మంది సైనికులను ఆ ప్రాంతానికి పంపించింది.

## బాలుడి మృతదేహాన్ని వదలి..బాధలో ఉన్న పేరెంట్స్‌ను తీసుకెళ్లిన విమానం

**ఇస్లామాబాద్, మే 11:** ఆరేళ్ల కుమారుడిని కోల్పోయిన బాధలో ఉన్న పేరెంట్స్‌కు ఆ విమానయాన సంస్థ మరింత దుఃఖాన్ని మిగిల్చింది. బాలుడి మృతదేహాన్ని వదిలి కేవలం తల్లిదండ్రులను తీసుకెళ్లింది. ఎయిర్‌పోర్టుకు చేరిన తర్వాత ఈ విషయం తెలుసుకున్న బాలుడి పేరెంట్స్ ఆ విమానయాన సంస్థ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్తాన్‌లో ఈ సంఘటన జరిగింది. పివోకేలోని స్కర్దులో కత్షి గ్రామానికి చెందిన ఆరేళ్ల ముజ్తబా శరీరంలో కణితి ఏర్పడడంతో అనారోగ్యానికి గురయ్యాడు. రావల్పిండిలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆ బాలుడు మరణించాడు. కాగా, కుమారుడి



మృతదేహాన్ని సొంత గ్రామానికి రోడ్డు మార్గంలో తరలించేందుకు ఒకరోజు సమయం పట్టడంతో విమానంలో తరలించాలని తల్లిదండ్రులు భావించారు. బాలుడి మృతదేహాన్ని ఇస్లామాబాద్ ఎయిర్‌పోర్టుకు చేర్చారు. అయితే తీవ్ర విషాదంలో మునిగిన ఆ పేరెంట్స్‌కు పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ సిబ్బంది షాక్ ఇచ్చారు. మంత్రి కోసం నాలుగు గంటలు ఆలస్యంగా బయలుదేరిన ఆ విమానం ఉద్దేశపూర్వకంగా బాలుడి మృతదేహాన్ని ఎయిర్‌పోర్టులో వదిలేసినట్లు ఆ దేశ మీడియా ఆరోపించింది. మరోవైపు స్కర్దు ఎయిర్‌పోర్ట్‌లో ఆ విమానం ల్యాండైన తర్వాత ఈ విషయం తెలుసుకున్న బాలుడి తల్లిదండ్రులు షాక్ అయ్యారు. ఆ విమానయాన సంస్థపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే పొరపాటు జరిగిందని, దీనిని సరిదిద్దు తామని పిఐఎ వివరణ ఇచ్చింది.

## బహిరంగ చర్చకు సిద్ధమైన రాహుల్ గాంధీ..బిజెపి నేత సెటైర్లు

**న్యూఢిల్లీ, మే 11:** లోక్‌సభ ఎన్నికలపై బహిరంగ చర్చలో పాల్గొనాలని కోరుతూ సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తితో సహా కొంతమంది ప్రముఖులు ఇటీవల మోడీ, రాహుల్ గాంధీలకు లేఖ రాశారు. ఆ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, ప్రధాని అందుకు అంగీకరించారని రాహుల్ గాంధీ అన్నారు. ప్రధానమంత్రి మోడీతో చర్చకు సిద్ధమైన కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీపై బీజేపీ అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది కీలక వ్యాఖ్యలు చేశారు. సమస్యలపై ఆయనకున్న అవగాహనను, ఆయన స్థితిగతులను త్రివేది ప్రశ్నించారు. 2024లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్ష ఇండియా కూటమి గెలుస్తుందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుధాన్షు త్రివేది విరుచుకు పడ్డారు. అమేథీ నుంచి నామినేషన్ దాఖలు చేయలేని వ్యక్తి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం గురించి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. 'మీ పేరు రాహుల్ గాంధీ' అని ఎగతాలి అన్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల్లో అమేథీలో స్మృతీ ఇరానీ చేతిలో ఓడిపోయిన రాహుల్ గాంధీ ఈ సారి రాయ్‌బరేలీ నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేస్తున్నారు. రాయ్‌బరేలీలో బీజేపీ అభ్యర్థి దినేష్ ప్రతాప్ సింగ్ బరిలో



ఉన్నారు. అయితే అమేథీ నుంచి రాహుల్ గాంధీ కుటుంబానికి సన్నిహితుడు కిషోర్ లాల్ శర్మ పోటీ చేస్తున్నారు.

## మోడీకి 75 యేళ్లు వచ్చినా ప్రధాని అవుతారు

### కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, మే 11:** నరేంద్రమోడీ మళ్లీ దేశానికి ప్రధానమంత్రి అవుతారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆయన మూడోసారి పాలనను పూర్తి చేస్తారని చెప్పారు. వచ్చే ఏడాది ప్రధాని మోడీకి 75 ఏళ్లు నిండుతాయని, అప్పుడు ఆయన పదవీ విరమణ చేస్తారని ఢిల్లీ



సిఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యనాథ్‌ను సిఎం పదవి నుంచి దించుతారని, అమిత్ షాను ప్రధానిని చేస్తారని వ్యాఖ్యానించారు. కాగా, కేజ్రీవాల్ వ్యాఖ్యలపై అమిత్ షా స్పందించారు. హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఈ అంశంపై ఆయన మాట్లాడారు. మోడీజీకి 75 ఏళ్లు నిండినందుకు సంతోషించాల్సిన అవసరం లేదని అరవింద్ కేజ్రీవాల్‌కు, ఇండియా బ్లాక్‌కు నేను చెప్పాలనుకుంటున్నా. మోడిజీ ప్రధాని కాలేరని బిజెపి రాజ్యాంగంలో లేదు. మళ్లీ ఆయనే ప్రధాని అవుతారు. పదవీ కాలాన్ని పూర్తి చేస్తారు అని అన్నారు.

## గవర్నర్ విడియోల పెన్‌డ్రైవ్ ఉంది..మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు



**కోల్‌కతా, మే 11:** రాజ్‌భవన్ ఉద్యోగిపై లైంగిక వేధింపుల ఆరోపణల వ్యవహారంలో గవర్నర్ చూపించిన వీడియో ఎడిటెడ్ అని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. తన వద్ద ఫుల్ వీడియో పెన్‌డ్రైవ్ ఉందన్నారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ సి.వి.ఆనందబోస్ పై ఓ మహిళ చేసిన లైంగిక వేధింపుల ఆరోపణలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతున్నాయి. అయితే, ఆ ఆరోపణలను ఖండించిన గవర్నర్.. ఘటన జరిగినట్లు చెబుతున్న మే 2వ తేదీకి సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని సాధారణ పౌరులకు చూపించారు. దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. ఆ వీడియోలు ఎడిటెడ్ అని ఆరోపించారు. గవర్నర్ ఇంకా తన పదవికి ఎందుకు రాజీనామా చేయలేదని ప్రశ్నించారు. 'ఎడిట్ చేసిన వీడియోను గవర్నర్ విడుదల చేశారు. నేను మొత్తం ఫుటేజీ చూశారు. అందులో దిగ్భ్రాంతి కలిగించే దృశ్యాలున్నాయి. దీంతో పాటు మరికొన్ని వీడియోల పెన్‌డ్రైవ్ నా దగ్గర ఉంది. ఆయన ప్రవర్తన చాలా అభ్యంతరంగా ఉంది' అని దీదీ దుయ్యబట్టారు. 'దీదీగిరి సహించబోమని గవర్నర్ అంటున్నారు. కానీ ఆయన దాదాగిరి ఇక పని చేయదు. మహిళలపై వేధింపులకు పాల్పడిన ఆయన పదవి నుంచి దిగిపోవాలి. ఇంతవరకు ఎందుకు రాజీనామా చేయలేదో కారణాలు చెప్పాలి. ఆయన గవర్నర్‌గా ఉన్నంతకాలం నేను రాజ్‌భవన్‌కు వెళ్లను'అని మమత అన్నారు. గత నెల 24న, ఈనెల 2న గవర్నర్ తనతో అభ్యంతరకరంగా ప్రవర్తించారని రాజ్‌భవన్‌లో పనిచేసే ఓ కాంట్రాక్టు మహిళా ఉద్యోగి పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఉద్యోగ విషయమై తనను గవర్నర్ రెండుసార్లు పిలిపించారని, ఆ రెండు సందర్భాల్లో వేధింపులకు గురి చేసినట్లు ఆమె ఆరోపించారు. అయితే వీటిని ఆనంద్‌బోస్ కొట్టిపారేసారు. ఈ క్రమంలో నాటి సీసీ టీవీ దృశ్యాలను గవర్నర్ సాధారణ పైరులకు చూపించారు. అయితే, దీనిపై బాధితురాలు అభ్యంతరం వ్యక్తం చేశారు. తన ముఖాన్ని బ్లర్ చేయకుండా వాటిని బయటపెట్టారని ఆవేదన చెందారు. దీనిపై రాష్ట్రపతికి లేఖ రాయనున్నట్లు తెలిపారు.


## జునాగఢ్‌జిల్లా బిజెపిలో లుకలుకలు

## బిజెపి అభ్యర్థి ఓటమికి పార్టీనేతల కుట్రలు

**అహ్మదాబాద్, మే 11:** మూడో దశ సార్వత్రిక ఎన్నికల్లో గుజరాత్ స్థానాలకు ఎన్నికలు ముగిసినా పార్టీలో అంతర్గత కుమ్ములాటలు బయటపడ్డాయి. కాంగ్రెస్‌మాజీ సభ్యుడు బిజెపిలో ఇటీవలే చేరిన అరవింద్ లాదాని పార్టీఅధ్యక్షుడు సిఆర్‌పాటిల్, ప్రధానకార్యదర్శి రత్నాకర్‌కు లేఖరాస్తూ తన ఓటమికి మాజీ మంత్రి జవహర్ చావ్డా కుటుంబం పనిచేసిందని ఆరోపించారు. మనవదార్‌ఉప ఎన్నికలో జవహర్ కావాలనే తన ఓటమికి కృషిచేసారని ఆరోపించారు. లోక్ సభ ఎన్నికలతోపాటే ఐదు అసెంబ్లీ స్థానాలకు గుజరాత్‌లో ఈనెల 7వ తేదీ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. లాదాని మనవదర్ స్థానంనుంచి పోటీచేసారు. ఈస్థానం జునాగఢ్ జిల్లాలో ఉంది. మనవదర్ ఎమ్మెల్యే జవహర్ చావ్‌డా ఆయన కుమారుడు కూడా తన ఓటమికి ప్రచారంచేసారన్నారు. మాజీ ఎమ్మెల్యే కుమారుడు రాజ్ చావ్‌డా, జవహర్ కుమారుడు సుమారు వెయ్యిమంది బిజెపికార్యకర్తలతో తన ఫ్యాక్టరీలో రహస్య సమావేశం నిర్వహించారన్నారు. ఈసభలోనే చావ్డాకుమారుడు కార్యకర్తలను కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి పనిచేయాలని సూచించారని, తన తండ్రి ఓటమికి ప్రతీకారం తీర్చుకుందామని పిలుపు ఇచ్చాడని లాద్వాని తన ఫిర్యాదులో వివరించారు. జవహర్‌చావ్డా 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే స్థానంనుంచి లాదాని చేతిలోనే ఓటమి పాలయ్యారు. ఇపుడు అదే కక్షతో తన ఓటమికి తండ్రీకొడుకులు పనిచేసారని లాదాని రాష్ట్ర బిజెపి హైకమాండ్‌కు ఫిర్యాదు చేసారు.



## బిజెపి నేతపై లైంగిక వేధింపుల కేసు



**బెంగళూరు, మే 11:** కర్ణాటకలో ప్రజ్వల్‌రేవణ్ణ లైంగిక వేధింపుల కేసులతో జెడిఎస్ సతమతం అవుతుంటే ఇపుడు బిజెపికి కూడా అదే సమస్య వచ్చిపడింది. బిజెపి నాయకుడు దేవరాజె గౌడ ఒకదళిత మహిళపై గడచిన పదినెలలుగా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్లు ఆ మహిళ ఫిర్యాదుచేయడంతో దేవరాజును కూడా పోలీసులు అదుపులోకితీసుకున్నారు. హసన్ పోలీస్‌స్టేషన్‌లో గత ఏప్రిల్1వ తేదీనే పోలీసులు కేసునమోదుచేసారు. ప్రజ్వల్‌రేవణ్ణ సెక్స్‌కుంభకోణాలు వెలుగులోకి రావడంతో ఇపుడు దేవరాజ్‌గౌడ కేసు కూడా వెలుగులోకి వచ్చింది. అంతేకాకుండా దళిత మహిళ గౌడపై ఎస్సీ ఎస్టీ కేసు కూడా నమోదుచేసారు. చిత్రదుర్గలో అదుపులోనికి తీసుకున్న పోలీసులు హసన్‌కు తీసుకువచ్చి కేసు విచారణచేస్తున్నారు. గతంలో ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక వేధింపుల గురించి ఇదే దేవరాజ్ బిజెపి నాయకత్వానికి ఫిర్యాదులుచేస్తూ హసన్ టికెట్‌మళ్లీ ఆతడికే ఇవ్వవద్దని కూడా పార్టీ హైకమాండ్‌ను హెచ్చరించారు. తన ఆస్తుల అమ్మకానికి సంబంధించి సాయం చేస్తానని నమ్మబలుకుతూ దేవరాజ్ గడచిన పదినెలలుగా తనపైలైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని ఆమహిళ ఆరోపించింది. ఆమహిళ భర్తకూడా గౌడపై ఫిర్యాదుచేస్తూ తన ఇంట్లోకిచొరబడి దూషిస్తూ తనను బెదిరించారని వేరొక ఫిర్యాదుచేసాడు. రహస్యప్రాంతాలకు తీసుకువెళ్లి ఆమెపై లైంగిక దాడికి పాల్పడేవాడని, ధిక్కరించిన వారిని చంపేస్తానని, కుటుంబాన్ని హతమారుస్తానని బెదిరించేవాడని ఈ దళిత భార్యాభర్తలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు.

## 'పోల్' పదనిసలు



శనివారం ఉత్తరప్రదేశ్‌లోని కనౌజ్ ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న సమాజ్‌వాది పార్టీఅధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్

## పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై నమ్మకంలేనివారితో పొత్తు పెట్టుకోను

### ఎన్డీయేలో చేరాలన్న మోడీకి పవార్ స్పందన..



**ముంబై, మే 11:** నకిలీ ఎన్సీపీ అంటూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేసిన వ్యాఖ్యలపై ఎన్సీసీ (శరద్ చంద్ర పవార్) చీఫ్ శరద్‌పవార్ స్పందించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంపై నమ్మకం లేని వారితో(బీజేపీ) తాను ఎప్పటికీ పొత్తుపెట్టుకోనని స్పష్టం చేశారు. మహారాష్ట్రంలోని సందూర్ బార్‌లో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ మాట్లాడుతూ శరద్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వర్గానికి ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన వర్గాన్ని ఉద్దేశిస్తూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌లో విలీనమై ఉనికి కోల్పోవడంకన్నా అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండేతో చేతులు కలపాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత ఎన్డీయేలో చేరాలని తెలిపారు. 'గత 40-50 ఏళ్లుగా మహారాష్ట్రకు చెందిన ఓ ప్రముఖ నాయకుడు (శరద్ పవార్) రాజకీయాల్లో క్రియాశీలంగా ఉన్నారు. బారామతి లోక్‌సభ స్థానంలో పోలింగ్ తర్వాత ఏమవుతుందో అని ఆయన ఆందోళన చెందుతూ వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారు. జూన్ 4 అనంతరం చిన్నపార్టీలు మనుగడ కోసం కాంగ్రెస్‌లో విలీనం చేయాలని ఆయన అంటున్నారు' అని మోడీ తెలిపారు. నకిలీ ఎన్సీపీ, నకిలీ శివసేన ఇదే ఆలోచనతో ఉన్నట్లు శరద్‌పవార్, ఉద్ధవ్ ఠాక్రేల పార్టీల గురించి ఎద్దువా చేశారు. దీనిపై శరద్ పవార్ మాట్లాడుతూ మోడీ ఆఫర్‌ను తిరస్కరిస్తున్నట్లు చెప్పారు. తాను గాంధీ-నెహ్రూ భావజాలాన్ని ఎన్నడూ వదులుకోనని, ముస్లిం వ్యతిరేక విధానాలు అవలంభించే వారితో చేతులు కలపనని స్పష్టం చేశారు. ప్రధాని మోడీ, బీజేపీ నేతల్లో ఓటమి తాలుకు భయం కన్పిస్తోందని, అందుకే తన ప్రసంగాన్ని మతపరమైన వ్యాఖ్యలు చేస్తూ తమపై వస్తున్న ప్రతికూలతను మార్చుకోవాలని ప్రయత్నిస్తున్నారంటూ మండిపడ్డారు. మోడీ పాలనలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి ముప్పు పొంచి ఉందన్నారు. ఇందుకు సీఎంలు అరవింద్ కేజ్రీవాల్, హేమంత్‌సొరెన్‌లను అరెస్టు చేసిన ఉదాహరణలను ఆయన ప్రస్తావించారు. 'కేజ్రీవాల్, సొరెన్‌లను అరెస్ట్ చేసి కటకటాల వెనక్కినెట్టారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర నాయకత్వం పాత్ర లేకుండా ఇదిసాధ్యం కాదు. ప్రజాస్వామ్యం వ్యవస్థపై వారికి ఎంత విశ్వాసం ఉందో ఇది తెలియజేస్తోంది. ప్రధానమంత్రి మోడీ ఇటీవలి ప్రసంగాలు వర్గాల మధ్య చీలికలు సృష్టించేలా ఉన్నాయి. మోడీ ప్రసంగాలు ప్రధాని పదవికి తగినవి కావు. ఇది దేశానికి ప్రమాదకరం. శివసేన(యూబీటీ), ఎన్సీపీలను నకిలీ అని విమర్శించడం సరి కాదు. డూప్లికేట్ అని పిలిచే హక్కు ఆయనకు ఎవరిచ్చారు? అని శరద్ మండిపడ్డారు.

## వరుణ్ సమర్థుడైన నాయకుడు: మేనకా గాంధీ


**న్యూఢిల్లీ, మే 11:** తన కుమారుడు వరుణ్ గాంధీ సమర్థుడైననాయకుడని ఆయన తల్లి మేనకా గాంధీ స్పష్టం చేశారు. అతడిపై తనకు విశ్వాసం ఉందన్నారు. కొందరు ఎంపీలు అయి రాజకీయ నాయకులవుతారు. మరి కొందరు ఎంపీ అవకుండానే రాజకీయ నాయకులవుతారన్నారు. అందుకు మాజీ ప్రధాని చంద్రశేఖర్ అంశాన్ని ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. ఈ ఎన్నికల్లో పిలిబిత్ లోక్ సభస్థానాన్ని వరుణ్ గాంధీకి బీజేపీ అగ్రనాయకత్వం కేటాయించలేదు. దీంతో వరుణ్ గాంధీ భవిష్యత్ ఏమిటంటూ విలేకర్లు అడిగిన ప్రశ్నకు మేనకాగాంధీ పైవిధంగా సమాధానమిచ్చారు. అయితే పార్టీ నిర్ణయాన్ని తాను వ్యతిరేకించనని గౌరవిస్తానని ఆమె తెలిపారు. ఎన్నికల బరిలో ఎవరిని అభ్యర్థులుగా నిలపాలనేది పార్టీ నిర్ణయిమన్నారు. సుల్తాన్‌పుర్ నుంచి మరోసారి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలవడం పట్ల మేనకా గాంధీ సంతోషం వ్యక్తం చేశారు. ఈ నియోజకవర్గ ప్రజలకు మరోసారి సేవచేసుకునే అవకాశం తనకు కలిగిందన్నారు. ఇక సుల్తాన్‌పూర్ పొరుగున



ఉన్న రాయ్‌బరేలీ నుంచి బరిలో దిగిన రాహుల్‌గాంధీ స్పందించేందుకు ఆమె నిరాకరించారు. అలాగే రాహుల్ గాంధీ అత్యంత సన్నిహితుడు శ్యామ్ పిట్రో ఇటీవల చేసిన వారసత్వ పన్ను వ్యాఖ్యలపై మేనకాగాంధీ స్పందించారు. ఈ విధానాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. గత ఎన్నికల్లో వరుణ్ గాంధీ పిలిబిత్ లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించారు. అయితే ఈ ఎన్నికల్లో ఆ లోక్‌సభ స్థానాన్ని మరొకరికి బీజేపీ కేటాయించిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో విలేకర్లు అడిగిన ప్రశ్నకు మేనకా గాంధీ పైవిధంగా స్పందించారు.


## ఇండోర్‌లో బిజెపిని ఓడించేందుకు కాంగ్రెస్ 'నోటా' ప్రచారం

**న్యూఢిల్లీ, మే 11:** ఇండోర్ లోక్‌సభ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకోవడం, ఆ తర్వాత బిజెపిలో చేరడం వంటి గాయాలతో సతమతమవుతున్న కాంగ్రెస్ బిజెపి, ఎన్డీయే కూటమి అభ్యర్థులకు గుణపాఠం చెప్పేందుకు కసరత్తులుచేస్తోంది. అధికార పార్టీకి గట్టిషాక్ ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఇపుడు నోటాపై ఫోకస్ పెట్టింది. 1989 తర్వాత కాంగ్రెస్ పార్టీ ఇండోర్ నియోజకవర్గం గెలుచుకున్న సందర్భంలేదు. ఓటర్లపరంగా భారీ సంఖ్యలో ఉంది. వైశాల్యం కూడా ఎక్కువే. ఈసారి కనీసం అభ్యర్థిని దించే పరిస్థితుల్లో కూడా పార్టీ లేదు. బిజెపి నామిని సిట్టింగ్ ఎంపి శంకర్ లాల్వానీ పోటీకి దిగితే కాంగ్రెస్ ఈసారి అక్షయ్‌కాంతిబామ్‌కు టికెట్ ఇచ్చింది. అయితే నామినేషన్ల ఉపసంహరణ గడువు రోజు అనూహ్యంగా అభ్యర్థి పోటీనుంచి తప్పుకోవడంతో ఇపుడుకాంగ్రెస్‌కు అభ్యర్థి కరువయ్యాడు. పార్టీ గుర్తుపై పోటీచేసేందుకు ప్రత్యామ్నాయ అభ్యర్థికి అవకాశం లేకపోవడం, హైకోర్టు కూడా తిరస్కరించడంతో ఇపుడు కాంగ్రెస్ పార్టీ నోటా ప్రచారం చేపట్టింది. ఇప్పటికీ ఇండోర్‌లో 13 మంది



అభ్యర్థులు పోటీలో ఉన్నా వారెవ్వరూ బిజెపి అభ్యర్థికి పోటీ ఇవ్వలేరని తేలడంతో కాంగ్రెస్ పార్టీప్రధానంగా నోటా ప్రచారంచేపట్టింది. నాలుగోదశ ఎన్నికల్లో అంటే సోమవారం పోలింగ్‌లో ఇండోర్‌నియోజకవర్గం కూడా ఉంది. రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ జీతూ పట్వారి మాట్లాడుతూ పార్టీ ఇతర అభ్యర్థులు ఎవ్వరికీ మద్దతివ్వదని, అందువల్ల ప్రజలను నోటాకే వేయాలని ప్రచారంచేస్తూ బిజెపిని శిక్షించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సజ్జన్‌వర్మ, మరో సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు శోభా ఓఝా కూడా ఇదేవిధంగా నోటాకు విస్తృత ప్రచారం చేస్తున్నారు.

## ఎన్నికలసభలో తడబడిన బీహార్ సిఎం నితీష్‌కుమార్



**హాజీపూర్, మే 11:** సార్వత్రిక ఎన్నికల సమరంలో నాయకుల చేసే ప్రసంగాల్లో చిత్ర విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. బీహార్ సీఎం నితీష్‌కుమార్ ఎల్జేపి నేత చిరాగ్ పాశ్వాన్‌కు మద్దతుగా జరిగిన ఎన్నికల సభ లో చిరాగ్‌జీని గెలిపించండి అనడానికి బదు లుగా దివంగత కేంద్రమంత్రి చిరాగ్‌తండ్రి రామ్‌విలాస్‌జీని గెలిపించండి అంటూపిలుపు నిచ్చారు. దీనితో అటు సభికులు, ఇటు వేదికపై ఉన్న నాయకులు కూడా అవాక్కయ్యారు. దీనితో తన పొరపాటును తెలుసుకుని సరిదిద్దుకునే యత్నం చేసిన నితీష్‌కుమార్ రామ్‌విలాస్ తదుపరి తరం యువనేత చిరాగ్‌పాశ్వాన్‌ను ఈసారి మీరు ఓటువేసి ఆశీర్వదించాలంటూ మరోసారి పిలుపునిచ్చారు. 2020సంవత్సరంలో రామ్‌విలాస్ చనిపోయిన తర్వాత ఆసీటులో ఆయన సమీ పబంధువు పశుపతి పరాస్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎల్జేపిలో చీలిక రావడం ఆపై చిరాగ్‌పాశ్వాన్ మోడీకే మద్దతు ప్రకటించి ఎన్డీయేకే విధేయునిగా మారాడు.

# కాంగ్రెస్ గెలుపు కోసం సిపిఎం ఇంటింటి ప్రచారం

## భువనగిరి తప్ప మిగిలిన 16 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నేతలు లేకుండానే స్వతంత్రంగా క్యాంపెయిన్

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సీపీఎం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తోంది. రాష్ట్రంలో 17 లోక్‌సభ నియోజకవర్గాలు ఉన్నాయి. వాటిలో భువనగిరి లోక్‌సభ నియోజకవర్గంలో సీపీఎం పోటీ చేస్తుంది. అయితే భువనగిరి మినహా మిగిలిన 16 పార్లమెంట్ నియోజకవర్గాల్లో సీపీఎం కాంగ్రెస్ గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తోంది. 16 నియోజకవర్గాల్లో కాంగ్రెష్ నేతలు, అక్కడ పోటీ చేస్తున్న అభ్యర్థులతో సంబంధం లేకుండా ప్రచారం నిర్వహిస్తున్నారు. భువనగిరి లోక్‌సభ స్థానం నుంచి సీపీఎం కూడా పోటీ చేస్తోంది. దీంతో కాంగ్రెస్‌తోపాటు సీపీఎం కూడా సపరేట్‌గా ప్రచారం నిర్వహిస్తోంది. సీపీఎంని భువనగిరిలో విత్‌డ్రా చేసుకొని తమకు మద్దతు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ కోరింది. అయితే అందుకు సీపీఎం నేతలు అంగీకరించలేదు. భువనగిరి మినహా మిగిలిన 16 నియోజకవర్గాల్లో మతోన్మాద బీజేపీని ఓడించడానికి కాంగ్రెస్‌కి మద్దతు ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డితో జరిగిన చర్చల్లో భాగంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్పష్టం చేశారు. ఆ తరువాత నుంచి భువనగిరిలో సీపీఎం స్వతంత్రంగా గెలుపు కోసం ప్రచారం నిర్వహించుకుంటోంది. మిగిలిన 16 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్‌కి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తోంది.

కాంగ్రెస్ పార్టీకి సీపీఎం మద్దతుగా ప్రచారం నిర్వహించుకోవడానికి సీపీఎం నేతలు ప్లాన్ చేసుకొని కాంగ్రెస్ నేతలకి చెబుతున్నారు. వారు ఏ రోజు ఎక్కడ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తారో చెబితే.. ఆ ప్రాంతంలో ఉండే కాంగ్రెస్ నేతలు సీపీఎం వారితోపాటు ప్రచారంలో ఉంటున్నారు. వారు ప్రచారం నిర్వహించే ప్రాంతానికి పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థికి వీలైతే వచ్చి ప్రచారంలో సీపీఎం నేతలతోపాటు పాల్గొంటున్నారు. వీలు కాకపోతే సీపీఎం నేతలే ఇంటింటి ప్రచారంలో నిర్వహిస్తూ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతున్నారు. నల్గొండ, ఖమ్మం, సికింద్రాబాద్, వరంగల్, పెద్దపల్లి, మహబూబాబాద్, మల్కాజ్‌గిరి తదితర 16 నియోజకవర్గాల్లోనూ సీపీఎం నేతలే స్వతంత్రంగా ప్లాన్ చేసుకొని కాంగ్రెస్‌కి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మతోన్మాద బీజేపీని ఓడించడమే ప్రధాన లక్ష్యంగా సీపీఎం ప్రచారం నిర్వహిస్తోంది. జాతీయస్థాయిలో ఇండియా కూటమిలో సీపీఎం భాగస్వామిగా ఉన్న నేపథ్యంలో బీజేపీ ఓటమికి తమ వంతుగా కాంగ్రెస్‌కి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్నారు.

# బిజెపి కుట్రలకు భారత్ బలి

## రిజర్వేషన్‌రహిత దేశంగా మారితే సామాజికన్యాయం సాధ్యం కాదు: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** రిజర్వేషన్‌రహిత దేశంగా మార్చాలని బిజెపి కుట్రలు చేస్తున్నదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపిస్తూ ఎన్నికలవేళ తెలంగాణ ప్రజలకు వీడియో సందేశం పం పారు. సామాజికన్యాయం జరుగాలంటే సాంఘికంగా ఆర్థికంగా బలహీనులకు రిజర్వేషన్ ఉండాలని ఆయన అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడానికి ఇండియా కూటమిని గెలిపించాలని ఆయన కోరారు. ఇవి ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి జరుగుతున్న ఎన్నికలని ఆయన ప్రజలను అప్రమత్తం చేశారు. అంబేద్కర్ గొప్పగా రాజ్యాంగాన్ని రాశారని ఆయన గుర్తుచేసుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసిలు మైనార్టీలకు అంబేద్కర్ రిజర్వేషన్ ఇవ్వడంవల్లే ఎదిగారని ఆయన అన్నారు. రాజ్యాంగం మార్చే కుట్రను వంచించేందుకు 'చెయ్యి' ఎత్తి ఓటెత్తాలని కోరారు. ప్రపంచ దేశాలతో పోటిపడాల్సి న భారత్ బిజెపి కుట్రలకు బలి అవుతోందని ఆయన ఆవేదన చెందారు.

# విభజన హామీలు అమలుచేయని బిజెపి

## పదేళ్ల కన్నీళ్లను యాదుంచుకుందాం.. ప్రజాద్రోహుల పాలన అంతం చేద్దాం: ట్విట్టర్‌లో కాంగ్రెస్ పార్టీ

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** పది సంవత్సరాల్లో కేంద్రంలోని బిజెపి తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని గాడిదగుడ్డు మాత్రమే ఇచ్చిందని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ట్విట్టర్ వేదికగా ఎండగట్టింది. తెలంగాణకు విభజన హామిలు అమలు చేయకపోగా కేంద్రం నుంచి రావాల్సి న నిధులు కూడా ఇవ్వకుండా కేవలం గాడిదగుడ్డు మాత్రమే ఇచ్చిందని వినూత్నంగా బిజెపి నిర్లక్ష్య వైఖరిని ఎండగడుతూ ట్విట్టర్‌లో పోస్టు చేశారు. తెలంగాణ ప్రజలు కట్టిన పన్నులలో సరైన వాటాను కూడా ఇవ్వలేదు. నీళ్లు, నిధులు అడిగితే గాడిదగుడ్డు ఇచ్చిందని కాంగ్రెస్‌పార్టీ విమర్శించింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయహోదా, బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ, కాజిపేట రైల్వేకోచ్ వంటి విభజన హామిలు అమలు చేయలేదు. ఐటిఐఆర్ ఇండస్ట్రీయల్ పార్కు, హైదరాబాద్ ఇండస్ట్రీయల్‌న కారిడార్ రాకపోవడం కరీంనగర్ వరంగల్ స్మార్ట్ సిటి నిధులు ఆగిపోవడం పార్టీ ప్రస్తావించింది. యువత భవితకోసం ఐఐఐటి, మెడికల్ కాలేజిలు ఐఐఎం ఎఐడి విద్యాలయాలు నవోదయ కేంద్రీ య విద్యాలయాలు తెలంగాణకు మంజూరు చేయ కుండా బిజెపి అన్యాయం చేసిందని కాంగ్రెస్ ట్వీట్ చేసింది. పదేళ్ల కన్నీళ్లు యాదించుకుందాం ప్రజాద్రోహుల పాలన అంతం చేద్దాం అంటూ హస్తం గుర్తుకు ఓటు వేద్దాం కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం అని రాష్ట్ర ప్రజలకు పిలుపు నిచ్చారు.



సదస్సులో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్. చిత్రంలో చిన్న శ్రీశైలంయాదవ్, వేముల వెంకటేష్ తదితరులు

# ఇండియా కూటమికి 130 బిసి కుల సంఘాలు మద్దతు

## బిసిల కులగణనే మన సమస్యలకు పరిష్కారం

## బిజెపి బిసిల ద్రోహి: జాజుల శ్రీనివాస్‌గౌడ్ ధ్వజం

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 11, ప్రభాతవార్త:** బిసిల కులగణన చేస్తామని, మహిళా రిజర్వేషన్లలో బిసి మహిళలకు సబ్‌కోటా కల్పిస్తామని, రిజర్వేషన్‌లపై సిలీంగ్ ఎత్తివేస్తామని కా ంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన నేపథ్యంలో ఇండియా కూటమికి 130 బిసి సంఘాలు సంపూర్ణంగా మద్దతు ప్రకటించాయి. లోక్ సభ ఎన్నికలు రెండు కూట ముల మధ్య జరుగుతున్నవి ఈ ఎన్నికలు కావని, ఇవి మండల్ కమండల్ వారసుల మధ్యన రిజర్వేషన్‌లు రక్షించేవారు, రిజర్వేషన్‌లు రద్దు చేసే వారి మధ్య జరుగుతున్న ఎన్ని కలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ చెప్పారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని ఆయన బిసిలకు విజ్ఞప్తి చేశారు. బిసి కుల సంఘాల జెఎసి ఆధ్వర్యంలో శనివారం ఫతే మైదాన్ క్లబ్‌లో 'సమగ్ర కులగణన–రిజర్వేషన్‌ల పెంపుపై' అనే అంశపై జరిగిన సదస్సులో ఆయన మాట్లా డారు. ఈ సదస్సుకు బిసి కుల సంఘాల జెఎసి ఛైర్ మన్ చిన్న శ్రీశైలంయాదవ్ అధ్యక్షత వహించారు. జాజుల మాట్లాడుతూ దేశంలోని 70 కోట్ల మంది బిసిలు ఉన్నారని, వారికి ఇచ్చిన మాట కోసం కాంగ్రెస్ పారీకి మద్దతు ఇస్తున్నామని, ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, బిజెపి అధ్యక్షుడు నడ్డా బిసిల గురించి పట్టించుకోవడం లేదని, ఓబిసికి చెందిన మోడీ బిసిలను విస్మరిస్తున్నారని, ముస్లింల రిజర్వేషన్‌లు రద్దు చేస్తామని ప్రకటిస్తున్నారని, వారికి దమ్ముంటే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌లు రద్దు చేయాలని సవాల్ విసిరారు. చిన్న శ్రీశైలంయాదవ్ మాట్లాడుతూ బిసిలు ఐక్యంగా ఉంటేనే డిమాండ్ల సాధ్యం అవుతాయన్నారు. ఈ సదస్సులో వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల వెంకటేష్, ప్రొఫెసర్ ఎం.బాగయ్య, పూసల శ్రీనివాస్, బాలకృష్ణనాయి, అంబాల నారాయణగౌడ్, డొమ్మాట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్ చౌరస్తాలో భారీగా మద్యం పట్టివేత

## గోవా నుంచి రాజమండ్రికి తరలిస్తున్నట్లు అనుమానం

## రూ. 2.07 కోట్ల విలువైన మద్యం

## పోలీసులపై డిఎస్పీ వెంకటేశ్వర్లు ప్రశంసలు



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ వెంకటేశ్వర్లు

**బాలానగర్, మే 11, ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్‌లో పెద్దఎత్తున మద్యం పట్టుబడింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. బాలానగర్ మండల పోలీసులకు సమాచారం రావడంతో ఎస్సై తిరుపాజీ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వ హించి పట్టుకున్నారని మహబూబ్‌నగర్ డిఎస్పీ వెంకటేశ్వర్లు పూర్తి వివరాలు మీడియాకు తెలిపారు. గోవా నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రికి ఓ లారీ ద్వారా అక్రమ మద్యం రవాణాకు పథకం పన్నారని తెలిపారు. దీనిపై అడ్డాకుల ఎస్సైకి సమాచారం రావడంతో స్థానిక పోలీసులను అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి 10 గంటల ప్రాంతంలో బాలానగర్ ఎస్సై తిరుపాజీ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంలో లారీ డ్రైవర్ లారీ ఆపి దిగి పారిపోవడానికి య త్నించడంతో పోలీస్ సిబ్బంది వెంబడించి పట్టుకు న్నారు. డ్రైవర్‌ను విచారిస్తే మద్యాన్ని తరలిస్తున్న విషయాన్ని ఒప్పుకున్నాడని తెలిపారు. లారీలో 2000ల మద్యం కాటన్‌లు ఉన్నాయని, 18వేల పైగా లీటర్ల లిక్కర్‌ను స్వాధీనపరచుకున్నామని తెలిపారు. వీటి విలువ రెండు కోట్ల ఏడు లక్షలు 36 వేల రూపాయలు ఉంటుందని, ఇద్దరు వ్యక్తులు దొరికారని తెలిపారు. గోవా నుంచి మద్యం వస్తుందని చెప్పారని, గోవా నుంచి వచ్చిన డ్రైవర్లు బెల్గాం వద్దకు వచ్చి వెళ్లిపోయారని వివరిం చారు. బెల్గాం దగ్గర ఇప్పుడు పట్టుబడ్డ వీరికి అప్పుజెప్పడం జరిగిందన్నారు. వీరు రాజమండ్రి దగ్గరికి వచ్చాక ఫోన్ చేయ మన్నారని అక్కడికి వేరేవాళ్లు వచ్చి తీసు కుపోతారని చెప్పారు. ఇందులో రాజకీయ కోణం ఉందా మరే ఇతర కారణాలు ఉన్నాయో, విచారణ పూర్తయిన తర్వాత తెలుస్తుందని తెలిపారు. త్వరలో అందరిని అరెస్టు చేస్తామని, ఆ తర్వాత మీడియా ద్వారా అన్ని విషయాలు వెల్లడిస్తామని డీఎస్పీ వెంకటేశ్వర్లు వివరించారు.

**స్థానిక పోలీసులు.. ఎక్సైజ్ డిపార్టుమెంట్ సంయుక్త ఆపరేషన్ : ఆర్.కిషన్**

స్థానిక పోలీసులు ఎస్సై తిరుపాజీ వారి సిబ్బంది సహకారంతో పాటు రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్ మెంట్ ఎక్సైజ్ డిపార్టుమెంట్ సిబ్బంది జాయింట్ యాక్షన్‌తోనే ఇంత భారీ మద్యం పట్టుబడడం జరిగిందని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబి షనర్, ఎక్సైజ్ డిపార్టుమెంట్ ఆర్.కిషన్ తెలిపారు. శనివారం ఈ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై తిరుపాజీతో కలసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. విశ్వసనీయ సమా చారం ప్రకారం గోవా నుంచి ఆంధ్రప్రదేశ్, రాజమండ్రి వరకు మద్యాన్ని రవాణా చేస్తున్నట్లు, మద్యాన్ని తరలిస్తున్న వెహికల్ నంబర్ ఇన్ఫర్మేషన్ తమకు రావడంతో బాలానగర్‌లో దాడులు చేసి పట్టుకోవడం జరిగిందని వివరిం చారు. 2000ల మద్యం డబ్బాలు ఉన్నాయని అందులో గ్రీన్ రాయల్, రాయల్ క్వీన్, రాయల్ బ్లూ మద్యం బాటిళ్లు ఉన్నాయని తెలిపారు. డ్రైవర్లు లాల్ భరత్‌రావు, ఉద్దవ్ పాండులు గోవాకు చెందిన వారన్నారు. కేసులు నమోదు చేసి రిమాండ్ చేయడం జరుగుతుందన్నారు.

# కాంగ్రెస్ ఫేక్ ప్రచారం చేస్తోంది

## రాష్ట్ర ఎన్నికల అధికారికి వికాస్‌రాజ్‌కు కొండా సంగీతారెడ్డి ఫిర్యాదు

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** పోలింగ్ సమయం దగ్గర పడుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ కుట్రలకు తెరదీశారని కొండా సంగీతారెడ్డి మండిపడ్డారు. చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని ఎలాగైనా ఓడించేందుకు నీచ రాజకీయాలు మొదలు పెట్టిందని, అందులో భాగంగానే కొండ విశ్వేశ్వర్‌రెడ్డి కమలం పువ్వు గుర్తు ఈవిఎంపై రెండవ స్థానంలో ఉండగా, నాలుగవ స్థానంలోని కొండావిశ్వేశ్వర్‌రెడ్డికి ఓటు వేయాలంటూ ఫేక్ న్యూస్ సోషల్ మీడియాలో రిలీజ్ చేసింది. చేవెళ్ల ప్రజలను అయోమయానికి గురి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఫేక్ ప్రచారానికి తెరలేపింది. ఈ విషయాన్ని గమనించిన బిజెపి కాంగ్రెస్ కుట్రలపై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సతీమణి కొండా సంగీతరెడ్డి స్వయంగా బిఆర్‌కెఆర్ భవన్‌కి వెళ్లి రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్‌కు రాత పూర్వకంగా ఫిర్యాదు చేసింది. సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న తప్పుడు ప్రచారాన్ని వెంటనే అడ్డుకోవాలని కుట్రలు కారణమైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్‌రెడ్డి చర్యలు కోవాలని ఆమె కోరారు. ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థికి అసలు ఎలక్షన్ కమిషన్ నాలుగవ స్థానాన్ని కూడా కేటాయించలేదని కొండా సంగీతా రెడ్డి స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ అసత్య ప్రచారాలు చేస్తోంది

## ఆరు గ్యారంటీలు అమలు చేయలేని స్థితిలో ఉన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ కనీస అవగాహన లేకుండా, క్షేత్రస్థాయి వాస్తవాలకు దూరంగా ఇలాంటి అబద్ధాలను ప్రచారం చేస్తున్న విషయం స్పష్టంగా అర్థమవుతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈమేరకు సిఎం రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా మీ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని మీ రాష్ట్ర పార్టీకి సూచించాలని కోరుతున్నామన్నారు. ఈహామీలను మీరు అమలు చేయడంపై దృష్టి పెట్టకుండా పార్లమెంటు ఎన్నికల కోసం అబద్ధపు హామీలు ఇవ్వడం, మీ బాధ్యతల నుంచి తప్పించుకోవడమే అని అర్థమవుతుందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మీరు చేస్తున్న అసత్యపు ప్రచారాల నుంచి ప్రజలను అప్రమత్తం చేయడం నాకర్తవ్యం, నా బాధ్యత అందుకే ఈ సుదీర్ఘ లేఖను తెలంగాణ ప్రజలకు అందజేస్తున్నారనన్నారు.

కొద్దిరోజుల క్రితం జాతీయ మేనిఫెస్టోలో ప్రకటనలో భాగంగా తెలంగాణాకు ప్రత్యేకంగా మీరు హామీలు ఇవ్వడం, గత 10 ఏళ్లలో తెలంగాణాకు మోడి ప్రభుత్వం దాదాపు రూ.9లక్షల కోట్ల సహకారం అందించిన విషయం తెలిసి ఉండీ మీ పార్టీ ప్రకటనల్లో తెలంగాణకు మోడి ప్రభుత్వం ఏం చేయలేదంటూ విమర్శలు చేయడం, మీ పార్టీని మరింత దిగజార్చేలా ఉన్నాయి. ప్రజలను అవమానించేలా ఉన్నాయి. ఎందుకంటే వీటిలో చాలా హామీలను ప్రధానమంత్రి నరేంద్రమోడి నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ఇప్పటికే అమలు చేసింది. మరికొన్నింటిని అమలు చేస్తుందన్నారు. ఇప్పటికే ఆరుగ్యారెంటీలు, 420 వాగ్దానాలు అమలు చేయలేని మీరు తెలంగాణ ప్రజల దృష్టిలో ఈ లేఖ ద్వారా మీ పార్టీ విశ్వసనీయతరాహిత్యాన్ని తెలంగాణ ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేస్తున్నారు.

73,74వ రాజ్యాంగ సవరణ ద్వారా పంచాయతీలకు నేరుగా ప్రభుత్వం నేరుగా నిధులు ఇస్తుందని, సౌర విద్యుత్ సామార్థ్యాన్ని వినియోగించుకోవడం ద్వారా ప్రతి ఇంట్లో విద్యుదుత్పత్తి జరిగేలా చర్యలు, ఇంటర్నేషనల్ కల్చరల్, ఎంటర్‌టైన్‌మెంట్ హబ్, సమ్మక్క–సారక్క మేడారం జాతరకు జాతీయ హోదా, ఐటిఐఆర్, ఖాజీపేట రైల్వేకోచ్, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, డ్రైపోర్టు స్థాపన, హైదరాబాద్‌లో ఐఐఎం, ఐఐఎఫ్‌టి, హైదరాబాద్‌లో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఏర్పాటు, వైద్య ఏర్పాటు, భద్రాచలం ఆలయం అభివృద్ధి, ఏపిలో కలిపిన ఐదు గ్రామాలను తిరిగి తెలంగాణలో కలపడం, రామగుండం– మణుగూదరు రైల్వేలైన్ ఏర్పాటు, తెలంగాణలో కొత్త సైనిక పాఠశాలల ఏర్పాటు, కేంద్రీయ విశ్వ విద్యాలయాల సంఖ్యలో పెంపు, రెట్టింపైన నవోదయ విశ్వవిద్యాలయాలు, తెలంగాణలో కొత్త విమానశ్రయాల ఏర్పాటు, జాతీయ విమానయాన విశ్వవిద్యాలయం ఏర్పాటు తదితర అంశాలను ప్రస్తావిస్తూ రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు.

# మోడీ హటావో దేశ్ బచావో

## అదానీ, అంబానీకి రూ.16లక్షల కోట్ల రుణమాఫీ చేసిన బిజెపి

## స్పెషల్ స్టేటస్ ఇస్తానని ఎపిని మోసం చేసిన మోడీ

## కెసిఆర్ తెలంగాణను అప్పుల కుప్పగా మార్చిండు : విహెచ్

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** మోడీ హటావో దేశ్ బచావో అని ప్రజలు ముక్త కంఠంతో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అంటున్నారని కాంగ్రెస్ సీని యర్ నాయకుడు వి.హనుమంతరావు అన్నారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ దేశం నుంచి ముస్లింలను వెల్ల గొట్టాలని బిజెపి కుట్రలు చేస్తున్నదని ఆయన ఆరోపించారు. మోడీ అమిత్‌షాలు రాజ్యాం గాన్ని మార్చాలని చూస్తుండ్రు అని చెప్పారు. మోడీ తిరుపతి వెంకన్న సాక్షిగా స్పెషల్ స్టేటస్ ఇస్తానని ఆంధ్రప్రదేశ్‌ను కూడా మోసం చేసిండని ఆయన అన్నారు. ఈసారి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొని రావడానికి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు చేయూత ఇవ్వాలని ఆయన కోరారు. రాహుల్‌గాంధీ ప్రధాన మంత్రి అవుతుండు అని ఆయన జోస్యం చెప్పారు. మోడీ కులగణ చేయమంటే వెనుకఅడుగు వేస్తడు ఆయన రిజర్వేషన్ ఎత్తివేసేందుకు కట్టుబడి ఉన్నడు అని విహెచ్ ఆపాదించారు. మోడీ ఏమైనా అమితాబచనా టికెట్లు కొని ఆయన మీటింగ్‌లకు వస్తున్నారని ప్రచారం చేసుకుంటున్నారు అని హన్మంతరావు ఎద్దేవాన చేశారు. మణిపూర్‌లో మహిళలను హింసించినా చంపినా అక్కడకు వెళ్లలేదని విమర్శించారు. అదానీ, అంబానీకి రూ. 16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేశారని ఆయన తెలిపారు. పేద రైతులకు రుణ మాఫీ చేయలేదని ఎత్తిచూపారు. కాంగ్రెస్ 70వేల కోట్ల రుణమాఫీ చేసిందని ఆయన తెలిపారు. కెసిఆర్ త్రిపుల్ తలాఖ్ ఆర్టికల్370కి మద్దతు ఇచ్చినారని బిజెపి బిఆర్ఎస్ చీకటి ఒప్పందం బయటపడిందని ఆయన తెలిపారు. కెసిఆర్ పదేళ్లలో తెలం గాణను అప్పులకుప్పగా మార్చారని ఈసారి తెలంగాణలో కాంగ్రెస్‌కు 14 సీట్లు వస్తాయని ఆయన తెలిపారు. నేను సచ్చే వరకు కాంగ్రెస్‌లో ఉంటాను, కాంగ్రెస్ కోసం పనిచేస్తానని ఆయన తెలిపారు.

# ప్రాంతీయ పార్టీలకే బిజెపిని ఎదుర్కొనే సత్తా




మైనారిటీ సమావేశంలో ప్రసంగిస్తున్న మాజీమంత్రి కెటిఆర్

## కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కమల దళానికే లాభం

## మైనారిటీల సమావేశంలో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్ (ముషీరాబాద్), మే 11, ప్రభాతవార్త:** బీజేపీని ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్‌కు లేదని, ఆ సత్తా ప్రాంతీయ పార్టీలకే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉద్ఘాటించారు. శనివారం ఎన్నికల ప్రచార ముగింపు సందర్భంగా ముషీరాబాద్ కౌశిక్ ఫంక్షన్‌హాల్ నందు మైనారిటీల సమావేశం నిర్వహించారు. కేటీఆర్ మాట్లాడుతూ ఎక్కడైతే ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయో అక్కడ మోడీ ఆటలు సాగవని, తెలంగాణలో 10, 12 సీట్లు ఇస్తే కేసీఆర్ రాజకీయాలను శాసిస్తారని తెలిపారు. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటువేస్తే అది బీజేపీకే మేలు జరుగుతుందని, మీకే నష్టం కలుగుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ వాళ్లు బీజేపీ బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రచారం చేస్తున్నారని, మా మధ్య స్నేహం ఉంటే 50 రోజులుగా మా చెల్లెలు జైలులో ఉంటుందా అని ప్రశ్నించారు. ఒక్క కాంగ్రెస్ లీడర్ అయినా, వాళ్ల పిల్లలు అయినా జైళ్లలో ఉన్నారా అని ప్రశ్నించారు. ఇక్కడ పోటీలో ఉన్న దానం నాగేందర్ మొన్న బీఆర్ఎస్‌లో ఉన్నాడు, ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నాడు, అలాంటి వ్యక్తి రేపు బీజేపీకి పోడని గ్యారంటీ ఏమిటన్నారు. కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పద్మారావుగౌడ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ సలీం, బీఆర్ఎస్ యువనేత ముఠా జైసింహ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎప్ సెట్-2024 పరీక్షలు

## ఇంజనీరింగ్ పరీక్షలకు 94 శాతం హాజరు

**హైదరాబాద్, మే 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న ఈఏపీ సెట్- 2024కి సంబంధించిన పరీక్షల్లో ఇంజనీరింగ్ ప్రవేశాల కోసం నిర్వహిస్తున్న పరీక్షలు శనివారంతో ముగిశాయి. మూడు రోజులపాటు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్టు ఎప్ సెట్- 2024 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్, కో కన్వీనర్ ప్రొఫెసర్ విజయ్ కుమార్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలం గాణతో పాటు ఏపీలో కూడా ఈఏపీ సెట్- 2024 పరీక్షలు జరిగాయి. శనివారం జరిగిన పరీక్షలకి 94శాతం మంది విద్యార్థులు హాజర య్యారు. ఇఎపి సెట్–2024కి ఇంజి నీరింగ్‌కి సంబంధించి 2,55,158 దరఖాస్తులు రాగా.. అగ్రికల్చర్, ఫార్మసీకి 99,890 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 3,55,393 దరఖాస్తులు వచ్చాయి. ఇంజనీరింగ్‌ను 166 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. గత ఏడాది కంటే 50 వేలకి పైగా దరఖాస్తులు పెరగడంతో గతం కంటే 20కేంద్రాలను అధికంగా ఏర్పాటు చేశారు. తెలంగాణలోపాటు ఏపీలోనూ పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఏపీలో కర్నూల్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరులో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇంజనీరింగ్‌కి తెలంగాణ నుంచి 2,06,472 మంది ఏపీ నుంచి 49,071 మంది దరఖాస్తు చేసుకున్నారు. శనివారం జరిగిన ఇంజనీరింగ్ పరీక్షకి తెలంగాణ నుంచి 40,684 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 38,804 మంది హాజ రయ్యారు. ఏపీలో 10,128 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 9170 మంది హాజరయ్యారు. మొత్తంగా శనివారం జరిగిన పరీక్షకి 50,812 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 47,974 మంది హాజరయ్యారు. దరఖాస్తు చేసుకున్న వారిలో 94.4 మంది హాజరయ్యారు.

# ఎన్నికల విధుల హోంగార్డులతో కొత్వాల్ భేటీ

## సహచర పోలీసులతో కలిసి సమన్వయంతో పనిచేయాలని ఆదేశం

**హైదరాబాద్, మే 11 ప్రభాతవార్త:** జంటనగరాల్లో సోమవారం రెండు పార్లమెంట్ స్థానాలతోపాటు కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరగనున్న ఉపఎన్నికల్లో బందోబస్తు చేసే హోం గార్డులతో సిటీకొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి శనివారం భేటీ అయ్యారు. ఎన్నికల కోసం హోం గార్డులతోపాటు కర్ణాటక నుంచి వచ్చిన హోం గార్డులు ఉన్నారు. ఎనిమిది వేల మంది వరకు హోంగార్డులు సోమవారం ఎన్నికల్లో బందోబస్తులో పాల్గొననున్నారు. వీరంతా హైదరాబాద్ సిటీ పోలీసులతోపాటు ఇతర రాష్ట్రాల పోలీసులు, పారామిలటరీ బలగాలతో కలిసి విధులు నిర్వహించనున్నారు. సాయుధ బలగం హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన సమావేశంలో హోంగార్డులతో కొత్వాల్ భేటీ అయి వారికి దిశానిర్దేశం చేశారు. ఆదివారం సాయంత్రం వరకు పోలీసు బలగాలతో పాటు హోంగార్డులు కూడా ఎన్నికల డ్యూటీలో వెళ్లాల్సి వుందన్నారు. ఎక్కడా తేడా రాకుండా చూడాల్సి వుంటుందని, సహచర పోలీసులతో పాటు పౌర అధికారులతో సమన్వయంగా కలిసి వుండాలని కమిషనర్ కోరారు. ఎన్నికల వేళ ఆయా ప్రాంతాల పోలీసులతో కలిసి అసాంఘీక శక్తుల కార్యకలాపాలను నిరోధించడానికి తనిఖీలు చేయాల్సి వుం దని, పోలింగ్ రోజున ప్రజలంతా ఓటింగ్‌లో పాల్గొనేలా బందోబస్తులో పాల్గొనాలని కమిషనర్ కోరారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి గలాటా జరగకుండా చూడాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రంసింగ్ మాన్, హెడ్ క్వార్టర్స్ జాయింట్ సిపి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న హోంగార్డులకు సూచనలు చేస్తున్న కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి. ఫొటోలో శాంతిభద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్‌మాన్, హెడ్‌క్వార్టర్స్ జాయింట్ సిపి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

కుండదు. కానీ చర్మంపై అక్కడక్కడా వచ్చే తెల్ల మచ్చలు అందాన్ని పాడుచేస్తాయి. శరీరంలో మెలనిన్ ఉత్పత్తి తక్కువ కావడంతో ఈ మచ్చలు ఏర్పడు తుంటాయి. కొన్ని చిట్కాలను పాటించడం ద్వారా నివారించవచ్చు.

**దానిమ్మ తొక్కలు ...** చెంచా దానిమ్మ తొక్కల పొడికి అదే పరిమాణంలో రోజ్‌వాటర్‌ను కలిపి ముఖానికి రాయాలి. పావుగంటాగి చల్లటి నీటితో కడిగి శుభ్రం చేస్తే సరి. ఇది చర్మాన్ని లోపలి నుంచి హైడ్రేట్ చేస్తుంది. దురద, యాక్నే నుంచి రక్షణ కల్పించి ముఖాన్ని మెరిపిస్తుంది. మచ్చలనీ తగ్గిస్తుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీరాడికల్స్‌తో పోరాడి చర్మాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడతాయి.

**టీ ట్రీ ఆయిల్..** చర్మంపై మచ్చలు, మురికిని తొలగించడంలో సమర్థవంతంగా పని చేస్తుంది. ఇందులోని యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ లోణాలు చర్మాన్ని ఇన్‌ఫెక్షన్ల నుంచి కాపాడతాయి. శరీరం నుంచి వెలువడే

# తెల్ల మచ్చల సమస్యకు..



చెమట బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీని కారణంగా అనేక చర్మ సమస్యలు కలుగు తాయి. ఇలా కాకూడదంటే టేబుల్‌స్పూన్ ఆలివ్ ఆయిల్‌కి అదే పరిమాణంలో కొబ్బరి నూనె, పదిచుక్కల టీ ట్రీ ఆయిల్ కలిపి మృదువుగామర్దన చేయాలి. అరగంటాగి గోరువెచ్చని నీళ్లతో శుభ్రపరచాలి. ఇలా రోజూ రెండు సార్లు చేస్తే ఫలితం ఉంటుంది.

**కొబ్బరినూనె:** ఇందులో యాంటీ మైక్రోబియల్ లక్షణాలు పుష్కలం.ఇవి చర్మంపై ఫంగల్ ఇన్‌ఫెక్షన్లను తొలగించి ముఖాన్ని మెరిపిస్తాయి. రోజూ నిద్రించే ముందు రాస్తే..తగిన తేమ అంది చర్మం నిగనిగలాడుతుంది.

నిమ్మ, చక్కెర స్క్రబ్.. చెంచా చక్కెరకికొద్దిగా నిమ్మరసం తేనె కలిపి సమస్యల ఉన్న చోట రాయాలి. నిమ్మలోని సి విటమిన్ పిహెచ్ స్థాయుల్ని సమతుల్యం చేస్తుంది. తెల్లమచ్చలను నివారిస్తుంది. తేనేలోని యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి తగినంత తేమను అందించిమెరిసేలా చేస్తాయి.

**చందనం, రోజ్‌వారట్ మాస్క్:** తగినంత చందనం పొడికి సరిపడా గులాబీనీరు కలిపి మెత్తని పేస్టు చేసుకోవాలి. దీన్ని తెల్లమచ్చలున్న చోట రాసి ఆరాక చల్లటి నీటితో శుభ్రం చేస్తే సరి. గంధంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ముఖాన్ని తేమగా కాంతమంతంగా కనిపించేలా చేస్తాయి.

## త్యాగమూర్తి



స్వచ్ఛమైన అనురాగానందించే అమ్మ ప్రేమ ఆకాశమంత ఎత్తు !
ఏ కల్మషం లేని అమ్మ ప్రేమ సముద్రమంత లోతు!
తన బిడ్డల భవిష్యత్తు కోసం..
నిత్యం శ్రమించే శ్రామికురాలు అమ్మ
కన్న బిడ్డల ఉన్నతి కోసం..
నిరంతరం కృషి చేసే త్యాగమూర్తి అమ్మ
దైవానికి ప్రతిరూపం..
మానవత్వానికి మరో రూపం అమ్మ !

**- కాయల నాగేంద్ర**

# 'భగవంతుని ప్రతిరూపం అమ్మ ఒకటే'




అమ్మ భాషకు అందని గొప్ప భావం కనిపించే ప్రత్యక్ష దైవం. ఆది గురువు అమ్మ మంచి నడత, నడక నేర్పేది అమ్మ తల్లిని మించిన ప్రేమా మృత మూర్తి ఈ ప్రపంచంలోనే లేదంటే అతిశయోక్తి కాదు. ఈ ప్రపంచం ఆధునికతతో తన రూపం మార్చుకున్న అమ్మ ప్రేమ అజరామజనం, ఎన్నటికీ చెరగని మధురానుభవం. అమ్మ ఆశీస్సులు కొండంత అండ. తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా గుండెల్లో దాచుకొని కాపాడే మనసత్తత్వం కేవలం అమ్మకి మాత్రమే ఉంటుంది. ఈ సృష్టికి మూలమైన అమృతభాండం పంచే అనురాగం, మమకారం, ఆప్యాయత వెలకట్టలేని ప్రేమ అమ్మది.

అందుకే ఆ నింగి కూడా తలవంచుతుంది అమ్మ పంచే అనురాగానికి సముద్రం కూడా చిన్న బోతుంది అమ్మ తనలో దాచుకున్న కన్నీళ్లను చూసి వెన్నెల కూడా దాసోహం అవుతుంది తన అందమైన ఆత్మీయతకి అమృతం కూడా అవసరం ఉండదు అమ్మ చేతి గోరుముద్దలకి అందుకే అమ్మలో సహనం, క్షమాగుణం, ఓర్పు, స్నేహం లాంటి అద్భుతమైన ప్రవృతులు సజీవంగా ఉంటాయి. అమ్మ లేకపోతే జననం లేదు. అమ్మ లేకపోతే గమననం లేదు, అమ్మలేకపోతే ఈ సృష్టిలేదు. దేవుడు లేడనే మనిషి ఉంటాడు కానీ అమ్మ లేదనే మనిషి ఉండడు. మనిషి జీవితాంతం వెంట ఉండేది తల్లి ప్రేమే. ఈ ప్రపంచం తల్లికిచ్చిన గౌరవం వేరే ఏ బంధానికి ఇవ్వదు. తల్లి ప్రతిక్షణం తన బిడ్డ కోసమే పరితప్పిస్తూ ఉంటుంది. 10 నెలలు మెసి పాలిచ్చి పెంచి బిడ్డకు ఎన్నో సేవలు చేస్తుంది. ఆశలన్నీ ధారపోసి పెంచుకుంటుంది. అమ్మ ప్రేమ లో ఎలాంటి స్వార్థం ఉండదు. అహర్నిశలు కష్టపడుతుంది. ఎన్ని కష్టాఎదురైనా బిడ్డ సుఖం కోసం చిరునవ్వుతో అధిగమిస్తుంది. అందుకే ఈ లోకంలో అన్నింటి కన్నా అమూల్యమైనది. అతి మధుర మైనది అనంతమైనది అమ్మ అనురాగం మాత్రమే. ఎన్ని బం ధాలు ఉన్నా మాతృప్రేమలో ఉన్న అనుభూతి మాటలకందనంత గొప్పగా ఉంటుంది. ఇంత గొప్ప ప్రేమామృత మూర్తిని పూజించే రోజు ఎలా వచ్చిందో తెలుసుకుందాం. 'యాన్ మేరియా జార్విస్' అనే మహిళ అమెరికన్ సివిల్ వార్ టైంలో 'వార్ స్లోజర్స్'కి చాలా సేవలుచేసింది. అంతేకాకుండా 'మదర్స్ డే వర్క్స్ క్లబ్'ని స్థాపించి పబ్లిక్ హెల్త్ కోసం పనిచేశారు. ఆమె మరణించిన తర్వాత ఆమె కూతురు అన్న జార్విస్ తన తల్లి చేసిన సేవలకి గుర్తుగా మాతృదినోత్సవాన్ని సెలవు రోజుగా ప్రకటించమని 1905 నుంచి క్యాంపెయిన్ మొదలు పెట్టింది. ఆ తర్వాత 1908లో తన తల్లిని గుర్తు చేసుకుంటూ మెమోరియలల్ సెయింటళ్ యాండ్రోస్ మెథడ్రా లాజికల్ చర్చిలో మొట్టమొదటిసారిగా మాతృదినోత్సవాన్ని జరిపారు. కానీ అధికారికంగా మాతృదినోత్సవం కోసం 1908లో పెట్టిన ప్రపోజల్‌ని రిజెక్ట్ చేసింది. యూఎస్ గవర్నమెంట్ ఆ తర్వాత 1911లో అధికారికంగా మాతృదినోత్సవాన్ని ప్రభుత్వం వారే ప్రకటించారు.

అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మే రెండువ ఆదివారం రోజున మనమంతా మాతృదినోత్సవాన్ని జరుపుకుంటు న్నాము. మన సంస్కృతిలో మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అని చెప్పారు. అంటే తల్లి తండ్రి, గురువు దైవంతో సమానం. మనం తల్లిని పూజిస్తాము దైవంతో సమానంగా చూస్తాం. అందుకే దేవుడు అన్ని చోట్ల ఉండలేక అమ్మని సృష్టించాడు. ఈ సృష్టిలోని జీవరాశులన్నింటి పుట్టకకు అమేనమూల కారణం. ప్రతి మనిషికి తొలి గురువు అమ్మ. మనం వేసే ప్రతి అడుగును నడిపించే మార్గదర్శి. దేవతా మూర్తులంతా కూడా అమ్మ ఆలనా పాలనలోనే అంతటివారయ్యారు. అందుకే స్వర్గం ఎక్కడుంది అంటే తల్లి పాదాల చెంతనే ఉంది అంటారు పెద్దలు. మనం ఈ భూమాత పొత్తిళ్లలోకి రావడానికి 9 నెలల ముందు నుంచే అమ్మ తన కడుపులో దాచుకొని కంటికి రెప్పలా కాపాడుతుంది మనల్ని. తాను పురిటి నొప్పుల్ని పంటి బిగువున భరిస్తూ మనకి అద్భుతమైన, అందమైన మాన జన్మనిస్తుంది. మనం ఆకలి అని అడగకముందే పాలిచ్చి లాలిస్తుంది. మనకి మాటలురాకపోయినా అర్థం చేసుకొని మన అవసరాలకు తెలుసుకొని అన్ని ప్రేమతో అందిస్తుంది. తీరుస్తుంది. మనం పాఠశాలకు వెళ్లకముందే ఎన్నో పాఠాలు నేర్పిస్తుంది. మనకి స్నేహితులంటే ఎవరో తెలియక ముందు మనతో స్నేహం చేసి ఆడిస్తుంది. లాలిస్తుంది. ప్రాణప్రదంగా చూసుకుంటుంది. ఇలా అమ్మ గురించి ఎంత చెప్పినా తరగని కావనయంగానే ఉంటుంది. దేవతలకు అమృతాన్ని పంచిన దేవుడు అంతకంటే కమ్మనైన ప్రేమామృతాన్ని అమ్మ ద్వారా మనకు అందించాడు. ఇంతకంటే అదృష్టం ఉంటుందా? ఈ జన్మకు అందుకే లోకమంతా ఓ వైపు ఉంటే/ అమ్మవైపు నేనుంటానంటాడు' ఓ కవి అమ్మ ఉంటే అన్ని



ఉన్నట్టే. అందరూ ఉన్నట్టే. ఓదార్చిన, ఓ దారి చూపిన, బాధను తరిమిన, బాధ్యతను తెలిపిన బంగారు భవిష్యత్తును అందించిన అది అమ్మ దీవెనే కొలిస్తేనే పలికేది ఆ దేవుడు కానీ పిలవకుండా పలికేదీ అమ్మ మనసు మాత్రమే అని ఓ కవి అన్నాడు. అమ్మ వంటిది అంత మంచిది అమ్మ ఒక్కటే అని మనసుని తట్టేలా మనసు కవి అన్నారు. అందరికీ ఇలవేల్పు అమ్మ ఒక్కటే/అమ్మ ఉన్న ఇంటిలో లేనిది ఏది/ అని మరో కవి వివరణ ఇస్తే, నేల మీద ఉదయించిన దేవతరా అమ్మ/ కన్నీళ్లు, చనుబాలు కలబోస్తే ఆజన్మ/ అంటూ తల్లికి వందనాలు చెప్పిన వారు ఒకరు. ఎవరు రాయగలరు అమ్మ అనే మాటకన్నా కమ్మని కావ్యం/ ఎవరు పాడగలరు అమ్మ అనే పాట కన్నా తీయని రాగం అని సరివెన్నల వారు కవితాత్మకంగా విరభూయించారు. పెదవే పలికిన తీయన మాటే అమ్మ/ కదిలే దేవత అమ్మ' అనే పాట మనందరి చెవుల్లో ఇప్పటికీ మారుమ్రెగుతూనే ఉంది. సినారె గారు సృష్టిలో అన్నింటికంటే ముందుండేది. ప్రథమ ప్రాధాన్యత పొందేది అమ్మే నని అద్భుతంగా వర్ణించారు. మరో సిని మహాకవిగారు అంటారు అమ్మంటే అంతులేని సొమ్మురా/ అది ఏనాటికి తరగని భాగ్యమ్మురా/ అమ్మ మనసు అమృతమే చూడరా/ అమ్మ ఒడిలో స్వర్గమే ఉందిరా. అన్నారు. మరి నిజమే కదండీ అమ్మంటే అంతులేని సొమ్ము తరగని భాగ్యం. అమ్మ మనసు అమృత బాండం. ఇంకా స్వర్గ సౌఖ్యాలు అని అమ్మ బడిలోనే ఉంటాయని ఎంతో అద్భుతంగా చెప్పారు. అందుకే ఈ ప్రపంచంలో పూజించాల్సిన వ్యక్తి ఎవరైనా ఉన్నారు అంటే ఆమె కన్న తల్లి. అమ్మను నమ్మినవాడు నేలను నమ్మినవాడు ఈభూమి మీదే స్వర్గన్ని చవి చూస్తాడని పెద్దల మాట. మాతృదేవోభవ అంటూ అమ్మని పూజిద్దాం, అమ్మ మనసు గెలుచుకుందాం. మాతృదినోత్సవ సందర్భంగా మాతృమూర్తులందరికీ శాల్యూట్.

**- పింగళి భాగ్యలక్ష్మి**

---

పసిపాపను వదిలేసి విధులకు వెళ్లాలంటే ఏ తల్లికి మనసొప్పుతుంది? ఇంట్లో వాళ్లని చూసుకునేదుకు ఎవరూ లేకపోతే ఆ ఇబ్బంది వర్ణనాతీతం. అలాగని కేర్‌టేకర్‌ని నియమించుకన్నా ఎన్నో భయాలు. మరేం

# అపరాధ భావం లేకుండా..



చేయాలి? మీకోసం ఈ చిట్కాలు.

★ పాప అన్నం సరిగా తిందో లేదో నిద్రపోతుందో, ఆడుకుంటుందో.. అంటూ బోలెడు సందేమాలు, అనుమానాలు వస్తుంటాయి. దీనికి బెంగ ఎందుకు? ఇంట్లో రెండు హిడెన్ కెమెరాలు, రెండు సిసి కెమెరాలను బిగించుకోండి. ఒకవేళ డేకేర్ సెంటర్‌లో వదిలి వెళ్లినా.. అక్కడా ఆ సౌకర్యం ఉందో లేదో చూసి చేర్చండి. వాటిని మీ ఫోన్‌కి అనుసంధానించుకుంటే సరి. భరోసాగా ఉంటుంది.

★ పిల్లలు లేవకముందే గడపదాటి, వాళ్లు నిద్రపోయాక ఇంటికి చేరుకుంటున్నారా? దాంతో పిల్లల్లో అభద్రత చేరుతుంది. వాళ్లతో గడిపే సమయం లేక మీకూ బెంగగా ఉంటుంది. సెలవురోజులే కాబట్టి.. వారిని ముందే నిద్రలేపండి. మీతోపాటు ఉదయపునడకకు తీసుకెళ్లండి. రోజంతా ఎలా గడిచిందో? తన అవసరాలు, అభిప్రయాలూ.. అడిగి తెలుసుకోండి.

★ వేసవి సెలవుల్లోనూ పిల్లల్ని ఇంట్లోనే వదిలి ఆఫీసుకెళ్లాల్సి వస్తోందా? ఇలాంటప్పుడు స్నేహితులు, సరదాలు లేకపోతే వారు మరిత ఇబ్బందిగా ఫీలవుతారు. వీలైతే ఏ హాబీ, క్లాసుల్లోనో చేర్చండి. ఇంట్లోనే ఉండి ఆన్‌లైన్ శిక్షణ తీసుకునేలా చేయండి. అప్పుడు మీకు కాస్త బెంగ తగ్గుతుంది.

★. అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడూ, ఇతరత్రా అవసరాలు ఏర్పడి నప్పుడు.. ఆఫీసు నుంచి తక్కువ సమయంలోనే వారిని చేరుకునేంత దగ్గరలో ఇల్లు తీసుకోండి. ఇరుగు పొరుగుతో, స్నేహితులతో సాన్నిహిత్యం ఉన్నప్పుడు కాస్త భనరదంగానూ ఉండచ్చు. □

# సాయం చేద్దాం



'కాబట్టి నేను త్రాగునట్లు నీవు దయచేసి నీ కడవను వంచుమని నేను చెప్పగా నీవు త్రాగుము నీ ఒంటెలకును నీళ్ల పెట్టెదనని యే చిన్నది చెప్పునో ఆమెయే నీ సేవకుడైన ఇస్సాకుకొరకు నీవు నియమించినదై యుండునుగాక..' (ఆది 24:14), 'త్రాగుటకై పాత్రతో కొంచెము నీళ్ల నాకు తీసికొనిరమ్మని వేడుకొనెను' (1 రాజులు 17:10), 'యేసు నాకు దాహమునకిమ్మని ఆమె నడిగెను' (యోహాను 4:7). ఇక్కడ మూడు సన్నివేశాలు మనకు కనిపిస్తున్నాయి. మొదటిది అబ్రాహాము దాసుడైన ఎలీయెజెరు రిబ్కాను తాగేందుకు నీళ్ల ఇవ్వమని అడిగాడు. అలా అడిగినప్పుడు ఎవరైనా నీవు తాగుము, నీ ఒంటెలకు నీటిని పెట్టెదని చెబుతుందో ఆమె తన యజమానుడైన ఇస్సాకు భార్యగా ఉంటుందని దేవుడి సన్నిధిలో ప్రార్థన చేశాడు. ఆవిధంగా రిబ్కా ఎలీయెజెరుకు, అతని ఒంటెలకు నీటిని ఇచ్చి, ఇస్సాకు భార్యగా అయ్యింది. రెండవ సన్నివేశం ఏలీయా సారెపతు విధవరాలిని తాగేందుకు నీటిని ఇవ్వమని అడిగాడు. ఆమె అతనికి నీటితోపాటు తినేందుకు రొట్టెను కూడా ఇచ్చింది. ఇలా ఇచ్చిన ఆ విధవరాలు కరవురోజులన్ని ఆమె, ఆమె కుమారుడు, ఏలీయా పోషించబడ్డారు. మూడవసన్నివేశం కొత్తనిబంధనలో యేసుప్రభువు సమరయనే సుఖారను ఊరికి వచ్చి, సమయర స్త్రీని తాగేందుకు నీటిని ఇవ్వమని అడిగాడు. ఈ సన్నివేశంలో యేసుప్రభువు సమరయ స్త్రీకి తాను ఎవరో బయలుపరచుకోవడం మాత్రమే కాక, ఆ ఊరిలోని వారందరినీ రక్షణలోకి నడిపించింది. దాహం తీర్చేందుకు నీటిని ఇచ్చిన రిబ్కా, సారెపతు విధవరాలు, సమరయస్త్రీ ఈ ముగ్గురు స్త్రీలు దీవింబపడ్డారు. చరిత్రలో గొప్ప మహిళలుగా నిలబడ్డారు. అవును మనం చేసేసాయం చిన్నదే కావచ్చు. కానీ దానివల్ల గొప్ప మేలు, ఆశీర్వాదాలను మనం పొందగలం. 'బీదలను వెక్కిరించువాడు వారి సృష్టికర్తను నిందించువాడు' (సామెతలు: 17: 5). 'మరియు శిష్యుడని యెవడు ఈ చిన్నవారిలో ఒకనికి గిన్నెడు చన్నీళ్ల మాత్రము త్రాగనిచ్చునో వాడు తన ఫలము పోగొట్టుకొనడని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను' (మత్తయి 10: 42). ఈమాటను యేసుప్రభువే స్వయంగా చెప్పాడు. కాబట్టి చిన్నచిన్న సాయం గొప్ప దీవెనల్ని తీసుకొస్తుంది. మనం వేలు, లక్షల రూపాయల సాయం చేయలేకపోవచ్చు. కానీ మనతోటి సహోదరుడు ఇబ్బందుల్లో ఉంటే వారిని ఆదుకోవడం మన ధర్మం. భౌతికంగానే మనం సాయం చేయలేకపోవచ్చు. కానీ వారు కొన్నిసార్లు చెప్పుకోలేని సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఉండొచ్చు. ఆరోగ్యసమస్యలు ఉండొచ్చు. ఒక్క ఫోన్‌కాల్‌తో వారిని ఓదార్చవచ్చు. వారి సమస్యలపై మనమూ భారం కలిగి, సాయం చేయాలి. అది మాటసాయం కావచ్చు, ప్రోత్సహించడం కావచ్చు, వారిగురించి ప్రార్థన చేయడం కావచ్చు. ఏదైనా మనకు చేతనైనంతమట్టుకు సాయం చేద్దాం. మేలైనది చేద్దాం. మనం చెడ్డవారమైనా దేవుడు మనల్ని ప్రేమిస్తూనే ఉన్నాడు. మనకు సాయం చేయకుండా ఆయన మౌనంగా వుండడం లేదు. మనల్ని ఆదుకుంటున్న దేవుడు, మనల్ని ప్రేమిస్తున్న ప్రభువులాగా మనం ఇతరులను ప్రేమిద్దాం, సాయం చేద్దాం.

**-పి.వాణిపుష్ప**

అంతర్వాణి

# సమోస రుచులు

సమోస ఎప్పుడూ ఒకేతీరేనా? అంటే ఇలా వెరైటీగా ప్రయత్నించొచ్చు. పుట్టగొడుగులతో చేస్తే.. పొట్ట నిండాల్సిందే! చికెన్‌తో కలిపితే చిటికెలో ప్లేట్ ఖాళీ.. కూరగాయలు కూరితే మనం ఆవురావురుమన్నాల్సిందే.. రాగిపిండితో చేశారా? ఆ రుచికి సాగిలపడాల్సిందే.

## ఆలూతో...



**కావాల్సినవి:** తగిన ఉల్లిపాయ-ఒకటి, తరిగిన పచ్చిమిర్చి-మూడు, అల్లం తరుగు-చెంచా, ఆలూ-ఆరు, బఠాణీలు-పావు కప్పు, జీలకర్ర-అర చెంచా, కాజూ-గుప్పెడు, కిస్‌మిస్-ఏడెనిమిది, గరంమసాలా, చాట్ మసాలా-చెంచా చొప్పున, ఉప్పు-తగినంత, నూనె-వేయించడానికి సరిపడా.

**తయారీ :** ఆలుగడ్డలను శుభ్రంగా కడిగి కుక్కర్‌లో వేయాలి. ఇందులోనే బఠానీలను వేసి నాలుగైదు కూతలు వచ్చేవరకు ఉడికించాలి. ఇప్పుడు వీటిని చల్లార్చి పొట్టుతీసి మెదిపి పక్కన పెట్టుకోవాలి. పొయ్యి వెలిగించి పాన్ పెట్టి నూనె పోయాలి. అది వేడయ్యాక జీలకర్ర, కాజూ కిస్‌మిస్ వేసి వేయించాలి. ఇప్పుడు ఉల్లిపాయ, పచినచమర్చి ముక్కలు, అల్లం తరుగు కూడా కలిపి మరికాసేపు వేయిస్తేసరి. ఉల్లిపాయలు కాస్త గోధుమ రంగులోకి వచ్చిన తర్వాత ఉడికించిన ఆలూ, బఠాణీలు కూడా వేసి కలపాలి. దీంట్లో గరంమసాలా, చాట్ మసాలా, ఉప్పు వేసి బాగా కలపాలి. అంతే సమోసాలకు మసాలా కూర సిద్ధమైనట్లే. ఈ కూరను నత్రికోణాకారంలో చుట్టుకున్న చపాతీలో పెట్టి అంచులు మూసే యాలి. వీటిని కాగే నూనెలో వేసి బాగా వేయించు కోవాలి. నరగీన్ చట్నీ టొమాటో సాస్‌తో తీసుకుంటే బాగుంటాయి.

## చికెన్‌తో...

**కావాల్సినవి :** చికెన్ ముద్ద-200గ్రా, నూనె-మూడు చెంచాలు, తరిగిన ఉల్లిపాయలు, పచ్చిమిర్చి ముక్కలు- రెండు చొప్పున, అల్లంవెల్లుల్లి ముద్ద-చెంచా,



పసుపు-పావు చెంచా, కారం-చెంచాన్నర, గరంమసాలా, ధనియాల పొడి, జీలకర్ర పొడి-అరచెంచా చొప్పున, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు-కాస్తంత, నిమ్మ రసం-రెండు చెంచాలు.

**తయారీ:** పాన్‌లో నూనె పోసి వేడయ్యాక ఉల్లిపాయ, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేయించాలి. అల్లం వెల్లుల్లి ముద్ద జత చేయాలి. ఆ తర్వాత చికెన్ వేసి కలపాలి. దీంట్లో కారం, పసుపు, ధనియాల పొడి, గరంమసాలా, జీలకర్ర పొడి, తగినంత ఉప్పు, నిమ్మరసం వేసి బాగా కలపాలి. చికెన్ ఉడికిన తర్వాత చివరగా కొత్తిమీర తరుగు వేసి కలిపేయాలి. ఈ మిశ్రమాన్ని వేరొక గిన్నెలోకి తీసుకుని చల్లార్చాలి. ఇప్పుడు చపాతీ పిండిని తీసుకుని కోడిగుడ్డు ఆకారంలో కాస్త మందంగా పూరీలా చేసుకోవాలి. దీంట్లో చికెన్ మిశ్రమాన్ని కూర్చి సమోసాలా చేయాలి. ఇలా తయారుచేసి పెట్టుకున్న సమోసాలను వేడి నూనెలో మంటను మధ్యస్థంగా పెట్టి బంగారు రంగు వచ్చేవరకు వేయించాలి. వీటిని టొమాటో కెచప్‌తో తీసుకుంటే చాలా రుచిగ ఉంటాయి.

## చీజ్‌తో ..



**కావాల్సినవి :** ఉడికించిన బంగాళాదుంపలు-రెండు, ఉడికించిన స్వీట్‌కార్న్-కప్పు, చీజ్ తురుము-100 గ్రా, అల్లం తరుగు-చెంచా, తరిగిన పచ్చిమిర్చి-మూడు, కారం, జీలకర్రపొడి, చాట్ మసాలా-చెంచా చొప్పున, ఉప్పు-తగినంత, నిమ్మరసం-రెండు చెంచాలు కొత్తిమీర తరుగు-కొద్దిగా.

**తయారీ :** పెద్ద గిన్నె తీసుకుని పై పదార్థాలనినంటినీ ఒకదాని తర్వాత మరొకటి వేసుకుంటూ బాగా కలిపి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఈ మిశ్రమాన్ని సమోసా ఆకారంలోచేసిన చపాతీలో పెట్టి అంచుటు మూసేయాలి. దీన్ని వేడి వేడి నూనెలో మంటను మధ్యస్థంగా పెట్టి లోపలి పదార్థాలనీ ఉడికేలా చేయించుకోవాలి.

## పుట్ట గొడుగులతో..



**కావల్సినవి :** మష్రూమ్ తరుగు-కప్పు, అల్లం తరుగు-చెంచా, తరిగిన పచ్చిమిరపకాయలు-మూడు, ఉప్పు-తగినంత, కొత్తిమీర తరుగు-కొద్దిగా, జీలకర్ర పొడి, చాట్ మసాలా, నిమ్మరసం-చెంచా చొప్పున, నూనె వేయించడానికి సరిపడా, ఉడికించిన బంగాళాదుంపలు-రెండు

**తయారీ :** పొయ్యి మీద పాన్‌పెట్టి నూనె వేసి పచ్చిమిర్చి, అల్లం తరుగును వేయించుకోవాలి. దీంట్లోనే సన్నగా తరిగిన మష్రూమ్‌ను వేసి కాసేపు వేయించాలి. దీనికి ఉడికించిన ఆలూ, ఉప్పు, జీలకర్ర పొడి, చాట్ మసాలా, కొద్దిగా నిమ్మరసం జత చేయాలి. చివరగా కొత్తిమీరను కూడా వేసి చక్కగా కలపాలి. దీన్ని చల్లార్చుకోవాలి. పొడి పిండి చల్లుకుంటూ పూరీలా చేసుకోవాలి. దీన్ని రెండు భాగాలుగా చేసుకోవాలి. ఒక్కో ముక్కను తీసుకుని మష్రూమ్ ముద్దను పెట్టి సమోసాలా చేసుకోవాలి. దీన్ని కాగే నూనెలో వేస్తూ గోల్డెన్ బ్రౌన్ కలర్ వచ్చేవరకు వేయించాలి.

## రాగిపిండితో..



**కావాల్సినవి :** రాగిపిండి-కప్పు, ఉల్లిపాయ ముక్కలు-అర కప్పు, ఉప్పు-తగినంత, జీలకర్ర-పావు చెంచా, అల్లం తరుగు, చింతపండు గుజ్జు-పెద్ద చెంచా చొప్పున, తరిగిన పచ్చిమిర్చి-రెండు, జీడిపప్పు, కిస్‌మిస్-ఏడెనిమిది చొప్పున, కీర ముక్కలు, బఠాణీ-అర కప్పు చొప్పున, పసుపు- చిటికెడు, బంగాళాదుంప-ఒకటి, నూనె-తగినంత వాము-కొద్దిగా.

**తయారీ :** గిన్నెలో రాగిపిండి, ఉప్పు, వాము, నూనె వేసిచపాతీ పిండిలా కలపాలి. దీన్ని పది నిమిషాలు పక్కన పెట్టుకోవాలి. పాన్‌లో నూనె వేసి డ్రైఫ్రూట్స్‌ను వేయించి పక్కన పెట్టుకోవాలి. అదే పాన్‌లో మరికాస్త నూనె వేసి ఉల్లిపాయ, పచ్చిమిర్చి, అల్లం ముక్కలు, పసుపు, ఉప్పు, వాము, జీలకర్ర వేసి వేయించు కోవాలి. ఇందులోనే ఉడికించిన బఠాణీ, ఆలూ ముక్కలు, కీర ముక్కలు చింతపండు గుజ్జు వేసి మరికాసేపు వేయించాలి. చివరగా డ్రైఫ్రైట్స్ వేసి కలిపి పక్కన పెట్టాలి. ఇప్పుడు రాగిపిండిని చపాతీలా చేసి డ్రైఫ్రూట్, ఆలూ మసాలా మిశ్రమాన్ని ఇందులో వేసి చివర్లు మూసేయాలి. ఇలా చేసుకున్న సమోసాలను డీప్ ఫ్రై చేసుకుంటే సరి. అవెన్‌లోనూ బేక్ చేసుకోవచ్చు. □

## చెలి చిట్కా

బెల్లంతో వేరుగ శగపప్పు ఉండలు చేసేటప్పుడు బెల్లంలో కొంచెం పంచదార కలపండి ఇలా చేస్తే శనక్కాయపప్పు ఉండలు త్వరగా మెత్తబవు □




# తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పదనిసలు

(ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్)

లోక్‌సభ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. సాయంత్రం 6 గంటల తర్వాత అంతా గప్‌చుప్ అయ్యింది. మైకుల హోరు బంద్ అయింది. కానీ తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో జాతీయ స్థాయి అగ్రనేతలు పాల్గొనడం విశేషం. వారి ప్రచారంలో పరస్పర విమర్శలు ఉన్నా జాతీయ స్థాయి దృష్టిని ఆకర్శించే అంశాలు చర్చకు వచ్చాయి. రాష్ట్ర స్థాయిలో కూడా తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు పరస్పరం విసురుకున్న సవాళ్లు కూడా చర్చనీయాంశం అయ్యాయి. మొత్తంగా తెలంగాణలోని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పదనిసలు ఉన్నాయి. శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మల్లిఖార్జున ఖర్గే భువనగిరిలో నిర్వహించిన సభలో మాట్లాడారు. తర్వాత హైదరా బాద్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ గుల్బర్గా నుంచి నారాయణపేట చేరుకొని అక్కడ మహబూబ్‌నగర్ ఎంపీఅభ్యర్థి డికె అరుణకు మద్దతు గా ప్రచారం చేశారు. తర్వాత సాయంత్రం హైదరాబాద్‌లో ఎల్బీ స్టేడి యంలో హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, భువనగిరి, చేవెళ్ల అభ్యర్థుల గెలుపుకోసం భారీ బహిరంగ సభలో ప్రజల్లో జోష్ పెంచే విధంగా ప్రసంగం చేశారు. పాతబస్తీ పరిస్థితిపై ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంలో భాగంగా గురువారం ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ నర్సాపూర్, సరూర్‌నగర్ సభల్లో పాల్గొన్న విషయం తెలి సిందే. సరూర్‌నగర్ సభ ముగిసిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డితో కలిసి నగరంలో ఆర్టీసి బస్సును ఎక్కి మహిళా ప్రయాణికులతో ముచ్చటించి కొత్త జోష్ నింపారు. ఆర్టీసి ఉచిత బస్సు సౌకర్యం పై ఆరా తీశారు. గురువారం ఉదయం భువనగిరి సభలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. దాదాపుసగం స్థానాలకు ఇప్పటికే పోలింగ్ పూర్తవడంతో కాంగ్రెస్, బిజెపి ప్రధానంగా తెలంగాణపై దృష్టి సారించాయి. మెజారిటీ సీట్లలో గెలుపే లక్ష్యంగా పార్టీ అగ్రనేతలు ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ బస్సు యాత్రలు చేస్తూ బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. శుక్రవారం సాయంత్రం సిరిసిల్ల రోడ్ షోలో, సిద్దిపేట బహిరంగ సభలో పాల్గొని కెసిఆర్ బస్సు యాత్రలు ముగించారు. శనివారం మధ్యాహ్నం హైదరా బాద్‌లో తెలంగాణ భవన్‌లో మిడియా సమావేశం నిర్వహించారు. కాగా, బస్సు యాత్రలో కాంగ్రెస్ టార్గెట్‌గా విమర్శలు చేస్తూనే బిజెపిపైనా అస్త్రాలు సంధించా రు. మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు ప్రచారంలో పాల్గొంటున్నారు. వారి ప్రచారాలు శని వారం సాయంత్రం ముగించనున్నారు. ఆగస్టు15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ హామీని అమలు చేస్తానని సిఎం రేవంత్ రెడ్డి చెబుతుండటంతో సాధ్యంకాదంటూ బిఆర్ఎస్ సవాళ్లు విసిరింది. రుణమాఫీపై అంశం ఒట్లు, సవాళ్ల దాకావెళ్లింది. హరీశ్‌రావు రాజీ నామా చేస్తానంటూ అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లడం చర్చనీ యాంశమైంది. ఈఎన్నికల్లో ప్రచారాలసందర్భంగా వాడినభాషలపై అటు కేసిఆర్‌కు, ఇటు సిఎం రేవంత్‌రెడ్డికి ఈసీనోటీసులు ఇచ్చింది.

**సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గాడిద గుడ్డు**

సిఎం రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల్లో 14 సీట్లలో గెలుపే లక్ష్యం గా విస్తృతంగా ప్రచారం చేశారు. జనజాతర సభలకు హాజరవు తూ బిజెపిని లక్ష్యం చేసుకొని విమర్శలుచేశారు. కేంద్ర ప్రభుత్వం



తెలంగాణకు ఈ పదేండ్లలో ఇచ్చేందేమీ లేదని చెప్పారు. గాడిద గుడ్డు బొమ్మను ప్రతి సభలో ప్రదర్శిస్తూ, బిజెపి ఏమీఇవ్వలేదన్న మెసేజ్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల క్యాంపెయిన్ అంతా రిజర్వే షన్ల రద్దు చుట్టే తిరుగుతోంది. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వే షన్లను రద్దు చేస్తుందని, ఆర్ఎస్ఎస్ అజెండాను అమలుచేస్తుందనే అంశాన్ని సిఎం రేవంత్‌రెడ్డి తెరపైకి తెచ్చారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టారు. ఇది ఈఎన్నికల్లో జాతీయ స్థాయి ఎజెండగా మారింది. అయోధ్య రామ మందిరం నినాదంతో క్యాంపెయిన్‌కు బయల్దేరిన మోడీ, షా, నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్ రేవంత్‌రెడ్డి తెరపైకి తెచ్చిన రిజర్వేషన్ల రద్దు అజెండాతో తాము రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని వివరణ ఇచ్చుకునే పనిలో పడ్డారు. రాజ్యాంగాన్ని రద్దు చేయబోమని, తన కంఠంలో ప్రాణంఉన్నంత వరకు రిజర్వేషన్లు రద్దుకావని సాక్షాత్తూ ప్రధాని మోడీయే హామీ ఇస్తుండటం విశేషం. ఇదే తరుణంలో అమిత్‌షా వీడియో మార్ఫింగ్ కేసు కూడా కలకలం రేపింది. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు గాంధీభవన్‌కు వచ్చి నోటీసులు ఇవ్వడం తో పాటు కాంగ్రెస్ సోషల్ మీడియా నిర్వాహకులను అరెస్ట్ చేయ డంతో పాటు ఏకగా సిఎం రేవంత్‌రెడ్డిపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రాహుల్‌గాంధీ ఏకంగా భారత రాజ్యాంగం పుస్తకాన్నే సభలో ప్రదర్శిస్తూ అణగారిన వర్గాల గొంతు రాజ్యాంగం అని చెబుతూ దాని కాపాడుతామని భరోసా ఇచ్చారు. అధికారంలోకి రాగానే కులగణన చేసట్టి రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చా రు. కాగా, శనివారం ప్రియాంకగాంధీతో కలిసి తాండూర్, కామా రెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఉదయం 10 గంటలకు పఠాన్‌చెరు కార్నర్ మీటింగ్‌లో సిఎం పాల్గొననున్నారు. మధ్యాహ్నం 1 గంటకు తాండూర్ జనజాతర సభకు ప్రియాంక గాంధీతో కలిసి సిఎం హాజరయ్యారు సాయంత్రం 3.15 గంటల కు ప్రియాంక గాంధీతో కలిసి కామారెడ్డి రోడ్‌షోలో పాల్గొన్నారు. అక్కడే ప్రచార కార్యక్రమాన్ని ముగించుకుని హైదరాబాద్ చేరు కున్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆఖరు రోజు పర్య టన కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షామీడియాతో మాట్లాడారు. అమిత్‌షా పాతబస్తీ ఎన్నికల ప్రచారంలో చిన్న పిల్లల ను ప్రచారానికి వినియోగించుకున్నారని ఆరోపణ రావడంతో ఈసీ కేసు నమోదు చేసింది. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్ని కల ప్రచారంలో తెలంగాణ పిసిసి చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ఊపిరి సలపనీయకుండా బిజెపి, బిఆర్ఎస్‌లకు ధీటుగా ప్రచార సభలు నిర్వహించారు. పార్టీ ప్రచారం మొత్తం తన భుజ స్కందాలపై వేసుకొని ప్రచారాలు నిర్వహించారు. ఏప్రిల్ 6వ తేదీ న తుక్కుగూడలో జరిగిన జనజాతర సభతో తన ఎన్నికల ప్రచా రం మొదలుపెట్టి, మొత్తం 27రోజుల్లో 57సభలు, కార్నర్ మీటింగ్ లు, రోడ్‌షోలలో ప్రచారాన్ని హోరెత్తించారు. కొన్నిసార్లు ఒక్క రోజులోనే 4 మీటింగ్‌లు వివిధ నియోజకవర్గాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీలు ముఖ్యమంత్రితో కలిసి కొన్ని ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. రేవంత్‌రెడ్డి వాగ్దాటిని ప్రజలలో ఆయనకున్న ఇమేజ్ ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో సైతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రచారాన్ని ఉపయోగించుకోవా లని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించి ఇతర రాష్ట్రాలకు సైతం ఆయనను ప్రచారానికి పంపింది. రాష్ట్రంలో ఎంతటి బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ దానిని పక్కన పెట్టి కర్ణాటక, కేరళల్లో సైతం పర్యటించి అక్కడి పబ్లిక్ మీటింగ్, రోడ్‌షోలలో ఆయన పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్‌గాంధీ నామినేషన్ కార్య క్రమానికి సైతం హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణం లో కాంగ్రెస్ కు అనుకూలంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారం మధ్యలో వివిధజాతీయ, రాష్ట్రస్థాయి పత్రికలకు, ఛానళ్లకు ఇంట ర్వ్యూలుఇచ్చారు. బిజెపి అధికారంలోకి వస్తే దేశానికి జరగబోయే నష్టం గురించి ఆయన చేసిన ప్రసంగాలు సంచలనం సృష్టిం చాయి.

# కళ్యాణ'దుర్గం' సింహాసనం దక్కేదెవరికో?

(ప్రభాతవార్త / కళ్యాణదుర్గం) కరవుకు పుట్టినిల్లు కళ్యాణదుర్గం. ఇక్కడ కరవు పరిస్థితులు తాండవిస్తుంటాయి. తీవ్ర వర్షాభావంతో పంటలు పండించలేక రైతులు, రైతు కూలీలు, ఉపాధి, ఉద్యోగా వకాశాలు లేక యువత వలస జీవితాల కోసం నగరాలకు తరలిపోతు న్న దృశ్యాలు ఇక్కడ నిత్య దర్శనాలు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాలు కూలీల కరువు నివారణకు చాలడం లేదు. వర్షాధారం గా పండించే వేరుశనగ పంట సాగును రైతులు దాదాపుగా పండించ డమే నిలిపివేసారు. కాస్త ఆర్ధికంగా ఉన్న రైతులు లక్షలు పోసి బోరు బావులు తవ్వుకుని, టమోట, కర్భూజా, మామిడి, జామ, అరటి, దానిమ్మ, బొప్పాయి, డ్రాగన్‌ఫ్రూట్ లాంటి పలు రకాల పండ్లతోటల సాగు చేసుకుంటూ వాణిజ్య పంటల సాగుతో వచ్చి, రాని మార్కెట్ ధరలతో పోరాటం సాగిస్తున్నారు. కిసాన్ రైలు ద్వారా ఢిల్లీ మార్కెట్ లో గిట్టుబాటు ధర కోసం ప్రయత్నించిన సందర్భాలు ఉన్నాయి. కాగా వేరుశనగ తరువాత ఎక్కువగా పండించే టమోట పంట గిట్టుబాటు ధర లేక రోడ్లపైన పడేసే పరిస్థితులు ఇక్కడ సర్వసాధారణం. ఎపుడో పదేళ్లకొకసారి గిట్టుబాబుధర దొరికితే లక్షాధికారులు అయిన సందర్భాలు ఉన్నాయి. అయితే అలాంటి ధర కోసమే అలుపెరగకుండా రైతులు నష్టాలను ఓర్చుకుని ధర వస్తుందనే ఆశతో టమోట సాగు చేస్తూనే ఉన్నారు. ఇలాంటి కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతులు, పేద, బడుగు, బలహీన మధ్యతరగతి కుటుంభాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతోనే కాస్త ఊరట పొందుతున్నారనడంలో సందేహం లేదు. ఈ నియోజకవర్గంలో కరువు పరిస్థితులు ఎలా ఉన్నా, రాజకీ యంగా మాత్రం విజ్ఞతతో విలక్షణగా వ్యవహరించే ఓటర్లుకు కళ్యాణ దుర్గం పేరుందనేందుకు గతంలో జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పులే అద్దం పడుతున్నాయి. 1972లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.లక్ష్మిదేవి 15,721 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 1978 లో జనతా పార్టీ హిందీ నరసప్ప 3,427 ఓట్లతో గెలుపొందారు. 1983లో టిడిపి ఆవిర్భావం తరువాత టిడిపి అభ్యర్థి బి.సి.మారెప్ప 21,779 ఓట్లతో గెలుపొందారు. 1985లో జరిగిన ఎన్నికల్లో టిడిపి-సిపిఐ ఉమ్మడి సిపిఐ అభ్యర్థి బి.టి.ఫక్కీరప్ప 25,020 మెజారిటీతో గెలుపొందారు. 1987 ఉప ఎన్నికల్లో టిడిపి-సిపిఐ ఉమ్మడి అభ్యర్థిగా బి.సి గోవిందప్ప 3,021 ఓట్లతో గెలుపొందారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీదేవి 4,742 ఓట్లతో విజయం సాధిం చారు. 1994లో టిడిపి అభ్యర్థి బి.సి గోవిందప్ప 56,072 భారీ మెజారిటీతో గెలుపొందారు. 1999లో టిడిపి అభ్యర్థి శారదాబ 22.882 ఓట్ల అధిక్యతతో గెలుపొందారు.2004లో టిడిపి బిసి గోవిందప్ప 9652 ఓట్లతో గెలుపొందారు.2009లో జనరల్ క్యాటగిరీ గా మారడంతో తొలిసారిగా జరగిన ఎన్నకల్లో కాంగ్రెస్అభ్యర్థి నీలకంతా పురం రఘువీరారెడ్డి 4388 ఓట్లతో గెలుపొంది అభివృద్ధికి బాటలు వేసారు. 2014లో విభజన రాష్ట్రంలో టిడిపి అభ్యర్థి హనుమంత



రాయచౌదరి 22,319 ఓట్లతో గెలుపొందారు. 2019లో వైసిసి అభ్యర్థి ఉషశ్రీచరణ్ 19,896 ఓట్ల అధిక్యతతో విజయం సాధించారు. ఈ విజయాలను పరిశీలిస్తే జనతాపార్టీ, సిపిఐ, కాంగ్రెస్, టిడిపి, వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీలను కూడా అదరించిన తీరు స్పష్టం అవుతుంది. 2024 ఎన్నికల్లో టిడిపి-వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**హోరాహోరీగా పోటీ :**

వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ 2019లో అధికారం లోకి వచ్చాక నవరత్నాల పథకాలతో సాగిం చిన సంక్షేమ పథకాల పాలన తరువాత 2024లో జరుగుతున్న ఎన్నికలు టిడిపి-వైకాపాలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో హోరాహోరీగా సాగుతున్నాయి. తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా స్థానికేతరుడు ప్రముఖ కాంట్రాక్టర్ అమిలి నేని సురేంద్రబాబు పోటీ చేస్తుండ గా, వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ తరపున కూడా స్థానికే తరుడు బి.సి వర్గానికి చెందిన వాల్మీకి సామాజిక వర్గ నాయకుడు తలారి రంగయ్య పోటీ పడుతున్నారు. కళ్యాణదుర్గం నియోజక వర్గంలో మొత్తం 2,30,785 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,14,356 మంది, మహిళలు 1,16,422 మంది, ఇతరులు 7 మంది ఓటర్లుగా ఉన్నారు. పురుషుల కంటే మహిళ ఓటర్లే అధికంగా ఉండటంతో అభ్యర్థి గెలుపులో కీలకపాత్ర పోషించ నున్నారు. కళ్యాణదుర్గం నియోజక వర్గంలో బి.సి సామాజిక వర్గం అధికంగా ఉండటంతో బిసిలు ఆదరిస్తే గెలుపు సాధ్యమనే ఈక్వేషన్‌తో బిసికి టిక్కెట్టు ఇచ్చినట్లు వైకాపా వర్గాలు పేర్కొంటున్నాయి. ఐఎఎస్ స్థాయి అధికారిగా ప్రజా సమస్యల పరిష్కారంలో అనుభవం ఉన్న తలారి రంగయ్య అభివృద్ధికి బాటలు వేస్తారని ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా టిడిపి అభ్యర్థిగా ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబు వెనుకబడిన కళ్యాణదుర్గంను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పోటీ చేస్తున్నామని, రెండు దశాబ్దాలుగా నిలిచిపోయిన బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు ప్రాజెక్టు పనులు రెండేళ్లలో పూర్తీ చేసి 114 చెరువులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా, తారు రోడ్డుల నిర్మాణాలు, మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి, యవతకు ఉపాధి ఉద్యోగాల అజెండాతో ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. వీరితో పాటు జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాంభూపాల్‌రెడ్డి పోటీ చేస్తున్నా అయన ప్రభావం అంతంత మాత్రంగానే ఉండనుందని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రధానంగా టిడిపి-వైఎస్అర్‌కాంగ్రెస్ పార్టీల మధ్యే యుద్ధం సాగుతోంది. ఇరువర్గాలు పోటా పోటీగా ప్రచారం సాగిస్తున్నాయి. అన్ని పార్టీలను అదిరించిన కళ్యాణదుర్గం ప్రజలు ఎవరిని ఆదిరిస్తారో వేచి చూడాల్సి ఉంది. కళ్యాణదుర్గం కరవు నివారణకు ప్రాధాన్యత ఇచ్చే పథకాలపై విజయావకాశాలు ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

# ఉదయగిరి పీఠం ఎవరిని వరించునో!

(ప్రభాతవార్త / వింజమూరు)

ఉదయగిరినగరం క్రీస్తుశకం 14వ శతాబ్దానికి చెందినది. ఇది ఒడిశా లోని గజపతులలకు అధిపతి అయిన గజపతి స్థానిక రాజ్యానికి రాజధానిగా ఉండేది క్రీ.శ 1512లో విజయనగరం కృష్ణదేవరాయల పాలనలోకి రాగా గజపతి నిర్మించిన ఉదయగిరి కోట చాలా ధాన్యాల దుర్భేధ్యంగా ఉండేది. కృష్ణదేవ రాయలు 18నెలల పాటు కొనసా గించి దుర్భేధ్యమైన కోటను వశపర చుకున్నాడు. గజపతులు, విజయ నగర సామ్రాజ్య కాలంలో కోట బాగా విస్తరించబడింది. నగరం చుట్టుప్రక్కల వెయ్యి అడుగుల ఎత్తు ఉన్న కొండ గోడలతో చుట్టబడి ఉండేది. కోట 13భవనాలనుకలిగి వాటి లో 8కొండపైన, 5కొండ కిందిభాగాన ఉండేవి. విజయనగర సామ్రాజ్య పతనం అనంతరం అబ్దుల్ అరాఫత్ సుల్తాన్ అహ్మద్ ప్రాక్షసే పాలించ బడింది. 1682లో అబ్దుల్ అరాఫత్ అతని వారసులు 1859 వరకు నియంత్రించగలిగారు. పూర్వం ఎంతో ప్రాముఖ్యత కలిగిన ప్రనదేశంగా ఇప్పుడు పట్టణాన్ని చుట్టుముట్టిన గోడలుదాదాపు పూర్తి గా కనుమరుగై పోయాయి.1955 లో ఉదయగిరి జనరల్ కాగా షేక్ మౌలానా సాహెబ్ కాంగ్రెస్‌పార్టీ తరపు న, 1962లో కాసిం వెంకటరెడ్డి (కాంగ్రెస్‌పార్టీ), 1967లో స్వతంత్ర అభ్యర్థి గా ఎం.ధనేకుల నర్సింహం, 1972లో పొన్ను బోయిన చెంచురామయ్య (కాంగ్రెస్), 1978, 1983లలో జనతాపార్టీ తరపున పుప్పవరపు వెంకయ్యానాయుడు, 1985 లో మేకపాటి రాజమోహన్‌రెడ్డి (కాంగ్రెస్), 2004లో మేకపాటిచంద్రశేఖర్‌రెడ్డి (కాంగ్రెస్). 2009లో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్, 2012 ఉప ఎన్ని కల్లో వైసిపి అభ్యర్థిగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, 2014లో తెలుగు దేశం అభ్యర్థిగా బొల్లినేని వెంకట రామారావ్, 2019వైసిపి అభ్యర్థిగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు విజయం సాధించారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన వైసిపి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని పార్టీ సస్పెండ్ చేయడంతో తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తు తం ఆయన సోదరుడు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి వైసిపిఎమ్మెల్యే అభ్యర్థిగాబరిలో నిలిచి ఉండగా టిడిపి అభ్యర్థిగా ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్ బరిలో నిలిచారు. ఇద్దరు మొదటిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినవారు. మేకపాటి రాజగోపాల్‌రెడ్డి కి రాజకీయ అనుభవం, చతురత కలిగిన వ్యక్తి. గతంలో తన సోదరులు గెలుపుకోసం పరోక్షం గా రాజకీయంగా సూచనలు, సలహాలు అందించి విజయం కోసం కృషి చేశారు. అదే విధంగా కాకర్ల సురేష్ రెండు సంవత్సరాల క్రితం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ అనూహ్యంగా బొల్లినేని వెంకటరామారావు ను అధిగమించి తను టిక్కెట్ సంపాదించుకున్నాడు. ట్రస్ట్ సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లి తన విజయానికి సహకరిం చాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అలాగే కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా కలిగిరికి చెందిన సోము అనిల్‌కుమార్‌రెడ్డి బరిలో ఉన్నారు. ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం కొత్త అయినా తన విజయానికి కృషి చేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. బిఎస్పీ అభ్యర్థిగా కాకుటూరు పుష్పాంజలి పార్టీ అభ్యర్థిగా నల్లపునేని వెంకటేశ్వర్లు పార్టీకి అభ్యర్థిగా పైడి మనోహర్, ఎమ్మెల్యే బరిలో ఉన్నారు. స ంతంత్ర అభ్యర్థులుగా వేణుగోపాల్, వెంకటరమణారెడ్డి, కె.కృష్ణారెడ్డి తదితరులు పోటీలో నిలిచారు. ఉదయగిరిలో పురుష ఓటర్లు 118869, స్త్రీలు 120641, ట్రాన్స్ జజెండర్ 9 ఉన్నారు. మొత్తం 239519 ఓటర్లు ఉన్నారు. గిరి పీఠం ఎవరిని వరిస్తుం దో ఎవరిని అదృష్టం వరిస్తుందో చూడాల్సి ఉంది.







# బనగానపల్లె బాద్‌షా పట్టం కోసం పోటాపోటీ

(ప్రభాతవార్త / బనగానపల్లె)

దేశంలో 1951 సార్వత్రిక ఎన్నికలు ప్రారంభమైనప్పటికి ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్‌లో 1967లో ఏర్పడిన పాణ్యం అసెంబ్లీలో బనగానపల్లె ఒకభాగంగా ఉండేది. మొదటిసారి జరిగిన ఎన్నికల్లో వి రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందగా ఆ తరువాత ఏరాసు అయ్యపు రెడ్డి, ఏరాసు ప్రతాప్‌రెడ్డి, చల్లా రామకృష్ణారెడ్డిలు ఎమ్మెల్యేలుగా గెలుపొం దారు. అప్పటికే ఫ్యాక్షన్ కుటుంబ సభ్యుల పోగొట్టుకున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి 1985లో తమ ప్రత్యర్థి బిజ్జం సత్యనారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి కాంగ్రెస్‌నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. నాటి నుంచి రాజకీయ రణరంగానికి బనగానపల్లె వేదికగా మారింది. ఈతరుణంలో 1993లో ముఖ్య మంత్రిగా ఉన్న కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి కోసం జరిగిన మధ్యంతర ఎన్నికల్లో కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. 1994లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి పై కాంగ్రెస్ నుంచి కాటసాని రాంభూపాల్‌రెడ్డి తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో జరిగిన ఎన్నికల్లో తిరిగి కాటసాని ప్రత్యర్థి కుటుంబం బిజ్జం సత్యంరెడ్డి కుమారుడు బిజ్జం పార్థసారథరెడ్డి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి కాటసాని రాంభూపాల్‌రెడ్డి పై విజయం సాధించడం జరిగింది. ఆ తరువాత బిజ్జం తండ్రి సత్యనారాయణరెడ్డిని ప్రత్యర్థులు హతమార్చడం జరిగింది.

2004లో రాష్ట్రముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాటసాని, బిజ్జం వర్గాల మధ్య ఫ్యాక్షన్ రాజకీయాలకు స్వస్తి పలికేందుకు సయోధ్య కుదర్చడం జరిగింది. ఇందులో భాగంగా రాజకీయ ప్రత్యర్థిగా పోటీ చేయకూడదని కూడా ఒప్పందం చేసుకోవడం జరిగింది. దీంతో బిజ్జం పార్థసారథిరెడ్డి రాజకీయాలను వదిలి వ్యాపారం వైపు వెళ్లడం జరిగింది. అనంతరం నియోజకవర్గాల పునర్విభజనలో బనగానపల్లె కొత్త నియో జక వర్గంగా ఏర్పడింది. 2009లో జరిగిన ఎన్నికల్లో బనగానపల్లె నియోజక వర్గం నుండి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి, కా ంగ్రెస్ అభ్యర్థిగా దివంగత మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి, టీడీపీ అభ్యర్థిగా ఎర్రబోతుల వెంకటరెడ్డిల మధ్య పోటీ నడిచింది. కాని ఈ పోటీలో చల్లా, కాటసానిల మధ్యనే హోరాహోరీగా పోటీ కొనసాగి నప్పటికి కాటసాని రామిరెడ్డి 13,685 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో మొట్టమొదటిసారి బనగానపల్లె ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డి నిలిచారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి బీసీ జనార్దన్‌రెడ్డి, వైఎస్సా ర్‌సీపీ నుంచి కాటసాని రామిరెడ్డి తలపడ్డారు. ఇందులో బీసీజనార్దన్‌రెడ్డి 17,341 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. అంతగా రాజకీయ మూలాలు లేకపోయినప్పటికి బీసీ జనార్దన్‌రెడ్డి జనంలో రాణించారు. 2019లో జరిగిన ఎన్ని కల్లో 2014లో తలపడిన బీసీ, కాటసాని లు మరోమారు అదే పార్టీ లో బరిలో దిగారు. ఈ ఎన్నికల హోరాహోరీ పోటీల్లో కాటసాని రామి రెడ్డి 13,384 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రత్యర్థి బిజ్జం వర్గంతో సయోధ్య కుదిరినప్పటి నుంచి అటు బిజ్జం వర్గంతో రాజకీయ మిత్రులుగా ఉంటూ కాట సాని ప్రజలకు అందు బాటులో ఉండి నియోజక వర్గం అభివృద్ధికి తనదైన శైలిలో కృషి చేస్తూ గతా నికి ఎంతో భిన్నంగా ప్రజలతో మమేకమైతూ ముందుకు కొనసాగుతు న్నారు. అలాగే బీసీ






# పుంగనూరులో త్రిబుల్ ఆర్..

(ప్రభాతవార్త / పుంగనూరు)

రాష్ట్ర రాజకీయాలలో పుంగనూరు నియోజక వర్గం దివంగత ఎన్టీఆర్ కాలం నుంచే ఎపుడూ కొత్త వివాదాలకు తెర తీస్తూనే ఉంటుంది. ఇదే సాంప్రదాయం ఇపుడుకూడా వివాదాస్పద, సమస్యాత్మక నియో జక వర్గంగా మారింది. ప్రస్తుతం ఆందో ళనకర ఎన్నికల వాతావరణం చోటు చేసుకో వడంతో ఈదఫా ఎన్నికలను కేంద్ర బలగాల బందో బస్తుతో, నిఘా కెమెరాల మధ్య నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలు జారీచేసింది. పుంగనూరు నియోజవకర్గం 1951నుంచి చారిత్రాత్మక ప్రాధాన్యతను సాధించింది. ఇక్కడి జమీందారి వారసు లను కాదని, తొలిసారిగా ప్రజలు 1951 ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి బాడాల కృష్ణమూర్తిరావు జోలె పట్టు కుని ఓటర్లను అభ్యర్థిస్తే, ఆయనను గెలిపించడమే కాకుండా, ఆయనకు ప్రతి కుటుంబమూ విరాళాలు కూడా అందచేశారు. అప్పట్లో ఓడిపోవడం జమీందారి వారసుల వంతైంది. ఈ క్రమంలో 1983లో తెలుగుదేశం నుంచి ఎన్నిక యిన బగ్గిడి గోపాల్ ఎన్టీఆర్‌తో విభేదించి వార్తల్లోకి ఎక్కారు. 1985 నుంచి 1996వరకు తెలుగుదేశానికి ఈ నియోజకవర్గంలో కంచుకోటగా నిలిచింది. 1999లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్.శ్రీధర్ రెడ్డి, 2004లో ఎన్.అమరనాధరెడ్డి తెలుగుదేశం నుంచి ఎన్నిక య్యారు. 2009 నుంచి 2019వరకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెండుసార్లు కాంగ్రెస్‌నుంచి, ఒకదఫా వైకాపా నుంచి ఎన్నిక య్యారు. 2024 ఎన్నికలలో ప్రధానంగా ముగ్గురిమధ్యన పుంగ నూరులో ఎన్నికల పోరుసాగనుంది. ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న పెద్దిరెడ్డి వైకాపా తరపున పోటీలో ఉండగా, తెలుగుదేశం నుంచి చల్లా రామచంద్రారెడ్డి పోటీపడుతున్నారు. వీరిద్దరితో పాటూ తనే స్వంతంగా భారతీయ చైతన్య యువజన పార్టీని స్థాపించిన బిసివై నాయకుడు బోడేరామచంద్రయాదవ్ కూడా బిసి గళం వినిపిస్తూ వీరిద్దరితో పోటీ పడుతున్నారు. ఇలా ఒకే పేరున్న ముగ్గరు రామచంద్రుల మధ్యన పోరు ఇపుడు ప్రధానం గా మారింది. తొలినుంచి ఈనియోజకవర్గంలో రెండు ప్రధాన పార్టీల మధ్యనే పోటీ ఉంటుండగా, ఇపుడు బిసివై పార్టీ పెట్టిన బోడే రామచంద్రయాదవ్, పెద్దిరెడ్డిపై పోరాడుతూ వెనుకబడిన పుంగనూరుకు తానుఅండగా నిలబడుతానని కోరుతూ ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఈనేపథ్యంలో మూడుసార్లు రాష్ట్ర వ్యాప్తంగా అలజడి జరిగిన సంఘటనలకు ముగ్గరూ కారకులుగా నిలబడ్డారు. గతంలో మంత్రి స్వంత మండల కేంద్రం సదుంలో రైతుభేరీ నిర్వహించేందుకు యాదవ్ చేసిన పోరాటం, ఆయన ఇంటిపై జరిగిన దాడి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఇదే క్రమంలో గతేడాది చంద్రబాబు రోడ్‌షో సంద ర్భంగా జరిగిన రాళ్ళదాడుల ఘటన లు దుమారం రేపాయి. మరోసారి మొన్నటికి మొన్న మంత్రి స్వగ్రామంలో ప్రచారానికి వెళ్ళిన యాదవ్, సదుం పోలీస్‌స్టేషన్ ఎదురుగా జరిగిన యాదవ్ వాహనాల కాల్చివేత ఘటనలలో ఏకంగా రాష్ట్ర డిజిపి రాజేంద్రనాధ్, డిఐజి అమ్మిరెడ్డిని కేంద్ర ఎన్నికల సంఘం విధులనుంచి తప్పించింది. ఇదే సంఘటనలో పలమనేరు డిఎస్పీ, సదుం ఎస్ఐలను విధులనుంచి తప్పించింది. ఇలా పుంగనూరులో వరుసగా జరుగుతున్న అల్లర్లకు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల రణంలో నిలిచిన ముగ్గురు అభ్యర్థులూ బాధ్యులు. ఎన్నికలలో ముగ్గరు ప్రధాన అభ్యర్థులున్నప్పటికీ గెలుపు ఓటముల అంచనాలో ఎవరెవరి ధీమా వారికుంది. 2014 నుంచి తాను చేసిన కృషి, 2019 నుంచి చేసిన పుంగనూరుకు చేసిన అభివృద్ధిలను పెద్దిరెడ్డి ప్రజలకు వివరిస్తున్నారు. అయితే, 1989 లో పీలేరులో ఇదే పెద్దిరెడ్డిపై ఓటమి పాలైన చల్లా రామచంద్రా రెడ్డి ఇపుడు పుంగనూరు నుంచి ఇదే పెద్దిరెడ్డిపై పోటీకు దిగారు. తొలినుంచి తెలుగుదేశంకు కంచుకోటగా ఉన్న పుంగనూరులో మరోసారి పార్టీ జెండా పాతేందుకు తాను సిద్దంగా ఉన్నానని, దౌర్జన్యాలు, అరాచకాలకు చెక్‌పెట్టేందుకు తనకు మద్దతివ్వాలని ఆయన ప్రజలను కోరుతున్నారు. వీరిద్దరితో పాటూ బరిలో ఉన్న బోడే రామచంద్రయాదవ్ 2019 ఎన్నికలలో జనసేన తరపున పోటీచేసి 17వేలవరకు ఓట్లు సాధించారు. ఆయన ఇపుడు రెండు ప్రధాన పార్టీలు ప్రజల ఆస్తులను, మనశ్శాంతిని కొల్లగొడుతున్నా యని, సుస్థిర అభివృద్ధికి తనకు మద్దతి వ్వాలని కోరుతూ, దెబ్బమీద దెబ్బలు తినేందుకు కూడా సిద్దపడుతూ ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఇపుడు ఈ ఎన్నికలు ఈముగ్గరు రామచంద్రులకూ ఎంతో ముఖ్యం కాగా, ప్రజలకు కూడా అంతే ముఖ్యంగా పరిగణిస్తున్నాయి. ఎవరికి ధీమాలో వారుండగా, ఎంత మెజార్టీ సాధించాలని పెద్దిరెడ్డి రామచంద్రుడు, ఎలాగైనా గెలుపు సాధించాలని చల్లా రామచంద్ర, ప్రజల మద్దతు పొంది అసెంబ్లీలో అడుగుపెట్టాలని బోడే రామచంద్రలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఎపుడూలేనిది పెద్దిరెడ్డి ప్రతి వర్గాన్నికలసి ఓటేయాలంటున్నారు. బిజెపి, జనసేన వర్గాలను నాయకులను కలిపి ప్రజల్లో మద్దతు పొందాలని చల్లా కోరుతున్నారు. ప్రజలకోసం ఆస్తులు పోగొట్టుకుని అవస్థలు పడుతూ బోడే రామచంద్ర వెనక్కు తగ్గక ప్రజలను కలుస్తూ అభ్యర్థిస్తున్నారు.










# తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పదనిసలు

(ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్)
లోక్‌సభ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. సాయంత్రం 6 గంటల తర్వాత అంతా గప్‌చుప్ అయ్యింది. మైకుల హోరు బంద్ అయింది. కానీ తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో జాతీయ స్థాయి అగ్రనేతలు పాల్గొనడం విశేషం. వారి ప్రచారంలో పరస్పర విమర్శలు ఉన్నా జాతీయ స్థాయి దృష్టిని ఆకర్షించే అంశాలు చర్చకు వచ్చాయి. రాష్ట్ర స్థాయిలో కూడా తెలంగాణ పిసిసి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు పరస్పరం విసురుకున్న సవాళ్లు కూడా చర్చనీయాంశం అయ్యాయి. మొత్తంగా తెలంగాణలోని లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పదనిసలు ఉన్నాయి. శుక్రవారం ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మల్లిఖార్జున ఖర్గే భువనగిరిలో నిర్వహించిన సభలో మాట్లాడారు. తర్వాత హైదరాబాద్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ప్రధాని నరేంద్ర మోడీ గుల్బర్గా నుంచి నారాయణపేట చేరుకొని అక్కడ మహబూబ్‌నగర్ ఎంపీఅభ్యర్థి డికె అరుణకు మద్దతుగా ప్రచారం చేశారు. తర్వాత సాయంత్రం హైదరాబాద్‌లో ఎల్బీ స్టేడియంలో హైదరాబాద్, సికింద్రాబాద్,మల్కాజ్‌గిరి,భువనగిరి, చేవెళ్ల అభ్యర్థుల గెలుపుకోసం భారీ బహిరంగ సభలో ప్రజల్లో జోష్ పెంచే విధంగా ప్రసంగం చేశారు. పాతబస్తీ పరిస్థితిపై ప్రధాని మోడీ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారంలో భాగంగా గురువారం ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ నర్సాపూర్, సరూర్‌నగర్ సభల్లో పాల్గొన్న విషయం తెలిసిందే. సరూర్‌నగర్ సభ ముగిసిన తర్వాత సిఎం రేవంత్‌రెడ్డితో కలిసి నగరంలో ఆర్టీసి బస్సును ఎక్కి మహిళా ప్రయాణికులతో ముచ్చటించి కొత్త జోష్ నింపారు. ఆర్టీసి ఉచిత బస్సు సౌకర్యంపై ఆరా తీశారు. గురువారం ఉదయం భువనగిరి సభలో కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షా ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. దాదాపుసగం స్థానాలకు ఇప్పటికే పోలింగ్ పూర్తవడంతో కాంగ్రెస్, బిజెపి ప్రధానంగా తెలంగాణపై దృష్టి సారించాయి. మెజారిటీ సీట్లలో గెలుపే లక్ష్యంగా పార్టీ అగ్రనేతలు ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ బస్సు యాత్రలు చేస్తూ బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. శుక్రవారం సాయంత్రం సిరిసిల్ల రోడ్ షోలో, సిద్దిపేట బహిరంగ సభలో పాల్గొని కెసిఆర్ బస్సు యాత్రలు ముగించారు. శనివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లో తెలంగాణ భవన్‌లో మిడియా సమావేశం నిర్వహించారు. కాగా, బస్సు యాత్రలో కాంగ్రెస్ టార్గెట్‌గా విమర్శలు చేస్తూనే బిజెపిపైనా అస్త్రాలు సంధించారు. మాజీ మంత్రులు కెటిఆర్, హరీశ్‌రావు ప్రచారంలో పాల్గొంటున్నారు. వారి ప్రచారాలు శనివారం సాయంత్రం ముగించనున్నారు. ఆగస్టు15 నాటికి రూ.2 లక్షల రుణమాఫీ హామీని అమలు చేస్తానని సిఎం రేవంత్ రెడ్డి చెబుతుండటంతో సాధ్యంకాదంటూ బిఆర్ఎస్ సవాళ్లు విసిరింది. రుణమాఫీపై అంశం ఒట్లు, సవాళ్ల దాకావెళ్లింది. హరీశ్‌రావు రాజీనామా చేస్తానంటూ అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లడం చర్చనీయాంశమైంది. ఈఎన్నికల్లో ప్రచారాలసందర్భంగా వాడినభాషలపై అటు కేసిఆర్‌కు,ఇటు సిఎం రేవంత్‌రెడ్డికి ఈసీనోటీసులు ఇచ్చింది.

**సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గాడిద గుడ్డు**

సిఎం రేవంత్‌రెడ్డి లోక్‌సభ ఎన్నికల్లో 14 సీట్లలో గెలుపే లక్ష్యంగా విస్తృతంగా ప్రచారం చేశారు. జనజాతర సభలకు హాజరవుతూ బిజెపిని లక్ష్యం చేసుకొని విమర్శలుచేశారు. కేంద్ర ప్రభుత్వం



తెలంగాణకు ఈ పదేండ్లలో ఇచ్చేందేమీ లేదని చెప్పారు. గాడిద గుడ్డు బొమ్మను ప్రతి సభలో ప్రదర్శిస్తూ, బిజెపి ఏమీఇవ్వలేదన్న మెస్సేజ్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల క్యాంపెయిన్ అంతా రిజర్వేషన్ల రద్దు చుట్టే తిరుగుతోంది. బిజెపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, ఆర్ఎస్ఎస్ అజెండాను అమలుచేస్తుందనే అంశాన్ని సిఎం రేవంత్‌రెడ్డి తెరపైకి తెచ్చారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను బయటపెట్టారు. ఇది ఈఎన్నికల్లో జాతీయ స్థాయి ఎజెండగా మారింది. అయోధ్య రామ మందిరం నినాదంతో క్యాంపెయిన్ జరుపుతున్న మోదీ, షా, నడ్డా, రాజ్‌నాథ్‌సింగ్ రేవంత్‌రెడ్డి తెరపైకి తెచ్చిన రిజర్వేషన్ల రద్దు అజెండాతో తాము రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని వివరణ ఇచ్చుకునే పరిస్థితి వచ్చింది. రాజ్యాంగాన్ని రద్దు చేయబోమని, తన కంఠంలో ప్రాణమున్నంత వరకు రిజర్వేషన్ల రద్దుకాని సాక్షాత్తు ప్రధాని మోదీయే హామీ ఇవ్వడం విశేషం. ఇదే తరుణంలో అమిత్‌షా వీడియో మార్ఫింగ్ కేసు కూడా కలకలం రేపింది. ఈ క్రమంలో ఢిల్లీ పోలీసులు గాంధీభవన్‌కు వచ్చి నోటీసులు ఇవ్వడంతో పాటు కాంగ్రెస్ సోషల్ మీడియా నిర్వాహకులను అరెస్ట్ చేయడంతో పాటు ఏకంగా సిఎం రేవంత్‌రెడ్డిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. రాహుల్‌గాంధీ ఏకంగా భారత రాజ్యాంగం పుస్తకాన్నే సభలో ప్రదర్శిస్తూ అణగారిన వర్గాల గొంతు రాజ్యాంగం అని చెబుతూ దాని కాపాడుతామని భరోసా ఇచ్చారు. అధికారంలోకి రాగానే కులగణన చేసట్టి రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చారు. కాగా, శనివారం ప్రియాంకగాంధీతో కలిసి తాండూర్, కామారెడ్డిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఉదయం 10 గంటలకు పఠాన్‌చెరు కార్నర్ మీటింగ్‌లో సిఎం పాల్గొననున్నారు. మధ్యాహ్నం 1 గంటకు తాండూర్ జనజాతర సభకు ప్రియాంక గాంధీతో కలిసి సిఎం హాజరయ్యారు సాయంత్రం 3.15 గంటలకు ప్రియాంక గాంధీతో కలిసి కామారెడ్డి రోడ్‌షోలో పాల్గొన్నారు. అక్కడే ప్రచార కార్యక్రమాన్ని ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆఖరు రోజు పర్యటన కేంద్ర హోమ్ మంత్రి అమిత్‌షామీడియాతో మాట్లాడారు. అమిత్‌షా పాతబస్తీ ఎన్నికల ప్రచారంలో చిన్న పిల్లలను ప్రచారానికి వినియోగించుకున్నారని ఆరోపణ రావడంతో ఈసీ కేసు నమోదు చేసింది. ప్రస్తుతం జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ పిసిసి చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ ఊపిరి సలపనీయకుండా బిజేపి, బిఆర్ఎస్‌లకు ధీటుగా ప్రచార సభలు నిర్వహించారు. పార్టీ ప్రచారం మొత్తం తన భుజ స్కందాలపై వేసుకొని ప్రచారాన్ని నిర్వహించారు. ఏప్రిల్ 6వ తేదీన తుక్కుగూడలో జరిగిన జనజాతర సభతో తన ఎన్నికల ప్రచారం మొదలుపెట్టి, మొత్తం 27రోజుల్లో 57సభలు,కార్నర్ మీటింగ్‌లు, రోడ్‌షోల్లో ప్రచారాన్ని హోరెత్తించారు. కొన్నిసార్లు ఒక్క రోజులోనే 4 మీటింగ్‌లు వివిధ నియోజకవర్గాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీలు ముఖ్యమంత్రితో కలిసి కొన్ని ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. రేవంత్‌రెడ్డి వాగ్ధాటిని ప్రజలలో ఆయనకున్న ఇమేజ్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోనే కాకుండా ఇతర రాష్ట్రాలలో సైతం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రచారాన్ని ఉపయోగించుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయించి ఇతర రాష్ట్రాలకు సైతం ఆయనను ప్రచారానికి పంపించింది. రాష్ట్రంలో ఎంతటి బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ దానిని పక్కన పెట్టి కర్ణాటక, కేరళల్లో సైతం పర్యటించి అక్కడ పబ్లిక్ మీటింగ్, రోడ్‌షోలలో ఆయన పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లో రాహుల్‌గాంధీ నామినేషన్ కార్యక్రమానికి సైతం హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్టణంలో కాంగ్రెస్ కు అనుకూలంగా ప్రచారం నిర్వహించారు. ప్రచారం మధ్యలో వివిధజాతీయ, రాష్ట్రస్థాయి పత్రికలకు, ఛానళ్లకు ఇంటర్వ్యూలుఇచ్చారు. బిజెపి అధికారంలోకి వస్తే దేశానికి జరగబోయే నష్టం గురించి ఆయన చేసిన ప్రసంగాలు సంచలనం సృష్టించాయి.

## కళ్యాణ'దుర్గం' సింహాసనం దక్కేదెవరికో?

(ప్రభాతవార్త / కళ్యాణదుర్గం) కరవుకు పుట్టినిల్లు కళ్యాణదుర్గం. ఇక్కడ కరవు పరిస్థితులు తాండవిస్తుంటాయి. తీవ్ర వర్షాభావంతో పంటలు పండించలేక రైతులు, రైతు కూలీలు, ఉపాధి, ఉద్యోగావకాశాలు లేక యువత వలస జీవితాల కోసం నగరాలకు తరలిపోతున్న దృశ్యాలు ఇక్కడ నిత్య దర్శనాలు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాలు కూలీల కడుపు నింపడానికి చాలడం లేదు. వర్షాధారంగా పండించే వేరుశనగ పంట సాగును రైతులు దాదాపుగా పండించడమే నిలిపివేసారు. కాస్త అర్థికంగా ఉన్న రైతులు లక్షలు పోసి బోరు బావులు తవ్వుకుని, టమోట, కర్బూజా, మామిడి, జామ, అరటి, దానిమ్మ, బొప్పాయి, డ్రాగన్‌ఫ్రూట్ లాంటి పలు రకాల పండ్లతోటల సాగు చేసుకుంటూ వాణిజ్య పంటల సాగుతో వచ్చీ, రాని మార్కెట్ ధరలతో పోరాటం సాగిస్తున్నారు. కిసాన్ రైలు ద్వారా డిల్లీ మార్కెట్‌లో గిట్టుబాటు ధర కోసం ప్రయత్నించిన సందర్భాలు ఉన్నాయి. కాగా వేరుశనగ తరువాత ఎక్కువగా పండించే టమోట పంట గిట్టుబాటు ధర లేక రోడ్లపైనే పడేసే పరిస్థితులు ఇక్కడ సర్వసాధారణం. ఎపుడో పదేళ్లకొకసారి గిట్టుబాబుధర దొరికితే లక్షాధికారులు అయిన సందర్భాలు ఉన్నాయి. అయితే అలాంటి ధర కోసమే అలుపెరగకుండా రైతులు నష్టాలను ఓర్చుకుని ధర వస్తుందనే అశతో టమోట సాగు చేస్తూనే ఉన్నారు.ఇలాంటి కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతులు, పేద, బడుగు, బలహీన మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతోనే కాస్త ఊరట పొందుతున్నారనడంలో సందేహం లేదు. ఈ నియోజకవర్గంలో కరువు పరిస్థితులు ఎలా ఉన్నా, రాజకీయంగా మాత్రం విజ్ఞతతో విలక్షణగా వ్యవహరించే ఓటర్లుకు కళ్యాణదుర్గం పేరుందనేందుకు గతంలో జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పులే అద్దం పడుతున్నాయి. 1972లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎం.లక్ష్మీదేవి 15,721 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 1978లో జనతా పార్టీ హిందీ నరసప్ప 3,427 ఓట్లతో గెలుపొందారు. 1983లో టిడిపి అవిర్భావం తరువాత టిడిపి అభ్యర్థి టి.సి.మారెప్ప 21,779 ఓట్లతో గెలుపొందారు. 1985లో జరగిన ఎన్నికల్లో టిడిపి-సిపిఐ ఉమ్మడి సిపిఐ అభ్యర్థి బి.టి.ఫక్కీరప్ప 25,020 మెజారిటీతో గెలుపొందారు. 1987 ఉప ఎన్నికల్లో టిడిపి-సిపిఐ ఉమ్మడి అభ్యర్థిగా బి.సి గోవిందప్ప 3,021 ఓట్లతో గెలుపొందారు. 1989లో కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మీదేవి 4,742 ఓట్లతో విజయం సాధించారు. 1994లో టిడిపి అభ్యర్థి బి.సి గోవిందప్ప 56,072 భారీ మెజారిటీతో గెలుపొందారు. 1999లో టిడిపి అభ్యర్థి శారదాంబ 22.882 ఓట్ల అధిక్యతతో గెలుపొందారు.2004లో టిడిపి బిసి గోవిందప్ప 9652 ఓట్లతో గెలుపొందారు.2009లో జనరల్ క్యాటగిరీగా మారడంతో తొలిసారిగా జరగిన ఎన్నకల్లో కాంగ్రెస్‌అభ్యర్థి నీలకంతాపురం రఘువీరారెడ్డి 4388 ఓట్లతో గెలుపొంది అభివృద్ధికి బాటలు వేసారు. 2014లో విభజన రాష్ట్రంలో టిడిపి అభ్యర్థి హనుమంత



రాయచౌదరి 22,319 ఓట్లతో గెలుపొందారు. 2019లో వైసిసి అభ్యర్థి ఉషశ్రీచరణ్ 19,896 ఓట్ల అధిక్యతతో విజయం సాధించారు. ఈ విజయాలను పరిశీలిస్తే జనతాపార్టీ, సిపిఐ,కాంగ్రెస్, టిడిపి, వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీలను కూడా అదరించిన తీరు స్పష్టం అవుతుంది. 2024 ఎన్నికల్లో టిడిపి-వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

**హోరాహోరీగా పోటీ :**

వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ 2019లో అధికారంలోకి వచ్చాక నవరత్నాల పథకాలతో సాగించిన సంక్షేమ పథకాల పాలన తరువాత 2024లో జరుగుతున్న ఎన్నికలు టిడిపి-వైకాపాలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో హోరాహోరీగా సాగుతున్నాయి. తెలుగు దేశం పార్టీ అభ్యర్థిగా స్థానికేతరుడు ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబు పోటీ చేస్తుండగా, వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ తరపున కూడా స్థానికేతరుడు బి.సి వర్గానికి చెందిన వాల్మీకి సామాజిక వర్గ నాయకుడు తలారి రంగయ్య పోటీ పడుతున్నారు. కళ్యాణదుర్గం నియోజక వర్గంలో మొత్తం 2,30,785 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,14,356 మంది, మహిళలు 1,16,422 మంది, ఇతరులు 7 మంది ఓటర్లుగా ఉన్నారు. పురుషుల కంటే మహిళ ఓటర్లే అధికంగా ఉండటంతో అభ్యర్థి గెలుపులో కీలకపాత్ర పోషించనున్నారు. కళ్యాణదుర్గం నియోజక వర్గంలో బి.సి సామాజిక వర్గం అధికంగా ఉండటంతో బిసిలు ఆదరిస్తే గెలుపు సాధ్యమనే ఈక్వేషన్‌తో బిసికి టిక్కెట్టు ఇచ్చినట్లు వైకాపా వర్గాలు పేర్కొంటున్నాయి. ఐఎఎస్ స్థాయి అధికారిగా ప్రజా సమస్యల పరిష్కారంలో అనుభవం ఉన్న తలారి రంగయ్య అభివృద్ధికి బాటలు వేస్తారని ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా టిడిపి అభ్యర్థిగా ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబు వెనుకబడిన కళ్యాణదుర్గంను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పోటీ చేస్తున్నామని, రెండు దశాబ్దాలుగా నిలిచిపోయిన బిటిపి-కుందుర్పి బ్రాంచ్ కెనాలు ప్రాజెక్టు పనులు రెండేళ్లలో పూర్తి చేసి 114 చెరువులకు సాగునీరు అందించడమే లక్ష్యంగా, తారు రోడ్డుల నిర్మాణాలు, మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి, యవతకు ఉపాధి ఉద్యోగాల అజెండాతో ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. వీరితో పాటు జాతీయ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రాంభూపాల్‌రెడ్డి పోటీ చేస్తున్నా అయన ప్రభావం అంతంత మాత్రంగానే ఉండనుందని పరిశీలకులు భావిస్తున్నారు. ప్రధానంగా టిడిపి-వైఎస్అర్‌కాంగ్రెస్ పార్టీల మధ్యే యుద్ధం సాగుతోంది. ఇరువర్గాలు పోటా పోటీగా ప్రచారం సాగిస్తున్నాయి. అన్ని పార్టీలను అదిరించిన కళ్యాణదుర్గం ప్రజలు ఎవరిని ఆదిరిస్తారో వేచి చూడాల్సి ఉంది. కళ్యాణదుర్గం కరవు నివారణకు ప్రాధాన్యత ఇచ్చే పథకాలపై విజయావకాశాలు ఉన్నట్లు పరిశీలకులు భావిస్తున్నారు.

## బనగానపల్లె బాద్‌షా పట్టం కోసం పోటాపోటీ

(ప్రభాతవార్త / బనగానపల్లె)
దేశంలో 1951 సార్వత్రిక ఎన్నికలు ప్రారంభమైనప్పటికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1967లో ఏర్పడిన పాణ్యం అసెంబ్లీలో బనగానపల్లె ఒకభాగంగా ఉండేది. మొదటిసారి జరిగిన ఎన్నికల్లో వి రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందగా ఆ తరువాత ఏరాసు అయ్యపు రెడ్డి, ఏరాసు ప్రతాప్‌రెడ్డి, చల్లా రామకృష్ణారెడ్డిలు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. అప్పటికే ఫ్యాక్షన్ కుటుంబ సభ్యుల పోగొట్టుకున్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి 1985లో తమ ప్రత్యర్థి బిజ్జం సత్యనారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి కాంగ్రెస్‌నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. నాటి నుంచి రాజకీయ రణరంగానికి బనగానపల్లె వేదికగా మారింది. ఈతరుణంలో 1993లో ముఖ్యమంత్రిగా ఉన్న కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి కోసం జరిగిన మధ్యంతర ఎన్నికల్లో కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. 1994లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి పై కాంగ్రెస్ నుంచి కాటసాని రాంభూపాల్‌రెడ్డి తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో జరిగిన ఎన్నికల్లో తిరిగి కాటసాని ప్రత్యర్థి కుటుంబం బిజ్జం సత్యంరెడ్డి కుమారుడు బిజ్జం పార్థసారథరెడ్డి టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి కాటసాని రాంభూపాల్‌రెడ్డి పై విజయం సాధించడం జరిగింది. ఆ తరువాత బిజ్జం తండ్రి సత్యనారాయణరెడ్డిని ప్రత్యర్థులు హతమార్చడం జరిగింది. 2004లో రాష్ట్రముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన దివంగతనేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కాటసాని, బిజ్జం వర్గాల మధ్య ఫ్యాక్షన్ రాజకీయాలకు స్వస్తి పలికేందుకు సయోధ్య కుదర్చడం జరిగింది. ఇందులో భాగంగా రాజకీయ ప్రత్యర్థిగా పోటీ చేయకూడదని కూడా ఒప్పందం చేసుకోవడం జరిగింది. దీంతో బిజ్జం పార్థసారథిరెడ్డి రాజకీయాలను వదిలి వ్యాపారం వైపు వెళ్లడం జరిగింది. అనంతరం నియోజకవర్గాల పునర్విభజనలో బనగానపల్లె కొత్త నియోజక వర్గంగా ఏర్పడింది. 2009లో జరిగిన ఎన్నికల్లో బనగానపల్లె నియోజక వర్గం నుండి ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా దివంగత మాజీ ఎమ్మెల్యే చల్లా రామకృష్ణారెడ్డి, టీడీపీ అభ్యర్థిగా ఎర్రబోతుల వెంకటరెడ్డిల మధ్య పోటీ నడిచింది. కాని ఈ పోటీలో చల్లా, కాటసానిల మధ్యనే హోరాహోరీగా పోటీ కొనసాగినప్పటికి కాటసాని రామిరెడ్డి 13,685 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. దీంతో మొట్టమొదటిసారి బనగానపల్లె ఎమ్మెల్యేగా కాటసాని రామిరెడ్డి నిలిచారు. 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ నుంచి బీసీ జనార్దన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నుంచి కాటసాని రామిరెడ్డి తలపడ్డారు. ఇందులో బీసీజనార్దన్‌రెడ్డి 17,341 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. అంతగా రాజకీయ మూలాలు లేకపోయినప్పటికి బీసీ జనార్దన్‌రెడ్డి జనంలో రాణించారు. 2019లో జరిగిన ఎన్నికల్లో 2014లో తలపడిన బీసీ, కాటసానిలు మరోమారు అదే పార్టీలో బరిలో దిగారు. ఈ ఎన్నికల హోరాహోరీ పోటీల్లో కాటసాని రామిరెడ్డి 13,384 ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రత్యర్థి



బిజ్జం వర్గంతో సయోధ్య కుదిరినప్పటి నుంచి అటు బిజ్జం వర్గంతో రాజకీయ మిత్రులుగా ఉంటూ కాటసాని ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గం అభివృద్ధికి తనదైన శైలిలో కృషి



చేస్తూ గతానికి ఎంతో భిన్నంగా ప్రజలతో మమేకమైతూ ముందుకు కొనసాగుతున్నారు. అలాగే బీసీ సైతం తనదైన శైలిలో ప్రజల్లో రాణిస్తూ వస్తున్నారు.

## ఉదయగిరి పీఠం ఎవరిని వరించునో!

(ప్రభాతవార్త / వింజమూరు)
ఉదయగిరినగరం క్రీస్తుశకం 14వ శతాబ్దానికి చెందినది. ఇది ఒడిశాలోని గజపతులలకు అధిపతి అయిన గజపతి స్థానిక రాజ్యానికి రాజధానిగా ఉండేది క్రీ.శ 1512లో విజయనగరం కృష్ణదేవరాయల పాలనలోకి రాగా గజపతి నిర్మించిన ఉదయగిరి కోట చాలా ధాన్యాల దుర్భేధ్యంగా ఉండేది. కృష్ణదేవ రాయలు 18నెలల పాటు కొనసాగించి దుర్భేధ్యమైన కోటను వశపరచుకున్నాడు. గజపతులు, విజయనగర సామ్రాజ్య కాలంలో కోట బాగా విస్తరించబడింది. నగరం చుట్టుప్రక్కల వెయ్యి అడుగుల ఎత్తు ఉన్న కొండ గోడలతో చుట్టబడి ఉండేది. కోట 13భవనాలనుకలిగి వాటిలో 8కొండపైన, 5కొండ కిందిభాగాన ఉండేవి. విజయనగర సామ్రాజ్య పతనం అనంతరం అబ్దుల్ అరాఫత్ సుల్తాన్ అహ్మద్ ప్రాక్షసే పాలించబడింది. 1682లో అబ్దుల్ అరాఫత్ అతని వారసులు 1859 వరకు నియంత్రించగలిగారు. పూర్వం ఎంతో ప్రాముఖ్యత కలిగిన ప్రనదేశంగా ఇప్పుడు పట్టణాన్ని చుట్టుముట్టిన గోడలుదాదాపు పూర్తిగా కనుమరుగై పోయాయి.1955లో ఉదయగిరి జనరల్ కాగా షేక్ మౌలానా సాహెబ్



కాంగ్రెస్‌పార్టీ తరపున, 1962లో కాసిం వెంకటరెడ్డి (కాంగ్రెస్‌పార్టీ), 1967లో స్వతంత్ర అభ్యర్థిగా ఎం.ధనేకుల నర్శింహం, 1972లో పొన్నుబోయిన చెంచురామయ్య (కాంగ్రెస్), 1978, 1983లలో జనతాపార్టీ తరపున పుప్పవరపు వెంకయ్యానాయుడు, 1985లో మేకపాటి రాజమోహన్‌రెడ్డి (కాంగ్రెస్), 2004లో మేకపాటిచంద్రశేఖర్‌రెడ్డి (కాంగ్రెస్). 2009లో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్, 2012 ఉప ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, 2014లో తెలుగు దేశం అభ్యర్థిగా బొల్లినేని వెంకట రామారావ్, 2019వైసిపి అభ్యర్థిగా మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలు విజయం సాధించారు. ఇటీవల జరిగిన ఎమ్మెల్యే ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన వైసిపి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని పార్టీ సస్పెండ్ చేయడంతో తెలుగు దేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రస్తు తం ఆయన సోదరుడు మేకపాటి రాజగోపాల్‌రెడ్డి



వైసిపిఎమ్మెల్యే అభ్యర్థిగాబరిలో నిలిచి ఉండగా టిడిపి అభ్యర్థిగా ఎన్ఆర్ఐ కాకర్ల సురేష్ బరిలో నిలిచారు. ఇద్దరు మొదటిసారిగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినవారు. మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి రాజకీయ అనుభవం, చతురత కలిగిన వ్యక్తి. గతంలో తన సోదరులు గెలుపుకోసం పరోక్షంగా రాజకీయంగా సూచనలు, సలహాలు అందించి విజయం కోసం కృషి చేశారు. అదే విధంగా కాకర్ల సురేష్ రెండు సంవత్సరాల క్రితం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ అనూహ్యంగా బొల్లినేని వెంకటరామారావు ను అధిగమించి తను టిక్కెట్ సంపాదించుకున్నాడు. ట్రస్ట్ సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లి తన విజయానికి సహకరించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అలాగే కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా కలిగిరికి చెందిన సోము అనిల్‌కుమార్‌రెడ్డి బరిలో ఉన్నారు. ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం కొత్త అయినా తన విజయానికి కృషి చేయాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ప్రచారం కొనసాగిస్తున్నారు. బిఎస్పీ అభ్యర్థిగా కాకుటూరు పుష్పాంజలి పార్టీ అభ్యర్థిగా నల్లపునేని వెంకటేశ్వర్లు పార్టీకి అభ్యర్థిగా పైడి మనోహర్, ఎమ్మెల్యే బరిలో ఉన్నారు. స ంతంత్ర అభ్యర్థులుగా వేణుగోపాల్, వెంకటరమణారెడ్డి, కె.కృష్ణారెడ్డి తదితరులు పోటీలో నిలిచారు. ఉదయగిరిలో పురుష ఓటర్లు 118869, స్త్రీలు 120641, ట్రాన్స్ జజెండర్ 9 ఉన్నారు. మొత్తం 239519 ఓటర్లు ఉన్నారు. గిరి పీఠం ఎవరిని వరిస్తుందో ఎవరిని అదృష్టం వరిస్తుందో చూడాల్సి ఉంది.




## పుంగనూరులో త్రిబుల్ ఆర్..

(ప్రభాతవార్త / పుంగనూరు)
రాష్ట్ర రాజకీయాలలో పుంగనూరు నియోజక వర్గం దివంగత ఎన్టీఆర్ కాలం నుంచే ఎపుడూ కొత్త వివాదాలకు తెర తీస్తూనే ఉంటుంది. ఇదే సాంప్రదాయం ఇపుడుకూడా వివాదాస్పద, సమస్యాత్మక నియోజక వర్గంగా మారింది. ప్రస్తుతం ఆందోళనకర ఎన్నికల వాతావరణం చోటు చేసుకోవడంతో ఈదఫా ఎన్నికలను కేంద్ర బలగాల బందోబస్తుతో, నిఘా కెమెరాల మధ్య నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాలు జారీచేసింది. పుంగనూరు నియోజవకర్గం 1951నుంచి చారిత్రాత్మక ప్రాధాన్యతను సాధించింది. ఇక్కడి జమీందారి వారసులను కాదని,తొలిసారిగా ప్రజలు 1951 ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి బాడాల కృష్ణమూర్తిరావు జోలె పట్టుకుని ఓటర్లను అభ్యర్థిస్తే, ఆయనను గెలిపించడమే కాకుండా, ఆయనకు ప్రతి కుటుంబమూ విరాళాలు కూడా అందచేశారు. అప్పట్లో ఓడిపోవడం జమీందారి వారసుల వంతైంది. ఈ క్రమంలో 1983లో తెలుగుదేశం నుంచి ఎన్నికయిన బగ్గిడి గోపాల్ ఎన్టీఆర్‌తో విభేదించి వార్తల్లోకి ఎక్కారు. 1985 నుంచి 1996వరకు తెలుగుదేశానికి ఈ నియోజకవర్గంలో కంచుకోటగా నిలిచింది. 1999లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్.శ్రీధర్ రెడ్డి, 2004లో ఎన్.అమరనాథరెడ్డి తెలుగుదేశం నుంచి ఎన్నికయ్యారు. 2009 నుంచి 2019వరకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రెండుసార్లు కాంగ్రెస్‌నుంచి, ఒకదఫా వైకాపా నుంచి ఎన్నికయ్యారు. 2024 ఎన్నికలలో ప్రధానంగా ముగ్గరిమధ్యన పుంగనూరులో ఎన్నికల పోరుసాగనుంది. ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న పెద్దిరెడ్డి వైకాపా తరపున పోటీలో ఉండగా, తెలుగుదేశం నుంచి చల్లా రామచంద్రారెడ్డి పోటీపడుతున్నారు. వీరిద్దరితో పాటూ తనే స్వంతంగా భారతీయ చైతన్య యువజన పార్టీని స్థాపించిన బిసివై నాయకుడు బోడేరామచంద్రయాదవ్ కూడా బిసి గళం వినిపిస్తూ వీరిద్దరితో పోటీ పడుతున్నారు. ఇలా ఒకే పేరున్న ముగ్గరు రామచంద్రుల మధ్యన పోరు ఇపుడు ప్రధానంగా మారింది. తొలినుంచి ఈనియోజకవర్గంలో రెండు ప్రధాన పార్టీల మధ్యనే పోటీ ఉంటుండగా, ఇపుడు బిసివై పార్టీ పెట్టిన బోడే రామచంద్రయాదవ్, పెద్దిరెడ్డిపై పోరాడుతూ వెనుకబడిన పుంగనూరుకు తానుఅండగా నిలబడుతానని కోరుతూ ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఈనేపథ్యంలో మూడుసార్లు రాష్ట్ర వ్యాప్తంగా అలజడి జరిగిన సంఘటనలకు ముగ్గరూ కారకులుగా నిలబడ్డారు. గతంలో మంత్రి స్వంత మండల కేంద్రం సదుంలో రైతుభేరీ నిర్వహించేందుకు యాదవ్ చేసిన పోరాటం,ఆయన ఇంటిపై జరిగిన దాడి రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించింది. ఇదే క్రమంలో గతేడాది చంద్రబాబు రోడ్‌షో సందర్భంగా జరిగిన రాళ్ళదాడుల ఘటనలు దుమారం రేపాయి. మరోసారి మొన్నటికి మొన్న మంత్రి స్వగ్రామంలో ప్రచారానికి వెళ్ళిన యాదవ్, సదుం పోలీస్‌స్టేషన్ ఎదురుగా జరిగిన యాదవ్ వాహనాల కాల్చివేత ఘటనలలో ఏకంగా రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్, డిఐజి అమ్మిరెడ్డిని కేంద్ర ఎన్నికల సంఘం విధులనుంచి తప్పించింది. ఇదే సంఘటనలో పలమనేరు డిఎస్పీ,సదుం ఎస్ఐలను విధులనుంచి తప్పించింది. ఇలా పుంగనూరులో వరుసగా జరుగుతున్న అల్లర్లకు ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల రణంలో నిలిచిన ముగ్గరు అభ్యర్థులూ బాధ్యులు. ఎన్నికలలో ముగ్గరు ప్రధాన అభ్యర్థులున్నప్పటికీ గెలుపు ఓటముల అంచనాలో ఎవరెవరి ధీమా వారికుంది. 2014 నుంచి తాను చేసిన కృషి, 2019 నుంచి



చేసిన పుంగనూరుకు చేసిన అభివృద్ధిలను పెద్దిరెడ్డి ప్రజలకు వివరిస్తున్నారు. అయితే, 1989లో పీలేరులో ఇదే పెద్దిరెడ్డిపై ఓటమి పాలైన చల్లా రామచంద్రారెడ్డి ఇపుడు పుంగనూరు నుంచి ఇదే పెద్దిరెడ్డిపై పోటీకు దిగారు. తొలినుంచి తెలుగుదేశంకు కంచుకోటగా ఉన్న పుంగనూరులో మరోసారి పార్టీ జెండా పాతేందుకు తాను సిద్దంగా ఉన్నానని, దౌర్జన్యాలు,అరాచకాలకు చెక్‌పెట్టేందుకు తనకు మద్దతివ్వాలని ఆయన ప్రజలను కోరుతున్నారు. వీరిద్దరితో పాటూ బరిలో ఉన్న బోడే రామచంద్రయాదవ్ 2019 ఎన్నికలలో జనసేన తరపున పోటీచేసి 17వేలవరకు ఓట్లు సాధించారు. ఆయన ఇపుడు రెండు ప్రధాన పార్టీలు ప్రజల ఆస్తులను,మనశ్శాంతిని కొల్లగొడుతున్నాయని, సుస్థిర అభివృద్ధికి తనకు మద్దతివ్వాలని కోరుతూ,దెబ్బమీద దెబ్బలు తినేందుకు కూడా సిద్ధపడుతూ ప్రచారాలు నిర్వహిస్తున్నారు. ఇపుడు ఈ ఎన్నికలు ఈముగ్గరు రామచంద్రులకూ ఎంతో ముఖ్యం కాగా, ప్రజలకు కూడా అంతే ముఖ్యంగా పరిగణిస్తున్నాయి. ఎవరికి ధీమాలో వారుండగా, ఎంత మెజార్టీ సాధించాలని పెద్దిరెడ్డి రామచంద్రుడు, ఎలాగైనా గెలుపు సాధించాలని చల్లా రామచంద్ర, ప్రజల మద్దతు పొంది అసెంబ్లీలో అడుగుపెట్టాలని బోడే రామచంద్రలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఎపుడూలేనిది పెద్దిరెడ్డి ప్రతి వర్గాన్నికలసి ఓటేయాలంటున్నారు. బిజెపి, జనసేన వర్గాలను నాయకులను కలిపి ప్రజల్లో మద్దతు పొందాలని చల్లా కోరుతున్నారు. ప్రజలకోసం ఆస్తులు పోగొట్టుకుని అవస్థలు పడుతూ బోడే రామచంద్ర వెనక్కు తగ్గక ప్రజలను కలుస్తూ అభ్యర్థిస్తున్నారు.





శనివారం తిరుపతిలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డాకు జ్ఞాపికను అందజేస్తున్న నారా లోకేష్

# ఇది కురుక్షేత్ర సమరమే

>> విసిరారు. రాయలసీమకు ఎవరి హయాంలో అభివృద్ధి జరిగిందని విషయంపై ఎన్నికల అనంతరం సైతం తాను చర్చకు సిద్ధమని చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం అభివృద్ధికి మారుపేరుగా నిలిస్తే సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుపతిలో ఎలక్ట్రానిక్ హబ్‌ను ఏర్పాటు చేసి పలు పరిశ్రమలు తీసుకువచ్చారని, అలాగే ప్రధానిగా వాజ్‌పేయి వున్న సమయంలో మలేషియాలో తాను చూసిన రోడ్ల తరహాలో రోడ్లు వేయాలని నిర్ణయించి నేషనల్ హైవేను ఆధునీకరించడానికి ఆయన చేత ఒప్పించి మొదటి నేషనల్ హైవేను రాయలసీమ జిల్లాకు తీసుకువచ్చిన ఘనత తనదన్నారు. అలాగే అప్పటి కేంద్ర ప్రభుత్వంతో పోరాడి టెలికమ్యునికేషన్ డీరెగ్యులైజేషన్ తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి సెల్‌ఫోన్లు అందుబాటులోకి తీసుకువచ్చాన్నారు. అలాగే టెక్నాలజీ ఒక్కటే వుంటే సరిపోదని భావించి 65 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టి పలు ప్రాజెక్టులు నిర్మించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది అన్నారు. ఈ ఐదేళ్ల పాటు తాను ముఖ్య మంత్రి గా వుంటే చిత్తూరు నగరానికి అడవిపల్లి రిజర్వాయర్ నుండి నీటిని తీసుకువచ్చి సస్యశ్యామలం చేసివుంటానన్నారు. ఈ ఐదేళ్లుగా చిత్తూరు జిల్లాకు ఒక్క చుక్క నీటిని సైతం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకురాలేదని విమర్శించారు. కుప్పంలో సినిమా సెట్టింగ్ తరహాలో వేసి తన నియోజకవర్గం కుప్పంలో కృష్ణా నది జలాలు తీసుకురావడానికి గేట్లు తీశారని సిఎం వైఎస్ జగన్ విమానం ఎక్కగానే నీళ్లు ఆగిపోయాయని ఎద్దేవా చేశారు. చిత్తూరు మున్సిపల్ ఎన్నికల్లో రిగ్గింగ్ జరుగుతుందని తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలకు భరోసా ఇవ్వడానికి తాను వస్తే తనను విమానాశ్రయం నుండి వెనక్కి పంపారని దీనికి మొత్తం రానున్న రోజుల్లో వడ్డీ చెల్లించాల్సి వుంటుందని ప్రతిపక్ష నేత వైకాపా నాయకులకు ఉద్దేశించి పేర్కొన్నారు. జిల్లాలోని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి పదవులు అన్ని తనకే వుండాలని కుమారుడికి ఎంపీ, సోదరుడు ఎమ్మెల్యే, కాంట్రాక్టు పనులు మొత్తం తానే చెయ్యాలని భావించి దోపిడి చేశారని ఆరోపించారు. వైకాపా నాయకులు చేసిన దోపిడిని తిరిగి కక్కించే వరకు తాను నిద్రపోనని ఆయన శపథం చేశారు. మహిళలు, యువత, నిరుద్యోగులు, వ్యాపారులు రోడ్డెక్కారని వీరందరి లక్ష్యం సిఎం వైఎస్ జగన్‌ను గద్దె దించడం ఒక్కటే అన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సామాజిక న్యాయంపై కబుర్లు మాటలు చెప్పి ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. రాయలసీమ జిల్లాల్లో మొత్తం 52 స్థానాలు వుంటే ఒక్క స్థానం అయినా బలిజ సామాజిక వర్గానికి వైకాపా కేటాయించిందా! అని ప్రశ్నించారు. అలాగే చిత్తూరు జిల్లాలో కమ్మ సామాజిక వర్గానికి ఒక్క స్థానం అయితే వైకాపా కేటాయించిందా! అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లాలో రెడ్డి సమాజిక వర్గానికి ఏడు స్థానాలు కేటాయించిందని దీనిని చూసి ఏ పార్టీ సామాజిక న్యాయం అమలు చేస్తుందనే విషయంను ప్రజలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు అసెంబ్లీ అభ్యర్థి గురజాల జగన్మోహన్‌నాయుడు, పూతలపట్టు తెలుగుదేశం అభ్యర్థి డాక్టర్ మురళీమోహన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్యే సికె బాబు, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, సిట్టింగ్ ఎమ్మెల్యే, తిరుపతి జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, మాజీ మేయర్ కఠారి హేమలత, దివంగత టిటిడి ఛైర్మన్ డికె ఆదికేశవులు తనయుడు డిఎ శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు డికె బద్రీనాథ్, తెలుగుదేశం నాయకులు చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



శనివారం నంద్యాల ప్రజాగళం సభలో మాట్లాడుతున్న నారా చంద్రబాబు నాయుడు

# దేశంలో సుస్థిరపాలన మోడీతోనే సాధ్యం

>> రోడ్‌షో, బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిలో కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు, ప్రజలు నీరాజనం పలికారు. రోడ్‌షో కొనసాగిన ప్రాంతాల్లో ఇరువైపులా జనం వేచివుండి భారీ స్వాగతం పలికారు. వైఎస్ జగన్ చేతినుండి రాష్ట్రాన్ని, రాష్ట్రప్రజలను కాపాడుకోవడానికి కూటమి పార్టీ ఏర్పాటైందన్నారు. రాష్ట్రంలో విద్వేషంగా కొనసాగుతున్న ఆటవిక రాజ్యానికి చెక్‌పెట్టాలని నడ్డా జనానికి పిలుపునిచ్చారు. తిరుపతిలో భూమన కుటుంబానికి ఓటేస్తే తిరుపతిని అమ్మేస్తారని వ్యంగ్యంగా అన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు కూడా తీసుకురాలేని పరిస్థితిలో గత వైసిపి ప్రభుత్వం సాగిందన్నారు. అంతటా అక్రమాలు, అవినీతిగా మారిందని, ప్రజలు చైతన్యవంతులై కూటమిని గెలిపించాలని కోరారు. తిరుపతి అభివృద్ధిని ఎన్‌డిఎ అన్ని విధాలా చేసి చూపిస్తుందన్నారు. మోడీ గత పదేళ్లలో అనేక సంక్షేమ పథకాలు అమలుచేశారని, నేరుగా రైతుల ఖాతాలకు మోడీ ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందించిందన్నారు. రాష్ట్ర ప్రజలు ఆశీస్సులు కూటమికే ఉన్నాయని నడ్డా విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సభలో బిజెపి తరఫున తిరుపతి ఎంపి అభ్యర్థిగా పోటీలో ఉన్న వరప్రసాద్, తిరుపతి ఎంఎల్‌ఎ అభ్యర్థిగా జనసేన తరఫున కూటమి నుండి పోటీచేస్తున్న ఆరణి శ్రీనివాసులు కూడా పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బయటపడిన రూ.7 కోట్లు

>> లారీ ఢీకొట్టింది. బోల్తాపడిన టాటా ఏస్ వాహనంలో 7 అట్టపెట్టెల్లో నగదును స్థానికులు గుర్తించి పోలీసులు సమాచారం అందించారు. కెమికల్ పౌడర్ బస్తాల మధ్య నగదు తరలిస్తున్న ఈ వాహనం హైదరాబాద్ నుంచి ద్వారపూడి వెళ్తున్నట్లు గుర్తించారు. ప్రమాదంలో వ్యాను డ్రైవర్ వీరభద్ర రావుకు స్వల్పంగా గాయాలయ్యాయి. పోలీసులు నగదును వీరవల్లి టోల్ ప్లాజా వద్దకు తరలించగా టోల్ ప్లాజా వద్దకు ఫ్లయింగ్ స్క్వాడ్ వెళ్లి నగదును లెక్కించారు. 7 అట్టపెట్టెల్లో మొత్తం 7 కోట్ల రూపాయలు ఉన్నట్లు డీఎస్పీ రామారావు తెలిపారు. హైదరాబాద్‌లోని నాచారం రసాయన పరిశ్రమ నుంచి మండపేటలోని మాధవి నూనె మిల్లుకు నగదు తరలిస్తున్నారని చెప్పారు. నగదును ఆదాయ పన్ను శాఖకు అప్పగించామన్నారు.

# సైకో పాలనకు చరమగీతం పాడుదాం

### తొలి సంతకం మెగా డిఎస్సీపైనే
### వికలాంగులకు ప్రతినెలా రూ.6వేలు పెన్షన్
### సీమకు గోదావరి నీళ్లు తెచ్చి సస్యశ్యామలం చేస్తా
### నంద్యాల ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు

**నంద్యాల, మే 11, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి కూటమిని అధికారంలోకి ప్రజలు తెచ్చి సైకో పాలనను తరిమికొట్టాలని అధికారంలోకి వచ్చిన తరువాత తొలి సంతకం మెగా డిఎస్సీపైనే పెడతానని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. వికలాంగుల పెన్షన్ రూ.6 వేలకు పెంచుతానని స్పష్టం చేశారు. నంద్యాలలో శనివారం ప్రజాగళం సభలో చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండను సైతం లెక్కచేయకుండా ఆడబిడ్డలు, కార్యకర్తలు అందరు సభకు వచ్చారు. నంద్యాలకు రాగానే నాకు సెప్టెంబరు 9 గుర్తు వస్తుంది. ఇక్కడ లాస్ట్ మీటింగ్ పెట్టి తెల్లవారితే హైదరాబాద్ వెళ్లాలని ఆ రోజు రాత్రి ఇక్కడే బస చేశాను, రాత్రి అరెస్టు చేసి జైలు పంపారని ఆవేదన వ్యక్తం చేశారు. రేపు ఆగితే ఎల్లుండి సైకో జగన్‌ను ఇంటిపంపే రోజు అని సైకోని వదిలించుకోవడానికి ప్రజలందరు సిద్ధమా అని ప్రజలనే ప్రశ్నించారు. నాపైన ఎన్ని కేసులు పెట్టి అరెస్టు చేసినా నేను భయపడతానా..? జైలులో నన్ను చంపుతామని బెదిరించారు. అయినా నేను భయపడలేదు. నన్ను చంపితే వైసీపీ వారు ఏవరి మెడకు వారు ఉరివేసుకోవాల్సి వస్తుందన్నారు. నేను ఎప్పుడు ప్రాణానికి భయపడలేదు. మీ ప్రాణాలు, మీ ఆస్తులు కాపాడడానికి లా అండ్ ఆర్డర్ సక్రమంగా నడిపించాను. తిరుపతి వద్ద 24 క్లైమోర్ మైన్స్ నామీద బ్లాస్ట్ చేస్తే ఆరోజు నన్ను ఆ వెంకటేశ్వరస్వామి కాపాడారు. అంత పెద్ద ప్రమాదం నుంచి గెలిచి వచ్చిన నేను ఈసైకోకి భయపడతానా అన్నారు. హైదరాబాద్ అంతా అభివృద్ధి జరగడానికి కారణం ఏవరు? అప్పుడు అక్కడ ఐటి ఉద్యోగులు ప్రపంచమంతా వెళ్లి డబ్బులు సంపాదిస్తున్నారు. రాష్ట్రంలో అద్భుతంగా నేషనల్ రోడ్లు వచ్చాయంటే దానికి కారణం నేనే అన్నారు. మీరు వాడుతున్న సెల్‌ఫోన్లు తీసుకువచ్చాను. సైకో జగన్ తనకు ఫోన్ లేదు, అడ్రస్ లేదని చెబుతున్నారని విమర్శించారు. అమరావతిని ప్లాన్ చేశాను హైదరాబాద్ కంటే గొప్పగా చేయాలని నిర్ణయించుకొని అమరావతిని రాజధానిగా చేయాలనుకున్నాను. ఇప్పుడు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. రాజధాని ఏది అంటే మూడు ముక్కల తిక్కలోడు మూడు రాజధానులంటూ నాటకాలు ఆడుతున్నారని జగన్ విశాఖపట్నంలో ప్రమాణస్వీకారం చేస్తారంటూ ఇడుపులపాయలో తన తండ్రి సమాధి పక్కన చేయమనండి అని పేర్కొన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి పునాదులు వేసిన పార్టీ టిడిపి పార్టీ అని పేర్కొన్నారు. నంద్యాలకు బై ఎలక్షన్‌కు వచ్చి రోడ్లు వెడెల్పు చేస్తానని చెప్పాను చేసి చూపించాను. 14,500 టిడ్కో ఇళ్లు కట్టించాను ఐదు సంవత్సరాలు అయిన నేను కట్టిన ఇళ్ళకు సైకో రంగులు వేసుకున్నాడు కానీ మీకు ఇవ్వలేదు. కరెంటు స్థంబాలు, స్మశానాలను కూడ వదలిపెట్టకుండా ఈ రంగుల పిచ్చోడు వైసీపీ రంగులు వేసుకొని నేను మొత్తం మార్చేశానని చెపుతున్నాడన్నారు. ఎన్నికల ముందు పాదయాత్రకు వచ్చారు. బుగ్గలు నిమిరాడు, తలపై ముద్దులు పెట్టాడు, అధికారంలోకి వచ్చిన తరువాత పిడి గుద్దులు గుద్దాడు. అందుకేనేమో ఇదేం ఖర్మ అని కార్యక్రమంతో రాష్ట్రమంతా తిరిగి సమీక్ష చేసి మీకు అండగా నిలబడ్డానన్నారు. వీరికి కూల్చడం తెలుసు కానీ, కట్టడం తెలియదన్నారు. విధ్వంసం మొదలైంది మా ఇంటిపక్కనున్న ప్రజావేదిక కూల్చివేతతోనే అప్పటి నుండి ఈ సైకో జగన్‌రెడ్డి దేనిని వదిలిపెట్టకుండా కూల్చివేస్తున్నారన్నారు. జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత సాగునీటి రంగాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. మీకు విధ్వంసం పాలన కావాలా? అభివృద్ధి పాలన కావాలా? సంక్షేమ పాలన కావాలా? సంక్షోభ పాలన కావాలా? మీ బిడ్డలకు ఉద్యోగాలు కావాలా? గంజాయి డ్రగ్స్ కావాలా. నడిపించే నాయకుడు కావాలా? నరరూప రాక్షసులు కావాలా? విలువ ఇచ్చే ముఖ్యమంత్రి కావాలా? సైకో ముఖ్యమంత్రి కావాలా? ఆస్తులకు రక్షణ కావాలా? గతంలో రూ.40 వుండే క్వాటర్ బాటిల్ ఈరోజు రూ.200 అయింది ఆది కూడ జే ట్యాక్స్‌తో జే బ్రాండ్ మద్యం చిన్న చిన్న కోట్లలో కూడ అన్‌లైన్ పే మెంట్ విధానం ఉంది. మరి మందు షాపుల్లో ఎందుకు లేదన్నారు. నేను అధికారంలోకి వచ్చిన తరువాత జే బ్రాండ్ రద్దుచేసి మీ ఆరోగ్యాన్ని కాపాడుతా, ధరలు కూడ నియంత్రిస్తా, కరెంటు బిల్లు నియంత్రణ చేస్తానని ప్రజలకు హామి ఇచ్చారు. మళ్లి ఈసారి ఎన్నికల్లో ఎక్కడా ఫ్యాన్ తిరిగితే ఆ ప్రాంతానికి మళ్లి కష్టాలే అన్నారు. గతంలో బాబాయ్ శవంతో శవ రాజకీయం చేశారన్నారు. కోడి కత్తి డ్రామా, గుళకరాయి డ్రామాలు ప్రజలకు వద్దు మీకు సంక్షేమం కావాలన్నారు. మీ కోసం నేను ఒక మేనిఫెస్టో ఇచ్చా, జగన్ ఒక మేనిఫెస్టో ఇచ్చారు. చిలకలూరు పేట సభలో జగన్ మాట్లాడారు. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే పథకాలు కొనసాగింపు లేదంటే పథకాలు ముగింపేనని చెప్పారు. నేను పేదవారి వైపు ఉంటాను. సంక్షేమాని అభివృద్ధి చేస్తాను. జగన్ నొక్కిన బటన్ వల్ల ఏవరికి అభివృద్ధి లేదు. జనవరిలో బటన్ నొక్కితే మే వరకు కూడ మీ అకౌంట్‌లకు డబ్బు రాలేదు. ఆ డబ్బులు పడడానికి ఇంకా ఎన్నిగంటలు పడుతుందో అన్నారు. 99 శాతం హామిలు పూర్తిశాడంటా, అక్కలకు, చెల్లెలకు ఇళ్లు కట్టించారటా, టిడిపి వచ్చిన తరువాత సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచి పేదవారికి పంచుతానని హామి ఇస్తున్నానన్నారు. నామిత్రుడు పవన్‌కళ్యాణ్ సినీ రంగాల్లోనే కాదు రాజకీయాల్లో కూడ నిజమైన హీరో ప్రజల కోసం పనిచేసే వ్యక్తి అని ప్రజల హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. ఈరోజు మీకోసం సూపర్ సిక్స్ పథకాలు తీసుకువచ్చామని ఈవన్ని అమలు చేసి తీరుతామన్నారు. మీ భూమి మీది కాదంటా జగన్ భూ హక్కు చట్టం కింద మీకిచ్చారంటా మీ భూమి పాస్‌పుస్తకం రాజముద్ర ఉండాలి. లేదా మీ ముద్ర ఉండాలి తప్ప ఈ సైకో ఫోటో కాదన్నారు. రానున్న ఎన్నికల్లో ఒక్కొక్కరు ఒక్కొక్క దెబ్బకొడితే జగన్‌రెడ్డి గూబ గుయ్యి అనాలి. అన్నక్యాంటీన్లు, దుల్హన్, రంజాన్ తోఫా, విదేశీ విద్య, చంద్రన్న భీమా మీ ఆరోగ్యం కోసం రూ.25 లక్షలతో హెల్త్ ఇన్సురెన్స్ కూడ తీసుకువస్తున్నామన్నారు. పార్లమెంటులో దొంగ ఓట్లు వేసి ఏవరు పాస్‌చేశారు. మాదిగలకు కూడ ఏబిసిడి క్యాటగిరి పెట్టి న్యాయం చేస్తా బీసీ డిక్లరేషన్ ఇస్తానని హామి ఇచ్చారు. రేపు జరిగే ఎన్నికల్లో ఉమ్మడి కుటుంబ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరితో పాటు క్రమశిక్షణగా ఉండి పార్టీ కోసం పనిచేసే టిడిపి అభ్యర్థిఫరూక్‌కు ఓటువేసి గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో పలువురు టిడిపినాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో వైఎస్ఆర్‌బిడ్డ షర్మిలను ఆదరించండి: విజయమ్మ

**పులివెందుల, మే 12, ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల్లో కడప ఎంపీ అభ్యర్థిగా బరిలో ఉన్న దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ వైఎస్ షర్మిళారెడ్డిని ఓటర్లను ఆదరించాలని వైఎస్ విజయమ్మ కోరారు. ఈ మేరకు శనివారం ఆమె ఓ వీడియో విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో తన కుమారుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కుమార్తె వైఎస్ షర్మిళారెడ్డిలు ఇరువురు వేర్వేరు పార్టీలలో ఉండి ఎన్నికల బరిలో ఉండడంతో ఎవరికీ ప్రచారం చేయలేని పరిస్థితుల్లో వైఎస్ విజయమ్మ అమెరికాకు వెళ్లిన విషయం తెలిసిందే. ప్రచారాలలో వైఎస్ఆర్ నిజమైన వారసురాలు తానేనని షర్మిళ చెప్పుకుంటున్న నేపథ్యంలో వైఎస్ విజయమ్మ



వీడియో విడుదల చేయడం సంచలనం రేకెత్తిస్తోంది. వీడియోలో కడప ప్రజలు, దివంగత నేత వైఎస్ఆర్‌ను ఎంతగానో ఆదరించారని, అదే విధంగా వైఎస్ఆర్ బిడ్డ షర్మిళను కూడా ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# 75 యేళ్లు నిండుతున్న మోడీ పిఎం పోస్టు వదిలేస్తారా?

>> ముందు బిజెపి పాలిత రాష్ట్రాలముఖ్య మంత్రులను మారుస్తున్నారని, వారి రెక్కలనుకత్తిరించేచర్యలుచేస్తున్నారన్నారు. మనదేశం చాలా పాతదని ఎప్పుడైతే ఒక నియంత దేశాన్ని అధీనంలోకి తీసుకోవాలని ప్రయత్నించారో ప్రజలు వారినినిర్మూలించారని తెలిపారు. ఈరోజు మళ్లీ ఒక నియంత ప్రజాస్వామ్యాన్ని ప్రజలు అంతంచేయాలనుకుంటున్నారని, నేను ఒక్కడినే పోరాడలేను అందుకే 140 కోట్లమందిప్రజలను అడిగేందుకు వచ్చానని కేజ్రీవాల్ అన్నారు.

# మూగబోయిన మైకులు

>> శ్రీనివాసరెడ్డి శనివారం నగరంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. సాయంత్రం కనివిని ఎరుగని రీతిలో 33,37 వ డివిజన్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే దామచర్ల జనార్ధన్ ఈ ర్యాలీలో ఎంపీ అభ్యర్థి వెమిరెడ్డి భాస్కర్‌రెడ్డి కూడా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ తరుపున ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి దామచర్ల జనార్ధన్‌కూడా సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థులు హోరా హోరీ ప్రచారం నిర్వహించారు. ప్రచారం సమాప్తం కావడంతో మైకులు మూగబోయాయి.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:11/05/24

DAY - SINGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 319852
2nd Prize Rs.7000/- 03938
3rd Prize Rs.3500/-
10213 14013 22628 25658 54140
61924 69073 70321 80740 81771
4th Prize Rs.200/-
0295 0891 1403 2307 2574 5008 7770
8200 8211 9390
5th Prize Rs.100/-
1265 4479 6966 7372 7686 8044 8159
9365 9663 9705
6th Prize Rs.50/-
0220 1585 2673 4009 5941 7976 9473
0221 1595 2884 4041 6183 8092 9489
0293 1645 2946 4148 6380 8180 9490
0376 1672 3105 4296 6624 8419 9514
0385 1837 3270 4389 6793 8445 9522
0558 1934 3287 4579 6905 8476 9537
0597 1955 3290 4812 6976 8545 9652
0708 2018 3304 4943 7049 8819 9734
0714 2108 3340 5081 7106 8836 9750
0754 2215 3391 5152 7414 9022 9817
0921 2286 3451 5539 7423 9119
1115 2302 3517 5583 7451 9157
1159 2339 3647 5625 7476 9274
1168 2374 3709 5637 7850 9376
1328 2443 3778 5774 7895 9463

DAY - KUIL SERIES Dr No:238
1st Prize Rs.100000/- 488499
2nd Prize Rs.7000/- 67849
3rd Prize Rs.3500/-
16985 20679 31941 33555 41877
43554 59507 61072 65580 76778
4th Prize Rs.200/-
1034 1091 1475 4339 4752 6350 6759
7706 8911 9074
5th Prize Rs.100/-
0456 1671 3443 3714 5957 6993 8152
8268 9318 9659
6th Prize Rs.50/-
0076 2557 4327 5722 6478 7646 8889
0110 2578 4390 5735 6524 7685 9066
0272 2642 4503 5874 6609 7761 9178
0532 2808 4546 5891 6663 7793 9280
0869 2827 4560 5894 6769 7873 9295
1065 2991 4704 5946 6795 7905 9502
1102 3020 4826 6022 6819 8040 9526
1243 3655 5031 6114 6822 8059 9640
1262 3657 5238 6122 6824 8062 9765
1682 3797 5296 6154 6837 8135 9901
1741 3804 5357 6179 6870 8142
2029 3840 5430 6188 6923 8421
2108 4017 5524 6197 7202 8522
2361 4207 5545 6254 7248 8627
2436 4280 5583 6373 7457 8729

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:11/05/24

DAY - ROSA SERIES Dr No:238
1st Prize Rs.100000/- 169593
2nd Prize Rs.7000/- 62452
3rd Prize Rs.3500/-
07129 16310 27975 38436 49412
55776 73008 83044 95492 96971
4th Prize Rs.200/-
0938 1923 1969 2693 2748 5091 5125
5874 6726 7286
5th Prize Rs.100/-
0071 1482 2494 4917 4930 5334 5442
6288 7904 9003
6th Prize Rs.50/-
0013 1842 3075 5030 6306 7866 9013
0112 2380 3131 5239 6493 7977 9025
0181 2574 3282 5243 6556 8063 9218
0226 2644 3359 5389 6610 8173 9311
0504 2690 3365 5401 6846 8236 9479
0800 2697 3455 5580 6967 8269 9481
1009 2708 3501 5913 7031 8341 9569
1016 2724 3903 5918 7163 8468 9656
1044 2753 4035 5960 7384 8552 9731
1362 2766 4048 5973 7493 8628 9778
1437 2848 4157 6019 7534 8740
1481 2898 4603 6144 7569 8785
1606 2943 4687 6206 7631 8813
1633 2951 4929 6238 7636 8819
1657 3054 4961 6262 7726 9006

DAY - DEAR SERIES Dr No:238
1st Prize Rs.100000/- 972518
2nd Prize Rs.7000/- 93094
3rd Prize Rs.3500/-
48402 49640 52284 55971 63247
64670 72116 83232 85667 90186
4th Prize Rs.200/-
0463 1358 2367 4034 4631 6225 7621
7841 8479 8572
5th Prize Rs.100/-
0532 0836 1654 2103 2401 3677 5260
6721 6919 8279
6th Prize Rs.50/-
0016 1526 3041 4734 6201 7187 9258
0029 1653 3155 4740 6236 7508 9333
0290 1656 3249 4747 6327 7633 9366
0311 1702 3519 4775 6355 8059 9370
0439 1723 3652 4814 6487 8114 9440
0661 1796 3806 4912 6529 8165 9441
0833 1805 3862 5060 6547 8344 9529
0834 2080 3867 5061 6715 8412 9801
0860 2287 3879 5145 6824 8481 9917
1127 2467 4005 5228 6933 8793 9926
1256 2583 4008 5281 6971 8865
1298 2597 4020 5904 7074 8914
1365 2804 4151 5972 7079 9000
1404 2815 4302 5974 7080 9012
1475 2889 4628 6141 7130 9180

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:11/05/24

DAY - THANGAM SERIES Dr No:238
1st Prize Rs.100000/- 541627
2nd Prize Rs.7000/- 27971
3rd Prize Rs.3500/-
05513 33714 36641 38358 44842
45987 55357 59240 95816 99334
4th Prize Rs.200/-
1196 1230 1298 2852 3162 3481 4668
7309 7614 8803
5th Prize Rs.100/-
2985 5655 6148 7771 8387 8909 9232
9448 9733 9916
6th Prize Rs.50/-
0388 1985 3113 4028 5339 7223 9119
0564 1989 3321 4116 5364 7226 9161
0575 2130 3337 4435 5485 7316 9253
0601 2248 3380 4446 5623 7735 9338
0744 2267 3390 4495 5873 7972 9570
0775 2411 3400 4592 5947 8129 9586
1034 2432 3429 4646 6038 8189 9616
1217 2482 3464 4651 6058 8210 9691
1329 2657 3474 4671 6301 8214 9749
1356 2691 3609 4745 6529 8241 9775
1392 2725 3865 4867 6576 8381
1590 2736 3907 4877 6659 8820
1608 2858 3976 4890 6680 8938
1615 3012 4016 4956 6893 9002
1798 3087 4025 5126 6957 9073

DAY - VAIRAM SERIES Dr No:97
1st Prize Rs.50000/- 768296
2nd Prize Rs.7000/- 27037
3rd Prize Rs.3500/-
10049 22311 23160 23764 36716
36808 38790 39804 41545 60234
4th Prize Rs.200/-
0752 3532 4945 5300 5357 6193 7155
8223 9255 9691
5th Prize Rs.100/-
0692 1047 1145 2302 4516 4672 6564
7680 8594 9795
6th Prize Rs.50/-
0156 2133 3211 4513 6241 7243 9025
0360 2157 3260 4604 6297 7284 9173
0447 2194 3332 4678 6306 7796 9238
0842 2255 3336 4733 6339 7806 9282
0862 2326 3434 4890 6644 8049 9305
0874 2332 3454 5063 6672 8095 9519
0981 2412 3481 5544 6732 8099 9635
0987 2484 3518 5579 6768 8144 9859
1160 2496 3535 5665 6788 8492 9922
1174 2600 3697 5708 6813 8506 9934
1470 2873 3872 5727 6829 8519
1486 2889 4035 5739 6853 8532
1490 2935 4307 5797 6891 8562
1726 2945 4344 5883 7168 8668
1979 3037 4427 5943 7198 8687

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:11/05/24

DAY - NALLANERAM SERIES Dr No:238
1st Prize Rs.50000/- 131741
2nd Prize Rs.7000/- 12114
3rd Prize Rs.3500/-
32361 37320 37703 42915 62042
65319 78226 89510 95285 97928
4th Prize Rs.200/-
0119 3203 3587 3836 4908 7207 8735
8770 9045 9141
5th Prize Rs.100/-
0267 1691 3500 5266 5296 5385 6996
7381 8174 8531
6th Prize Rs.50/-
0046 1806 3163 4643 6357 7467 8955
0200 1828 3228 4685 6367 7475 9048
0208 2047 3252 4689 6388 7784 9102
0225 2143 3363 4749 6426 7964 9317
0659 2324 3395 4899 6533 8005 9381
0758 2538 3420 4914 6590 8069 9504
0911 2567 3909 5246 6615 8121 9512
1044 2586 3913 5404 6806 8167 9749
1073 2591 3933 5498 6925 8230 9828
1086 2624 3983 5539 6929 8346 9871
1106 2741 4130 5714 6967 8417
1188 2888 4150 5968 6990 8478
1323 2948 4417 6106 7156 8526
1474 3012 4512 6222 7263 8827
1780 3087 4530 6347 7418 8950

DAY - MANI SERIES Dr No:97
1st Prize Rs.50000/- 843994
2nd Prize Rs.7000/- 87086
3rd Prize Rs.3500/-
00403 11367 16327 20322 30961
55522 56867 60380 61784 97303
4th Prize Rs.200/-
0909 3009 4156 5072 5117 5217 7282
7347 8757 9338
5th Prize Rs.100/-
0394 0519 0865 1090 2680 2983 4942
7179 7295 8605
6th Prize Rs.50/-
0051 1380 2996 4336 5651 7365 8959
0175 1430 3049 4431 5694 7386 9017
0205 1534 3068 4571 5997 7610 9058
0245 1557 3130 4626 6152 7706 9088
0442 1680 3135 4843 6196 7724 9189
0535 2026 3138 5059 6290 7830 9197
0550 2136 3208 5076 6361 7904 9319
0553 2174 3216 5237 6378 8025 9559
0608 2237 3306 5240 6549 8094 9805
0822 2350 3322 5281 6807 8114 9907
0830 2420 3441 5399 6953 8179
0943 2699 3809 5449 7169 8379
0991 2810 4065 5461 7265 8454
1017 2859 4110 5485 7294 8609
1168 2919 4164 5554 7338 8946

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:11/05/24

DAY - KUMARAN SERIES Dr No:238
1st Prize Rs.50000/- 223435
2nd Prize Rs.7000/- 49835
3rd Prize Rs.3500/-
02373 07058 11710 13500 21742
28393 32065 47557 64368 95430
4th Prize Rs.200/-
1252 1804 2495 2745 3088 5529 5797
6375 7860 9238
5th Prize Rs.100/-
0128 2490 4842 5134 7345 7748 8178
8195 8841 9315
6th Prize Rs.50/-
0205 1775 2942 4210 5676 7785 9130
0375 1821 3052 4223 6187 7818 9175
0391 1840 3268 4247 6390 8052 9369
0470 1951 3290 4331 6490 8135 9414
0519 2055 3383 4357 6711 8223 9429
0583 2162 3411 4388 6816 8318 9501
0589 2193 3512 4404 6846 8332 9652
0644 2255 3670 4737 6974 8473 9725
0902 2438 3791 4862 7104 8478 9751
1098 2497 3892 5146 7215 8618 9805
1260 2762 3958 5299 7316 8660
1294 2778 4011 5320 7434 8862
1485 2782 4085 5404 7524 8880
1609 2800 4115 5452 7570 8885
1677 2843 4165 5520 7642 9007

DAY - VISHNU SERIES Dr No:238
1st Prize Rs.50000/- 658826
2nd Prize Rs.7000/- 89338
3rd Prize Rs.3500/-
25589 26428 50402 56505 71965
72654 84760 85483 86974 89604
4th Prize Rs.200/-
0232 1187 1291 1514 3717 3996 4095
6927 7432 8670
5th Prize Rs.100/-
0870 1306 3503 5114 5581 6198 7299
7333 7888 9912
6th Prize Rs.50/-
0105 1822 2747 4494 6139 8315 9362
0157 1876 2845 4803 6164 8341 9370
0249 1948 2983 4931 6205 8437 9465
0274 1952 3091 4949 6539 8631 9481
0410 1996 3137 4969 6657 8678 9485
0442 2113 3207 5004 6882 8727 9504
0691 2161 3334 5084 6949 8819 9649
0738 2331 3365 5403 7205 8843 9658
0770 2363 3702 5429 7598 8965 9705
0952 2378 3748 5459 7616 9029 9876
1406 2416 3769 5642 7736 9071
1553 2434 3771 5803 8042 9143
1561 2599 4371 5828 8161 9163
1629 2741 4383 5931 8243 9176
1761 2746 4489 6097 8250 9301

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:11/05/24

SWARNALAXMI SERIES Dr No:238
1st Prize Rs.50000/- 436571
2nd Prize Rs.7000/- 23467
3rd Prize Rs.3500/-
16371 27687 32989 43468 53219
56755 62346 74559 84612 96703
4th Prize Rs.200/-
0608 1632 2952 2961 4726 5789 6490
6804 8028 8581
5th Prize Rs.100/-
2182 2187 3916 4404 5847 7004 7841
8280 8659 9290
6th Prize Rs.50/-
0045 1451 3140 4432 5554 7195 8389
0098 1498 3182 4538 5658 7272 8548
0108 1514 3233 4568 5731 7288 8930
0287 1635 3241 4580 5909 7408 9115
0298 1647 3481 4601 5943 7452 9251
0389 1716 3727 4784 6032 7506 9410
0414 1794 3756 4858 6040 7553 9432
0415 2053 3856 5065 6114 7629 9471
0692 2100 3884 5086 6115 7632 9527
0920 2257 3903 5146 6130 7909 9994
1018 2512 3929 5215 6148 7981
1065 2533 3948 5222 6213 7992
1111 2575 4146 5326 6308 8059
1160 2906 4221 5332 6317 8204
1227 2915 4393 5510 6335 8354

DAY - LION SERIES Dr No:97
1st Prize Rs.50000/- 681468
2nd Prize Rs.7000/- 98236
3rd Prize Rs.3500/-
13994 25812 35831 49762 51254
58873 67945 72378 87439 93605
4th Prize Rs.200/-
0637 1103 1981 3650 3941 4332 5821
7375 8350 8770
5th Prize Rs.100/-
1366 3083 3201 4378 5207 6269 7186
7602 8079 8774
6th Prize Rs.50/-
0046 1170 2872 4412 6447 7519 9132
0235 1238 2876 4589 6503 7549 9244
0255 1270 3191 4730 6514 7552 9436
0391 1382 3204 4748 6592 7566 9544
0456 1481 3281 4824 6782 7572 9550
0694 1524 3422 4956 6798 7679 9574
0822 1598 3453 4990 6914 7870 9623
0824 1755 3508 5027 7020 8064 9650
0871 1840 3728 5051 7034 8095 9768
0989 2294 3772 5080 7115 8198 9822
1024 2374 3789 5222 7117 8268
1102 2451 3844 5366 7305 8269
1135 2505 3870 5673 7416 8354
1139 2718 4215 6008 7452 8406
1162 2819 4246 6214 7501 8475

# ముగిసిన ప్రచారం:పోలింగ్‌కు సిద్ధం

>> సందర్భంగా సీఎం జగన్‌పై రాయిదాడి ఘటన, అక్కడక్కడ అధికార, విపక్ష సభ్యుల నడుమ వాగ్వాదం. పరస్పర దాడులు ఇద్దరు మృతి చెందిన ఘటనలు తప్పించి పెద్దగా గుర్తింపదగిన ఘటనలు చోటు చేసుకోలేదు. ఇక రాష్ట్రంలో తాజాగా చేరిన వారితో కలిపి 4.14కోట్లు మంది ఓటర్లు ఉన్నారని ఏపీ ఎన్నికల అధికారి సీఈవో ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు.. ఈసీ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వివరాలు తెలిపారు. రాష్ట్రంలో 65,707మంది సర్వీసు ఓటర్లు ఉన్నట్టు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 46,389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఒక్కో పోలింగ్ స్టేషనులో 1500 మంది ఓటర్లకు అవకాశం కల్పిస్తామన్నారు. ఓటర్ల సంఖ్య1500లు దాటితే ఆక్సిలరీ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. ఇక మరో 48గంటల్లో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల సంఘం రిటర్నింగ్ అధికారులను, పోలీసులను అప్రమత్తం చేసింది. మరో పక్క ఎన్నికల సందర్భంగా అందిన ఫిర్యాదులను ఇసి కీలకంగానే పరిగణించింది. డిజిపితో సహా పలువురు ఐపిఎస్. కింది స్థాయి పోలీసులను బదిలీ చేసి, ఎన్నికల విధులకు దూరంగా పెట్టింది. గ్రామ వాలంటీర్లుతో సహా వివిధ స్థాయిల్లో పలువురు ఉద్యోగులను సస్పెండ్ చేసింది. ఐఏఎస్ అధికారులకు ఎన్నికల విధులలేని పోస్టులకు బదిలీ చేసింది. ఇవాళ సాయంత్రం 6 గంటల నుంచి ప్రచార పర్వానికి ఫుల్ స్టాప్ పడుతుంది. మైకులు బంద్ కాబోతున్నాయి. సుదీర్ఘంగా సాగిన ప్రచారానికి తెరపడబోతోంది. పార్టీలకు మిగిలింది కొన్ని గంటలే. ఆ సమయాన్ని పక్కాగా ఉపయోగించుకుని ఓటర్లను ఆకర్షించేందుకు వ్యూహ రచన చేస్తున్నాయి. చివరిరోజు అగ్రనేతల ప్రచారాలతో హోరెత్తించనున్నాయి. సరికొత్త అస్త్రాన్ని బయటకు తీయబోతున్నాయి. ప్రచార తుది అంకం వేడిపుట్టిస్తుంది. చివరి గంటల్లో పార్టీలు కీలకంగా భావిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికల వేళ ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. మద్యం దుకాణాలను రెండు రోజుల పాటు మూసివేయాలని సూచించింది. మే 11న సాయంత్రం ఆరు గంటల నుంచి 13 సాయంత్రం వరకు వైన్ షాపులు మూసివేయనున్నారు. ఈ రెండు రోజులను డ్రై డేగా ప్రకటించారు. మరోవైపు ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4న కూడా మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఎప్పుడైతే ఈసీ ఆదేశాలిచ్చిందో మందుబాబులు అలర్టయ్యారు. ముందుగానే బాటిల్స్ బల్క్ బుకింగ్ చేసుకుంటున్నారు. లిక్కర్ బాటిల్స్ తెచ్చి పెట్టుకుంటున్నారు. ఎన్నికల ప్రచార పర్వం తుది అంకానికి చేరుకుంది మరోవైపు.. తెలుగు రాష్ట్రాల్లో ఈ సాయంత్రం నుంచి రెండు రోజులపాటు మందు బంద్ కానుంది. దీంతో ముందుస్తుగా అప్రమత్తమైన మందుబాబులు.. వైన్ షాపుల ముందు బారులు తీరుతున్నారు. కదుతున్నారు. ఇన్నిరోజులు చేసిన ప్రచారం ఒక ఎత్తు. ఈ రెండు రోజుల ఇంకోఎత్తు. దీంతో ఆయా పార్టీల నేతలు ఓటర్లపైకి తాయిలాలు వదులుతున్నాయి. కచ్చితంగా తమకే ఓటేస్తారని భావిస్తున్న వర్గాలకు భారీగా మందు పంపిణీకి రంగం సిద్ధం చేశారు. ముందస్తుగా భారీగా కాటన్లు తెప్పించి స్టోర్ చేశారు. ఓటర్లే కాదు. తమ వెంటే తిరిగే కార్యకర్తలను సైతం మందులో ఓలలాడించాల్సిందే. లేదంటే వారికీ కోపం వస్తుంది. అందుకే భారీగా కాటన్లు తెప్పించి నేతలు. సిద్ధంగా ఉంచారు ఇంకేముంది తాగినోడికి తాగినంత తిన్నోడికి తిన్నంత అన్నట్లుగా మారనుంది పరిస్థితి.

# దేశంలో కరోనాతాజా కేసులు- 118

>> సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,45,03,660మంది కోలుకోగా 810 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,596కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా, 80,27,241మంది వరకు కోలుకున్నారు. 1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,577కి చేరింది. అందులో 68,45,461 మంది కోలుకున్నారు. 72,103మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,95,971కి చేరింది. అందులో 40,55,493 మంది కోలుకున్నారు. 40,398మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,11,584కి చేరింది.



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త


నెల్లూరు : fb.com/vaartha

Published from Nellore,Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nalgonda, Tadepalligudem,Srikakulam

12-5-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 102 పేజీలు: 8+8 వెల: 8.00


## దేశంలో కరోనా తాజా కేసులు- 118

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 118 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,38,066కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ >>2



## ముగిసిన ప్రచారం

# పోలింగ్‌కు సిద్ధం

**విజయవాడ,మే11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రంతో ముగిసింది.రాష్ట్రంలో మొత్తం 175 అసెంబ్లీ స్దానాలకు,25 పార్లమెంటరీ స్దానాలకు ఈ నెల 13న పోలింగ్ జరుగుతుంది.ఈ ఎన్నికల్లో కీలకంగా అధికార వైకాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం,జనసేన,బిజెపి పార్టీల పొత్తుతో ఎన్‌డిఏకూటమి, కాంగ్రెస్,సీపీఐ,సీపీఎంలతో కూడిన ఇండియా కూటమి పోటీపడుతున్నాయి. దాదాపు రెండు నెలలుగా ఈ రాజకీయ పక్షాలతో పాటు,పలు రాజకీయ పార్టీలు గెలుపు కోసం విస్తృతంగా పోటీ చేస్తున్నాయి.సీఎం జగన్ ఈ ఎన్నికల్లో సిద్దం పేరిట ప్రాంతీయ సభల్లోను, మేమంతా సిద్దం పేరిట బస్సు యాత్ర,ఇప్పుడు ఎన్నికల జిల్లాలు,నియోజకవర్గాల వారికి ఎన్నికల ప్రచారాన్ని సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఆయన సభలకు జనం బ్రహ్మరథం పట్టారు. ప్రజాగళం పేరిట ఎన్‌డిఏ పక్షాల తరపున మాజీ సీఎం చంద్రబాబు,పవన్ కల్యాణ్ మాజీ మంత్రి లోకేష్ కొన్ని సభల్లో కలిసి,కొన్ని ప్రాంతాల్లో వేర్వేరుగా ప్రచారాన్ని సాగించారు.కాంగ్రెస్ తరపున పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, మాణిక్యం ఠాగూర్,గిడుగు రుద్రరాజు,సుంకర పద్మశ్రీ ,సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి.పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు,సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ నారాయణ,రాష్ట్ర సమితి అధ్యక్షుడు మాజీ ఎంఎల్‌ఏ కె.రామకృష్ణ,ఏఐసిసి పూర్వాధ్యక్షులు రాహుల్‌గాంధీ ప్రచారం చేసారు.తదితరులు ప్రచారాన్ని సాగించారు.కూటమికి అనుకూలరీతిలో ప్రచారం చేసేందుకు ప్రధాని నరేంద్రమోడీ రాష్ట్రంలో మూడు సార్లు పర్యటించి,బహిరంగ సభల్లో పాల్గొన్నారు.అమిత్‌షా.జెపి నడ్డా వంటి బిజెపి అతిరథ,మహారథ నాయకులు రాష్ట్రంలో పర్యటించారు.పవన్ కల్యాణ్‌కు మద్దతుగా పిఠాపురంలో గ్లోబల్ స్టార్ రాంచరణ్,ఇతర నటులు,నంద్యాల్లో వైకాంగ్రెస్ అభ్యర్ది శిల్పారెడ్డికి మద్దతుగా జాతీయ ఉత్తమనటుడు అల్లు అర్జున్ తదితరులు పర్యటించారు.జైభారత్ నేషనల్ పార్టీ తరపున సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ,జైబీమ్ భారత్ పార్టీ తరపున హైకోర్టు న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్ ప్రచారం సాగించారు.ఈ ఎన్నికల్లో పిఠాపురం నుంచి జెఎస్పీ నేత పవన్ కల్యాణ్,మంగళగిరి నుంచి టీడీపీ నేత నారా లోకేష్,పులివెందుల నుంచి సీఎం జగన్, కుప్పం నుంచి మాజీ సీఎం చంద్రబాబు,నగిరి నుంచి మంత్రి ఆర్కే రోజాలు. కడప పార్లమెంటు నుంచి పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల,నెల్లూరు నుంచి వైకాంగ్రెస్ కీలక నేత విజయసాయిరెడ్డి పోటీ చేస్తుండటంతో ఈ నియోజకవర్గాలపై ప్రజల్లో ఆసక్తిపడింది. ఇప్పటి వరకు మేమంతా బస్సు యాత్ర >>2

# ఇది కురుక్షేత్ర సమరమే





శనివారం చిత్తూరు ప్రచారసభలో మాట్లాడుతున్న తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు, హాజరైన అశేష జనవాహిని

### కౌరవవధకు అంతా సిద్ధం

### సీమకు ఎవరేం చేశారో చర్చకు సిద్ధమా?

### దోచుకొన్న అవినీతి సొమ్మును వారితోనే కక్కిస్తా

### చిత్తూరు ప్రచారసభలో చంద్రబాబు

**చిత్తూరు, మే 11 ప్రభాతవార్త:** కురుక్షేత్ర యుద్ధంలో కౌరవ యుద్ధంకు సర్వం సిద్ధమైందని, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు యుద్ధంలో వీరోచితంగా పోరాడి అరాచక పాలన సాగిస్తున్న సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఓడించాలని జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. చిత్తూరు మురకంబట్టు సర్కిల్‌లో శనివారం సాయంత్రం ప్రతిపక్ష నేత నారాచంద్రబాబునాయుడు చిత్తూరు తెలుగుదేశం ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యే అభ్యర్థులు గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ మురళీమోహన్‌లకు మద్దతుగా బహిరంగ సభ నిర్వహించారు. ఈసభలో ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం గాలి వీస్తుందని, ఇది తుఫానుగా మారుతుందని, దీనికి వైకాపా అడ్డువస్తే దానికి బంగాళఖాతంలోకి కలిపివేయడానికి ప్రజలు సిద్ధంగా వున్నారన్నారు. చిత్తూరు జిల్లా తనకు జన్మ ఇచ్చిన జిల్లా అని, రాష్ట్రం మొత్తం తిరిగి ఎన్నికల చివరి సమావేశం ఇక్కడ నిర్వహించి రాష్ట్ర ప్రజలకు చెప్పాలనుకొన్నది చిత్తూరు నుండి చెప్పాలని ఇక్కడికి వచ్చానన్నారు. రాయలసీమ జిల్లాల్లో మొత్తం 52 స్థానాలు వుంటే గత ఎన్నికల్లో వైకాపాకు 49 స్థానాలను ప్రజలు కట్టబెట్టారని ఈ ఐదేళ్ళలో రాయలసీమ జిల్లాకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఏం చేశారని చెప్పాలని డిమాండ్‌చేశారు. రాయలసీమకు ఏవరేం చేశారనే విషయంపై తాను చర్చించడానికి సిద్ధంగా వున్నారని, సిఎం జగన్మోహన్‌రెడ్డి చర్చకు సిద్ధమా! అని చంద్రబాబు సవాల్ >>2

## 75 యేళ్లు నిండుతున్న మోడీ పిఎం పోస్టు వదిలేస్తారా?

### ఎన్నికల ర్యాలీల్లో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, మే 11:** బెయిల్‌పై విడుదలయిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ భారతీయ జనతాపార్టీ, ప్రధానిమోడీపై విమర్శలతో ధ్వజమెత్తారు. వచ్చే ఏడాదికిమోడీకి 75 ఏళ్లు నిండుతాయని అప్పుడు పదవీవిరమణ చేస్తారా?ప్రధానిగా ఎవరు ఉంటారని ప్రశ్నించారు. శనివారం ఆయనమాట్లాడుతూ ఇండియా బ్లాక్‌ప్రధానమంత్రి అభ్యర్థి ఎవరని బిజెపి అడుగుతోందని, మరి వారిప్రధానమంత్రి అభ్యర్థి ఎవరని బిజెపిని నేను అడుగుతున్నానని ఆయన ప్రశ్నించారు. 2025 సెప్టెంబరు 17న మోడీకి 75 ఏళ్లు నిండుతాయని కేజ్రీవాల్‌అన్నారు. 75 ఏళ్ల తర్వాత బిజెపిలోని నేతలు రిటైర్‌కావాలన్న నిబంధన మోడీ పెట్టారని ఎల్‌కే అద్వాని, ఎంఎంజోషి, సుమిత్రా మహాజన్,యశ్వంత్‌సిన్హాలు రిటైర్ అయ్యారని, అలాగే వచ్చే ఏడాది సెప్టెంబరు 17న మోడీ రిటైర్ కాబోతున్నారా అని ప్రశ్నించారు. మరోవైపు కేంద్రంలో బిజెపి తిరిగి అధికారంలోకివస్తే మొదట యుపి సీఎంయోగి ఆదిత్యనాథ్‌ను తొలగిస్తారని ఆ తర్వాత అమిత్‌షాను దేశానికి ప్రధానమంత్రిని చేస్తారని కేజ్రీవాల్ పేర్కొన్నారు.అమిత్‌షా కోసంప్రధానిమోడీ ఓ ట్లు అడుగుతున్నారు. మోడీ హామీలను అమిత్‌షా నెరవేరుస్తారా మోడీకి గ్యారంటీ ఎవరు అందిస్తారని మీ హామీలను అమిత్‌షా నెరవేరుస్తారా అని ప్రశ్నలు గుప్పించారు. బిజెపి ఓటర్లుమోడీకి వేయబోరని, అమిత్‌షాకు ఓటువేయబోతున్నారన్నది వారుఅర్థంచేసుకోవాలని కేజ్రీవాల్ అన్నారు. అధికారం తమ గుప్పిట్లో ఉంచుకోవాలని మోడీ, అమిత్‌షాలు కుట్రలుచేస్తున్నారని, అందుకే అసెంబ్లీ ఎన్నికలకు >>2

## మూగబోయిన మైకులు

**ఒంగోలు, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో ఈ నెల 13న జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం 6గంటలకు ముగిసింది. దాదాపు రెండు నెలల పాటు హోరాహోరీగా సాగిన ప్రచారం 60 రోజుల అనంతరం శనివారం పోలింగ్‌కు 48 గంటల ముందు ముగిసింది. దేశ వ్యాప్తంగా ఎన్నికల నోటిఫికేషన్ మార్చి 16న విడుదల కావడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఏపీలో 25 లోకసభ, 175 అసెంబ్లీ స్థానాలకు నాల్గో విడతలో ఎన్నికలు జరుగుతున్నాయి. ఇందు కోసం ఎన్నికల సంఘం అధికారులు ఏప్రిల్ 18న నోటిఫికేషన్ జారీ చేసింది. అప్పటి నుంచి ఏప్రిల్ 25 నుండి నామినేషన్లు, 26 స్క్రూట్నీ, 29 విత్‌డ్రా కార్యక్రమం జరిగింది. దాదాపు 14 రోజుల పాటు జరిగిన ప్రచారంలో అధికార వైసీపీతో ప్రతిపక్ష టీడీపీతో కూటమిగా ఏర్పడ్డ బీజేపీ, జనసేన, మరో వైపు కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం నిర్వహించింది. ప్రచార ఘట్టం ముగియడంతో అధికారులు పోలింగ్‌కు ఏర్పాట్లు సైతం పూర్తి చేశారు. ఆదివారం పోలింగ్ ఫెసిలిటేషన్ కేంద్రాల నుండి పోలింగ్ సామాగ్రిని తరలించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో 4 లక్షల 44 వేల 216 పోస్టల్ బ్యాలెట్లు పోల్ అయ్యాయని తెలిపారు. మొత్తం 25 పార్లమెంటు నియోజకవర్గాలకు 4 లక్షల 44వేల 216 ఓట్లు 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 4 లక్షల 44 వేల 218 పోస్టల్ బ్యాలెట్లు పోల్ అయినట్లు వివరించారు. ఈనెల 4 నుంచి 9 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పక్రియ కొనసాగిందని వివరించారు. రీపోలింగ్‌కు తావు లేకుండా ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో న్యాయంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగాఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ ముగిసే వరకు అన్ని ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. చివరి రోజు ప్రచారాలతో అభ్యర్థులు హోరెత్తించారు. ఒంగోలులో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 12 నియోజకవర్గాల్లో తెలుగుదేశం ఎంపీ అభ్యర్థులు, ఎమ్మెల్యే అభ్యర్థులు, వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు హోరాహోరీ ప్రచారం నిర్వహించారు. ఒంగోలు వైసీపీ ఎమ్మె ల్యే అభ్యర్థి బాలినేని >>2



శనివారం తిరుపతిలో జరిగిన సభలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా

## దేశంలో సుస్థిరపాలన మోడీతోనే సాధ్యం

### రాష్ట్రంలో నడుస్తున్న భూ మాఫియాకు స్వస్తి పలకాలి

### తిరుపతిలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా

**తిరుపతి,మే 11ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదేళ్ళుగా మాఫియా పాలన సాగిందని, బటన్‌నొక్కుడు పేరుతో వైఎస్ జగన్ జనాన్ని వంచించాడని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ఘాటు విమర్శలు చేశారు. ఇసుక,మద్యం, భూమాఫియాలు నడుస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలు ఉత్సాహం చూస్తుంటే కూటమి విజయం ఖాయమని తెలుస్తోందన్నారు. తిరుపతి ఒక ఆధ్యాత్మిక నగరమని, ప్రధాని మోదీ తిరుపతిని ఐటి నగరంగా అభివృద్ధి చేస్తారని ఆయన స్పష్టం చేశారు. దేశాభివృద్ధికి మోదీ ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. వైసిపి అరాచకాలకు చరమగీతం పాడి రాష్ట్రంలో వైఎస్ జగన్‌ను,తిరుపతిలో భూమన కరుణాకర్‌రెడ్డి కుటుంబాన్ని ఓడించాలని నడ్డా పిలుపునిచ్చారు. దేశంలో సుస్థిర ,సురక్ష పాలన ప్రధాని నరేంద్రమోదీతోనే సాధ్యమని అన్నారు. పదిసంవత్సరాలు ప్రధానిగా మోదీ దేశంలో సుస్థిరపాలన అందించారన్నారు. తిరిగి ప్రధానిగామోదీని ఎన్నుకోవాలన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి చివరిరోజు శనివారం ఉదయం తిరుపతికి విచ్చేసిన బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, జనసేనపార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు తిరుపతిలో >>2

# ఓటుకు పోటెత్తిన జనం

### తెలంగాణ నుంచి తరలి వచ్చిన ఎపి వాసులు

### జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

**విజయవాడ.మే11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఈనెల 13న శాసనసభ, లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ఓటు హక్కు వినియోగించుకు నేందుకు తెలంగాణా ప్రాంతం నుంచి సెటిలర్స్ ఓట్లు వేసేందుకు ఏపీలోని తమ నగరాలు,పట్టణాలు, గ్రామాలకు బయలు దేరారు.దీంతో హైదారాబాద్- విజయవాడ జాతీయ రహదారిపై భారీగా వాహనాల రద్దీ ఏర్పడింది.పాస్ట్‌ట్యాగ్ సదుపాయం ఉన్నా టోల్‌ప్లాజాల దగ్గర వాహనాలు ముందుకు సాగడానికి సమయం పడుతుంది. హైదరాబాద్‌తో సహా ఆ నగర పరిధిలోని శివారు ప్రాంతాల్లో నివసించే ఏపీ వాసులంతా తమ సొంత గ్రామాలకు ప్రజా స్వామ్యంలో ఓటు కీలకమైంది. ప్రతి ఓటు విలువైనది. ఒక్క ఓటుతో తలరాతలు సైతం మారుతుంటాయి. అలాంటి వజ్రాయుధం లాంటి ఓటు వేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని భావిస్తున్నారు. హైదరాబాద్‌లో స్థిరపడిన ఏపీ ఓటర్లు. జంట నగరాల నుంచి ఒకేసారి ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఓట్ల పండుగకు వెళ్తుండటంతో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. కొందరు సొంత వాహనాల్లో వెళ్తుండగా. కొందరు స్వగ్రామాలకు వెళ్లేందుకు ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, రైళ్లను ఎంచుకుంటున్నారు. దీంతో ఒక్కసారిగా నగరమంతా దాదాపుగా ఖాళీ అవుతోంది. పది రోజుల నుంచే బస్సుల్లో సీట్లన్నీ ఫుల్ అయ్యాయి. ముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఒంగోలు, గుంటూరు తదితర జిల్లాలకు వెళ్లే వారితో ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్, కూకట్‌పల్లి, సాగర్ రింగ్‌రోడ్డు బస్టాప్‌లలో ప్రయాణికుల రద్దీ నెలకొంది. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ సుమారు 2వే ప్రత్యేక బస్సులు కేటాయించింది. ఎంజీబీఎస్ నుంచి 500, జేబీఎస్ నుంచి 200, ఉప్పల్ నుంచి 300, ఎల్బీనగర్ నుంచి 300 ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉన్నాయి. శుక్ర, శని, ఆదివారాల్లో నడిచే 450 బస్సుల్లో ఇప్పటికే రిజర్వేషన్లు పూర్తయ్యాయి. మరిన్ని బస్సులు ఇప్పటికే రిజర్వేషన్లు పేర్తయ్యాయి. మరిన్ని బస్సులు పెంచే అవకాశం ఉంది.



జాతీయ రహదారిపై వాహనాల రద్దీ

## బేస్ క్యాంపులపై దాడికి పన్నాగం అందుకే తిప్పికొట్టాం: పోలీసులు

**చర్ల, ప్రభాతవార్త :** దండకారణ్యంలోని పల్వానాడ్ ముట్వండీ బేస్ క్యాంపులపై మావోయిస్టులు పెద్ద ఎత్తున దాడికి కుట్ర పన్నారని పిడియా అటవీ ప్రాంతంలో వంద నుంచి 150 వరకు మావోయిస్టులు సమావేశం అయ్యి పథకం వేస్తున్నారనే ముందస్తు సమాచారం మేరకు ఆ ప్రాంతాన్ని బీజాపూర్ సుకుమా దంతెవాడ చెందిన సీఆర్‌పీఎఫ్ పీఎస్టీఎఫ్ కోంబ్రా 201,202కరిపు 23085 ఉమ్మడి మావోయిస్టు వ్యతిరేక బృందం సెర్చ్ ఆపరేషన్ చేపట్టిందని శనివారం బీజాపూర్ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీసు ఉన్నతాధికారులు ఎన్‌కౌంటర్‌కు సంబంధించిన వివరాలు వెల్లడించారు. వెస్ట్ బస్తర్ డివిజన్ ఎస్‌జడ్‌సీ మెంబర్ లెంగు పాపారావు, దర్భా ఎస్‌జడ్సీ మెంబర్ చైతు పీఎల్‌జీఏ రెండవ బెటాలియన్ కమిటీ 12,13వ బెటాలియన్ కమిటీ గంగులూరు ఏరియా కమిటీ కార్యదర్శి సారథ్యంలో ఈ సమావేశం జరిగినట్లు వెల్లడించారు. మావోయిస్టుల డెన్‌పై శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరంతరం ఎదురుకాల్పులు జరిగాయి అన్నారు. ఈ ఎదురుకాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతిచెందగా పలువురు గాయపడ్డారని మరికొంతమంది మావోయిస్టులు చనిపోయారని అన్నారు. గాయపడిన మావోయిస్టులను మృతిచెందిన వారిని ఎత్తైన గుట్టపై తీసుకుని వెళ్ళి పరారైనట్లు తెలిపారు. సెర్చ్ ఆపరేషన్‌లో ముగ్గురు మావోయిస్టులు ఒక సామాన్య వ్యక్తికి గాయాలయ్యాయని వీరిని అదుపులోకి తీసుకుని వైద్య సదుపాయాలు అందించినట్లు తెలిపారు. ప్రస్తుతం వారి పరిస్థితి మెరుగ్గా ఉందన్నారు.



## రోడ్డు ప్రమాదంలో బయటపడిన రూ.7 కోట్లు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 11, ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం అనంతపల్లి వద్ద టాటా ఏస్ వాహనంలో తరలిస్తున్న 7 కోట్ల రూపాయలను పోలీసులు పట్టుకున్నారు. విజయవాడ వైపు నుంచి విశాఖ వెళ్తున్న టాటా ఏస్ వాహనాన్ని >>2

## యధేచ్ఛగా నోట్ల పంపిణీ అభ్యర్థులకు గెలుపుపై ధీమా

**జగ్గయ్యపేట, మే 11, ప్రభాతవార్త :** ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో రాజకీయ పార్టీల వ్యవహారశైలి, విజయం సాధించేందుకు అనుసరించే విధానాల్లో కీలకపాత్ర పోషిస్తుంది కరెన్సీ నోట్లే. ప్యాకేజ్‌స్టార్స్‌ను తమ పార్టీవైపు తిప్పుకుంటూ, వారికి పార్టీ కండువాలు కప్పుతూ ఓట్లను తమ ఖాతాల్లో వేసుకుంటున్నట్లు ధీమా వ్యక్తంచేస్తున్న పరిస్థితులు గత పది రోజులుగా కొనసాగాయి. ఈనెల 13వ తేదీన పోలింగ్ జరుగనుండగా ఎన్‌టిఆర్ జిల్లాలో రెండు రోజుల ముందుగానే వార్డుల్లో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు ఓటర్ల స్లిప్స్‌ను జాబితాలను సరిచూసుకుంటూ ఓటుకు రూ.2 వేలు, రూ.3 వేలు వంతున పంపిణీ చేయటం ప్రారంభించారు. ఓటర్లు ఎవరైనా హైదరాబాద్, బెంగ్లూర్ అలాగే ఇతర పట్టణాల్లో ఉంటే వారు వచ్చి ఓట్లు వేసేందుకు ఫోన్లు చేసిమరీ అవసరమైన పెట్రోల్ ఖర్చులు, ప్రయాణ ఖర్చులకు కూడా కొందరు అభ్యర్థులు ఈదఫా ప్రత్యేక ప్యాకేజీని అందివ్వటం మొదలుపెట్టారు. 2019 ఎన్నికల్లో ఓటుకు పట్టణాల్లో రూ.2 వేలు. పల్లెల్లో రూ.1 వెయ్యివంతున పంపిణీచేసిన కొన్ని పార్టీలు నేడు ప్రధమ విడతగా అదే పద్ధతిని అనుసరించాయి. ప్రస్తుతం కూటమి అభ్యర్థికి సంబంధించి తొలివిడతగా ఓటుకు రూ.2 వేలు వంతున పంపిణీచేశారు. అధికార పార్టీ వారు మరొక అడుగు ముందుకు వేసి ఓటుకు రూ.3 వేలు వంతున పలు వార్డుల్లో కరెన్సీ పంపిణీచేశారు. పోలింగ్ రోజు కుటుంబానికి రూ.2 వేల నుండి రూ.10 వేల వరకు పంపిణీ చేశారు.



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## చంద్రబాబు, నారాయణతోనే అభివృద్ధి



**నెల్లూరు, మే 11, ప్రభాతవార్త - వైద్యం** రాష్ట్రం అభివృద్ధి కానీ నగర అభివృద్ధి కానీ జరగాలంటే చంద్రబాబు నాయుడు పొంగూరు నారాయణతోనే సాధ్యమవుతుందని నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. నగర నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పొంగూరు నారాయణ విజయం కోరుతూ నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి నేతృత్వంలో శనివారం సాయంత్రం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. విఆర్ కళాశాల సెంటర్ నుండి బయలుదేరిన ఈ బైక్ ర్యాలీ గాంధీ బొమ్మ, సంతపేట, ములుముడి బస్టాండ్ సెంటర్, మూలాపేట, బార్కాస్ సెంటర్ తదితర ప్రాంతాల మీదుగా విఆర్ కాలేజ్ సెంటర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా వేమిరెడ్డి విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నారాయణతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రస్తుత వైసిపి అరాచక పాలన నుండి ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు నగర అసెంబ్లీ నియోజకవర్గానికి పొంగూరు నారాయణకు, నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గానికి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ప్రజల జీవన ప్రమాణాలు పెంచేలా పాలన సాగుతుంది



**కోవూరు, మే 11 ప్రభాతవార్త :** కోవూరు ప్రజల ఆదరణ, అప్యాయతలు చూస్తుంటే తమకెంతో సంతోషంగా ఉందని, టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం రుక్మిణి కళ్యాణ మండపం ప్రాంతం నుంచి స్థానిక ఆర్‌అండ్‌బి అతిథి గృహం వరకు శనివారం రోడ్‌షో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక బజారు సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ వైసీపీ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి వైజాగ్‌లో దోచుకున్నది చాలక ప్రస్తుతం నెల్లూరులో దోచుకోవడానికి వచ్చారన్నారు. అటువంటి వ్యక్తికి నెల్లూరు ఓటర్లు తగిన బుద్ది చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎంతసేపటికీ వేమిరెడ్డి దంపతులు కోటీశ్వరులు అంటున్న విజయసాయిరెడ్డి వైజాగ్‌లో ఏకంగా ఒక ప్రైవేట్ యూనివర్సిటీనే కడుతున్నారన్నారు. మరి ధర్మ సంపాదన అయితే ఆయనది అధర్మ సంపాదన అని ఎద్దేవా చేశారు. మే 14 తర్వాత విజయసాయిరెడ్డి ఎవరికి కనబడకుండా వెళ్లిపోతాడని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రానున్నది చంద్రబాబు నాయుడు ప్రభుత్వమే అని, అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ ఆయనే అన్నారు. తాము ఎన్నికల్లో గెలిచిన తర్వాత కోవూరు షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించిన కార్మికులకు సంబంధించిన జీతాల బకాయిలు ఇప్పించేలా తగు చొరవ తీసుకుంటామన్నారు. అదేవిధంగా కిసాన్ సెజ్‌ను కూడా అభివృద్ధి చేసి నిరుద్యోగ యువతకు అందులో ఉద్యోగాలు కల్పించేలా ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. కోవూరు అసెంబ్లీ అభ్యర్థి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ గత 45 రోజుల నుంచి కోవూరు నియోజకవర్గంలో 85 గ్రామాలు తిరిగానని, జీవితంలో తొలిసారిగా తాను పల్లె ప్రజలు పడుతున్న కష్టాలు చూసి చలించిపోయానన్నారు. కోవూరు నియోజకవర్గం డెల్టా ప్రాంతం అని దీనిని వ్యవసాయ హబ్‌గా మార్చేలా ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. కేవలం తాము ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం ప్రధాన కారణం ప్రజలకు సేవ చేసేందుకు తప్ప ప్రసన్నకుమార్‌రెడ్డిలా దోచుకోవడానికి కాదన్నారు. తాము పాలకులుగాళ్ళము కాదని, కేవలం మీ సేవకులమని ప్రజలు గెలిపిస్తే ఎమ్మెల్యే అనే ఇలా ఉంటూరా అని ప్రజలకు చూపిస్తామన్నారు. ఎన్నికల సందర్భంగా వేలాదిమందితో ప్రత్యక్షంగా తాము కలుసుకున్నామన్నారు, ఆ సందర్భంగా నిరుద్యోగ సమస్య తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో పరిశ్రమలు తెచ్చి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పట్టాభి దినేష్‌రెడ్డి మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. ప్రకృతి వనరులు దోచుకోవడమే తప్ప జరిగిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. గతంలో తమ తండ్రి ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధే తప్ప కొత్తగా చేసిన అభివృద్ధి లేదన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజలను, ముఖ్యంగా మహిళలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో పార్లమెంట్ సభ్యులుగా ప్రభాకర్‌రెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థిగా ప్రశాంతిరెడ్డిని గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, టీడీపీ నాయకులుఅశోక్‌రెడ్డి, జొన్నవాడ దేవస్థాన మాజీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, వేమారెడ్డి బాలక్రిష్ణారెడ్డి, హరిక్రిష్ణారెడ్డి, కోదండరామ స్వామి దేవస్థానం చైర్మన్ కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, గ్రామ సర్పంచ్ విజయ, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, నాగరాజు, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## అరాచక పాలనను అంతమొందిద్దాం



**నెల్లూరు, మే 11, ప్రభాతవార్త - వైద్యం** రాష్ట్రంలో వైసిపి, జగన్మోహన్ రెడ్డి కొనసాగిస్తున్న అరాచక పాలనను అంతమొందించేందుకు కూటమి అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలు తీసుకోవాలని మాజీ మంత్రి, నెల్లూరు సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ కోరారు. సార్వత్రిక ఎన్నికల పర్వంలో ప్రచారానికి చివరి కావడంతో మాజీ మంత్రి నారాయణ నెల్లూరులో శనివారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సమరానికి సై అంటూ నారాయణ, వీపిఆర్‌లు ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో నారాయణతో పాటు టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రూప్ కుమార్, యాదవ్, నారాయణ సతీమణి రమాదేవి, కుమార్తెలు డాక్టర్ సింధూర పొంగూరు, డాక్టర్ శరణిలు పాల్గొన్నారు. ర్యాలీ నగరంలోని వీఆర్సీ సెంటర్ నుంచి గాంధీ బొమ్మ, ట్రాంక్ రోడ్డు, మలుముడి బస్టాండ్, చిన్నబజారు, పెద్ద బజారు, మూల పేట సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. ముందుగా నారాయణకి టిడిపి శ్రేణులు, ప్రజలు బ్రహ్మారథం పట్టారు. ర్యాలీ పొడవునా ఆయనికి ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. జై టిడిపి జై నారాయణ అంటూ నినాదాలు హోరెత్తించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళాశక్తి, యువత తరలిరావడంతో, నెల్లూరు నగరం పసుపుమయంగా మారిపోయింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి వర్యులు, సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్ధి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఒక నాయకుడు ఓ నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తే, సంపూర్ణ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. 2014లో నేను ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలవకపోయినా, నేను పుట్టిన నెల్లూరును లక్ష్యంతో ఎన్ని అభివృద్ధి పనులు చేపట్టానని చెప్పారు. దాని ఫలితమే. నేటి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ గానీ, తాగునీటి పథకం గానీ, ఎండ్ టూ ఎండ్ రోడ్లు గానీ, ఇలా చెప్పుకుంటే అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను నెల్లూరు ప్రజల సంక్షేమం కోసం చేపట్టానని చెప్పారు. గతంలో పోటీ చేయకపోయినా ఎంతో చేశానని, కానీ ప్రస్తుతం నేను ప్రత్యక్షంగా పోటీ చేస్తున్నానని, ప్రస్తుతం నా మీద భాధ్యత ఇంకా పెరిగిందని చెప్పారు. నెల్లూరును సమగ్రాభివృద్ధి చేయడమే నా ధ్యేయమని నారాయణ మాటిచ్చారు. జరగనున్న ఎన్నికల్లో సిటీ ఎమ్మెల్యేగా నన్ను, నెల్లూరు ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. తద్వారా కేంద్రం నుంచి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్రం నుంచి నేను నిధులు తీసుకొచ్చి, నెల్లూరు అభివృద్ధి చేస్తామని నెల్లూరు ప్రజలకు మాటిస్తున్నట్లు పొంగూరు నారాయణ తెలియజేసారు. అనంతరం టిడిపి జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ జరగనున్న ఎన్నికల్లో కటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించారని కోరారు. టిడిపి గెలిస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని అజీజ్ భరోసా ఇచ్చారు. భవిష్యత్ మారాలంటే మంచి ప్రభుత్వం రావాలని, ఆ దిశగా టిడిపిని గెలిపించేందుకు ప్రజలంతా సహకరించాలని కోరారు. నారాయణ నెల్లూరును విశేషంగా అభివృద్ధి చేసుకోవచ్చని చెప్పారు. రాష్ట్రాభివృద్ధి సాధించాలంటే రాష్ట్రంలో కూటమి గెలవాల్సి ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలంతా ఎనిమిది నియోజకవర్గాల్లోని కూటమి అభ్యర్థులను గెలిపించి గవర్నమెంట్ పామ్ చేయాలని కోరారు.

## ఆర్టీసీ ఎండీకి తెలుగుదేశం అధినేత చంద్రబాబు లేఖ

**నెల్లూరు,మే11 (ప్రభాతవార్త-విద్య) :** ఈనెల 13న సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న తరుణంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఏపిఎస్ ఆర్టీసీ ఎండికి అదనపు బస్సుల నిర్వహణకోసం లేఖను రాశారు. 13న ఎన్నికలు జరుగనుండగా సమీప రాష్ట్రాలైన కర్నాటక,తమిళనాడు, తెలంగాణాలోని తెలుగువారు వారి ఓటుహక్కును వినియోగించుకునేందుకు భారీగా రాష్ట్రానికి రానున్నారని, వీరి రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక బస్సులను నడపాలని ఆయన కోరారు. సొంత ఊర్లకు వెళ్లేందుకు ప్రయాణీకులు వస్తున్న తరుణంలో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సును నడపటం ద్వారా ఎంతో సౌకర్య వంతంగా ఉంటుందని, అలాగే ఓటింగ్ శాతం పెరిగేందుకు కూడా ఇది ఉపకరిస్తుందన్నారు. రానున్న మూడు రోజులు జిల్లా కేంద్రాల్లోని ప్రధాన బస్టాండులనుండి అన్నీ ప్రాంతాలకు ప్రత్యేక బస్సులను నడపాలని ఆయన పేర్కొన్నారు.

# ఎన్నికల్లో కుట్రలు చేసేందుకు 1400 మందిని నారాయణ నెల్లూరులో దింపాడు

## నెల్లూరు వైయస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి



నెల్లూరు రూరల్,మే 11,ప్రభాతవార్త: రాజకీయంగా చైతన్యవంతమైన నెల్లూరు జిల్లాను,నెల్లూరు రాజకీయాల్ని నీఛమైన స్థాయికి దిగజార్చిన ఘనత టీడీపీ అభ్యర్థులు,నారాయణ,కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గిరిధర్ రెడ్డి,రూప్ కుమార్ లది.నెల్లూరు జిల్లా రాజకీయ చరిత్రలో వీరంతా దృష్టి శక్తులుగా మిగిలిపోతారని నెల్లూరు వైయస్సార్సీపి ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు.ఈ మేరకు నగరంలో రామ్మూర్తి నగర్ లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైయస్సార్సీపీ వెన్నుపోటు దారుడు,వీరికి నేతృత్వం వహిస్తున్న ప్రత్యర్థి కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రదర్శిస్తున్న కుటిల రాజకీయాలు ప్రజలు తిప్పికొడతారని అన్నారు.అన్ని వర్గాల ప్రజలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే సహకరిస్తున్నారని అన్నారు.కుట్ర రాజకీయాల్లో భాగంగా హైదరాబాద్,విజయవాడ,కడప నుంచి సుమారు 1400 మంది సంఘవిద్రోహ శక్తులు, దొంగతనం, హత్యలు,అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని తెచ్చి నారాయణ తన మెడికల్ కాలేజీ హాస్టల్ లో వారిని ఉంచారని అన్నారు.13న జరగబోయే ఎన్నికల్లో గందరగోళం సృష్టించి శాంతి భద్రతల సమస్యలు సృష్టించి లాభపడాలని నారాయణ,కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చూస్తున్నారని అన్నారు.సహజంగానే రౌడీ లక్షణాలు కల్గిన కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డికి రూప్ కుమార్ తోడై అత్యంత ధనవంతులైన నారాయణ,వేమిరెడ్డి సహకారంతో నెల్లూరును నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని అన్నారు.ఎన్నికల నియమావళి ప్రకారం బయట వ్యక్తులు ఎన్నికల జరిగే సమయంలో ఆ ప్రాంతాల్లో ఉండకూడదు.ఈ విషయం ఉన్నాతాధికారులందరికీ తెలిసిన,ఎందురు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని అన్నారు. ఇంటిలెజిన్స్ వర్గాలు వీరికి సమాచారం ఇవ్వలేదా అని ప్రశ్నించారు.ఈ 1400 మంది రేపు 13వ తేదీన నెల్లూరులో ఏమి చేయబోతున్నారని ప్రశ్నించారు.నెల్లూరు ప్రజల ప్రాణాలకు ముప్పుతేబోతున్నారా అని ప్రశ్నించారు.దీనికి పూర్తి బాధ్యత జిల్లా కలెక్టర్,ఎస్పీ,మున్సిపల్ కమిషనర్ వహించాలని అన్నారు.ఈ మేరకు ఎన్నికల ప్రచారం సమయం ముగిసిన వెంటనే సాయంత్రం 6 గంటలకు పూర్తి ఆధారాలతో పిర్యాదు చేయమన్నామని అన్నారు. పోలీస్ అధికారులు అప్రమత్తం కావాలని కోరారు. చర్యలు తీసుకోకుంటే ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేస్తామని అన్నారు.పవన్ కళ్యాణ్ కు

### వెన్నుపోటు పొడుస్తున్న చంద్రబాబు

తన సహచరులనే వెన్నుపోటు పొడిచే స్వభావం కల్గిన చంద్రబాబు ఈ ఎన్నికల్లో కూటమి భాగస్వామి జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను వెన్నుపోటు పొడుస్తున్నాడని,అది ఆయన గమనించాడా లేదు ఆయనే తెలుసుకోవాలని అన్నారు.పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న ప్రాంతంలో ఆయనకు వ్యతిరేకంగా కొంత మందికి ఉసగొల్పి ఆయనకు ఓడించాలన్న లక్ష్యంతో చంద్రబాబు కుట్ర రాజకీయాలు చేస్తున్నాడు.ఒక వ్యక్తి పేరుతో సేన అని పెట్టి ఆయనతో అన్ని సామాజిక వర్గాలకు ఉసిగొల్పుతున్నాడని అన్నారు.తెలుగుదేశం పార్టీకి పనిచేసిన వర్మ సహకారంతో ఇవన్నీ చేస్తున్నప్పటికీ కేవలం కంటితడుపు చర్యగా సేనకు చెందిన అతన్ని సస్పెండ్ చేశారని అన్నారు.ఒకరిపై ఒకరు చేస్తున్న కుట్రలు తెలిపేందుకు ఈ విషయం చెబుతున్నాని అన్నారు.నేర ప్రవృత్తి కల్గిన చంద్రబాబుకు అనేక హత్యలతో సంబంధం ఉన్న చంద్రబాబుకు పవన్ కళ్యాణ్ ని ఓడించడం పెద్ద పని కాదని అని అన్నారు.జనసేన కార్యకర్తలు అందరూ చంద్రబాబు, టీడీపీకి వ్యతిరేకంగా పనిచేయాలని అన్నారు.జగన్ ప్రభుత్వంలో రాజకీయాలకు అతీతంగా,పార్టీలకు అతీతంగా పేద,బడుగు,బలహీన వర్గాలకు,అగ్రవర్ణ పేదలకు అబ్ది చేరూర్చిన నాయకుడు ఒక్క జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు.సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు తన జీవిత చరమాంకంలోనైనా కుట్రలు,కుతంత్రాలు మాని ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలు చేయాలని కోరారు.కనీసం కూటమి భాగ్యస్వాములకు వెన్నుపోటు పొడిచే చర్యలు మానుకోవాలని హితవు పలికారు. కూటమి భాగస్వామికి గెలవలేనటువంటి సీట్లు పురందేశ్వరి ద్వారా అంటగట్టారని అన్నారు.ఆమె మనసంతా టీడీపీ వైపు ఉండగా కేవలం భౌతికంగా ఆమె బీజేపీలో ఉన్నారు.టీడీపీ ఓడిపోతుంద నుకున్న సీట్లను బీజేపీకి,జనసేనకి అంటగట్టి అంతటితో ఆగక వారు ఓడిపోవడానికి కుట్రల్లో భాగమని అన్నారు.చంద్రబాబు కుటిల రాజకీయాలు,కుట్ర రాజకీయాలు అలాగే నెల్లూరులో అల్లకల్లోలాలు సృష్టించేందుకు ఇతర ప్రాంతాల నుంచి నారాయణ దింపిన 1400 మందికి పంబందిన అంశాలను ప్రజలకు తెలియజేయడమే తన ఉద్దేశమని అన్నారు.చంద్రబాబు నాయుడికి తెలిసే నారాయణ నెల్లూరుకి 1400 మందికి దింపాడని అన్నారు.చంద్రబాబు నీ కూటమి భాగ్యస్వాములకు వెన్నుపోటు పొడవాలనుకుంటే పొడుచుకో,కానీ నెల్లూరులో కుట్ర,కుటిల రాజకీయాలు చేస్తే,ప్రశాంతతకు దెబ్బతీస్తే ఊరుకోమని విజయసాయిరెడ్డి హెచ్చరించారు.అధికారులు అప్రమత్తం కావాలని లేని పక్షంలో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని అన్నారు.అలాగే రాన్ను ప్రభుత్వంలో అటువంటి అధికారుపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ అన్ని వర్గాల నుండి వైయస్సార్సీపి మద్దతు అభిస్తుందని,తప్పకుండా ఈ ఎన్నికల్లో గెలుస్తున్నామని చెప్పారు.టిడిపి కుట్రలను నుండి నెల్లూరు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.జిల్లా పార్టీ అధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నారాయణ తెలంగాణ,రాయలసీమ ప్రాంతాల నుంచి 1400 మందిని దింపి వారికి తన మెడికల్ కాలేజీ హాస్టల్స్ లో షెల్టర్ ఇచ్చారు.వారంతా దొంగ ఓట్లు వేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు.అలాగే వారికి ఇబ్బంది కరమైన పరిస్థితులు తలెత్తినప్పుడు గొడవలు చేయాలని ప్రయత్నిస్తున్నారని చంద్రశేకర్ రెడ్డి తెలిపారు.నెల్లూరులో ఎలక్షన్ జరిగే సమయాల్లో ఆదివారం,సోమవారాల్లో బయట నుంచి వచ్చిన వ్యక్తులు ఉంటే ఊరుకోమని,తనిఖీ చేసి మరి ప్రతిఘటిస్తామని అన్నారు.అలాగే ఈ విషయంపై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేస్తామని అన్నారు.విజయసాయిరెడ్డి నెల్లూరుకి వచ్చినప్పటి నుంచి నెల్లూరు జిల్లాలో ఒక ఉత్సాహం వచ్చిందని అన్నారు.వైయస్సార్సీపీ అభ్యర్థులు గెలుపే లక్ష్యంగా ప్రచారంలో పాల్గొన్న ప్రతి ఒక్క కార్యకర్తకు జగనన్న అభిమానికీ హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు.

## అభివృద్ధి లో పది స్థానాల్లో ఒకటిగా ఆత్మకూరు : విక్రమ్‌రెడ్డి



ఆత్మకూరు,మే11,ప్రభాతవార్త : వైఎస్ఆర్‌సిపి అధ్యక్షుడు వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి భవిష్యత్తు తరాల గురించి ఆలోచనల చేసే నాయకుడు అని అవిజన్‌కలిగిన వ్యక్తి అని ఆయన ఆలోచనల మేరకు విద్య, వైద్యంపై వేలాదికోట్ల రూపాయలు పెటుబ్బడులు పెట్టారని దీని ఫలితాలు త్వరలో వెలుగులోకి వస్తాయని ఆత్మకూరు ఎమ్మెల్యే , వైఎస్ఆర్‌సిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి ఇంటి వద్ద శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం ఆకాంక్షల మేరకు ఆత్మకూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు అనేక ప్రణాళికలు సిద్ధం చేసుకొని ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తున్నట్లు అభివృద్ధిలో రాష్ట్రంలో మొదటి పది స్థానాల్లో ఒకటిగా ఆత్మకూరును తీర్చిదిద్దనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని పంచాయతీలు , మున్సిపల్ వార్డుల్లో సమస్యలను గుర్తించినట్లు ఆమేరకు పరిష్కరించి పనులు చేయిస్తున్నా మన్నారు. రాష్ట్ర కేంద్ర నివేదికల మేరకు జిడిపిలో 4వ స్థానంలో, వ్యవసాయంలో 2వ స్థానంలో, ఈస్‌ఆఫ్ డూయింగ్‌లో ,విద్యాభివృద్ధిలో మొదటి స్థానంలో ఉన్నట్లు , హెల్త్‌కేర్ లో 5వ స్థానంలో ఉన్నట్లు తెలిపారు. దీన్ని ప్రతిపక్షాలు గుర్తించలేకపోవడం దారుణమన్నారు. ఇప్పటి వరకు జరిగిన పనులకంటే మరిన్ని అభివృద్ధి పనులు తిరిగి త్వరలో ఏర్పడనున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కొనసాగుతాయన్నారు. మూడేళ్ళలో హైలెవల్ కెనాల్ పనులు పూర్తి, ఏడాది వ్యవదిలో ఎంఎస్‌ఎంఇ పార్క్‌లో 10పరిశ్రమల ఏర్పాటు, ఓ బడా పరిశ్రమ ఏరాప్టఉతో పాటు 2వేల మందికిపైగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. మండలాల్లో రైతుల వ్యవసాయ ఆదాయం పెంచేలా క్రాప్ ప్లానింగ్ రూపొందించినట్లు తెలిపారు. ఆత్మకూరు పట్టణానికి 25ఏళ్ళ అనంతరం కావాల్సిన పనులను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించామన్నారు. జనగ్రహ వారి సలహాలు, సహకారంతో టాప్ టౌన్ల జాబితాల్లో ఆత్మకూరును ఇచ్చేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు. జనగ్రహతో టయప్ అయినట్లు తెలిపారు. ఎడిఎఫ్ ద్వారా ప్రభుత్వ నిధులను అందిపుచ్చుకొని పనులు చేయిస్తామన్నారు.వ్యవసాయం, విద్య, వైద్యం, వెల్ఫేర్ , ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పై దృష్టి సారించి అభివృద్ధి పరచనున్నట్లు తెలిపారు. ప్రివెంటివ్ ఆఫ్ హెల్త్‌కేర్ కు అధిక ప్రాధాన్యం ఇస్తూ పిహెచ్‌సిల స్థాయిలో నాడు-నేడు పథకంలో లాగా ఎడిఎఫ్ ద్వారా పరికరాలు, సైకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి చేసిన కామెంట్లకు స్పందిస్తూ ఆయన ఇన్‌చార్జ్‌గా ఆత్మకూరుకు నాలుగేళ్ళ వ్యవధిలో టిడిపి పాలనలో ఏమీ చేశారని ప్రశ్నించారు. వాస్తవానికి హైలెవల్ కెనాల్ రూపకల్పనకు మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి , దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి ఆయనకు డిపిఆర్‌లు అందజేసి నిర్మాణాలకు పచ్చజెండా ఊపేలా చేసిన విషయం ఆనం మర్చిపోయారా అన్నారు. సుమారు ఏడాది క్రితం ఆయనకు టిడిపి ఇన్‌చార్జ్‌గా ప్రకటిస్తే తళుక్కుమని కనిపించి మాయమయ్యారని కేవలం రెండు నెలల క్రితం విధిలేక ఆత్మకూరు వైపు వచ్చారని వ్యాఖ్యానించారు. ఇంగితం లేకుండా జిల్లా కలెక్టర్ అన్న మర్యాద అన్నది లేకుండా వాడూ వీడూ అని సంబోధించడం చేజర్ల జడ్పీటిసి ని వ్యక్తిగతంగా నల్లని వాడని విమర్శించడం , అనంతసాగరం మండలంలో ఓ సర్పంచ్‌ను అంతు చూస్తానని బెదిరించడం కేవలం ఓడిపోతానన్న ఫ్రస్టేషన్లో ఆనం ఇలా ప్రవర్తిస్తున్నాడని ఎద్దేవా చేశారు. తమ కుటుంబానికి వ్యాపారాలు ఉన్నాయని, తమకు ఆవిధంగా ఆస్తులు సమకూరాయన్నారు. వ్యాపారాల గురించి అవగాహన లేక ఆయన తనను నేరస్తుడన్నారని బహిరంగ చర్చకు తాను సిద్ధమని తాను ఎలాంటి నేరాలకు పాల్పడలేదన్న విషయం రుజువు చేస్తానన్నారు. దమ్ముంటే చర్చకు రావాలన్నారు. ఐఎబి సమావేశంలో ఆత్మకూరుకు ఏ మాత్రం సాగు నీరు కావాలో ఆమేరకు మాట్లాడానని సిఎం ద్వారా మరికొంద అదనంగా సాగునీటిని ఇచ్చేలా చేశానని దీంతో రైతులు ఈ ఏడాది పంట పండించారన్నారు. వెంకటగిరి ఎమ్మెల్యేగా ఉన్న ఆత్మకూరు గురించి మాట్లాడానని చెప్పడం అబద్ధమన్నారు.సోమశిల జలాశయం ఆఫ్రాన్ దెబ్బతినడం దేవాలయంలో కొంతభాగం దెబ్బతిన్న విషయం తెలిసిందేనని వాటి పునఃనిర్మాణాల కోసం కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించడంతో పాటు ఆలయ నిర్మాణానికి తన సొంత నిధులు 50లక్షలు ఇచ్చిన విషయం ఆనంకు తెలియదేమోనన్నారు. మృతిచెందిన దివంగత సోదారుడు మంత్రి గౌతంరెడ్డి గురించి వ్యాఖ్యలు చేయడం 2019లో ప్రభుత్వం ఏర్పడిన ఏడాదికే కరోనా మహమ్మారి రావడం అభివృద్ధి పనులు చేయలేని పరిస్థితి నెలకొనడం ఇవన్నీ తెలిసి విమర్శించడం ఆయన కుత్సిత బుద్ధి బయటపడిందన్నారు. 250కోట్ల రూపాయల విలువగల తమ ఇంజనీరింగ్ కళాశాలు వ్యవసాయ యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ఉచితంగా అందజేసినట్లు వివరించారు. అదే క్రమంలో నవోదయ కళాశాల ఏర్పాటుకు 40ఎకరాల భూమిని తమ కుటుంబం ద్వారా ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఇలా ఆనం సొంతంగా ఒక్కపైసా అయినా పెట్టారా అని ప్రశ్నించారు. ఈవిషయాలపై చర్చకు తాను సిద్ధమని ఆయనకు పూర్తిస్థాయి అవగాహన లేకపోతే ఎక్స్‌ఫర్ట్‌లను వెంటతెచ్చుకొని బహిరంగ చర్చకు రావాలని సవాల్ విశారు.

## చంద్రబాబుపై నిప్పులు చెరిగిన విజయసాయిరెడ్డి



**కోవూరు, మే 11 ప్రభాతవార్త :**మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పచ్చిమోసగాడని పిల్లనిచ్చిన మామకే వెన్నుపోటు పొడిచిన ఘనడని ఇచ్చిన హామిలు నెరవేర్చకపోవడంలో మహా ఘనుడని చంద్రబాబుపై వైసిపి పార్లమెంట్ సభ్యులు విజయ సాయిరెడ్డి రోడ్డుషోలో నిప్పులు చెరిగారు కోవూరు నియోజకవర్గ పరిధిలోని కోవూరు పట్టణంలో శనివారం అసెంబ్లీ అభ్యర్థి ప్రసన్నకుమార్‌రెడ్డి, శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ చక్రవర్తి , తదితరులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .ఈ ఎన్నికలే చంద్రబాబుకు చివరి ఎన్నికలని తరువాత టిడిపే ఉండదని అన్నారు. ఇటీవల ఉమ్మడి కూటమి ప్రకటించిన మ్యానిపెస్టులో చంద్రబాబునాయుడు అలవి కాని హామిలు ఇచ్చి ప్రజలను మోసం చేసేందుకు మరోసారి సిద్దంగా ఉన్నారని అన్నారు. రానున్న ఎన్నికల్లో ఎంపీగా ఒక్కసారి అవకాశం ఇస్తే దేశంలోనే నెల్లూరు జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో ఉండేలా అభివృద్ధి చేస్తానని పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలో ప్రజలకు ఉపయోగపడే అంశాలు ఎన్నో ఉన్నాయన్నారు. చంద్రబాబు నాయుడు లాగా అమలు కాని హామీలను జగన్‌మోహన్‌రెడ్డి మ్యానిఫెస్టోలో పొందుపరచలదన్నారు. తాను ఇక్కడే పుట్టానని, ఇక్కడే చదివానని నెల్లూరు జిల్లాను ముఖ్యమంత్రి చొరవతో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపజేసేలా ప్రత్యేక చొరవ తీసుకుంటానన్నారు. వేమిరెడ్డి దంపతుల్లాగా తామేమీ పార్టీ మారలేదని, వైఎస్సార్ కుటుంబాన్నే అంటి పెట్టుకుని ఉన్నామన్నారు. కేవలం నెల్లూరులో ఒక ముస్లిం అభ్యర్థికి ముఖ్యమంత్రి అసెంబ్లీ అభ్యర్థిగా సీటు ఇస్తే దానికి సాకుగా చూపించుకుని పార్టీ ఫిరాయించారన్నారు.రాష్ట్రంలో నమ్మక ద్రోహానికి చిరునామా వేమిరెడ్డి దంపతులేనని ఈ సందర్భంగా ఆయన పేర్కున్నారు.రానున్న ఎన్నికలలో వారు విరువురిని కోవూరు ప్రజానికం ఓడించి ఇంటికి పంపించాలని అన్నారు. డబ్బుతో కోవూరు ప్రజలను కొనాలని వేమిరెడ్డి దంపతులు ఆశ పడుతున్నారని, అయితే ప్రసన్నకుమార్‌రెడ్డి ముందు అవి సాగవన్నారు. 6 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఒక పర్యాయం మంత్రిగా చేసిన అనుభవం ప్రసన్నకుమార్‌రెడ్డికి ఉందన్నారు. వలంటీర్ల ద్వారా ఇంటింటి పింఛన్లు పంపిణీ చేస్తుంటే వాటిని వారు ఇవ్వకుండా కోర్టులో కేసు వేసింది చంద్రబాబు వర్గీయుడు కాదా అని పేర్కొన్నారు. దీంతో పాటు రైతుభరోసా, మహిళలకు చేయూత, విద్యార్థులకు విద్యాదీవెన వంటివి వారి వారి ఖాతాలో పడకుండా చంద్రబాబు అడ్డుకట్ట వేయడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ప్రజలు ఒక్కసారి గుండెల మీద చెయ్యి వేసుకుని ఆలోచించి ఓటు వేయాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం పేరుతో లక్షా 12 వందల ఇళ్ల తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్న మంచి వ్యక్తి ప్రసన్నకుమార్‌రెడ్డినే అని కొనియాడారు కోవూరును ఇప్పటికే అభివృద్ధి పథకంలో పయనింప చేస్తున్న ప్రసన్నకుమార్‌రెడ్డి ఈ ఎన్నికలలో గెలిస్తే మంత్రి కావడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన దీమా వ్యక్తం చేశారు.. కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా సచివాలయ, వలంటీర్ వ్యవస్థకు శ్రీకారం చుట్టి ప్రజల ముంగిటికే ప్రభుత్వ పథకాలు అందజేసిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. చంద్రబాబు పక్కన ధనవంతులు ఉన్నారని, జగన్ పక్కన కేవలం ప్రజలే ఉన్నారని, జగన్‌మోహన్‌రెడ్డిని ఓడించేందుకు మూడు పార్టీలు ఏకమయ్యాయని, ఎవరెన్ని చెప్పినా , మాయమాటలు చెప్పినా రానున్నది వైసీపీ ప్రభుత్వమే అని, మరలా ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పీఠం ఎక్కడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కరోనా సమయంలో ప్రస్తుతం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ప్రతిపక్షాలు ఎక్కడికి వెళ్లాయని ప్రశ్నించారు. ఈ ఐదేళ్లలో తాము అభివృద్ధి చేసి ఉంటే , మీకు మంచి జరిగి ఉంటే తమకు ఓటు వేయాలని ధైర్యంగా చెప్పిన ఏకైక నాయకుడు, నిజమైన ప్రజానేత జగన్‌మోహన్‌రెడ్డినే అన్నారు. ఎన్నికల్లో కనపడ్డ వేమిరెడ్డి దంపతులు ఎన్నికలు అయిన తర్వాత ప్రజలకు కనబడరన్నారు. నిత్యం ప్రజాసేవలో ఉంటున్న తమ కుటుంబాన్ని 9 సార్లు ప్రజలు గెలిపించారని, ఈ సారి కూడా మరో ఐదేళ్లు మీకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో తాము ఇంటింటికి వెళ్లినప్పుడు ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ ఫలాలు చూసి తమకే ఆశ్చర్యమైందన్నారు. ఇటువంటి ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలన్నారు. కోవూరు ప్రజలు చైతన్య వంతులని, డబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తులు కాదన్నారు. వేమిరెడ్డి దంపతులు ఓటుకు 5 వేలు ఇస్తాంని, అది తీసుకుని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజల హర్షధ్వానాల నడుమ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసన్నకుమార్‌రెడ్డి సతామణి గీతమ్మ, కోడలు పూజారెడ్డి, విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి, రాష్ట్రవ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, పార్టీ నాయకులు విజయారెడ్డి, అనూప్‌రెడ్డి, చిరంజీవి, అంజన్‌రావు, కె. ప్రసాద్, శివకుమార్‌రెడ్డి, జిల్లా వైసీపీ యువత కార్యదర్శి సాయియశ్వంత్‌రెడ్డి, జగదీష్, పచ్చిపాల రాజేష్‌రెడ్డి, డాక్టర్ మన్మోహన్‌రెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



**నెల్లూరు టౌన్, మే 11, ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఒట్టూరు సంపత్ యాదవ్ కోరారు. శనివారం నెల్లూరు నగరంలోని రాధా గెస్ట్ ఇన్ హోటల్లో ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఏ మాత్రం న్యాయం చేయకపోగా గతంలో బీసీలకున్న సంక్షేమ పథకాలన్ని రద్దు చేశారని ఆయన ఆరోపించారు. ఈ నెల 13వ తేదీ జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. సబ్ ప్లాన్ నిధులు అన్నింటిని దారి మళ్లించి అభివృద్ధికి అడ్డుకట్ట వేశారని ఎద్దేవ చేశారు. కులాల పేరుతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి సఖ్యతగా ఉన్న వారి మధ్య విభేధాలు సృష్టించారని ఆయన దుయ్యబట్టారు. బీసీలు, మైనార్టీలు, ఎస్సీలు, ఎస్టీల విషయంలో వైసీపీ ప్రభుత్వం వ్యవహరించిన తీరు బాధాకరం అని పేర్కొన్నారు. కూలి చేసుకుని బతికే పేద ప్రజల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను మూత వేశారని ఇది ఎంత వరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు, నాలుగు సార్లు ఆర్టీసీ బస్సు ఛార్జీలను, నిత్యవసర వస్తువుల ధరలను పెంచి పేదలపై మోయలేని భారం మోపారని ఆరోపించారు. ప్రస్తుతం జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ఎంతో కీలకమని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుని అందరికి మంచి చేసే నాయకత్వాన్ని ఎన్నుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

## కావ్య కృష్ణారెడ్డి, వేమిరెడ్డిలను గెలిపించాలని బిజెపి ప్రచారం



**కావలి, మే 11 ప్రభాతవార్త :** ఎన్డీఏ కూటమి కావలి టిడిపి అభ్యర్ది కావ్య కృష్ణారెడ్డి, ఎంపి అభ్యర్ది వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శనివారం కావలి కొత్తబజారులో బిజెపి నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టిడిపి మేనిఫెస్టో కరపత్రాల్ని ఇంటింటికి అందజేసి ఎన్డీఏ కూటమి అభ్యర్దుల్ని గెలిపించాలంటూ అవగాహన కల్పించారు. బిజెపి రాష్ట్ర సంయుక్త కోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ మాట్లాడారు. ఈ రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనకు స్వస్తి చెప్పాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. కావలి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అవినీతి, అరాచకాలు, దాడులు మితిమీరిపోయాయని దుయ్యబట్టారు. కావ్య కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించాలన్నారు. ఎన్డీఏ కూటమి భాగస్వామ్యంతో ఎన్నికలలో నిలబడ్డ ఈ నేతల్ని గెలిపిస్తే కావలి నియోజకవర్గం ఎంతో అభివృద్ది చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.వి.రంగారెడ్డి, రమణారెడ్డి, కిసాన్ మోర్చ అధ్యక్షుడు తిరుపతిస్వామి, అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, పట్టణ ఉపాధ్యక్షుడు కోడూరు మురళి, పట్టణ కార్యదర్శి ప్రసాద్‌రెడ్డి, కందుకూరి బాబు, పి.సంగమేశ్వరరావు, నట్టా మల్లికార్జునరావు, చక్కా వెంకట మురళీకృష్ణ, చీదెళ్ల సాయి, సుధాకర్, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## దామరమడుగులో టిడిపి మోటార్‌బైకు ర్యాలీ



**బుచ్చి మే 11 ప్రభాతవార్త :** వేమిరెడ్డి దంపతుల్ని గెలిపించమంటు మండలంలోని దామరమడుగు గ్రామంలో తెలుగుదేశం నాయకులు చేజర్ల మహేష్ ఆద్వర్యంలో పెద్దఎత్తున మోటార్‌బైకు ర్యాలి నిర్వహించారు.ఈ సందర్బంగా మహేష్ మాట్లాడుతు ఈనెల 13 వ తేది జరిగితే ఎన్నికలలో ప్రజలువేమిరెడ్డి దంపతుల్ని ఆశీర్వదించాలని వారు కోరారు. ఎంపి అభ్యర్ది వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్ది వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. వేమిరెడ్డి దంపతులు గెలిస్తే జిల్లా, నియోజకవర్గం అభివృద్ది చెందుతుందని ఆయన తెలిపారు.ఈ సందర్బంగా గ్రామంలో తెలుగుదేశం యువకులు పెద్దఎత్తున మోటార్‌బైకు ర్యాలిని నిర్వహించారు.

## ఐసిడిఎస్ కార్యలయానికి వాటర్ కూలర్ బహుకరించిన సుమతమ్మ



**రాపూరు,మే10ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయానికి వేపినాపి సెక్టార్ పరిధిలోని గండూరుపల్లి అంగన్‌వాడీ కేంద్రం అంగన్‌వాడీ కార్యకర్త సుమతమ్మ వాటర్ కూలర్‌ను బహుకరించారు. వేసవిలో కార్యాలయానికి వివిద పనులు, సమావేశాలకు వచ్చే అంగన్‌వాడీ కార్యకర్తలకు,సహాయకులకు,కార్యాలయ సిబ్బందికి చల్లగా నీరు తాగేందుకు ఆమెఈ వాటర్ కూలర్‌ను బహుకరించింది. ఈ సందర్బంగా వాటర్ కూలర్‌ను ఐసిడిఎస్ సిడిపిఓ సునంద ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లుసౌజన్య,రాజ్యలక్ష్మీ,ధనమ్మ,ఎస్‌కె ఫాతిమ,దాత సుమతమ్మ,కార్యలయం సినియర్ సహాయకులు కెసి కృష్ణయ్య,తదితరులు వున్నారు.

## ఆకట్టుకున్న భారీ ర్యాలీ



**కోవూరు, మే 11 ప్రభాతవార్త :** కోవూరు ప్రధాన రహదారిలో శనివారం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు చేపట్టిన భారీ ర్యాలీ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది. స్థానిక రుక్మిణీ కళ్యాణ మండపం ప్రాంతం నుంచి కోవూరులోని ఆర్అండ్‌బీ బంగ్లా వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు జెండాలు చేబూని ఆకర్షణగా నిలిచారు. ముఖ్యంగా జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని పట్టుకుని నృత్యాలు చేయడమే కాకుండా స్థానిక బజార్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ఈ ర్యాలీ 1 గంట వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో వేమిరెడ్డి దంపతులతో పాటు టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, జనసేన నేతలు సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, రవికుమార్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ విజయ, బీజేపీ నేతలు రాఘవేంద్ర, సుబ్బారావు, గాదిరాజు చక్రవర్తి , తదితరులు ఉన్నారు.

## చేవూరు సోదరుడు మృతి



**నెల్లూరు రూరల్, మే 11, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి అన్న ప్రదీప్ కుమార్ రెడ్డి స్వర్గస్తులయ్యారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి జిల్లా కాంగ్రెస్ పార్లవమెంట్ అభ్యర్ధి కొప్పుల రాజు నివాళులు అర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ,ఏఐసిసి సెక్రటరీ క్రిస్టఫర్ తిలక్, తమిళనాడు ఇంచార్జి సిరివెళ్ల ప్రసాద్, ఆత్మకూరు ఎమ్మెల్యే అభ్యర్ధి శ్రీధర్ రెడ్డి, తిరుపయ్య నివాళులు అర్పించారు.

## పోలింగ్ సరంజామా పంపిణీకి ఏర్పాట్లు పూర్తి



**కోవూరు, మే 11 ప్రభాతవార్త :** కోవూరు సమీపంలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాల క్రీడా మైదానంలో కోవూరు నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. వీటికి సంబంధించిన ఏరాట్లను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఆదివారం ఉదయం 6 గంటల కల్లా ఈవీఎంల ర్యాండమైజేషన్ కార్యక్రమం పూర్తవుతుందని, ఉదయం 11 గంటల కల్లా పోలింగ్ అధికారులకు, సిబ్బందికి పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేసేలా అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. శుక్రవారం 6 గంటలకల్లా మైక్‌ల ప్రచార హోరు ఆగిపోయిందని ఎన్నికల రోజు పోటీ చేసే ప్రతి అభ్యర్థికి మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. ఒక్కొక్క వాహనంలో డ్రైవర్‌తో పాటు నలుగురికి మాత్రమే అవకాశం ఉంటుందని, అంతకుమించి ఎవరైనా ఎక్కువగా ప్రయాణిస్తే అటువంటి వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఎన్నికల దృష్ట్యా అన్ని ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఎక్కడా కూడా ప్రజలు గుమికూడి ఉండరాదన్నారు.

వేరే ప్రాంతం నుంచి ఎవరైనా పోలింగ్ జరుగుతున్న ప్రాంతాలకు వస్తే అటువంటి వారి సమాచారాన్ని పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో బీఎల్‌వోల ద్వారా ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పోలింగ్ బూత్ పరిధి నుంచి 200 మీటర్ల వరకు ఎటువంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించకుండా ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. 200 మీటర్ల అవతల ఒక షామియానా, కుర్చీలు వేసుకుని ఇద్దరు మాత్రమే ఉండేలా పోటీ చేసే రాజకీయ నాయకులు సహకరించాలన్నారు. ప్రస్తుతం తొలిసారిగా పోలింగ్ విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి ప్రత్యేకమైన కిట్లు కూడా పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## ఆకట్టుకున్న భారీ ర్యాలీ



**కోవూరు, మే 11 ప్రభాతవార్త :** కోవూరు ఆర్అండ్‌బీ అతిథి గృహం ప్రాంతం నుంచి కోవూరు బజారు సెంటర్, మసీదు వీధి, తదితర ప్రాంతాల మీదుగా శనివారం చేపట్టిన వైసీపీ ర్యాలీ ప్రతి ఒక్కరినీ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ ర్యాలీలో వేలాదిగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, డప్పుల మోతతో ఈ ర్యాలీ కోవూరు పురవీధుల్లో సందడి చేసింది. వైసీపీ పార్టీకి అనుగుణంగా నాయకులు చేపట్టిన పలు నృత్యాలు ప్రతి ఒక్కరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ ర్యాలీలో ప్రసన్నకుమార్‌రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు విజయసాయిరెడ్డి కుటుంబ సభ్యులు, శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, వడ్డ సంఘం నాయకులు ఎం. నిర్మల, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## జగనన్న ప్రభుత్వంలోనే సుపరిపాలన



**వింజమూరు,మే11,ప్రభాతవార్త :** రాష్ట్రంలో గడిచిన ఐదేళ్ళలోనే జగనన్న ప్రభుత్వంలో ప్రజా ఆమోదమైన పరిపాలన ప్రతి ఒక్కరికి చేరువైందనీ వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామ వైకాపా నాయకులు అన్నపురెడ్డి వెంకటసుబ్బారెడ్డి ,సర్పంచ్ అన్నపురెడ్డి ప్రమీల పేర్కోన్నారు.శనివారం నల్లగొండ్ల గ్రామంలో ప్రతి గడపకు వెళ్ళి వైకాపా ప్రభుత్వం ఐదేళ్ళలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు,జరిగిన అభివృద్ధిని వివరించారు.మరలా రాష్ట్రం ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలంటే జగనన్నే రావాలన్నారు.సోమవారం జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పాల్గొని వారి అమూల్యమైన ఓటు ను వైస్సాఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్ధి విజయసాయి రెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్ధి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గుర్తులైన ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలనీ కొరారు.ఈ కార్యక్రమములో వైకాపా మహిళ నాయకురాలు అన్నపురెడ్డి సామ్రాజ్యం,సుబ్బరత్నమ్మ,జయమ్మ,లింగాలదిన్నే వెంకటమ్మ,లెక్కల ప్రభావతి,ఉంటా శారదా,బొమ్ము రాములమ్మ,బొమ్ము కాంతమ్మ,లెక్కల రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం చేస్తున్న రిటర్నింగ్ అధికారి శీనానాయక్



**కావలి, మే 11 ప్రభాతవార్త :** ఈ నెల 13వ తేది జరగనున్న ఎన్నికలకు సంబంధించి కావలి పట్టణంలోని వెక్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఎన్నికల ఏర్పాట్లను ప్రారంభించారు. కావలి నియోజకవర్గంలోని 39 రూట్లకు సంబంధించి 39 కౌంటర్లను ఈ కళాశాలలో ఏర్పాటు చేశారు. పోలింగ్ మెటీరియల్‌ను తీసుకెళ్లి తిరిగి ఈ కళాశాలలోనే బ్యాలెట్ బాక్సులు తీసుకొచ్చి రాత్రికి రాత్రి నెల్లూరు ఎన్నికల కౌంటింగ్ సెంటర్‌కు తరలించడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి శీనానాయక్ తెలిపారు. పోలింగ్ ప్రక్రియలో పాల్గొంటున్న సిబ్బందికి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపడుతున్నామన్నారు.

## మాలకొండ ఆదాయం రూ12.29లక్షలు



**వలేటివారిపాలెం మే 11, ప్రభాతవార్త :** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.పొంగళ్లు పెట్టారు.తలనీలాలు తీయించుకొన్నారు.మొక్కుబడులు చెల్లించారు.తదుపరి ఉచిత అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.తద్వారా స్వామివారికి రూ.12,29,635ల మేర ఆదాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు.భక్తుల సందర్శనతో స్వామివారికి అష్టోత్తరపూజల వలన రూ.7,050లు,కుంకుమార్చన పూజల ద్వారా రూ.24,840లు,వివాహాల నిర్వహణ వలన రూ.1,000లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.72,025లు,వాహనపూజల వలన రూ.5,400లు, ప్రత్యేకదర్శనం రూ.3,77,700లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.420లు,రూముల అద్దెలు రూ.32,120లు,కవర్లు అమ్మకం వలన రూ.7,200లు,భక్తుల అన్నదానం ద్వారా రూ.4,32,865లు, లడ్డుప్రసాదం అమ్మకాల వలన 2,08,965రూ.విరాళాలు ద్వారా 60,050లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించినట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ కె.బి శ్రీనివాసరావు తెలిపారు.

## కావ్య కృష్ణారెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**కావలి రూరల్, మే 11 ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికలలో కావలి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని, నెల్లూరు పార్లమెంట్ ఎన్డీఏ కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గూడల వెంకటాచలం ముదిరాజ్ కోరారు. కావలి రూరల్ మండలంలోని మద్దూరుపాడు, రుద్రకోటలో ఇంటింటికి తిరిగి టిడిపి సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికలలో కావ్య కృష్ణారెడ్డికి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలకు ముదిరాజ్ సంఘం మద్దతు తెలపడం జరిగిందన్నారు. వారి అఖండ విజయం కోసం ముదిరాజ్ సంఘం కృషి చేస్తామని అంగీకరించి వాగ్దానం కూడా చేయడం జరిగిందన్నారు. జరగనున్న ఎన్నికలలో టిడిపి అభ్యర్థుల గెలుపు తథ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిన్నెర సుధాకర్ ముదిరాజ్, తిరుపతిరావు ముదిరాజ్, శశి, నారాయణ, శ్రీనివాసులు, మహేష్, ప్రసాద్, ప్రతాప్, బ్రహ్మంగారి మఠం భక్తులు, ముదిరాజ్ సంఘ సభ్యుల సమక్షంలో కావ్య కృష్ణారెడ్డికి మద్దతు తెలిపారు.

## మద్యం ఏరులై పారుతోంది! యానాదుల కాలనీలకు రక్షణ కల్పించాలి



**కావలి, మే 11 ప్రభాతవార్త :** మద్యం ఏరులై పారుతోందని యానాదుల కాలనీలకు రక్షణ కల్పించాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. శనివారం కావలి ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. రెండు రోజులలో ఎన్నికలు జరుగుతుండగా గ్రామంలో అన్ని పార్టీల నాయకులు దళిత, గిరిజన కాలనీలలో ఇప్పాలలో క్వార్టర్ సైజ్ ప్లాస్టిక్ బాటిల్లలో మద్యం ఏరులై పారుతోందని తెలిపారు. గతంలో కూడా ఇటువంటి మద్యం సేవించి కావలి డివిజన్‌లో ఆరు మంది దాకా మృత్యువాతపడ్డారన్నారు. కాలనీలో రాజకీయ నాయకుల రాత్రుల్లు విచ్చలవిడిగా మద్యం పంపిణీ చేస్తున్నారన్నారు. ఎక్సైజ్ శాఖ కళ్లుమూసుకుని వుందన్నారు. విధి నిర్వహణలో ఈ శాఖ ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. ఎక్సైజ్ శాఖ నిద్రావస్థలో వుందని దుయ్యబట్టారు. మద్యం సేవించి ఎవరైనా చనిపోతే ఎక్సైజ్ శాఖపై కఠిన చర్యలు గైకొనాలని డిమాండ్ చేశారు. ఎన్నికల అధికారి మద్యం పారుదలను కట్టడి చేయాలని కోరారు. అలాగే కావలి డివిజన్‌లో వల్లూరుయానాదుల కాలనీలలో కొందరు ఎన్నికల ముందు రోజు బందుల దొడ్డిలో తోలినట్లు వారిని ఉదయాన్నే ఓటు వేయించుకొని వదిలేస్తారన్నారు. ఇలాంటి పరిస్థితి అల్లూరు మండలంలో బాగా వుందన్నారు. దగదర్తి మండలంలో కూడా ఇదే పరిస్థితి సాగుతుందన్నారు. కావలి నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికలలో యానాదుల కాలనీలలో పోలీస్ అధికారులు భద్రత కల్పించి వారు స్వేచ్ఛగా నచ్చిన విధంగా ఓటు వేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ చట్ల యానాదుల్ని బందుల దొడ్లలో బంధించకుండా మద్యం ఇవ్వకుండా కట్టడి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, ముక్కు మోహన్‌రావు, జడ్డా వాసు, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ సత్యం వర్ధంతి సందర్భంగా భోజన ప్యాకెట్లు వితరణ



**కావలి రూరల్, మే 11 ప్రభాతవార్త :** పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ రామగిరి సత్యం తృతీయ వర్ధంతి సందర్భంగా కావలి పట్టణ శివారు ప్రాంతమైన శివరామసుబ్బయ్య కాలనీలో నివసిస్తున్న నిరుపేద గిరిజనులకు శనివారం హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా మాట్లాడారు. మంచికి మారుపేరుగా ఎంతోమందికి తనవంతు చేతనైన సహాయ సహకారాలు అందించారన్నారు. కరోనా కష్టకాలంలో హెడ్‌కానిస్టేబుల్ సత్యం చేసిన సేవలు మరిచిపోలేనివని తెలిపారు. ఆయన కొన్ని సంవత్సరాలుగా ఉదయగిరి బ్రిడ్జి సెంటర్‌లో ఎండాకాలం వస్తే చలివేంద్రం ఏర్పాటు చేసి ఎంతోమంది దాహార్తిని తీర్చేవారని తెలిపారు. ఎవరికైనా ఆపద వస్తే ఆపన్నహస్తం అందించేవారని తెలిపారు. విద్యార్థులతో సైతం స్నేహపూర్వకంగా వుండేవారని తెలిపారు. ప్రస్తుతం ఆయన స్ఫూర్తితో ఎంతోమంది ఉన్నత స్థానంలో వున్నారని తెలిపారు. ఆయన వర్ధంతి సందర్భంగా ఎటువంటి హంగులు, ఆర్భాటాలకు వెళ్లకుండా వారి కుటుంబ సభ్యుల సహకారంతో నిరుపేదల ఆకలితీర్చడం ఎంతో అభినందనీయమన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్ధించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యం కుమారుడు రామగిరి అభిషేక్, సయ్యద్ నౌషద్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం కోసం తోపులాట



**వింజమూరు,మే11,ప్రభాతవార్త :** వింజమూరు పట్టణంలో శనివారం మద్యం ప్రియులు మద్యం కోసం తోపులాట జరిగింది. ఎన్నికల నేపథ్యంలో రానున్న మూడురోజులు మద్యం షాపులు మూతవేయనుండడంతో మద్యం ప్రియులు షాపులు తెరవకముందే షాపుల ముందు గుంపులుగుంపులుగా చేరి షాపు తెరిచిన వెంటనే ఒక్కసారిగా షాపులోకి దూసుకెళ్ళడంతో అటుగా వెళుతున్న ఎస్ఐ కోటిరెడ్డి మద్యం ప్రియులను చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం తోపులాట జరగకుండా సిబ్బందిని మద్యం షాపుల వద్ద ఉంచారు. 1గంట వరకు మద్యం షాపుల ఎదుట మద్యం ప్రియులు యుద్ధాన్ని తలపించేలా చేశారు. వారిని అదుపుచేయడం పోలీసులకు తలనొప్పిగా మారింది.

## పోలింగ్ మెటీరియల్ పంపిణీపై సిబ్బందికి అవగాహన



**కావలి,మే 11 ప్రభాతవార్త :** కావలి పట్టణం వెక్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం పోలింగ్ మెటీరియల్ పంపిణీపై కావలి ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి కె.శీనానాయక్, తహశీల్దార్ నగేష్‌లు అవగాహన కల్పించారు. కావలి వెక్ కళాశాలలో ఏర్పాటు చేసిన 39 కౌంటర్లలో పోలింగ్ మెటీరియల్‌ను తీసుకెళ్లే విధానం, పోలింగ్ ప్రక్రియ అయిన తర్వాత ఈవియంలతో మళ్లీ ఈ సెంటర్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ నెల 13వ తేది ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకొని వెక్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో విధి నిర్వహణను సాగించాలన్నారు. చిత్తశుద్ధితో, అంకితభావంతో ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరు పాటుపడాలని అవగాహన కల్పించారు.

## అసమర్ధ కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి పాలనకు చరమగీతం పాడాలి



**కావలి రూరల్, మే 11 ప్రభాతవార్త :** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో అవినీతి ఎక్కువగా చేసిన వారు ఎవరైనా వున్నారంటే అది కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అని జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఆయనను చిత్తుచిత్తుగా ఓడించి అరాచక పాలనకు చరమగీతం పాడాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కేతిరెడ్డి శశిధర్‌రెడ్డి కోరారు. కావలి పట్టణంలోని నెల్లూరు ఎంపి అభ్యర్ధి వేమిరెడ్డి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గత ఎన్నికలలో వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పిలుపు మేరకు వైసిపికి నేను, నా తండ్రి సీనియర్ టిడిపి నాయకులు కేతిరెడ్డి రామకోటారెడ్డి మద్దతు తెలపడం జరిగిందన్నారు.ప్రస్తుతం వేమిరెడ్డి పిలుపుతో టిడిపిలోకి రావడం జరిగిందని తెలిపారు. కొన్ని రోజుల నుండి ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని వార్డులలో తిరిగినప్పుడు కొన్ని సమస్యలు తెలుసుకోవడం జరిగిందన్నారు. ఎక్కడ కూడా రోడ్లు కానీ డ్రైన్లు కానీ లేవని పట్టణం అంతా ఇదే పరిస్థితి అని చెప్పారు. గత ఎన్నికలలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మేనిఫెస్టో ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని చెప్పారని కానీ ఒక్కటి కాకపోతే ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. గత టిడిపి పాలనలో 60 కోట్లతో మంచినీటి పైప్‌లైన్ మంజూరు చేసి 80 శాతం పని పూర్తయిందన్నారు. ప్రస్తుత టిడిపి పాలనలో మిగిలిన 20 శాతం పూర్తి చేయలేని అసమర్ధ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి అని తెలిపారు. గత టిడిపి పాలనో పేదలకు టిడ్కో ఇళ్లు కట్టిస్తే వైసిపి ప్రభుత్వం రంగులు మార్చిందే కాని ఎటువంటి వసతులు కల్పించలేదన్నారు. కావలి చరిత్రలో మున్సిపల్ ఎన్నికలు నిర్వహించలేని అసమర్ధ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికలలో కావలి నియోజకవర్గ ఎన్డీఏ కూటమి టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డిని, నెల్లూరు ఎంపి అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. టిడిపి అభ్యర్ధులను గెలిపించుకుని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ఎమ్మెల్యే అరాచక పాలనకు స్వస్తి పలకాలి :** భరత్ అసమర్ధ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అరాచక పాలనకు స్వస్తి పలకాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో ఎన్నో దాడులు, ఆక్రమణలు, దందాలు చేశాడని ఆయనను ఈ ఎన్నికలలో చిత్తుచిత్తుగా ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా వున్నారని తెలిపారు. కావలి నియోజకవర్గ ప్రజల రక్తాన్ని పీల్చారని తెలిపారు. నియోజకవర్గంలో ఏ పనిలో కూడ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డికి భాగస్వామ్యం వుందని విమర్శించారు. నేను ఎక్కడైనా నా సొంతానికి ఒక్క రూపాయి తాకి వుంటే రాజకీయాల నుండి తప్పుకోవడానికి సిద్ధంగా వున్నానన్నారు. ప్రతి పనికి కమీషన్లు తీసుకుంటూ కావలి నియోజకవర్గాన్ని దోపిడీ చేశారన్నారు. మరలా ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని గెలిపిస్తే అంతే సంగతులన్నారు. కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డిని, నెల్లూరు జిల్లా అభివృద్ధి చెందాలంటే ఎంపి అభ్యర్ధి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు.

## అందుబాటులో కంట్రోల్ రూమ్స్



**నెల్లూరు, మే 11, ప్రభాతవార్త – వైద్యం :** పోలింగ్ కేంద్రాలలో ఏలాంటి విద్యుత్ సమస్యలు లేకుండా తక్షణమే పరిష్కరించేందుకు ఉమ్మడి నెల్లూరు జిల్లాలో కంట్రోల్ రూమ్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ వి. విజయన్ తెలిపారు. శనివారం నగరంలోని విద్యుత్ భవన్‌లో విజయన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన్‌లోని తన ఛాంబర్‌లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 24 గంటల పాటు కంట్రోల్ రూమ్స్ అందుబాటులో ఉంటాయని, ఒదుకు సంబంధించిన ఈ క్రింది ఫోన్ నెంబర్లులో సంప్రదించవచ్చునన్నారు. నెల్లూరు సిటీ 9440817470, నెల్లూరు రూరల్ : 8919987020, కావలి 7901056437, ఆత్మకూరు 9948817160, కోవూరు 9705200708, సర్వేపల్లి 8919987020, ఉదయగిరి 8341726756, 9494755635, గూడూరు : 7901036852, సూళ్లూరుపేట 8500633722, వెంకటగిరి 8330941751 విద్యుత్‌కు సంబంధించి ఏ సమస్య వచ్చిన కంట్రోల్ రూమ్స్ 24 గంటల పాటు అందుబాటులో ఉంటాయని ఫోన్ చేసి తెలుపవచ్చని తెలియజేసారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద మా సిబ్బందికి ఉంటారని నేటి నుండి 14వ తేది వరకు మా సిబ్బందికి డ్యూటీలు వేసి ఉన్నామని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఉన్న మా సిబ్బంది ఫోన్ నెంబరు, సంబంధిత ఏఈ నెంబరు ఇప్పటికే పోలింగ్ కేంద్రాల వద్ద తెలపడం జరిగిందని తెలియజేసారు. ఈవిఎం డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్‌కు, రిసెప్షన్ సెంటర్స్‌కు, స్ట్రాంగ్ రూమ్స్‌కు పూర్తి స్థాయిలో నిరంతర విద్యుత్ సరఫరాకు అన్ని చర్యలు తీసుకొని ఉన్నామని తెలిపారు. దాదాపు 1500 మంది సిబ్బంది అన్ని కేడర్ల వారు ఈ ఎన్నికల విధుల్లో ఉంటారని తెలిపారు. ప్రతి డివిజన్ కార్యాలయంలో అదనపు ట్రాన్స్ఫార్మర్స్ అందుబాటులో ఉంచుకోవాలని ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అన్ని నియోజకవర్గాల కౌంటింగ్ కేంద్రం అయినటువంటి ప్రియదర్శిని ఇంజనీరింగ్ కాలేజ్ నందు జిల్లా కలెక్టర్ హరినారాయణ విద్యుత్ అంతరాయం కలుగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. అధికారులు, సిబ్బంది వారి హెడ్ క్వార్టర్‌లో ఉండి ప్రతిక్షణం అలెర్ట్‌గా ఉండాలని ఎటువంటి చిన్న సమస్య రాకుండా చూసుకోవాలని తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ నేతల ముమ్మర ప్రచారం



**వింజమూరు,మే11,ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని అరుందతీయవాడలో ఎమ్మార్పీఎస్ నేతలు తెలుగుదేశంపార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షుడు , నియోజకవర్గ కోఆర్డినేటర్ పందిటి అంబేద్కర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎన్‌డిఏ కూటమి అభ్యర్థులు కాకర్ల సురేష్, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిల గెలుపుకోసం ప్రతి మాదిగ పల్లెలో ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థుల గెలుపే తమ లక్ష్యమన్నారు. మంద కృష్ణమాదిగ ఇచ్చిన పిలుపును అందుకొని మాదిగ సామాజిక వర్గం ఓటు హక్కు వినియోగించుకొని మాదిగల ఆత్మగౌరవాన్ని వెలుగెత్తి చాటాలన్నారు. ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గెలుపు మాదిగల భవిష్యత్తు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ జి.ఆనంద్‌మాదిగ, నాయకులు గంగపట్ల నాగరాజు, వెంగళరావ్, రవీంద్ర, సురేష్ , మురళి, మధు తదితరులు పాల్గొన్నారు.

## సంగం సర్కిల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్



**సంగం మే 11 ప్రభాతవార్త :** సంగం సర్కిల్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉందని సిఐ రవినాయక్ తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు గుంపులు,గుంపులుగా తిరగకూడదని అన్నారు. పోలింగ్ కేంద్రాల్లోకి సెల్‌పోన్లు అనుమతి లేదని,ఓటర్ల ఎవ్వరు పోన్‌లు తీసుకొని రాకూడదని చెప్పారు. ప్రజలు పోలీస్‌శాఖ వారు నిబంధనలు తెలుసుకొని సహకరించాలని ఆయన కోరారు.

## వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య



**పొదలకూరు, మే 11, ప్రభాతవార్త :** పొదలకూరు మండలంలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆ గ్రామంలో చిన్న పిల్లల వ్యాధిని రోధక టీకాల కార్యక్రమాన్ని తనిఖీ చేసి, టీకాలు వేయించుకు న్న పిల్లల తల్లులతో టీకాలు వేసే కార్యక్రమం సక్రమంగా జరుగుందా లేదా అని విచారించారు. స్థానిక ఎఎన్ఎంను పిల్లలకు సకాలంలో వ్యాధి నిరోదక టీకాలు వేయ్యాలని, ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని తెలియజేసారు. తర్వాత పొదలకూరు పట్టణంలో ఏసి కాలనీలో జరుగుతున్న చిన్న పిల్లల వ్యాధినిరోధక టీకాల కార్యక్రమాన్ని కూడా తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారులు డాక్టర్ కిరణ్, రిషిత, డాక్టర్ శ్రీకావ్య, ఆరోగ్య సహాయకులు కామాక్షమ్మ పాల్గొన్నారు.

## గోడ పత్రిక ఆవిష్కరణ



**నెల్లూరు, మే 11, ప్రభాతవార్త – వైద్యం :** దళితులారా మేల్కోండి అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య గోడపత్రికను శనివారం టిడిపి ప్రధాన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వైకాపా పరిపాలనలో దళితులను అడుగడుగున ఇబ్బంది పెట్టారని ఈ రాక్షస పాలనకు ఇకనైనా ముగింపు పలకాలన్నారు. దళితులను నమ్మించి మోసం చేసి జగన్ అధికారంకు వచ్చిన తర్వాత దళితును అనేక విధాలుగా ఇబ్బందులు గురి చేశారన్నారు. రూ. 4038 వేల కోట్ల దళితుల సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించారని విమర్శించారు. 27 దళిత పథకాలు రద్దు చేస్తే దళితుల సంక్షేమాన్ని తుంగలో తొక్కారన్నారు.

## ఎమ్మేల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి గెలుపుకు మాలమహానాడు మద్దతు



**బుచ్చి మే 11 ప్రభాతవార్త :** ఈ ఎన్నికలలో కోవూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్ధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తున్నట్లు మాల మహానాడు జిల్లాయువత అద్యక్షులు బల్లి శరత్‌కుమార్, ఉపాధ్యాక్షులు లాలం పెంచలయ్య, అధికారప్రతినిధి వెలిచర్ల సాయి, కోవూరు మండల నాయకులు స్వర్ణా రాజేష్, తెలిపారు.బుచ్చిరెడ్డిపాళెం అంబేద్కర్ భవనంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతు ప్రతి కాలనీలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్ధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలని ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసిన పార్టీ వైసిపి అని వారు తెలిపారు. పేద ,బడుగు బలహీన వర్గాల ప్రజలకు మంచి జరగాలంటే వైసిపి ప్రభుత్వం మరోసారి రావాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో గోపి,తులసి, వినోద్, సుమంత్,భాను ప్రకాష్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గోన్నారు.


## ప్రశాంతంగా ముగిసిన ప్రచారం

**బిట్రగుంట, మే 11 ప్రభాతవార్త :** బోగోలు మండలంలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా దాదాపు ఒకటిన్నర నెలలుగా వివిధ రాజకీయ పార్టీలు చేపట్టిన ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం ప్రశాంతంగా ముగిసింది. ప్రచారం ముగియడంతో ప్రచార వాహనాలు,మైకులతో సహా మూగబోయినాయి. కాగా ఎన్నికల ప్రచారం ముగిసిన సందర్భంగా తీర ప్రాంతాలలో వర్గ విభేదాల కారణంగా ఘర్షణలు తలెత్తే అవకాశం వుందని పోలీసులు గట్టి పహారాను ఏర్పాటు చేశారు. ఇటీవల పాతపాలెంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణతో ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్న విషయం విధితమే. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా గ్రామ కాపులంతా సమన్వయంతో సహకరించి పోలింగ్ జరిగేలా చూడాలని అధికారులు పేర్కొంటున్నారు. పుకార్లు నమ్మవద్దని ఓటరు నిర్భయంగా తన ఓటు హక్కును వినియోగించేందుకు భద్రత కల్పిస్తామని వారు భరోసా కల్పిస్తున్నారు.

## కట్టలు తెంచుకున్న నోట్లకట్టలు

**కలిగిరి, మే11, ప్రభాతవార్త :** ఎన్నికలు సమీపిస్తుండడంతో అబ్యర్దులు ప్రచారాలు సర్దుమణిగాయి. ఎన్నికలకు మూడు,నాలుగురోజుల ముందునుండే నోట్లు పంపిణీకార్యక్రమం చేపట్టినట్లు తెలుస్తుంది. ప్రతి ఓటరుకూ రు.1500లనుండి రు.2000వరకూ అందజేసేకార్యక్రమం సజావుగా జరుగుతున్నట్లు సమాచారం. ఒక్కోమండలానికి కొన్ని కోట్లరూపాయల పంపిణీ జరుగుతున్నా ఎక్కడా పోలీసులుగానీ, అదికారులు కానీ కన్నెత్తైనా చూసిన పాపాన పోవడంలేదని ప్రజలు ఆచ్చర్యంగా మాట్లాడుకుంటున్నారు.గతంలో నాయకులు డబ్బులు పంపిణీ చేసినా ఎక్కడో చాటుమాటుగా చేసేవారు.ఏఅర్ధరాత్రుల్లోనే ఎవరికీ తెలియకుండానో పంపిణీ చేసేవారు.ఇప్పుడు అలాంటి పరిస్తిఇ లేదు, అడిగేవారేలేరు. దీనితో పట్టపగలో డబ్బుపంపిణీలు జరుగుతున్నాయి.నిఘానేత్రాలు కళ్లమూసుకుంటున్నాయి.ఇప్పుడు జరిగే సార్వత్రిక ఎన్నికలు డబ్బుపైనే నడుస్తున్నాయి. ఒక్కో ఇంటిలో రెండుపార్టీలు డబ్బులు అందజేస్తున్నారు.కొన్నిఓట్లు అనుకూలంగా వేసుకున్నా కొన్నిలో కొన్నైయినా తమ పార్టీకి వేయకుండా పోతారా అనే ఆశతో చాలాచోట్ల ఇరుపార్టీలూ డబ్బులు అందజేస్తున్నారు. కొద్దిమందికి మాత్రం ఒకపార్టీనుండే డబ్బులు అందడంతో అవతలి వారివైపు చూస్తున్నారు.ఈ ఎన్నికల్లో చాలామందిద్వితీయ శ్రేణి నాయకులు మాత్రం తమ చేతికి పొద్దులు ముట్టచెప్పడంలేదనే అలకలతో ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నారు. నిజాయితీగా ఓటువేయండి. ఓటును నోటుతో అమ్మకోవద్దు అనే ప్రకటనలు మసకబారి పోతున్నాయని కరీదైన ఈ ఎన్నికల్లో కోట్లాదిరూపాయలు బాహాటంగా అందజేస్తున్నా, డబ్బుపంపిణీ కట్టడి చేయాల్సిన అదికారులుచూస్తూ ఊరుకుంటున్నారని మేదావులు విమర్శల వర్షం గుప్పిస్తున్నారు.

## అమ్మలకు వందనం



**వింజమూరు,మే11,ప్రభాతవార్త :** తన పొత్తిళ్ళలో బొమ్మను చేసి పొత్తికడుపునుండి పొడుచుకుంటూ వచ్చే ఆ బొమ్మను నవమాసాలు తన గర్భగుడిలో మోసి నరకాన్ని చవిచూస్తూ పురిటి నొప్పులను భరించి రక్తమడుగులో రంకెలు వేస్తూ ఉదరమునుండి ఉదయభానుడివలే వచ్చిన ఆ పుట్టిన బిడ్డను చూసి పురిటినొప్పులను మరిచే పుణ్యమూర్తి **'అమ్మ'** : రుతువుల నడుమ నలిగి కొంగొత్త రుతువై నడిచి పురిటినొప్పుల బాధతెలియని పురుషజాతికి తల్లి అయి తన క్షీరామృతాన్ని బిడ్డకు అందించి ఉగ్గుపాలతో జోలపాడి కథలెన్నో చెప్పేది అమ్మ. అమ్మ గురించి చదవాలంటే చాలునా ఈ చిన్న జన్మ ! ఎంతచదివినా ఒక వాక్యం మిగిలి ఉండే ఉద్గంధం అమ్మ ! ఆముక్కోటి దేవతల సమరూపం నీవమ్మా ! ఆ బ్రహ్మ సృష్టించిన మరో రూపం అమ్మ ! అమ్మ అనురాగం తీర్చే దారేది ! ఆ అమ్మకు మరో జన్మలో అమ్మను అవడం తప్పు!

– గుండ్రా మనోజ్‌కుమార్ – సౌత్ ఇండియా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత – వివేకానంద హైస్కూల్, గణితశాస్త్ర ఉపాధ్యాయులు, వింజమూరు.

## ప్యాకేజిలకు అమ్ముడుపోయే వ్యక్తులం కాదు



**బుచ్చి మే 11 ప్రభాతవార్త** నల్లపరెడ్ల కుటుంబంతో మాకు 40 సంవత్సరాల నడిచాం, మేము స్ధానికంగా కొన్నికారణాలతో పార్టీ మారడం జరిగిందని మాజీ ఎంపిటిసి సభ్యులు కొండారెడ్డి స్పష్టం చేశారు. కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాపైన లేనిపోని ఆరోపణలు చేయడం బావ్యం కాదని వారు పేర్కొన్నారు.బుచ్చిరెడ్డిపాళెం మండలం సాల్మాన్‌పురం గ్రామంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతు సాల్మాన్‌పురం అంటే ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి కంచుకోటలా వుండేది అటువంటి మా గ్రామంలో అనాదిగా స్మశానం లేక గ్రామస్తులు నానా ఇబ్బందులు పడుతున్నారు.ఎస్‌సిలకు ఇండ్ల స్ధలాలు లేవు. త్రాగునీటి సమస్య ఉంది. ఇటువంటి వాటిని ప్రస్తావించాల్సింది పోయి కొండారెడ్డి ఏమన్నా ప్యాకేజి తీసుకొని వుంటాడేమో అని అనడం ఎంత వరకు సమంజిసమని వారు ప్రశ్నించారు. ప్రసనన్న ఏనాడైనా మాకు ప్యాకిజి ఇచ్చారా ? అని ఆయన సూటిగా ప్రశ్నించారు.నేను ఎంపిటిసి సభ్యులుగా గెలిచిన సమయంలో ఎదుటి పార్టీవారు 12 లక్షలు నాకు ఆశచూపారా అయినా నేను మిమ్మల్ని వదిలిపో లేదు.అటువంటి నన్ను మీరు విమర్శించడం ఎంత వరకు సమంజిసమని ప్రశ్నించారు.నేను ఎటువంటి ప్యాకేజి తీసుకోలేదని గ్రామ దేవత వద్ద ప్రమాణకం చేస్తేను ఎవ్వరైనా ప్రమాణకానికి సిద్దమా అని ఆయన సవాల్ విసిరారు. అనంతరం రమణారెడ్డి మాట్లాడుతు మా గ్రామానికి సంబందించిన కొంతమంది నాయకులు టిడిపిలోకి వస్తామంటు మాకు ఫోన్లు చేస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే గ్రామాలలో కక్షలు పెడుతున్నాడని వారు తీవ్రంగా విమర్శించారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు రఘురామిరెడ్డి జమ్మన రమణారెడ్డి, బొమ్మిరెడ్డి లక్ష్మీరెడ్డి. అంకిరెడ్డి, మల్లి పెంచలరెడ్డి, మనోహార్,వెంకటరెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డి, బొమ్మిరెడ్డి కొండారెడ్డి, హాజరత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కావ్య ప్రచార హోరుతో దద్దరిల్లిన కావలి పాతవూరు




**కావలి, మే 11 ప్రభాతవార్త** ఎన్డీఎ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్ది కావ్య కృష్ణారెడ్డి శనివారం నిర్వహించిన ప్రచార హోరు కావలి పాతవూరులో దద్దరిల్లింది. పట్టణంలోని 4,5 వార్డులలో ప్రజలు కావ్యకు బ్రహ్మరథం పట్టారు. పూలవర్షం మధ్య కావ్యకు స్వాగతం పలికారు. ప్రచార రథంపై ప్రజల్ని పలకరించారు. ఇంటింటికి వెళ్లి చంద్రబాబు మేనిఫెస్టోను అందజేశారు. ఒక్క అవకాశం కల్పించి ఎమ్మెల్యేగా గెలిపిస్తే కావలి పట్టణాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్దిలో పరుగులు తీయిస్తామన్నారు. గత ఐదేళ్లుగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అరాచక, అవినీతి చరిత్రను ప్రజలందరూ చవిచూశారన్నారు. కావలి ప్రశాంత తకు, గంజాయి లేని కావలి పట్టణంగా తీర్చిదిద్దుతానన్నారు. అభివృద్ది ఏమిటో చేసి చూపిస్తానన్నారు. రాష్ట్రాన్ని సంక్షేమ, అభివృద్ది బాటలో నడిపించగల సత్తా ఒక్క చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందన్నారు. ఒక్క అవకాశం ఇచ్చి నన్ను ఎమ్మెల్యేగా, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలన్నారు. కావలి పాతవూరు ప్రజలు అక్కునచేర్చుకొని, విజయం వరిస్తుందని చెప్పడం ఎంతో సంతోషంగా వుందన్నారు. మేళతాళాలు మధ్య మహిళలు హారతులు ఇస్తూ కావ్య కావాలంటూ నినాదాలు చేశారు. బిజెపి,జనసేన, టిడిపినేతలు, కార్యకర్తలతో ఈ రెండు వార్డుల్లోని వీధులు కిక్కిరిసిపోయాయి.ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు కందుకూరి వెంకట సత్యనారాయణ, గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దివంగత నేత చక్కా సత్యనారాయణ కుమారుడు చక్కా కేశవ, తదితర నేతలు పాల్గొన్నారు.

## కావ్య కృష్ణారెడ్డిని గెలిపిద్దాం...కావలిని కాపాడుకుందాం !



**కావలి, మే 11 ప్రభాతవార్త** ఎన్డీఎ కూటమి కావలి టి డిపి అసెంబ్లీ అభ్యర్ది కావ్య కృష్ణారెడ్డిని గెలిపించుకొని కావలిని కాపాడుకుందామని పిఎబిసి ఎగ్జిక్యూటివ్ డైరె క్టర్ పాస్టర్ జి.డి.డి.దివాకర్ తెలిపారు. శనివారం కా వలి నియోజకవర్గంలోని క్రిస్టియన్ కుటుంబ సభ్య లతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిధిగా ఎన్డీఎ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్ది కావ్య కృష్ణారెడ్డి పాల్గొన్నారు. కావలి ఎమ్మె ల్యే గా కావ్య కృష్ణారెడ్డి గెలవాలని చర్చి ఫాదర్లు ప్రార్ధనలు చేశారు. ఆయనను గొప్పగా ఆశీర్వదించారు. ఈ సంద ర్భంగా దివాకర్ మాట్లాడారు. వైసిపి పాలనలో కావలి నియోజకవర్గంలో అరాచకాలు ఎక్కువైపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అండగా వుంటాడని నమ్మి మనం గెలిపించుకున్న ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి మనపైనే దాడులకు పూనుకున్నాడని దుయ్యబట్టారు. మన పాస్టర్‌పైనే దాడి చేసి గాయపర్చాడన్నారు. ఈ ఎన్నికలలో వైసిపికి తగిన బుద్దిచెప్పాలని క్రిస్టియన్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఎన్డీఎ కూటమి అభ్యర్దిగా పోటీ చేస్తున్న కావ్య కృష్ణారెడ్డి తనకు మిత్రు డన్నా రు.ఎవరికి ఎలాంటి కష్టం రాకుండా చూసుకోగల మంచి మనిషి అన్నారు. అలాంటి మంచి మనిషిని గెలిపిం చుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. మన క్రిస్టియన్ల సమస్యలన్నింటిని పరిష్కరించగల వ్యక్తి కావ్య కృష్ణారెడ్డి అని దివాకర్ కొనియాడారు. బంపర్ మెజార్టీతో కావ్య కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు. ప్రత్యేకంగా రూపొందించిన పసుపు కలర్ బుల్లెట్‌పై కృష్ణారెడ్డిని ఎక్కించుకొని దివాకర్ సరదాగా నడిపి అందరిని ఆకట్టుకున్నారు. అనంతరం కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్ది కావ్య మాట్లాడారు. శాంతికి ప్రతిరూపం సేవాభావం ఎక్కువ కలిగిన వారు క్రిస్టియన్లు అని అన్నారు. అధికారంలోకి రాగానే ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఒక్క అవకాశం కల్పిస్తే కావలిని అభివృద్ది చేసి చూపిస్తానన్నారు. కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి చరిత్ర ఏమిటో ప్రజలందరూ చూశారన్నారు. ఆయనకు మళ్లీ ఓటు వేస్తే కావలి అంధకారంలో నెట్టివేయబడుతుందన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కావ్య కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ కుటుంబ సభ్యులతో పాటు టిడిపి జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షుడు బొట్లగుంట శ్రీహరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గండిపాలెం గ్రామంలో వైస్ ఎంపీపీ,మాజీ ఎంపీటిసీ ప్రచారం



**ఉదయగిరి మే 11 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాలెం గ్రామంలో వైస్ ఎంపీపీ గుంటుపల్లి మాలంకొండయ్య చౌదరి మాజీ ఎంపీటిసీ పాముల రమణయ్య ఆధ్వర్యంలో గండిపాలెం గ్రామంలోని ఎస్సీ బీసీ కాలనీలలో చివరి రోజు ఎన్నికల ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఎస్సీ కాలనీ కి వెళ్ళిన వారు ఇంటింటికి తిరిగి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు అందించారు.ఈ సందర్భంగా వారు ఉదయగిరి వైసీపీ శాసనసభఅభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి మరియు ఎంపీ అభ్యర్థి వేణుంబాక విసయసాయిరెడ్డి నీ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ముందు ముందు రోజుల్లో ప్రజలకు మరింత అబ్దిదాయకంగా పాదర్శకంగా అందాలంటే ఫ్యాను గుర్తుపై ఓటు వేసి వైయస్సార్సీపి పార్టీని గెలిసపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.బడుగు బలహీన వర్గాలకు చేకూర్చే విధంగా సంక్షేమ పథకాలు అందజేసిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మరల ముఖ్యమంత్రి కావాలని రాష్ట్రమంతా కోరుకుంటుందని మేకపాటి రాజగోపాల్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి బహుమతిగా ముఖ్యమంత్రి కి అందజేయాలని కోరారు.మే 13న జరిగే ఎన్నికలలో ఈవీఎంలో నాలుగో నెంబర్ గల ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని ఈ సందర్భంగా ఓటర్లను వారు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గొల్లపల్లి రమేష్ అహ్మద్ బాషా ఎస్ కె రియాజ్ ఎస్ కే భాష బి వెంకటేశ్వర్లు పులివర్తి వెంకటేశ్వర్లు గొల్లపల్లి జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశం ఇచ్చి ఆదరించండి : కాకర్ల



**కలిగిరి, మే11, ప్రభాతవార్త;** ఉదయగిరి గడ్డమీద ఎందరికో అవకాశాలిచ్చి ఆదరించి అసెంబ్లీకి పంపారని తనకు కూడా ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించి ఉదయగిరి రుణం తీర్చుకుంటానని టిడిపి ఉదయగిరి అసెంబ్లీ అభ్యర్ది కాకర్ల సురేష్ తెలిపారు. పల్లెపల్లెకూ కాకర్ల కార్యక్రమంలో భాగంగా శనివారం కాకర్ల కలిగిరి మండలంలోని పెద్దపాడు, పెద్దకొండూరు. అయ్యపరెడ్డిపాళెం, పరికోట, పడమరగుడ్లదొన,తూర్పుగుడ్లదొన, ఎరుకుల రెడ్డిపాళెం తదితర గ్రామాలలో పర్యటించారు.ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాకర్ల సురేష్ మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం ప్రజాచైతన్యం కలిగిన ప్రాంతమన్నారు. ఈ ప్రాంతంనుంచి అనేక మంది ఉద్దడులు గెలిసి అసెంబ్లీకి వెళ్లిన వారున్నారు. అలాంటి ప్రాంతం నుంచి తెలుగుదేశంపార్టీ తరపున తానుకూడా పోటీచేస్తున్నానన్నారు. ప్రజలకు సేవచేయాలనే ఉద్ధేశ్యంతో అమెరికా నుంచి ఇక్కడికి రావడం జరిగిందన్నారు. చైతన్య వంతులైన ఓటర్లుగా మీరు ఒక్క అవకాశం ఇస్తే ఈప్రాంత సమస్యలు తీర్చుకుంటానని సురేష్ తెలిపారు.ఉదయగిరి నియోజకవర్గంలో ఇప్పటివరకు పాలించిన పలకులు అబివృద్దిని మరచిపోయి తమ స్వలాభాలకు పనిచేశారన్నారు.ప్రశ్నించిన ప్రజలకు బెదిరింపులకుగురిచేస్తున్నారన్నారు.దీనితో ప్రజలు ఇప్పటికే విసిగి వేసారి పోయారన్నారు. మార్పుకోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. తెలుగుదేశం పార్టీని గెలిపించేందకు ప్రజలు విదంగా ఉన్నారన్నారు. 13న జరుగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎంపి అభ్యర్ధిగా వేమిరెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్ధిగా తనను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అరాచక పాలన అంతమవ్వాలంటే, టీడీపీ అధికారంలోకి రావాలి



**కొడవలూరు మే 11 ప్రభాతవార్త :** అరాచక పాలన అంతమై, ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాని అని, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ముఖ్యంగా నియోజకవర్గంలో యువతీ, యువకులకు ఇఫ్‌కో సేజ్ పరిశ్రమలనులో మరియు షుగర్ ఫ్యాక్టరీని పునఃప్రారంభించి, తద్వారా ఉద్యోగ అంకాశాలు కల్పించాలన్నది,.. అయన లక్ష్యం అని కోవూరు ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిని వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వెల్లడించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొడవలూరు మండలంలోని తలమంచి, దామేగుంట గ్రామాలల్లో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ మిత్రపక్ష జనసేన, బీజేపీ స్థానిక నాయకులతో, కార్యకర్తలతో అమెకు ఘన స్వాగతం పలుకుతూ, గజ మాలలతో సత్కరిస్తూ ఎన్నికల ప్రచారం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజల ప్రభుత్వం అని వెల్లడించారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి సాధించాల అంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి అన్నారు. " బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారింటీ "లోని సంక్షేమ పథకాలను అంశాలను గ్రామ ప్రజలకు వివరించారు. అంతేకాక తలమంచి మరియు దామేగుంట గ్రామ పంచాయితీల సమస్యలు పరిష్కరిస్తామన్నారు, నియోజకవర్గంలో ఎక్కడకి వెళ్ళినా శవాలను పూడ్చి పెట్టేందుకు స్మశాన వాటికలు సరిగా లేవని, గ్రామ ప్రజలు అవేదన చెందుతున్నారు అని, దీనికి తోడుగా త్రాగు నీరుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అంతేకాక డ్రైనేజ్ సరిగా లేకపోవటం, ఒక్కొక్క చోట, వీది దీపాలు లేకుండా గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదం వ్యక్తం చేశారు. రాజకీయం అంటే ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలు తీర్చే విధంగా ఉండాలే తప్పా, ప్రజలను ఓటు కోసం ప్రజలను మోసగించ కూడదు అని పేర్కొన్నారు. ముఖ్యంగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఇఫ్‌కో సేజ్ పరిశ్రమలను మరియు ఇఫ్‌కో సెజ్ ద్వారా మండలంలో తీసుకోచ్చి, తద్యారా నియోజకవర్గంలోని యువతీ, యువకులకు ఉద్యోగ అంకాశాలు కల్పించాలన్నది అయన లక్ష్యం అని అన్నారు. కాబట్టి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థినిగా నన్ను గెలిపించాలని కోరారు. మీ ఓటును సైకిల్ గుర్తుకు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మరేంద్రరెడ్డి, టీడీపీ నాయకులు జీవిఎన్ శేఖర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కోడూరు సుధాకర్‌రెడ్డి, యాల్లాయపాలెం ఎంపీటీసీ గరికపాటి రాజేంద్ర, మిక్కిలింపేట గ్రామ సర్పంచ్ కోడూరు చంద్రశేఖర్‌రెడ్డి, చెక్కా మధన్‌మోహన్, స్థానిక టీడీపీ తలమంచి గ్రామ నాయకులు జోన్న శివకుమార్, దామేగుంట టీడీపి నాయకులు, మిత్ర పక్ష జనసేన, బీజేపీ నాయకులతో, కార్యకర్తలతో గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## జయహో మేకపాటి నినాదాలతో హోరెత్తిన ఆత్మకూరు



**ఆత్మకూరు,మే11,ప్రభాతవార్త :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సోమవారంపోలింగ్ జరగనుండడంతో శనివారం ప్రచారానికి ముగింపు పలికారు. ఈక్రమంలో ఆత్మకూరు ఎమ్మెల్యే వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో వందలాది బైక్‌లు పార్టీ ప్రచార వాహనాలు , కార్లు తో భారీ ర్యాలీ నిర్వహించారు. నెల్లూరుపాళెం సెంటర్‌నుంచి యువకులు మోటారు సైకిళ్ళపై ఉత్సాహంగా జైజగన్, జై మేకపాటి అనే నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసి డిపో నుంచి ప్రచార వాహనాలు తోడయ్యాయి. ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి , మాజీ జడ్పీ చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి పార్టీ నాయకులతో కలసి ప్రత్యేక వాహనంపై ర్యాలీలో సాగారు. దారి పొడవునా మేడల మీద నుంచి పలువురు ర్యాలీపై పూలవర్షం కురిపించారు. దారి పొడవునా జగన్ నినాదాలతో మారుమ్రోగింది. బస్టాండ్ సెంటర్‌లో అభిమానులు ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డికి దిష్టితీసే విధంగా గుమ్మడి కాయలతో భారీ పూలమాలలతో స్వాగతం పలికారు. జబర్దస్ట్ ఫేం నటుడు రియాజ్ ఈర్యాలీలో పాల్గొని ఆకర్షణగా నిలిచాడు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న చెప్పినట్లుగా మీ కుటుంబాలకు మేలు జరిగి ఉంటే వైసిపి అభ్యర్థులను ఆశీర్వదించి తిరిగి ప్రభుత్వం ఏర్పడేలా ఆదరించాలని కోరారు.

## ఘనంగా అబ్దుల్ అజీజ్ జన్మదిన వేడుక



**నెల్లూరు, మే 11, ప్రభాతవార్త - వైద్యం** నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ జన్మదినాన్ని పురస్కరించుకుని నగరంలోని హరినాథపురంలో శనివారం ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అజీజ్‌ను గజమాలతో సత్కరించారు. అనంతరం బాణా సంచా కాల్చి, కేకును కట్ చేశారు. జిల్లా నలుమూలల నుంచి టిడిపి, నాయకులు, కార్యకర్తలు హాజరై అబ్దుల్ అజీజ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ విద్యార్థులు సానుకూల దృక్పదంతో ముందుకు సాగాలి



**కోవూరు, మే 11 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులు స్వేచ్ఛాయుత ఆలోచనా విధానాన్ని అలవరుచుకోవడమే కాకుండా సానుకూల దృక్పదంతో ముందుకు సాగినప్పుడే అద్భుతాలు సృష్టించవచ్చని విక్రమ సింహపురి యూనివర్శిటీ ఆర్‌అండ్‌డీ విభాగం డీన్ డాక్టర్ సుజా నాయర్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కళాశాల ఎస్‌అండ్‌హెచ్ విభాగం ఆధ్వర్యంలో సృజన 2కే24 సాంకేతిక సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంజనీరింగ్ విద్యార్థి ప్రతికూలమైన ఆలోచనా సరళిని విడనాడాలని , తమ శక్తి సామర్థ్యాలపై తామే పరిమితులు విధించుకోరాదని సూచించారు. అప్పుడే వారి విజయాలకు ఆకాశమే హద్దని పేర్కొన్నారు. తమ ఆలోచనా విధానం సృజనాత్మక స్థాయిలో ఆచరిస్తే అనేక అవకాశాలు లభిస్తాయన్నారు. ప్రపంచం విభిన్నమైన నైపుణ్యాలు కలిగిన యువతీ యువకులకు స్వాగతం పలకడానికి సిద్ధంగా ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే తామే వ్యవ స్థాపకులుగా, పారిశ్రామికవేత్తలుగా ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బారావు మాట్లాడుతూ నూతన సాంకేతిక విజ్ఞానం పరిధి చాలా వేగవంతంగా విస్తృతమవుతుందన్నారు. క్రమంగా కృత్రిమ మేథా అన్ని రంగాల్లో త్వరితంగా వ్యాపిస్తుందన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు తమ పాఠ్యాంశాలకు అతీతంగా ఆలోచించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాల ప్రాతిపదికగా అధ్యయనాలు సాధించాలన్నారు. తమ కళాశాల విద్యార్థులకు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడానికి అనేక సెమినార్లు, సదస్సులు వర్క్‌షాపులు ఏర్పాటు చేస్తూనే ఉన్నామని, వాటిని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుంచి 100 సాంకేతిక పత్రాలను స్వీకరించడం జరిగిందని ఎస్‌అండ్‌హెచ్ విభాగాధిపతి డాక్టర్ పీఎం కిషోర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిషన్ డీన్ డాక్టర్ టీఎన్‌వీఎల్‌ఎన్ కుమార్, ఐఐసీసీ విభాగాధిపతి డాక్టర్ పి. చక్రపాణి, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతి ప్రధానం కార్యక్రమం చేపట్టారు.

## వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం





**పెంచలకోన(రాపూరు),మే11 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి కళ్యాణోత్సవం శనివారంపెంచలకోనలోని స్వామి వారి ఆస్థానమండపంలో వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారుజామునస్వామి వారి మూలమూర్తికి అభిషేకం,పూలాంగి సేవ,గోపూజ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామివారి ఆస్థాన మండపంలో స్వామి వారిని ఉభయదేవేరులతో కలసి శోబాయమానంగా ఆలంకరింప చేసిన తదుపరివేదపండితులు వేదమంత్రోచ్ఛరణల మద్య స్వామి అమ్మవార్ల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రంస్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి ఉత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణమండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని,స్వామి,అమ్మవార్లకళ్యాణోత్సవాన్ని తిలకించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన వసతి ఏర్పాట్లను ఆలయ డిప్యూటీకమీషనర్ విజయ సాగర్ బాబు,,ఇతర సిబ్బంది పర్యవేక్షించగా,స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులురామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.

## ఏ సమస్య రాకుండా కాపులకు కాపు కాస్తా !



**కావలి, మే 11 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలోని కాపులకు ఏ సమస్య రాకుండా తాను కాపు కాస్తానని ఎన్డీఎ కూటమి కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్ది కావ్య కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు.కావలి పట్టణంలోని ఎఎన్‌ఆర్ కళ్యాణ మండపంలో శనివారం కాపుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కావ్య కృష్ణారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. కాపు నేతలు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కావ్య కృష్ణారెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కాపులను పెట్టిన ఇబ్బందులు వర్ణణాతీతమన్నారు. కాపు ఆడపడుచులపై కూడా కేసులు పెట్టించిన ఘనుడు ప్రతాప్‌రెడ్డి అని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే కాపులకు పదవులలో ప్రాధాన్యత కల్పిస్తానన్నారు. కాపు భవనాన్ని నిర్మి స్తానన్నారు. ఎమ్మెల్యేగా తనను, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎయంసి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ళ పాలనలో తనపై అనేక కేసులు పెట్టారన్నారు.తన భార్యపైన కూడా కేసులు పెట్టారన్నారు. నా బిడ్డల పట్ల అనుచితంగా ప్రవర్తించారని మలిశెట్టి కన్నీటిపర్యంతమయ్యారు. కాపుల అండతో, మొక్కవోని ధైర్యంతో ముందుకు వెళ్తున్నానన్నారు. కాపు సోదరులు ఒక్కసారి ఆలోచించాలన్నారు. ఈ ఎన్నికలలో కాపులందరూ టిడిపి అభ్యర్ది కావ్య కృష్ణారెడ్డికి, ఎంపి అభ్యర్ది వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించుకోకపోతే కాపులు కష్టాలపాలవుతారని తెలిపారు. జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ మాట్లాడుతూ కాపులు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఎన్డీఎ కూటమికి మద్దతు తెలపడం శుభపరిణామమన్నారు. మరో కాపు నేత దేవరకొండ శ్రీనివాసులు మాట్లాడుతూ వైసిపి పాలనలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. కాపులపై కక్షగట్టారా అన్న విధంగా మనల్ని చిత్రహింసలకు గురిచేశారన్నారు. కాపులందరం రాగద్వేషాలను పక్కన పెట్టి ఏకతాటిపై నిలబడి సమైక్యంగా టిడిపి అభ్యర్దులు కావ్య కృష్ణారెడ్డికి, ఎంపి అభ్యర్ది వేమిరెడ్డిలకు మద్దతు ఇద్దామన్నారు. ఈ ఆత్మీయ సమావేశంలో కాపులు పెద్దఎత్తున తరలివచ్చి కావ్యకు మద్దతు ఇచ్చారు. టిడిపి మహిళా నేత పద్మావతి శ్రీదేవి, కాపు మహిళలు ఎక్కువుగా పాల్గొన్నారు.

## అభివృద్ధి కావాలా..? అరాచకం కావాలా..? నిర్ణయం మీదే.. ఆదాల



**నెల్లూరు రూరల్, మే 11, ప్రభాతవార్త** ప్రజలకు అభివృద్ధి కావాలో అరాచకాలు కావాలో నిర్ణయం మీదేనంటూ రూరల్ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. నెల్లూరు పార్లవమెంట్ సభ్యులుగా పార్టీ అధిష్టానం ఎంతో నమ్మకంతో అత్యున్నతమైన పదవులు అందిస్తే ఆ పదవుల ద్వారా అధికారాన్ని అనుభవించి కేవలం ఒక సామాన్యమైన ముస్లీం కుటుంబానికి చెందిన వ్యక్తికి అసెంబ్లీ టికెట్ ఇచ్చారని దుర్బుద్ధితో పార్టీకి ద్రోహం చేసిన వ్యక్తులు కావాలో పార్టీ కోసం మొదటి నుండి ఎంతో నమ్మకం విశ్వాసంగా ఉంటూ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన విశ్వాస పాత్రులు, అత్యంత నమ్మకస్తులు కావాలో ప్రజలు ఒక్కసారి ఆలోచించి 13వ తేదిన జరిగే ఎన్నికల్లో ఓటు వేసి మంచి వారికి మద్దత్తు ఇవ్వాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని డైకాస్ రోడ్ సెంటర్ నుండి నిప్పో సెంటర్, పద్మావతి సెంటర్, సారాయి అంగడి సెంటర్, పొదలకూరు రోడ్ సర్కిల్, డీకే డబ్ల్యూ కాలేజీ సర్కిల్ మీదుగా బట్వాడపాలెం వరకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి, నెల్లూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి, విజయ సాయి రెడ్డి సంయుక్తంగా ఎన్నికల ప్రచార రోడ్ షో ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, వైవి రామిరెడ్డి, మల్లిరెడ్డి కోటారెడ్డి, మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, సిహెచ్ హరిబాబు యాదవ్, లంక రామ శివారెడ్డి, మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# టి20లో పసికూన చేతిలో పాక్ చిత్తు

## వరల్డ్ కప్ ముందు బిగ్ షాక్



**న్యూ ఢిల్లీ:** బాబర్ అజామ్, మహ్మద్ రిజవాన్ లాంటి టీ 20 స్పెషలిస్టలతో పాటు, షహీన్ ఆఫ్రిది, నజీమ్ షా లాంటి ప్రపంచ స్థాయి పేసర్లు పాకిస్థాన్ క్రికెట్ టీమ్‌లో ఉన్నా పసికూన చేతిలో ఊహించని ఘోర పరాజయం ఎదురైంది. డబ్లిన్ వేదికగా జరిగిన తొలి టీ 20 టోర్నిలో ఐర్లాండ్,పాకిస్థాన్ మధ్య జరిగినమ్యాచ్‌లో చిత్తుగా ఓడిపోయింది. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు బ్యాటింగ్‌లో పర్వా లేదనిపించినా, బౌలింగ్‌లో మాత్రం తేలిపోయింది. మరోవైపు సమిష్టిగా రాణించిన ఐర్లాండ్ క్రికెట్ జట్టు పాకిస్థాన్‌ను 5 వికెట్ల తేడాతో మట్టి కరిపించింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగుల భారీ స్కోర్ సాధించింది. కెప్టెన్ బాబర్ అజం 57 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే ఆయూబ్ 45 పరుగులు, ఇఫ్తికర్ అహ్మద్ 37 పరుగులు చేసి జట్టు భారీ స్కోర్ చేయడంలో కీలకంగా వ్యవహరించారు. ఐర్లాండ్ బౌటింగ్‌లో యంగ్ రెండు వికెట్లు పడగొట్టగా, ఏడెర్, వైట్ తలో వికెట్ తీసుకున్నారు. భారీ లక్ష్య ఛేదనలో ఐర్లాండ్ జట్టు ఓటమి ఖాయమనుకున్న సమయంలో బ్యాటర్లు సమిష్టిగా రాణించి అద్భుత విజయాన్ని అందించారు. 183 పరుగుల లక్ష్య ఛేదనలో 5 వికెట్లు నష్టపోయిన ఐర్లాండ్ జట్టు 19.5 ఓవర్లలో భారీ స్కోరును చేసి విజయం సాధించింది. ఓపెనర్ ఆండ్రీవ్‌బల్బర్నీ 55 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్సర్లతో 77 పరుగులు చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. హ్యారీటెక్టర్ 36 పరుగులతో అతనికి సహకరించాడు. చివరల్లో మ్యాచ్ ఉత్కంఠ నెలకొన్నా కాంప్‌హశ్రీ ర్ 15 పరుగులు, డెలానీ 10 పరుగులు చేసి మ్యాచ్‌ను పూర్తిచేసి పాకిస్థాన్‌కు బిగ్ షాక్ ఇచ్చారు. కాగా వచ్చే నెలలో ప్రారంభం కాబోతున్న టీ 20 వరల్డ్ కప్ టోర్నీకి ముందు ఈ మ్యాచ్‌లో ఓటమి చెందడం పాకిస్థాన్ జట్టు ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని క్రికెట్ ప్రియులు భావిస్తున్నారు.



# డైమండ్ లీగ్‌లో భారత్‌కు రజతం

**న్యూ ఢిల్లీ:** ప్రతిష్టాత్మక డైమండ్ లీగ్‌లో భారత్‌కు తృటిలో స్వర్ణం చేజారింది. దీంతో రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. భారత్ జావెలిన్ త్రో అథ్లెట్ నీరజ్ చోప్రా స్వర్ణాన్ని చేజార్చుకున్నాడు. డైమండ్ లీగ్‌లో ఈ స్టార్ ప్లేయర్ కేవలం 2 సెంటీమీటర్ల తేడాతో అగ్రస్థానంలో నిలిచే అవకాశాన్ని కోల్పోయాడు. చివరిదైన ఆరో ప్రయత్నంలో 88.36 మీటర్ల దూరానికి జవెలిన్ విసిరిన నీరజ్ రతజాన్ని సాధించాడు.
ఇక చెక్ రిపబ్లిక్ ప్లేయర్ జాకబ్ వాడ్లెచ్ 88.38 మీటర్లతో మొదటి స్థానానిన కైవలసం చేసుకున్నాడు. తొలి ప్రయత్నంలో ఫౌల్ చేసిన నీరజ్, ఆ తర్వాతి నాలుగు ప్రయత్నాల్లో వరుసగా 84, 93, 86, 18, 82, 228 మీటర్ల దూరానాన్ని నమోదు చేశాడు. దీంతో చివరి ప్రయత్నంగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు శక్తినంతా కూడదీసు కున్నాడు. ఈ క్రమంలో బల్లాన్ని విరిసిన నీరజ్, వాడ్లెచ్ నమోదు చేసిన రికార్డుకు అత్యంత చేరువగా వెళ్లి, త్రుటిలో ఛాన్స్ మిస్ చేసుకున్నాడు. ఈ విధంగా నీరజ్ స్వర్ణానికి దూరమయ్యాడు. ఇదే లీగ్‌లో మరో భారత్ అథ్లెట్ కిశోర్ జెనా కూడా అత్యుత్తంగా 76.31 మీటర్ల మేర వసిరి తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. గ్రెనెడాకు చెందిన మరో ప్లేయర్ అండర్సన్ పీటర్స్ 86.62 మీటర్ల దూరంలో కాంస్య పతాకాన్ని అందుకున్నాడు.

## ఐపిఎల్ ప్లే ఆఫ్స్‌కు...
# దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ ప్లేయర్లు గైర్హాజరు



**న్యూ ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్, 17వ సీజను ముగింపునకు మరో రెండు వారాల సమయమే మిగిలి ఉంది. వారంలో లీగ్ మ్యాచ్‌ల తర్వాత వారంలో ప్లే ఆఫ్ మ్యాచ్‌లు ముగుస్తాయి. అయితే ఈ మెగా లీగ్‌కు పలువురు క్రికెటర్లు గైర్హాజరవుతున్నారు. ప్లే ఆఫ్‌కు వెళ్లే జట్ల ఫ్రాంచైజీ లకు ప్రధానంగా దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ క్రికెటర్లు బిగ్ షాక్ ఇవ్వనున్నారు. వెస్టిండీస్ స్వదేశంలో టీ 20 సిరీస్‌ను నిర్వహిస్తోంది. టీ 20 వరల్డ్ కప్‌కు ముందు దక్షిణాఫ్రికాతో వెస్టిండీస్ మూడు టీ 20 మ్యాచ్‌లకు ఆతిథ్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 23న టీ 20 తొలి మ్యాచ్, 25న రెండో మ్యాచ్, 26న సిరీస్‌లో చివరి మ్యాచ్ జరగనుంది. ఈ మూడు మ్యాచ్‌లు జమైకాలోని సబీనా పార్క్‌లో జరుగుతాయి. అదే సమయంలో ఈ నెల 21న ఐపీఎల్ క్వాలిఫైయర్ మ్యాచ్, 22న ఎలిమినేటర్ జరుగు తుంది. ఇక 24న క్వాలిఫయర్ 2 జరగనుండగా, 26న ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌లు జరగనున్నాయి. దీంతో వీటికి వెస్టిండీస్, దక్షిణాఫ్రికా ప్లేయర్లు హాజరు కావడం లేదు.

# శుభమన్‌గిల్‌కు రూ.24 లక్షల ఫైన్



**న్యూ ఢిల్లీ:** గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభమన్ గిల్‌కు 24 లక్షల రూపాయల మేర ఫైన్ పడింది. స్లోగా బౌలింగ్ చేయడం వల్ల ఈ జరిమానా వేశారు. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేసింది. స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేయడం వల్ల ఆ జట్టుకు ఈ ఐపీఎల్ 17వ సీజనులో ఫైన్‌కు గురి కావడం ఇది రెండో సారి. కెప్టెన్‌తో సహా 11 మంది ప్లేయర్లకు కూడా ఫైన్ వేశారు. అంతే కాకుండా వీరితో పాటు, ఇంపాక్ట్ ప్లేయర్ కూడా ఉన్నాడు. జట్టులోని 11 మంది క్రికెటర్లకు 6 లక్షల రూపాయలు లేదా మ్యాచ్ ఫీజులో 25 శాతం ఏది తక్కువైతే దాన్ని ఫైన్‌గా వేస్తారు.

# బ్లిట్జ్ చెస్ టోర్నీలో మళ్లీ ఓడిన గుకేశ్



**న్యూ ఢిల్లీ:** భారత్ యువ గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ బ్లిట్జ్ చెస్ టోర్నీలో మళ్లీ ఓడాడు. ఇటీవలే క్యాండిడేట్స్ చెస్ టోర్నీ విజేతగా నిలిచిన గుకేశ్ సూపర్ బెట్ ర్యాపిడ్, బ్లిడ్జ్ టోర్నీలో భాగంగా ర్యాపిడ్ రౌండ్స్‌లో తడబడ్డాడు. పోలెండ్‌లోని వార్సా వేదికగా జరుగుతున్న సూపర్ బెట్ ర్యాపిడ్, బ్లిడ్జ్ టోర్నీలో 8వ రౌండ్‌లోని చైనాకు చెందిన వీయితో ఆడిన గేమ్‌లో ఓడిన గుకేశ్ 9వ రౌండ్‌లో పోలండ్‌కు చెందిన జాన్ క్రిస్టోఫ్ చేతిలో పరాభయం పాలయ్యాడు. తెలంగాణ గ్రాండ్ మాస్టర్ ఇరిగేసిన అర్జున్ 8వ రౌండ్‌లో ప్రజ్ఞానందతో జరిగిన గేమ్‌ను డ్రా చేసుకుని 9వ రౌండ్‌లో జర్మనీకి చెందిన విన్సెంట్ కేమర్ చేతిలో ఓడాడు.


**వాణిజ్యం**

# మసాలా వివాదంపై స్పైసెస్ బోర్డు చర్యలు..

**ముంబై, మే 11:** ప్రపంచంలో స్వాతంత్ర్యానికి ముందునుంచే ఇండియా సుగంధద్రవ్యాలకు పెట్టింది. పేరు. అయితే తాజాగా దేశీయ స్పైస్ ఉత్పత్తి కంపెనీ లపై వచ్చిన వరుస ఆరోపణలతో ఫుడ్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా గతంలో స్పందించిన విషయం విదితమే. తాము అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అనుమతులు అందిస్తున్నట్లు ఆరోపణలను ఖండిస్తూ వివ రణ ఇచ్చింది. ఇటీవల కొన్ని దేశాల్లో భారత్ నుంచి ఎగుమతి చేయబడిన మసాలా ఉత్పత్తుల్లో కేన్సర్ కారక రసాయనం ఇథిలీన్ ఆక్సైడ్ ఉన్నట్లు వచ్చిన ఆరోపణలతో స్పైస్ బోర్డ్ అప్రమత్తమైంది. రసాయన పూరిత మైన ఉత్పత్తుల ఎగుమతిని నివారించేందుకు ఎగుమతి దారులకు సమగ్రమార్గదర్శకాలను విడుదల చేసింది. మార్గదర్శకాల్లో ఇథిలీన్ ఆక్సైడ్ వాడకాన్ని నివారించడం, కాలుష్యంకోసం పరీక్షించడం, సరఫరా గొలుసు అంతటా నివారణచర్యలను అమలుచేయడం వంటివి ఉన్నాయి. దీనితోపాటు రవాణా,నిల్వ, గిడ్డంగి, ప్యాకేజింగ్ మెటీ రియల్‌లో సరఫరాదారులు ఈ రసాయనాన్ని ఏస్థాయి లోనూ ఉపయోగిం చకుండా చూసుకోవాలి. సరఫరా గొలుసులోని సుగంధ ద్రవ్యాలు, మసాలా ఉత్పత్తుల్లో ఇటిఒ, దాని మెటాబోలైట్ లేకపోవడాన్ని నిర్ధా రించడానికి ఎగుమతిదారులు తగినచర్యలు తీసుకోవాలనిపేర్కొంది. ఎగుమతిదారులు ప్రత్యామ్నాయ స్టెరిలైజేషన్‌పద్ధతులను ఉపయోగించమని ప్రోత్సహించారు. ఇథిలీన్ ఆక్సైడ్ గుర్తింపు కారణంగా హాంకాంగ్, సింగపూర్ ప్రసిద్ధ మసాలా బ్రాండ్‌లను నిషేధించిన తర్వాత ఈ మార్గదర్శకాలు వచ్చాయి. హాంకాంగ్, సింగపూర్‌లోని ఆహార భద్రత సంస్థలు ప్రముఖ మసాలా బ్రాండ్లు ఎండిహెచ్, ఎవరెస్ట్ విక్రయాలను నిషేధించిన తర్వాత ఈ మార్గ దర్శకాలు జారీచేయబడ్డాయి. కార్సినోజెనిక్ కెమికల్ ఇథిలీన్‌ఆక్సైడ్ ఉత్పత్తుల్లో గుర్తించడంతో ఉత్పత్తులను స్టోర్ల నుంచి రీకాల్‌చేశారు. ఎండిహెచ్ బ్రాండ్‌కు చెందిన మద్రాస్‌కర్రీపౌడర్, సాంబార్ మసాలా మిక్స్‌డ్ మసాలాపౌడర్, ఎవరెస్ట్ ఫిష్ కర్రీ మసాలా ఉత్పత్తు లను ప్రజలు కొనుగోలు చేయవద్దని హాంకాంగ్‌లోని సెంటర్‌ఫర్ ఫుడ్‌సేఫ్టీ వినియోగదారులకు ఇప్పటికే సూచించింది.

# ఓపెన్‌ఏఐతో ఆపిల్ జట్టు!

**వాషింగ్టన్, మే 11:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా అన్ని పరికరాల్లోకి చేరుతోంది. ఇప్పటికే కొన్ని దిగ్గజ సంస్థలు తమ పరికరాల్లో ఏఐ సాంకేతికతను తీసుకొచ్చాయి. అనేక కంపెనీలు కొత్తగా లాంచ్ చేసిన మొబైల్‌నసలో ఏఐ ఫీచర్లను అందించాయి. తాజాగా ప్రముఖ టెక్ సంస్థ ఆపిల్ కూడా కొత్తగా తీసుకు రానున్న ఐఒఎస్ 18లో ఏఐ ఆధారిత ఫీచర్లను ఆవిష్కరించనున్న ఐఫోన్ 16 సిరీస్‌లో జనరేటివ్ ఏఐ ఫీచర్లను ప్రవేశపెట్టనుంది. మార్కెట్లోకి విడుదలైన గూగుల్ పిక్సెల్ 8, శాంసంగ్ గెలాక్సీ ఎస్24 సిరీస్‌లు ఏఐ ఆధారిత టూల్స్, యాప్‌లతో వచ్చాయి. ఆపిల్ మాత్రం ఈ విషయంలో వెనుకంజలో ఉంది. ఐఒఎస్ 18తో ఆ లోటు తీర్చనుంది. దీని కోసం ఓపెన్ ఏఐతో ఒప్పందం కుదుర్చుకోనుంది. ఈ తాజా ఒప్పందం దాదాపుగా ఖరారైనట్లు విషయం తెలిసిన వ్యక్తులను ఉటంకిస్తూ ఒక కథనం వెలువడింది. గూగుల్ కృత్రిమ మేధ చాట్‌బాట్ జెమినికి లైసెన్స్ ఇవ్వాలని




ఆల్ఫాబెట్‌తో చర్చలు జరిపింది. అయితే చర్చలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఒప్పందానికి దారి తీయలేదు. ఇక త్వరలో ఏఐ ఫీచర్లను ప్రవేశ పెట్టాలన్న నేపథ్యంలో ఓపెన్‌ఏఐతో ఒప్పందం ఖరారయ్యేందుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇదిలా ఉండగా, ఆపిల్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టిమ్ కుక్ తాను కూడా వ్యక్తిగతంగా చాట్‌జిపిటిని ఉపయోగిస్తానని గతంలో చెప్పిన విష యం విదితమే. రానున్న రోజుల్లో ఆపిల్ ఉత్పత్తుల్లో ఏఐ ఆధారిత జోడించేందుకు సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా చాట్‌జిపిటి సంస్థ ఓపెన్‌ఏఐతో ఒప్పందం కుదుర్చుకో నుంది. ఈ యేడాది చివరికి ఆపిల్

# అక్షయ తృతీయ అదుర్స్..

## రికార్డు స్థాయి ధరలు ఉన్నా తగ్గని పసిడి సేల్స్

**ముంబై, మే 11:** బంగారం ధరలు రికార్డుస్థాయిలో పలుకుతున్నా, అక్షయతృతీయ అమ్మకాలు మాత్రం ప్రభావితం కాలేదు. గత యేడాదితో పోలిస్తే గోల్డ్ రేటు 15-17శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ, కొనుగోళ్లు బాగానే జరిగాయని దేశీయ రిటైల్ నగల వ్యాపారులు తెలిపారు. దేశవ్యాప్తంగా ఈ సారి అక్షయ తృతీయకు గోల్డ్ సేల్స్ ఆకర్షణీయంగా ఉన్నాయని, ముఖ్యంగా తెలంగాణ తది తర దక్షిణాది రాష్ట్రాల్లో పుత్తడి విక్రయాలు పెద్దఎత్తున నమోదై నట్లు అఖిల భారత రత్నాలు, ఆభరణాల మండలి చైర్మన్ సైయం మెహ్రా తెలిపారు. ఈ సారి తులం పసిడి రూ.71వేలు పలుకగా, గత యేడాది ఇదే సమయంలో రూ.60వేలుగానే ఉన్నది. కాగా గురువారం నుంచి చూస్తే బంగారం ధర 10 గ్రాములు రూ.800 పెరిగిందని, ఇది అమ్మకాలను 5-7 శాతం దెబ్బ తీసిందన్న అభిప్రాయాన్ని మెహ్రా వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఓవరాల్‌గా ఈ సారి సేల్స్ అంచనాలకు మించే జరిగాయని మెజారిటీ వ్యాపారులు చెబుతుండ డం విశేషం. అయితే ఉత్తరాది, మిగతా రాష్ట్రాల్లో తేలికపాటి ఆభరణాలకు ఆదరణ ఉన్నదన్నారు. ఈ సారి అమ్మకాలపై ధరల ప్రభావం లేదని అన్నారు. ఇదిలా ఉండ గా, శనివారం ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,850గా ఉంది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,710కి చేరుకుంది. ఇక హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,700గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. విజయవాడలో బంగారం ధర రూ.73,700గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. చెన్నైలో బంగారం ధర రూ.73,860గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,710గా ఉంది. ముంబైలో బంగారం ధర రూ.73,700గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.73,700లుగా ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.67,560గా ఉంది. ఈ నేపథ్యంలో వెండి ధర కూడా భారీగానే పెరిగింది. శనివారం ఏకంగా రూ.2500 పెరిగి రూ.87,800లకు చేరుకున్నాయి. క్రితం ట్రేడింగ్ సెషన్‌లో కిలో వెండి ధర రూ.85,300లుగా ఉండ గా, ఈ పెరుగుదలతో ఢిల్లీలో కేజీ వెండి ధర రూ.87,800 లుగా ఉంది. హైదరాబాద్‌లో కేజీ వెండి ధర రూ.91,300 లుగా, ముంబైలో రూ.87,800లుగా, బెంగళూరులో రూ.87,100గా, కోల్‌కతాలో రూ.87,800లుగా, చెన్నైలో రూ.91,300లుగా ఉన్నాయి.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at E-29,30,31,Industrial Estate, A.K.Nagar, Nellore-524 004 . Ph: 2348108 Fax: 2348106, Editor :* Damerla Sai Baba,*Responsible for selection of news under the PRB Act,RNI NO: APTEL/2003/10109,Postal Licence no.PLG/RNP/36/12-14.